# దేవుని వాక్యమును ప్రకటించుట మరియు బోధించుట

రెవ. డా. జెర్రీ స్మోయర్

తెలుగు అనువాదం

**రెవ. డా. దేవ కుమార్ సర్వేపల్లి**

© 2016

*"వాక్యమును ప్రకటించుము; సమయమందును అసమయమందును ప్రయాసపడుము; సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు ఖండించుము గద్దించుము బుద్ధిచెప్పుము" (2 తిమోతి 4:2)*

**దేవుని వాక్యమును ప్రకటించుట మరియు బోధించుట**

రెవ. డా. జెర్రీ స్మోయర్

తెలుగు అనువాదం

**రెవ. డా. దేవ కుమార్ సర్వేపల్లి**

ప్రచురణ డిసెంబర్ 2016

కాపీలు 5000

సర్వహక్కులు రచయితవే

వెల రూ. 100=00

ప్రతులకు :

బేతేలు ప్రార్థనా సహవాసము

రోడ్డు నెం. 14, వేంకటేశ్వర నగర్,

బంజారాహిల్స్, హైదరాబాద్.

మొబైల్ నెం. **9866543468**

www.christiantrainingonline.org.

ముద్రణ:

స్ఫూర్తి డిజిటల్ గ్రాఫిక్స్, హైదరాబాద్.

## విషయసూచిక


| | |
|---|---|
| పరిచయం | 5 |
| తొలిపలుకులు | 6 |
| పీఠిక | 7 |
| ఉపోద్ఘాతం | 10 |
| వాక్యమును ప్రకటించుటలోని ప్రాధాన్యత | 13 |
| **అధ్యాయం 1 ప్రసంగీకుని సిద్ధపాటు** | 15 |
| ఎ) స్వంత సిద్ధపాటు (హృదయము, మనస్సు, జీవితము) | |
| బి) ప్రసంగమును సిద్ధపరుచుకోవడం | |
| **అధ్యాయం 2 ప్రసంగమును సిద్ధపరచుట** | 20 |
| ఎ) లేఖన భాగం పై దృష్టివుంచుట, ద్వితి | |
| 1) ప్రార్థించుము - | |
| 2) శాయశక్తుల ప్రయాసపడుటకు సమర్పించుకొనుట | |
| 3) లేఖన భాగాన్ని ఎంపిక చేసికొనుట | |
| బి) ప్రజల మీద దృష్టిని నిలుపుట ద్వారా | |
| సి) లేఖన భాగాన్ని, ప్రజల అవసరాన్ని ఒకచోటికి చేర్చుట | |
| **అధ్యాయం 3 ప్రసంగ ప్రణాళిక వేసుకొనుట** | 42 |
| ఎ) వాడవలసిన విధానం | |
| బి) సందేశం సంక్షిప్త వివరణ | |
| సి) సందేశం యొక్క దేహం | |
| డి) మలుపులు | |
| ఈ) విశదీకరణలు | |
| యఫ్) ముగింపు | |
| **అధ్యాయం 4 ప్రసంగమును అందించుట** | 80 |
| ఎ) ప్రసంగీకుడు మాట్లాడుట | |
| బి) శ్రోతలు వినుట | |
| **అధ్యాయం 5 ప్రసంగమును విలువకట్టుట** | 89 |

*రెవ. డా. జెర్రీ స్మోయర్*

**నమూనా ప్రసంగాలు:** (93–191)


1.**ఆధ్యాత్మిక పోరాటం మరియు యేసు** (మార్కు 5:1-20) ఆధ్యాత్మిక పోరాటం - 95

**2. యేసు నామంలో శక్తి మరియు అధికారం** (లూకా 9:1, 10:1, 17-19) ఆధ్యాత్మిక పోరాటం- 105

**3. యేసు జీవితానికి అర్థాన్నిస్తాడు** (ప్రసంగి 1:1-8, 3:1-8, 12:1-13 సమాధి కార్యక్రమం - 110

**4. వాక్యం యొక్క అధికారం** (2 తిమోతి 3:16-17, హెబ్రీ 4:12) - బైబిలు - 115

**5. యేసును వెంబడించుట** (1 కోరింథీ 2:15, 3:1-3)- శిష్యత్వము, బాప్తిస్మం - 121

**6. బూర ధ్వని వినుట** (యోహాను 14:1-3, 1థెస్స 4:13-18) ప్రవచనం, ఎత్తబడుట - 125

**7. జీవపు లక్షణాలు - నేను క్రైస్తవుడనని ఎలాగు నిశ్చయంగా తెలుసుకోగలను** (1 యో.) రక్షణ నిశ్చయత 131

**8. భార్యభర్తలనుండి దేవుడేమి ఆశిస్తున్నాడు** (ఎఫె 5:22-33 1పేతురు 3:1-7) - వివాహం - 136

**9. దేవుడు తల్లిదండ్రులనుండి ఏమి ఆశిస్తున్నాడు** (ఎఫె 5:22-23 1పేతురు 3:1-7 కుటుంబము, బిడ్డలు - 144

**10. చిన్న బిడ్డల్లాంటి విశ్వాసము** (మార్కు 10:15, మత్త 6:25-34 18:3, 19:14). విశ్వాసము - 150

**11. దేవుని గురించి క్రిస్మస్ మనకు ఏమి బోధిస్తుంది** ( లూకా 2:1-20) - క్రిస్మస్ - 154

**12. సంఘము యొక్క ఉద్దేశము, విధి** - (అ.కా. 2:4142,హెబ్రీ 10-25) - సంఘం - 158

**13. దేవుని కృప** (లూకా 7:11-17, మార్కు 12:41-44) - దేవుని కృప - 163

**14. యేసు అవసరమున్న ప్రజలను పునరుద్ధరించును** 167
(మత్తయి 15:21-28, లూకా 5:12-14, మార్కు 5:-దోషం అవమానము, ఘనత) -

**15. యేసును వెంబడించుట తీవ్రమైన వ్యాపారం** (లుకా 9:52-62) - శిష్యత్వము - 170

**16. మూడు కాలాలలో కృతజ్ఞతస్తుతులు చెల్లించుట** - కీర్త 66 - కృతజ్ఞత చెల్లించుట ఆరాధించుట - 173

**17. సమాధికార్యక్రమం నుండి పాఠాలు** (2 కొరింథీ 5:8, కీర్తన 23:4, 1 కొరింధి 15:20-26, సమాధి కార్యక్రమ- 175

**18. చిన్నబిడ్డలు విశేషమైనవారు** (మత్త 18:2-6 మార్కు 9-35-37, 10:13-16)- బిడ్డ ప్రతిష్ట, పుట్టిన రోజు 179

**19. వివాహ ధ్యానం** (ఎఫెసీ 5:22-33, 1పేతురు 3:1-7) వివాహం, వార్షికోత్సవం - 181

**20. దానియేలు నమ్మకత్వము** (దానియేలు గ్రంథం) - నమ్మకత్వం - 183

**21. బిడ్డలు బాణముల వంటి వారు** (కీర్తనలు 127:4-5)- బాబు లేదా బేబి ప్రతిష్ట - 187

**22. సౌవార్తీకరణ సందేశం** - సౌవార్తీకరణ - 189

# పరిచయం



రెవ. డా. జెర్రీ స్మోయర్ గారు తెలుగు క్రైస్తవలోకానికి సుపరిచితులే. ఇంతకు ముందు వారు వ్రాసిన గ్రంథాలను తెలుగులోకి అనువదించి ప్రచురం చేశాం. **"దేవుని వాక్యాన్ని ప్రకటించుట మరియు బోధించుట" అనే** ఈ గ్రంథం కాపరులను దృష్టిలోపెట్టుకొని వ్రాశారు.

దేవుడు మనకు అప్పగించిన విశ్వాసులను మంచి గొఱ్ఱెల కాపరివలె పచ్చికగల చోట్లకు తీసుకొని వెళ్లి మేపాల్సిన బాధ్యత ఉంటుంది. గొఱ్ఱెలు మేతను సమకూర్చుకోలేవు. మేత దొరికే స్థలంలోకి తీసుకొని వెళ్తేనే అవి మేయగలవు.. అలాగే విశ్వాసుల ఆధ్యాత్మిక పోషణకు అవసరమైన దేవుని వాక్యాన్ని సిద్ధంచేసి, వారికి అర్థమయ్యే విధంగా బోధించాల్సిన అవసరం ఉంది.

పాపంచే దూరమై, సహవాసాన్ని పోగొట్టుకున్న మానవుని తన కుమారుడైన యేసుక్రీస్తు సిలువ బలియాగాన్ని బట్టి క్షమించి సహవాసంలో పునరుద్ధరించుకోవడమే మానవాళిపట్ల దేవుని సంకల్పం. ఈ విషయాన్ని దేవుడు తన వాక్యం ద్వారా బయలుపరచుకున్నాడు. ఆ మర్మాన్ని గ్రహింపజేయుటకు ఆయన ఆత్మను మనకు అనుగ్రహించాడు. దేవుడు తన చిత్తాన్ని వాక్యం మరియు పరిశుద్ధాత్మ ద్వారా మనకు బయలుపరచి ఆయన కోరిన విధంగా మనం జీవించుటకు మార్గదర్శక సూత్రాలను, ప్రేరణను అనుగ్రహించాడు.

**"దేవుని వాక్యాన్ని ప్రకటించుట మరియు బోధించుట" అనే** ఈ గ్రంథంలో దేవుని సేవకులు వాక్యపరిచర్య ఎలాగు చేయాలో, సందేశాలను ఏ విధంగా సిద్ధపరచుకోవాలో అంతకు మించి వ్యక్తిగత జీవితాన్ని దేవునితో ఏ విధంగా సమాధాన పరచుకోనవలెనో చక్కగా వివరించారు. దేవుని సేవను మరింత ఫలబరితంగాను, సంతృప్తికరంగాను కొనసాగించుటకు ఈ గ్రంథంలోవున్న మెళకువలు సేవకులకు ఎంతగానో ఉపకరిస్తాయి. తెలుగు క్రైస్తవ పాఠకులకు ఈ గ్రంథాన్ని అందించే కృపను మాకు అనుగ్రహించినందుకు దేవునికి వందనాలు! దేవునికే మహిమ కలుగును గాక!

**రెవ. పోలిశెట్టి కరుణాకర్ మోజెస్**
**సంఘ కాపరి,బేతేల్ ప్రార్థనా సహవాసం,**
**బంజారాహిల్స్, హైదరాబాద్**

# తొలిపలుకులు



రెవ. డా. జెర్రీ స్మోయర్ గారి అలుపెరుగని అధ్యయన వ్యవసాయం యొక్క పంటే " దేవుని వాక్యాన్ని ప్రకటించుట మరియు బోధించుట" అనే గ్రంథం. ఇంత వరకు వారు వ్రాసిన గ్రంథాలలో సుమారు 5 గ్రంథాలను తెలుగులోకి అనువదించాం, ఇది ఆరవది. ప్రభువుపట్ల భక్తి, పరిశుద్ధ గ్రంథం బైబిలు అంటె ప్రాణం మరియు తాను రుచి చూసి ఆస్వాదించిన ఫల రసాన్ని తన చుట్టూవున్నవారికి, మరి విశేషంగా తనకు అప్పగించిన వారికి నిస్వార్థ బుద్ధితో అందించాలనే తపనే ఈ గ్రంథాలను వ్రాయుటకు ప్రేరణలు. నశించుచున్నవారికి దేవుని వాక్యాన్ని వినిపించి తద్వారా వారిలో విశ్వాసాన్ని పుట్టించి రక్షణలోకి నడిపించాలనే బృహత్తరమైన బాధ్యతను ప్రభువు తన

దాసులుకు అప్పగించాడు. ఆ పనిని చక్కగా చేయాలంటే దేవుని వాక్యం యొక్క అధికారాన్ని, సమకాలీనతను మరియు లోపరాయిత్యతను గుర్తించాలి. ఎందుకంటె బైబిలు వాక్యం పరిశుద్ధ దేవుని ఆలోచనలకు అక్షర రూపం. శ్రోతల జీవితాలలో గుణాత్మకమైన మార్పును తీసుకొని రాగల శక్తివంతమైన సాధనం వాక్య ప్రకటన. ఈ పనిని సుశిక్షితులైన ఆయన సేవకులు చేయాలని ఆజ్ఞాపించబడ్డారు. ఎందుకంటె ఇది భారంతోను భక్తితోను, ఆసక్తితోను చేసే పరిచర్య. ఎంతో ఆధిక్యత మరియు ఎంతో బాధ్యతాయుతమైనది. సర్వ సృష్టికి అధిపతియైన దేవుని ప్రతినిధులుగా ఆయన స్వరాన్ని, సంకల్పాన్ని వినిపించే వాక్య పరిచారకులు దేవుని సేవకులు. వడ్డించుటకు ముందు భోజనం సిద్ధపరచినట్లుగా, దేవుని వాక్యపు విందును వడ్డించే ముందు పరలోకాహారాన్ని చక్కగా సిద్ధపరచాల్సివుంటుంది. క్రమ శిక్షణ అవసరం, సిద్ధపాటు అవసరం, దేవుని స్వరాన్ని వినుటకు ఏకాంత సమయం అవసరం, ప్రార్థన, సమర్పణ అవసరం.

ఈ గ్రంథంలో సందేశాలను ఎలాగు సిద్ధపరచుకోవాలో, ఏ విధంగా అందించాలో రచయిత ఎంతో వివరంగా వ్రాసారు. అంతే గాక కొన్ని నమూనా సందేశాలను కూడా మనకు అందించారు. అయితే వాటి మీదే ఆధారపడకుండా వాటిని ఉదాహరణగా చేసుకొని స్వంతంగా సందేశాలను సిద్దపరచుకోవాలని కూడా హెచ్చరించారు. చాలా మంది పాస్టర్లు ఎలాంటి సిద్ధపాటు లేకుండా తమకు ఏది తోచితే దానిని ప్రసంగ వేదికల మీద నుండి శ్రోతలకు వినిపిస్తూవున్న నేటి సంఘాలకు ఈ గ్రంథం కనువిప్పు కలిగిస్తుంది. పరిశుద్ధాత్మ దేవుడు సందేశాలను సిద్ధపరచుకొనుటలోను , సిద్ధపరచుకున్న సందేశాన్ని చక్కగా అందించుటకు సహాయపడతాడు గాని సోమరులకు కాదు.

సందేశకుని విశ్వాసము, జీవన శైలి. హృదయ వైఖరీ ఇవన్నియు కూడా ఫలబరితమైన వాక్యపరిచర్యకు దోహదం చేస్తాయి. "నేను వచ్చు వరకు చదువుటయందును, హెచ్చరించుటయందును, బోధించుటయందును జాగ్రత్తగా ఉండుము" ( 1 తిమోతి 4:13) అనే పౌలు హెచ్చరికను మరచిపోకుండా వాక్యపరిచర్యను నమ్మకంగా కొనసాగించుటకు మన రక్షకుడును, ప్రభువునైయున్న యేసు క్రీస్తు మనలనందరిని తన కృపలో వర్ధిల్లచేయును గాక!

– రెవ. డా. దేవ కుమార్ సర్వేపల్లి,

ప్రొఫెసర్ ఆఫ్ థియోలోజీ

# పీఠిక

నేను యవ్వన ప్రాయంలో కాపరిగా పని చేస్తున్నప్పుడు సజీవమైన దైవప్రేరిత వాక్యంగా బైబిలు పట్ల గొప్ప ప్రశంసను పెంచుకున్నాను. బైబిలు పట్ల గొప్ప గౌరవాన్ని కలిగి ఉంటిని, అది నేటికి కూడా అలాగేఉంది దేవుని వాక్యాన్ని ప్రకటించే, బోధించే నా వ్యాపారంలో నేను వాడే అతి ముఖ్యమైన పరికరం బైబిలే. నేను అధ్యాత్మికంగా ఎదుగుతున్న కొద్దీ బైబిలు పట్ల నా జ్ఞానము, నైపుణ్యత ఎదుగుతూ ఉండెను. దేవుని పట్ల, ఆయన వాక్యంపట్ల నా ప్రేమ నిరంతరం ఎదుగుతూనే ఉంది.

నా పరిచర్యను సాధించడానికి సహాయపడే బైబిల్ కేవలం ఒక పరికరం మాత్రమే కాదు, దేవుని కలుసుకునేందుకు అది జీవనరేఖగాను, నా జీవన శైలంగాను, లంగరుగాను మారెను. నేను కేవలం బైబిలును ఇష్టపడడం మరియు ప్రశంసించడమే కాకుండా అది నాకు అత్యవసరమని నాకు తెలిసి పోయింది. బైబిల్‌ను గురించిన వాస్తవాలకు నేను ఎంత ఎక్కువగా తెలుసుకుంటే, ఈ జీవితం సరిపోదనే భావన నాలో అంతకంటే ఎక్కువగా కలుగుతుంది. బైబిలులో దాగి వున్న మర్మాలను పూర్తిగా గ్రహించుటకు బైబిలును నా మనస్సుతోనే గాక నా హృదయంతో నేర్చుకుంటున్నాను. బైబిలు నాకు ఎంతో ప్రశస్తమైనదిగాను, విశిష్టమైనదిగాను మిగిలిపోయింది.

ఆధ్యాత్మిక పోరాటం పరిచర్యలో నేను నిమగ్నమైనప్పుడు కేవలం దేవుని వాక్యమే అధికారాన్ని కలిగి ఉంటుంది గాని నాకు గాని మరెవ్వరికి గాని ఏ అధికారం ఉండదని నేను గ్రహించాను. మనం వాడినప్పుడు సాతాను అతని దయ్యాలు దేవుని వాక్యానికి విధేయత చూపాల్సిందే. మనం నమ్మి ఉదాహరించినపుడు దేవుని వాక్యంలో నిజమైన శక్తి విడుదలవుతుంది. ఆరంభంలో యేసు శోధనలను ఎదుర్కొన్నది వాక్యంచేతనే. పౌలు మట్లాడే ఆత్మ ఖడ్గము కూడా దేవుని వాక్యమే – ఎదురుదాడికి వాడే మన ఏకైక ఆయుధం.

జీవితంలో నేను ముందుకు వెళ్తున్నా కొద్ది బైబిలు నన్ను అబ్బుర పరుస్తూ ఉంది. నేను ఎంత ఎక్కువగా తెలుసుకుంటూ ఉంటే, నాకు తెలిసింది కొంచెమే అన్నట్టుగా తోచుచున్నది. ఒక చిన్న పిల్లవాడు అర్థంచేసు కోగలిగినంత

తేలికైనది, అదే సమయంలో ఒక్క లేఖన భాగాన్ని పూర్తిగా గ్రహించుటకు ఒక పండితునికి జీవిత కాలం పట్టినా దాని లోతును అర్థం చేసుకోలేక పోవచ్చును. దేవుని వాక్యం మన మనస్సుతో ఉద్వేగాలతో ఆత్మతోను ఒకే సారి మాట్లాడగలదు.

నేను 50 సంవత్సరాలుగా దేవుని వాక్యాన్ని బోధిస్తున్నాను మరియు ప్రకటిస్తున్నాను. తన వాక్యాన్ని అధ్యయనం చేసే వరాన్ని దేవుడు నాకిచ్చాడు. అలా నేర్చుకున్న సత్యంతో సందేశాలను సిద్ధిపరచి దేవుని ప్రజల క్షేమాభివృద్ధి కోసం వాడుతూ ఉన్నాను. నేను 10 వేల సందేశాలను మరియు పాఠాలను వ్రాసి ప్రకటించి ఉంటానని అంచనా వేశాను. అలా అధ్యయనం చేయుట ద్వారా ప్రకటించుట ద్వారా నేనెంతో నేర్చుకున్నాను నేను **"బైబిలు అధ్యయన విధానం", "బైబిలును ప్రకటించుట మరియు బోధించుట"** అనే గ్రంధాలను వ్రాశాను. నేను నేర్చుకున్న వాటిని ఆ విధంగా ప్రజలకు చేరవేశాను.

**"బైబిలు అధ్యయన విధానం"** అనే గ్రంథం తరువాత ఈ గ్రంధన్ని చదవాలి ఎందుకంటే వ్యక్తిగత బైబిలు అధ్యయనం ద్వారా గ్రహించిన విషయాలను సందేశాలుగా పాఠాలుగా ఏర్పాటు చేసుకొని బోధించుట ఎలాగో తెలుపుతుంది.

నేను అమెరికా దేశస్థుడను, నా పరిచర్య ఎక్కువ భాగం అమెరికాలోను మరియు భారతదేశంలోను కొనసాగింది. అయితే ఈ గ్రంధంలో సందేశాలను ఎలా సిద్ధిపరచుకోవాలో చెబుతుందే గాని అమెరికా లేదా భారత దేశపు సంస్కృతులను గురించి చెప్పదు. అన్ని కాలాలకు అన్ని సంస్కృతులకు పనికొచ్చే దేవుని మార్గాన్నే నేను వివరిస్తాను అందుకు గాను బైబిలు మీదనే ఆధారపడతాను. యేసు, పౌలు, పేతురులు దేవుని వాక్యాన్ని ఆధారం చేసుకునే ప్రకటించారు, బోధించారు. ఆ ప్రకారమే నేడు మనం కూడా దేవుని వాక్యాన్ని ప్రకటించాలి, బోధించాలి.

ఈ గ్రంధంలో ప్రకటించుట బోధించుట అనే మాటలను మార్చి మార్చి వాడాను. ప్రకటించుట అంటే ఎక్కువ అన్వయానికి సంబంధించిందని, బోధించుట అంటే ఎక్కువ వివరణకు సంబంధించిందని కొందరి భావన. అయితే ప్రకటించడం బోధించడం రెండు కూడా సందేశంలో కలిసి ఉండాలి. ఈ గ్రంధంలో ఈ సూత్రమే వాడబడింది.

***2 తిమోతి 3:16-*** *"దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును ఖండించుటకును తప్పు దిద్దుటకును నీతియందు శిక్షచేయుటకు ప్రయోజనకరమై యున్నది"*

*కీర్తనలు **119:9-11-11** "యౌవనస్థులు దేనిచేత తమ నడత శుద్ధిపరచుకొందురు? నీ వాక్యమును బట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుట చేతనే గదా? నా పూర్ణ హృదయముతో నిన్ను వెదకి యున్నాను నన్ను నీ ఆజ్ఞలను విడిచి తిరుగనియ్యకుము నీ యెదుట నేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొని యున్నాను"*

*హెబ్రీ **4:12-** "ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల ఎటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను, కీళ్ళను మూల్గులను విభజించునంత మట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను, ఆలోచనలను శోధించుచున్నది."*

# ఉపోద్ఘాతం

*"వాక్యమును ప్రకటించుము; సమయమందును అసమయమందును ప్రయాసపడుము; సంపూర్ణమైన దీర్ఘశాంతంతో ఉపదేశించుచు ఖండించుము గద్దించుము బుద్ధిచెప్పుము" (2 తిమోతి 4:2)*

తన పెంపుడు కుక్కకు ఒక మందును ఇవ్వాల్సి వచ్చిన ఒక వ్యక్తిని గురించిన కథను కొన్ని ఏండ్ల క్రితం విన్నాను. ప్రతి ఉదయం తన పెంపుడు కుక్కను గట్టిగా పట్టుకొని బలవంతంగా దాని నోరు తెరచి దాని గొంతులోకి మందు ధారగా పోసేవాడు అది వెంటనే విదిలించుకొని పారిపోవుటకు శత:విధాల ప్రయత్నించేది. ఆ కుక్కతో మందును త్రాగించడం ఈ వ్యక్తి వల్ల అయ్యేది కాదు. ఒక రోజున మందును పోయుటకు దానిని గట్టిగా పట్టుకోక మునుపు కొంత మందు ద్రావకాన్ని నేల మీద ఒలకపోశాడు. వెంటనే కుక్క నేల మీద పడిన మందు ద్రావకాన్ని నాలుకలో గతుక సాగింది. ఓహో... కుక్కకు ఆ మందు ద్రావకం అంటే ఇష్టమే గాని దానిని త్రాగిస్తున్న విధానం తప్పని ఆ వ్యక్తి తెలుసుకొన్నాడు.

కాపరులముగా మన ప్రజలకు దేవుని వాక్యాన్ని అందించి పోషించడం మన బాధ్యత (యోహాను 21:15-17 2తిమోతి 1-2). కాపరులు లేదా బోధకులు వారికి దేవుని వాక్యాన్ని అందించే విధానం నచ్చక అసలు దేవుని వాక్యాన్నే వినుటకు ఇష్టపడని దుస్థితి కలుగుట ఎంత సిగ్గుకరము? ఆయన వాక్యము మన ఆత్మలకు పోషణనిస్తుంది, జీవాన్నిస్తుంది. దేవుని వాక్యంలో సమస్య లేదు గాని ప్రజలకు దానిని అందించే విధానంలో లోపం ఉంది. దేవుని వాక్యాన్ని దేవుని ప్రజలకు సరిగ్గా, వినసొంపుగా ఎలా అందించాలో వివరించే ఉద్దేశంతో ఈ గ్రంథం వ్రాయ బడింది.

బలంగా ఆరోగ్యకరంగా ఎదుగుటకు మరియు శారీరకంగా దృఢంగా ఉండుటకు సమతుల ఆహారం ఎంతో అవసరము. అదే మాదిరి మనం ఆత్మీయంగా దృఢంగా ఆరోగ్యకరంగా ఎదగాలన్న, నిలిచి ఉండాలన్న మనకు దేవుని వాక్యం యొక్క పోషణ అవసరమౌతుంది. ఆహారాన్ని సిద్ధపరచి రుచిగా సుచిగా అందిస్తేనే

అది మనకు సహిస్తుంది గదా! మనం భుజించే ఆహారం బలవర్ధకమైనది, సమతుల్యమైనది వైవిధ్యంలో కూడినది, చూడగానే నోరూరించే విధంగాను, తేలికగా జీర్ణమైయ్యేది గాను ఉండాలి. మన ఆత్మలకు  కూడా దేవుని వాక్యం అలాంటిదై ఉండాలి. దేవుని వాక్యాన్ని ఆకర్షణీయంగాను ఒప్పించేదిగాను ఆరోగ్యదాయకంగాను ఆసక్తిని రేకెత్తించే విధంగాను అనుదిన జీవితానికి అన్వయించుకునే విధంగా బోధించాలి. ఈ గ్రంథం యొక్క ఉద్దేశం అలాంటి రీతిలో దేవుని వాక్యన్ని ప్రకటించుటకు బోధకులకు సహాయపడుతుంది.

రుచికరంగా ఉండి ఆరోగ్యాన్ని పాడుచేసే చెత్త ఆహారాన్ని వడ్డించడం చాలా తేలికైన పని గాని అది మనకు పోషణనివ్వదు. సందేశాలు మంచిగా అనిపించవచ్చును, వినసొంపుగా ఉండవచ్చును చమత్కారాలతో చలోక్తులతో మనలను ఆకట్టుకోవచ్చును గాని శ్రోతల ఆత్మలకు ఎదుగుదల నివ్వలేవు, పోషింప జాలవు. ఒక్కొసారి మంచి ఆహారం కూడా సరిగ్గా వడ్డించక పోతే రుచించదు మరియు దానిని ఆస్వాదించ లేరు. సందేశంలో దేవుని సత్యం  ఉండవచ్చును గాని  సరిగ్గా ఉపదేశించలేకపోతే అది శ్రోతలకు అసహ్యత కల్గిస్తుంది. సందేశాన్ని మొత్తం వింటారు గాని వారికి ఒక్క ముక్క అర్థం కాదు,  జ్ఞాపకముండదు. ఇది ఎంతో విచారకరమైన పరిస్థితి. మీ సందేశంలో మంచి అంశాలు ఉండేలా ఎలా చూచుకోవాలో మీకు సహాయ పడునిమిత్తం **“బైబిలు ఆధ్యయన విధానము”** అనే గ్రంధాన్ని ఈ మధ్యకాలములోనే ప్రచురించాము. బైబిలును ప్రకటించుట, బోధించుట అనే ఈ గ్రంథంలోని సందేశాన్ని ప్రజలు శ్రద్దగా విని గ్రహించి తమ జీవితాలకు అన్వయించుకొనే విధంగా ఎలాగు సిద్ధపరచుకొని అందించాలో వివరిస్తుంది. దేవుని నిత్యమైన , సత్యమైన జీవ వాక్యాన్ని మన ప్రజలకు అర్థమయ్యేల బోధించే ఈ పని గొప్ప ఆధిక్యత. అలాంటి దాని శ్రేష్టమైన రీతిలో అందించుటకు శాయశక్తుల కృషి చేద్దాం!

నేడు ఇతరులతో దేవుని వాక్యాన్ని పంచుకునే గౌరవం మనకు దక్కింది. గ్రీకు భాషలో సువార్త అనగా శుభ వార్త. ఈ శుభవార్తను శుభవార్తగానే సంతోషంగా ఇతరులకు అందజేయుటకు తగిన విధంగా సిద్ధపడదాం. వారు శుభవార్తను చక్కగా విని గ్రహించి అన్వయించుకునేలా ఆ వార్తను చేరవేద్దాం.

నాకు సంబంధించినంత వరకు ప్రకటించుట అత్యున్నతమైన పిలుపు లోకంలో అతి గొప్ప ఆధిక్యత. ఒక రాజుగా లేదా దేశాధ్యక్షుడుగా ఉండుటకంటె గొప్పది. తన ప్రజలకు దేవుని మాటలను అందించే బాధ్యతకంటె గొప్ప బాధ్యత మరోకటి లేదు. అందుకే ప్రకటించుటకు మరియు బోధించుటకు జాగ్రత్తగాను, చక్కగాను చేయాలి. దాని నుండి పూర్తి లాభం పొందాలంటె దేవుని ప్రజలు సరిగ్గా బోధించాలి, ప్రకటించాలి. దేవుని వాక్యాన్ని ప్రకటించేవారు, బోధించేవారు దేవుని వాక్యం మరియు ప్రజల జీవితాల మధ్య వారధులు.

ప్రజలతో మాట్లాడడం తేలికే – లేచి నిలుచోని మాట్లడడం మొదలు పెట్టడం అంతే. ఎవరైనా ఆ పని చేయవచ్చును అనుకుంటాం. అలాగు చేయుటే ప్రకటించడం అంటే ఆ పనిని ఎవరైనా చేయవచ్చును. అయితే ప్రకటించుట అలాకాదు. దేవుని వాక్కును ప్రజలు గ్రహించి జ్ఞాపకం చేసుకొని జీవితంలో అన్వయించుకునేలా అందించుటే ప్రకటించుట. దీనికోసం ఎంతో సిద్ధపాటు అవసరం. ఏదో ఒకటి, ఎలాగో అలాగు ప్రకటించడం తేలికే గాని మంచిగా ప్రకటించాలి అంటే ఎంతో శ్రమపడాలి, సిద్దపడాలి వారాల తరబడి సంవత్సరాల తరబడి ఈ పనిని చేస్తూనే ఉండాలి. కొద్ది మంది కాపరులు మాత్రమే ఈ విధంగా సిద్దపడగలరు. ఈ నైపుణ్యాన్ని సంపాదించుకొనుటకు జీవిత కాలం పడుతుంది. దేవుని సహాయంతో మాత్రమే ప్రకటించే పనిని చేయగలం (2 కొరింథీ 3:5). ఈ గ్రంథాన్ని చదివి అనుసరిస్తే దేవుని వాక్యం యొక్క సత్యాన్ని సందేశాల రూపంలో గాని పాఠాల రూపంలో గాని నైపుణ్యంగా అందించుటకు సహాయపడగలము.

# వాక్యమును ప్రకటించుట యొక్క ప్రాధాన్యత

దేవుని వాక్యాన్ని బోధించడం లేదా ప్రకటించడం ఎవరికైన గొప్ప ఆధిక్యత మరియు గొప్ప బాద్యత. సేవాపనులకు ప్రజలను పురికొల్పే రీతిలో సిద్ధపరచే విధంగా తన వాక్యాన్ని ప్రజలకు అందజేయాలని దేవుడు కాపరులకు మరియు బోధకులకు ఆజ్ఞాపిస్తున్నాడు (ఎఫెసీ 4:11–13). కాపరులముగా ఆయన గొఱ్ఱెలు ఆరోగ్యంగా ఎదుగేలా మేపుట మన బాధ్యత (ఎఫెసీ 4–11, 1పేతురు 5:1–4).

“దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును ఖండించుటకును తప్పుదిద్దుటకును నీతి యందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది” (2 తిమో 3:16–17) అని బైబిలునందు దేవుడు మనకు చెబుతున్నాడు. బైబిలు సత్యంలో మరియు జ్ఞానంలో మనకు శిక్షణ ఇస్తుంది. అబద్ధాన్ని ఎత్తి చూపుతుంది. తప్పును ఒప్పిస్తుంది; పాపం చేసినవారిని పునరుద్ధరిస్తుంది. క్రైస్తవుడు జీవితంలో ఎదుర్కోనే సవాళ్లను అధిగమించుటకు సిద్ధపరుస్తుంది.

2 తిమో 4:1–2లో “వాక్యమును ప్రకటించుము” అని ఆజ్ఞాపించ బడ్డాము. రాజు సందేశాన్ని ప్రకటించాల్చి ఉంది (1కోరింథి 9:16). మన ఆలోచనలు లేదా అభిప్రాయాలను కాదు దేవుని నుండి ప్రత్యక్ష పరచబడిన సత్యాన్ని ప్రకటించాల్చి ఉంది. దేవుడు తన వాక్యంలో సమకుర్చిన పోషణతో ఆయన గొఱ్ఱెలను పోషించాలి. మనం చెప్పేది నిత్యత్వాన్ని ప్రభావితం చేస్తుంది గనుక మనం చేప్పేది చక్కగా చెప్పాలి.

దేవుని వాక్యాన్ని ప్రకటించడం తీవ్రమైన వ్యాపారం ఎందుకంటె మనం చెప్పేదేదో దాని విషయమై మనం దేవునికి జవాబుదారులం (మత్తయి 12:36–37). ఆయన తన వాక్యంలో సమకూర్చే పోషణను అందిస్తూ ఆయన గొఱ్ఱెలను మేపాలి ఎందుకంటె మనం చెప్పేది నిత్యత్వాన్ని ప్రభావితం చేస్తుంది – మనం ఆయన వాక్యాన్ని పంచుకున్నప్పుడు నిత్వత్వపు ప్రభావాన్ని కలిగి ఉంటుంది (రోమా 10:9–15).

మనం నమ్మకంగా దేవుని సత్యాన్ని ప్రకటించినప్పుడు దాడికి గురౌతాము. దేవుని ఆత్మచేత నింపబడని వారు మరియు ఆయనకు లోబడని వారు సత్యానికి ఎదురు తిరుగుతారు. సందేశకుని విమర్శిస్తారు. అంతకంటె మరీ ఘోరం సత్యం నోరు నొక్కుటకు మరియు శ్రోతలు మీద ప్రభావం చూపకుండా ఆపుటకు సాతాను అతని అనుచరులు శాయశక్తుల కృషి చేస్తారు. దేవుని వాక్యము యొక్క శక్తి ఎంతో సాతానుకు తెలుసు (రోమా 1:16). మనం చేసే దాని కంటె అధికంగా ఖచ్చితంగా ప్రభావబరితంగా ప్రకటించబడకుండా చేయుటకు అనేక విధానాలను వాడుతాడు. మనం వాక్యాన్ని బోధించుటకు, సిద్ధపడుచున్నప్పుడు, ప్రకటిస్తున్నప్పుడు, మనకు వ్యతిరేకంగా పనిచేస్తాడు. అలాగే శ్రోతలు సత్యాన్ని గ్రహింపకుండ, వారి హృదయల్లోకి చేరి జీవితంలో మార్పు తీసుకొనిరాకుండా పని చేస్తాడు.

కాబట్టి మనం ఎందుకు ప్రకటిస్తున్నాం?. దేవుని వాక్యం మనలను మార్చింది గనుక మనలాగే ఇతరులు కూడా మార్పు చెందాలనే ఆకాంక్ష మన హృదయంలో పుట్టించాడు గనుక మనం దేవుని వాక్యన్ని ప్రకటిస్తున్నాం. మనలో సత్యం ఉన్నది శ్రోతల జీవితాలలో మార్పును తీసుకొని వచ్చుటకు ఆ సత్యం బయటికి రావాలి. యేసుని గూర్చిన అద్భుతమైన వర్తమానాన్ని ఇతరులతో పంచుకోకుండా ఉండలేము గనుక మనం ప్రకటిస్తున్నాం. యేసుని ఎరుగని ఆత్మలను గురించి శ్రద్ధకలిగి ఉన్నాము గనుక ప్రకటిస్తున్నాం. "అయ్యో!' నేను సువార్తను ప్రకటింపక పోయిన యెడల నాకు శ్రమ" (1 కోరింథీ 9:16).

దేవుని వాక్యన్ని చక్కగా ఇతరులకు చేరవేయుటకు ఈ గ్రంథం ఉ పయోగపడాలన్నదే నా ప్రార్థన. ప్రభావ బరితమైన సందేశాలను ఏ విధంగా సిద్ధపరచుకోవాలో, ఏ విధంగా అందించాలో నేర్చుకొనుటకు సహాయపడాలన్నదే నా కోరిక. అయితే, మొదట ప్రభావ బరితుడైన ప్రసంగీకుని గురించి మాట్లాడాల్సి ఉంది. సందేశాన్ని కలిగి ఉండే పాత్ర శుభ్రంగా ఉండాలి అప్పుడు దేవుడు దానిని వాడుకోగలడు.

## 1. అధ్యాయం

# ప్రసంగీకుని సిద్ధపాటు

## ఎ) స్వీయ సిద్ధపాటు

### 1. ప్రసంగీకుని హృదయము

"సిద్దిపరచబడిన సందేశం కంటె సిద్దపడిన హృదయమే శ్రేష్టము. సిద్దపడిన హృదయమే సందేశాన్ని సిద్ధం చేస్తుంది" –ఈ. యం. బౌండ్స్.

సిద్ధపరచబడిన హృదయం అనగా, దేవుని వాక్య ధ్యానంలో సమయం గడుపుచున్నపుడు ఆధ్యాత్మికంగా ఎదుగుచున్నామని అర్థం. మనం ఇతరులకు అందించే విధంగా మనతో మాట్లాడమని దేవుని అడుగుతూ మనం సందేశాన్ని సిద్ధపరచుకుంటాం (2 తిమో 2:6). మన ప్రజలకు చెప్పాలనే ఉద్దేశంతో మనం దేవుని వాక్యంలో వెదకుతాం, అందుకు భిన్నంగా దేవుడు మనతో ఏమి చెబుతున్నాడో ముందు వినాలి తరువాతే ఇతరులకు అందించాలి. దేవుడు మనకు ఏ సందేశాన్ని బోధిస్తున్నాడో అదే సందేశాన్ని మనం ప్రజలకు బోధించాలి. ప్రజలకు ఏమి చెప్పాలో తెలియజేయుమని మనం దేవుని అడుగ కూడదు గాని, మొదటిగా ఆయన మనతో ఏమి చెప్పాలనుకుంటున్నాడో తెలుపమని అడగాలి.

దేవుని వాక్యాన్ని ఇతరులతో మాట్లాడేందుకు మనకు ముఖ్యమైన హక్కు అంటూ ఏమి లేదు, మనం చక్కగా బోధించగలము లేదా మన అవసరత ప్రజలకు ఉంది అని గాని ప్రకటించుటకు పూనుకోకూడదు అలాంటి అభిప్రాయంలో బోధిస్తే, యేసును గురించిన బోధ కాక మన గురించిన బోధయై, బోధకులుగా ఉండే యోగ్యతను పోగొట్టుకుంటాం.

దేవుని గూర్చిన జ్ఞానంలో మనం ఎదుగుతూ ఉండాలి అంతేగాక ఆయనతో మన వ్యక్తిగత సంబంధం విషయంలో కూడా ఎదుగుతూనే ఉండాలి. దేవుని గురించి తెలుసుకోవడం ముఖ్యం కాదు గాని దేవుణ్ణి తెలుసుకోవడం, ప్రేమలో ఎదగడం, ముఖ్యం (ఫిలి 3:7–11).

కాపరిగా, ఇతరులకు బోధించాలి అనుకునే ముందు, మన ప్రార్థనా జీవితం దృఢంగాను, ఆరోగ్యంగాను ఉంచుకోవాలి. ఆయనతో మాట్లాడుతూ,

ఆయన మాట్లాడుతూ ఉండగా వింటూ సమయాన్ని నడపాలి. మనం బైబిలును క్రమంగా అధ్యయనం చేయాలి, కేవలం సందేశాలను సిద్ధపరచుకొనుటకే కాదు, మన స్వంత ఆధ్యాత్మిక ఎదుగుదల నిమిత్తం, ఆయనకు సమీపంగా ఉండి ఆయన నుండి నేర్చుకొనుటకు మనం బైబిలును చదవాలి.

ఆయన పట్ల మనకున్న గౌరవం, భయంలో ఎదుగుతూ ఉండాలి. వాస్తవానికి, మనం ఎంత ఎక్కువగా ఆయనను ప్రకటిస్తూ పోతే అంత ఎక్కువగా దేవుని మహాత్యమును గురించితెలుసుకున్న వారమై ఆయనపట్ల భయ భక్తులు గలిగి ఉండాలి. వాక్య ప్రకటనను తేలికగా తీసుకోవడం మనకు హెచ్చరికగా ఉండాలి. ఆరోగ్యకరమైన, పరిశుద్ధమైన భయం, మరియు దేవుని పట్ల గౌరవం దేవుని ప్రకటించే బాధ్యతను చక్కగా నిర్వర్తించేలా చేయాలి. ఆయనను గురించి ఇతరులకు చెప్పుటకు మొదట పిలిచినప్పుడు యెషయాకు మరియు మోషేకు దేవుడు ఈ విషయాన్ని బయలుపరచాడు (యెషయా 6:18, 33:14, నిర్గమ 19:18).

నిత్యము పరిశుద్ధంగా, నమ్మకంగా, విధేయత గలిగిన జీవితాన్ని మనం జీవిస్తునప్పుడు, మనం దేవుని పరిశుద్ధాత్మ చేత నింపబడి వాడబడతాము. (అ.కా. 2:1-4; 1 పేతురు 1:12). ఆయన సన్నిధి లేకుండా ఇతరులతో ఆయనను గురించి మాట్లాడేందుకు సాహసించకూడదు (యోహాను 15:5). మనం దేవుని వాక్యాన్ని ప్రకటించే ముందు మన హృదయములు అలాగే మన మనస్సులు కూడా సిద్ధపడాలి.

## 2. సందేశకుని మనస్సు

"దేవుని యెదుట యోగ్యునిగాను, సిగ్గుపడనక్కరలేని పనివానిగాను, సత్య వాక్యమును సరిగా ఉపదేశించు వానిగాను నిన్ను నీవే దేవునికి కనుపరచుకొనుటకు జాగ్రత్తపడుము" (2 తిమో. 2:15). జాగ్రత్తపడుము అనగా మనస్సును కేంద్రీకరించుము అని అర్థం. దేవుని వాక్యాన్ని తెలుసుకొనుటలోను, ఇతరులకు అందించుటలోను జాగ్రత్తగా ఉండి, సమర్పణ గల్గి ప్రయాసపడమని అర్థం. శాయశక్తుల మనం పనిచేయాలని దేవుడు మనలను ఆశిస్తున్నాడు. పరిపూర్ణంగా ఉండాలని, లేదా ఇతర ప్రసంగీకులవలె ఉండాలని కోరుటలేదు

గాని ఆయన సందేశాన్ని సిద్ధపరచుటలోను, ఇతరులకు అందించుటలోను శాయశక్తుల కృషి చేయాలని కోరుతున్నాడు. మిగతా విషయాలను అయనే చూసుకుంటాడు (1 కొరింథీ 3:6-7).

దేవుని యెదుట యోగ్యునిగా కనబరచుకోవాలి (2 తిమో. 2:15). మనం సంతోషపరచాల్సింది ఆయనను మాత్రమే. మన సందేశాన్ని గురించి ఇతరులు ఏమనుకుంటారో అన్నది ముఖ్యం కాదు. దేవుడు ఏమనుకుంటాడు అన్నదే ముఖ్యం. మనం ఒకే ఒక శ్రోతకు సందేశాన్ని అందిస్తున్నాము, అలాగే దేవుడు - ఇతరులు మన సందేశాన్ని బట్టి ఏమనుకుంటారో అని అనుకుంటూ ఉంటాము. వారు మన బోధను ఇష్టపడుతున్నారా? లేదా అని అనుకుంటాం లేదా ఇతర బోధకులతో పోల్చి చూసుకుంటాం. మనం మనుష్యులను సంతోషపెట్టు వారిగా ఉండకూడదు, కేవలం దేవుని సంతోష పెట్టువారిగా ఉండాలి (గలతీ 1:10).

సత్యవాక్యమును సరిగ్గా ఉపదేశించువానిగా ఉండుటే మన లక్ష్యం. దేవుని వాక్యాన్ని నైపుణ్యతతో పరీక్షించి, కచ్చితంగా వివరించాలి. ఇది సూచన కాదు, ఆజ్ఞ. " బైబిలు అధ్యయన విధానము" మరియు "బైబిలు సంక్షిప్త వివరణ" అనే నా గ్రంథాలు దేవుని వాక్యాన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలో వివరించుటకు వ్రాయబడినవి. ఆ గ్రంథాలను, చదివి, వాడుకోవాలని నేను మిమ్ములను ప్రోత్సహిస్తున్నాను, కాబట్టి దేవునికి మన హృదయాలు పుర్తిగా తెరువబడునట్లుగా మనం వాటిని సిద్ధపరచాలి, మరియు ఆయన మాటలు వినేలా సున్నితత్వాన్ని కలిగి ఉండాలి. దేవుని వాక్యాన్ని ప్రకటించుటలో, మనం శ్రేష్ఠంగా నడుచుకునేందుకు మన మనస్సులను సిద్దపరచుకొంటూ ఉండాలి. మనం బోధించక ముందు మన జీవితాలను సిద్ధపరచుకొనవలెను.

### 3. ప్రసంగీకుని జీవితము

ఒక సందేశాన్ని సిద్ధపరచుకొనుటకు ఎంత సమయం పడుతుందని ఒక వ్యక్తి అమెరిగా గొప్ప సువార్తకుడైన బిల్లీ గ్రహం గారిని అడిగాడు. ఆయన ఇచ్చిన జవాబు - "జీవితకాలం" . బైబిలును బోధించడం లేదా ప్రకటించడం ఏదో కొన్ని గంటలు చేసే పని కాదు. ఇది మన జీవతంలో ఒక భాగం. మనం

చేసే పని కాదు, మనమేమై ఉన్నమో అది మనం చెప్పేదానికంటే ముందే ఆ సత్యం మన జీవితంలో భాగమై పోవాలి. మన ప్రజలు, మన బిడ్డలవలె మనం చేప్పేది చేయుట కంటే మనం చేసేది చేయుటకు ఇష్టపడతారు. మన జీవితం, మన మాటలు ఒకే విషయాన్ని వ్యక్తం చేయాలి. మన జీవితం దేవునికి, ఆయన వాక్యానికి గౌరవం చూపాలి. ఇంట్లో ఉన్నప్పుడు ప్రకటిస్తున్నప్పుడు నమ్మకంగాను, విధేయత కలిగి ఉండాలి. మనం ఏమైయున్నమో, ఏమి చేస్తున్నామో అన్ని విషయాలలో నిలకడగా ఉండాలి.

నీ ప్రసంగాన్ని వినే గుంపు ఎంత చిన్నదైనా నమ్మకంగా ఉండుము. పెద్ద గుంపు నిన్ను గొప్ప ప్రసంగీకుని చేయదు. గాని యేసులో, నీ కుటుంబంలో, నీ సంఘంలో నీకున్న సంబంధం దృడపడుతున్న కొద్ది, నీవు గొప్పగా భావించబడతావు. దేవుడు మనలను ఏలాగు ఉండాలని కోరుతున్నాడో ఆలాగు ఉండుటకు ఇతర కాపరులతో అన్యోన్య సంబంధాన్ని కలిగి ఉండాలి.

ఆరోగ్యపరమైన అహారాన్ని భుజిస్తూ నీ బరువుని నియంత్రణలో ఉంచుకుంటూ, క్రమమైన వ్యాయామం చేస్తూ, తగినంత విశ్రాంతిని తీసుకుంటూ, ఆహ్లాదకరమైన కుతూహలంతో జీవించడం కూడా ప్రసంగీకులకు ముఖ్యమే. నీ హృదయ మనస్సు, మొత్తం జీవితం సరిగ్గా ఉండాలి. దేవుని వాక్యాన్ని అందించాల్సిన రీతిలో అందించుటకు ఇవన్నియు అవసరమే.

## బి) సందేశాన్ని సిద్ధపరచుట

సందేశాన్ని సిద్ధ పరుచుకొనే ముందు బైబిలు ఆధారిత ప్రకటన ఏ విధంగా చేయాలో ప్రసంగీకుడు తెలుసుకోవలసి ఉంది. ఇది ముఖ్యమైన విషయం, పాస్టర్, చేయవలిసిన ముఖ్యమైన పని (యోహాను 21:15-17). సందేశాన్ని సిద్ధపరచుకొనుటకు తగినంత సమయం మనకు అందుబాటులో ఉండేలా సమయ పాలన వ్యవస్థను కలిగి ఉండాలి. కొన్ని సార్లు అత్యవసర పరిస్థితులు తలెత్తవచ్చును, ఇవ్వవలసినంత సమయాన్ని కేటాయించలేక పోవచ్చును, ప్రార్థనలో మొత్తం సందేశాన్ని ఆదినుండి అంతం వరకు వల్లెవేయాలి. చక్కగా సందేశాన్ని తయారు చేసుకొనుటకు కొన్ని క్రమంగా పాటించాల్సిన విధానాలను ఇస్తున్నాము.

అత్యవసర పరిస్థితులకు కూడా కొంత సమయాన్ని కేటాయించుటకు వెందలకడనే లేవాల్సి ఉంటుంది. బైబిలులోని అన్ని అంశాల మీద ప్రసంగించుకు సిద్ధపడాలి. బైబిలులో కొన్ని ప్రత్యేకమైన ప్రశస్థమైన విషయాలు పొందుపరచ బడినవి. దేవుని సత్యాలను మన కోసమే దాచిపెట్టికోకుండా ఇతరులకు అందించేలా జాగ్రత్తగా వాటిని సిద్ధపరచుకొని పెట్టుకోవాలి. (2 తిమో 2:1–2; మత్తయి 18:19–20). మనకు తెలిసిన సత్యాలను ఇతరులకు తెలియజెప్పాలని దేవుడు కాపరుల నుండి ఆశించే వాటిలో ముఖ్యమైనవి (1తిమోతి 3:2; 2 తిమోతి 2:24).

మనం ఆధ్యాత్మికంగా, శరీరకముగా, మానసికంగా సిద్ధపడిన తరువాత అప్పుడు మాత్రమే సందేశాన్ని సిద్ధపరచుకొనుటకు పూనుకోవాలి.

## 2. అధ్యాయం

# ప్రసంగమును సిద్ధపరచుట

## ఎ) వాక్య ధ్యానంపై దృష్టి కేంద్రీకరించుట ద్వారా

### 1. ప్రార్థన చేయుట ద్వారా దృష్టిని నిలుపుట

వాస్తవమైన సమాచారశ్రవంతి సందేశకుని స్వరాన్ని వినిపించడం మాత్రమే కాదు. సందేశకుని ద్వారా దేవుడే స్వయంగా తన మాటలను వినిపించాలి అది నిజమైన సమాచార శ్రవంతి. నేను బోధించునప్పుడు లేదా ప్రకటించునప్పుడు శ్రోతలు నా మాటలు వినాలని కోరను గాని నా ద్వారా దేవుడు తన మాటలను వినిపించాలని కోరుతాను. అలా సందేశాన్ని తయారు చేసుకొని చేయాలంటే నేను ప్రార్థించాలి. ప్రసంగాన్ని తయారు చేస్తున్నప్పుడు ప్రసంగాన్ని తయారు చేశాక కూడను నేను దేవుని అత్మకు విధేయుడనై సందేశాన్ని చక్కగా సిద్ధపరచుకుంటే ఆయన తన మహిమార్థం ఆ సందేశాన్ని వాడుకుంటాడు. వాస్తముగా చెప్పాలంటే సందేశాన్ని అందించేవాడు పరిశుద్ధాత్మడే నేను కాదు. నేను అనుమతిస్తే అలాగే నా ద్వారా మాట్లడు తాడు. దేవుని సందేశానికి నేను వాహకం మాత్రమే. అలా జరగాలంటే ప్రార్థనలో నేను ఎక్కువ సమయాన్ని గడపాలి. ఒక లేఖన భాగాన్ని ఎంపిక చేసుకోవడం అధ్యయనం చేసుకోవడం. అలాగు సేకరించిన సమాచారాన్ని సంక్షిప్తంగా వివరించి సందేశాన్ని మలచుకోవడం అన్నింటిని గురించి ప్రార్థించాలి. ప్రార్థన అనగా, దేవునితో మాట్లడడం. ఆయన ఏమి చెబుతున్నాడో వినడం. దైవిక సందేశానికి ఇది కీలకం. ముఖస్తుతి గాని నైపుణ్యంలో శిక్షణ దీనికి ప్రత్యమ్నాయం కాదు. కొన్ని విషయాలను సేకరించి వాటిని దేవుని సందేశాలుగా శ్రోతలకు వినిపించలేము. ఆదినుండి అంతం వరకు మనం నిరంతరం ఆయనతో సంధాన పరచబడి ఉండాలి. నీతో కూర్చోమని నడిపించమని మాట్లాడమని వెలిగించమని అడగాలి. నీవు ఆధ్యయనం చేస్తున్నది నీ జీవితంలో వాస్తవం చేయమని అడుగుము. మానక ప్రార్థించడం సందేశాన్ని సిద్ధపరచుటలో కీలకమైన అంశం (1థేస్స 5:17). నీవు ప్రసంగించే లేఖన భాగం నీకు స్పష్టంగా అర్థం మయ్యేలా చేయుమని, అలాగే నీ శ్రోతలు కూడా స్పష్టంగా అర్థం చేసుకునేలా చేయుమని దేవుని ప్రార్థంచుము (కొలొ 4:4).

దేవుని వాక్యాన్ని ఇతరులకు ప్రకటించాలని నీవు అనుకున్నప్పుడు అది ఆయన సహాయం లేకుండా చేసేపని కాదు అని గుర్తుంచుకొనుము. మనం కేవలం వట్టి మాటలను పలుకగలము. అత్మ ఆ మాటలకు జీవాన్ని అర్థాన్ని ఇవ్వకపోతే అవి వట్టి మాటలే అవుతాయి (1కొరింథీ 13:1).

గుర్తుంచుకొనుము, నీవు సందేశాన్ని సిద్ధపరచుటకు పూనుకున్న ప్రతిసారి పోరాటంలోకి కాలిడు తున్నావు. నీ మొదటి ఆలోచనుండి సందేశాన్ని అందించే వరకు సాతానుడు నిన్ను వెంటాడుతునే ఉంటాడు. ఎవరిని మ్రింగుదునా అని వాడు గర్జించు సింహం వలె తిరుగు చున్నాడు (1పేతురు 5:8). నీవు జీవశక్తినిచ్చే, స్వేచ్ఛ నిచ్చే దేవుని వాక్యాన్ని ఇతరులకు అందించుటకు ప్రయత్నిస్తుండగా వాడు ఊరకనే కూర్చోడు. అతని దయ్యాలు నీ మనస్సును ప్రక్కకు లాగేస్తాయి, నిన్ను ఇబ్బంది పెడతాయి. తికమక పెడతాయి. పాపం, సోమరితనం, కామం, కుటుంబ సమస్యలు, అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులపై నీ దృష్టిని మళ్ళిస్తాయి. గతంలో దేనిని వాడి నీ దృష్టిని మళ్ళించగలిగాడో దానినే సాతాను మళ్ళీ వాడుతాడు. దుష్టుని శక్తిని నీవు ఒంటరిగా తట్టుకోలేవు. అయితే నీలో వున్న దేవుడు లోకంలో ఉన్నవాని కంటె గొప్పవాడు (1యోహాను 4:4).

అలాగే నీ శ్రోతలు దృష్టిని మళ్ళించుటకు కూడా సాతానుడు ప్రయత్నిస్తాడు. కాబట్టి నీ కోసం ప్రార్థించునప్పుడు వారి నిమిత్తం కూడా ప్రార్థించుము. వారి జీవితంలో వినిన వాక్యం ఫలించకుండా ఉండునట్లు వాని మనస్సులో నుండి సత్యాన్ని లాక్కోనిపోతాడు సాతాను (మత్త 13:9). నీ కంటె తెలివిగల శక్తి వంతుడైన శత్రువుతో నీవు పోరాడుచున్నావు. కాబట్టి ప్రతిదినం ప్రతిక్షణం జాగురూకతతో ఉండాలి. విశేషంగా సందేశాన్ని సిద్ధపరచుకునేటప్పుడు, సందేశాన్ని అందించేటప్పుడు, ఈ గ్రంథంలో చెప్పబడిన సూత్రాలను నేర్చుకొని వాడుకొనుటలో నీవు సిద్ధిహస్తుడవు కావొచ్చును గాని నీ జీవితంలో నీవు దేవునితో పూర్తిగా అనుసంధాన పరచబడక పోతే నీ ద్వారా ప్రవహించే ఆయన సన్నిధి శక్తి నీకు ఉండదు.

**2. శాయశక్తుల కృషిచేయుటకు నీవు అంకితం కావాలి**

నీవు సందేశాన్ని ఇవ్వబోయే ముందే దానిని సిద్ధం చేసుకొనుము. చివరి నిముషందాక ఆగకూడదు. కనీసం సందేశాన్ని ఇవ్వబోయే రోజుకంటె

రెండు వారాల ముందే సందేశాన్ని సిద్దపరచుకొనుము. అలాగున సందేశాలను సిద్ధపరచకుండ పాత సందేశాన్ని తిరిగి ప్రకటించాల్సిన పరిస్థితి తలెత్తిదు. లేఖన భాగాన్ని ముందే ఏర్పరచుకొని దానిని అధ్యయనం చేయుటకు ఆలోచించుటకు దానిని గురించి ప్రార్థంచుటకు సమయం అవసరం ఉంటుంది. దేవుడు చెప్పే విషయాలను వినుటకు దేవుడు సజీవ వాక్కును తగిన విధానంలో సందేశాన్ని సిద్ధపరచుకోవలెను. ఎంత ముందుగా సందేశాన్ని సిద్ధపరచకొనుటకు నీవు పూనుకుంటే పరిశుద్ధాత్మాడు నీకు బోదించుటకు అంత సమయం ఉంటుంది. నీవు ప్రకటించక మునుపే నీ జీవితానికి అన్వయించుకొనుటకు కూడా సమయం దొరుకుతుంది.

దేవునికి అసాధ్యమైనదేది లేదని నాకు తెలుసు, ఆయన సమస్తం చేయగలడు గాని నీవు సిద్ధపడకుండానే ఆదివారం చక్కని సందేశాన్ని ఇస్తాడని నమ్మకంతో శనివారం రాత్రి హాయిగా నిద్రపోకుము. నీవు సిద్ధపడుటకు సహాయం చేస్తాడు గాని సిద్ధపడకుండా చక్కటి సందేశాన్ని ఇవ్వడు. ఇల్లాలు ఘుమఘుమలాడే వంటకాన్ని తన ఇంటి వారికి వడ్డించాలనుకుంటే ఏమి సిద్ధపడకుండా, సరకులను సమకొర్చుకోకుండా వంట చేస్తే అదెలాగు సాధ్యమౌతుంది? అలాగే ఆకలితో అలమటిస్తున్న ఆత్మలకు దేవుని వాక్యన్ని వడ్డించే వారి విషయంలో కూడా ఇది సత్యమే.

నేనేమి బోధించబోతున్నానో కొన్ని వారాల క్రితమే నాకు తెలుస్తుంది. కొన్ని సార్లు అంశం మారవచ్చును గాని నా ప్రణాళిక నాకు ఉంటుంది. ఒకేసారి అనేక సందేశాలను సిద్ధపరచుటకు పూనుకుంటాను ఒక సందేశాన్ని సిద్ధపరచేటప్పుడు కొంత అవరోధంగా చిరాకు అనిపించినా వెంటనే వేరే అంశానికి మారిపోతాను. అలాగు ఇంకో సందేశాన్ని ఏర్పాటు చేసుకొనుటకు సిద్ధపడతాను. చివరికి అన్ని సందేశాలు చక్కగా సిద్ధమౌతాయి. బైబిల్ అధ్యయనంలో సమయాన్ని గడపడం ఎంత ప్రాముఖ్యమో నొక్కి చెప్పాల్చిన అవసరం లేదు. అలాగునే ప్రార్థన విషయంలో కూడా ఇతర విషయలను ప్రక్కకు పెట్టాల్సి రావచ్చును గాని దేవుని ప్రాధాన్యత నీ కోసం ఆదిమ సంఘంలో అపోస్తలులు ఆహారాన్ని పంచిపెట్టే పనిలో తీరిక లేకుండా ఉన్నపుడు అలాంటి పని చేయుటకు పరిచారకులను నియమించారు. అదికూడా ప్రాముఖ్యమైన పనే అయినప్పటికీ బైబిలును అధ్యయనం

చేయడం ప్రార్థించడం చాలా ప్రాముఖ్యమైన పని (అపో.కా. 6:1-4). నేడు అది కూడా నిజమే, సందేశాలను సిద్ధపరచుకొనుటకు తేలికైన విధానం ఏదీ లేదు. నీ పనిని శీఘ్రంగా చేస్తుందనే ఉద్దేశంలో నీవు ఒకవేళ ఈ గ్రంధాన్ని ఆశ్రయిస్తే, అది తప్పు. ఎంత ఎక్కువగా ప్రయాసపడితే అంత చక్కటి సందేశం నీకు లభ్యమగుతుంది. సందేశాన్ని ప్రకటించే విషయంలో ఇది వాస్తవం. ఏదైనా చక్కగా చేయాలనుకుంటే తగినంత శ్రమ పడాల్సిందే. మూల్యం చెల్లించుటకు నీవు సముఖంగా లేక పోతే ఈ గ్రంథాన్ని ఇక ముందు చదవాల్సిన పని లేదు ప్రకటించాల్సిన అవసరం లేదు.

### 3. ఒక లేఖన భాగాన్ని ఎంచుకోవడం ద్వారా దృష్టిని నిలపాలి

### ఎ) దేవుడు నీకు ఏమి బోధిస్తున్నాడో దానినే పంచుకొనుము

కొంత మంది కాపరులు ప్రసంగించేందుకు లేఖన భాగాన్ని ఎంచుకొనుటకు కష్టపడతారు. నాకు కూడా కొన్ని సార్లు అలా అనిపిస్తుంది. నేను అధ్యయనం చేయాల్సిన అనేకమైన అద్భుతమైన పంచుకోవలసిన భాగాలు ఎన్నో బైబిలులో ఉన్నవి. అయితే సమస్యేమిటంటే ఒక్క దాని నిమిత్తం మిగతా వాటిని తిరస్కరించాల్సి రావడం ఆ ఒక్క దానిని వాడుటకు నాకు ఎలాగు తెలుస్తుంది? దేవుడు నాతో మాట్లడుటకు ఒక భాగాన్ని లేదా వ్యక్తినో లేదా గ్రంథాన్ని వాడుటకు చూస్తుంటే దానిని నేను ఎంతో విపులంగా చదువుతాను దానిని సందేశానికి మూలంగా వాడుకుంటాను దేవుడు నా జీవితలలో ఒక విషయంలో పని చేస్తూవుంటే ఉండే ఆ విషయాన్ని అధ్యయనం చేసి బోధిస్తాను. దేవుడు పలకగా అలాగు వినడం, ఆయనను మరింత బాగా అలాగు తెలుసుకోవడం ఉపవాసం మున్నగు విషయాలను నా జీవితంలో నేర్చుకోవాలను కున్నాను. నాకు నేనే ఏదో ఒక విషయాన్ని నేర్చుకోవాలనే భారాన్ని దేవుడు నా హృదయంలో పెట్టినప్పుడు, నా ప్రజలతో పంచుకొనుటకు ఆయన నాలో పని చేస్తున్నాడు. మరికొన్ని సార్లు నా ప్రజల అవసరం ఏమిటో దానిని చూపించమని దేవుని కోరుతాను. ఆదరణ ప్రోత్సాహం వారికి అవసరముందని ఆయన నాకు చూపించినప్పుడు నేను యోబు ఎస్తేరు దానియేలును గురించి బోధిస్తాను నమ్మకంగా విశ్వాసంలో కొనసాగే విషయంలో వారికి ప్రకటించాల్సిన అవసరం ఉన్నప్పుడు నేను మోషే యోహాషువ లను గురించి బోధిస్తాను . దేవుని

ఆరాధించుటలో ఏ విధంగా ఎదగాలని నేర్చుకోవాలనుకుంటే దావీదును అధ్యయనం చేస్తాను. వివాహ బంధాన్ని దృఢపరచాలను కున్నప్పుడు ఎఫెసీ 5 అధ్యాయాన్ని ధ్యానం చేస్తాను.

**బి) లేఖన భాగం చిన్నదై ఉండేలా చూడుము**

ప్రకటించుటకు లేదా బోధించుటకు ఒక భాగాన్ని నీవు ఎంచుకున్నప్పుడు సుదీర్ఘమైనదానిని ఎంచుకొనకుము. బైబిలులోని గ్రంథాలనన్నింటిలోనుండి. భాగాలను ప్రకటించుటకు పూనుకొనుము. నీవు ఇంతకు ముందు వాడని లేఖన భాగాన్ని ఎంచుకొనుము. అందరికి తెలిసిన, ప్రసిద్ధమైన లేఖన భాగాలనే మరల మరల ప్రకటించకుము. మన ఆహారంలో వైవిధ్యాన్ని ఎలాగు కోరుకుంటామో ప్రజలు తమ ఆధ్యాత్మికత విషయంలో కూడా వైవిధ్యాన్ని కోరుకుంటారు. తాజాగా సిద్ధపరచిన ఆహారాన్ని అందించుము. వారు ఇంతకు ముందు తినిన దానితో వారికి భోజనం పెట్టకుము.

**సి) హృదయాంతరంగంలోనుంచి ప్రకటించుము**

ప్రజలకు లేదా ప్రజలను ఉద్దేశించి ప్రకటించకుము, నీకు నీవే ప్రకటించుకొనుము 'నీవు, మీరు' అనకుండా "మనము" అని సంభోధించుము. దేవుని వాక్య సత్యం అవసరమైన వారిలో నీవు కూడా ఒకడవని గుర్తుంచుకోనుము. నీవు ఎదుర్కొంటున్న సంఘర్షణ విషయములో యథార్థంగా ఉండుము. నీ సమస్యలను విపులంగా వివరించాల్చిన అవసరం లేదు గాని, నీవు వాటికి అతీతుడవు కావనే విషయాన్ని మరచిపోకూడదు. జీవితం అందరికి కఠినమైనదే. నీ శ్రోతలు ఎలాంటి పరిక్షల గుండా వెళ్తున్నారో తెలుసుకోకుండ నీవు చెప్పేది సరిగ్గా వినుటకు వారికి సహాయ పడగలవు. వారిని ప్రోత్సాహించుము, నీ ప్రజలను తిట్టకూడదు. విమర్శకంటె ప్రోత్సాహానికే ప్రజలు చురుకుగా స్పందిస్తారు. గుర్తుంచుకొనుము, నీవు దేవుని పక్షాన మాట్లాడుచున్నావు గనుక నీ మీద కాక దేవుని మీదే ప్రజలు దృష్టిని నిలిపేలా చూడుము. దేవుని మీద, ఆయన వాక్యం మీదనే దృష్టిని నిలపాలి గాని నీ మీద, నీవు ఏ విధంగా చెబుతున్నావో అనే దాని మీదకాదు. నీతోనే ఆరంభించుము. నీ స్వంత ఆలోచనలను ప్రకటిస్తూ వాటికి బైబిలు వచనాలను ఆధారంగా వాడుకోవద్దు (2 కొరింథీ 4:2). దేవుని వాక్యం ఏమి చెబుతుందో దానినే చేయుటకు నీవు బహు జాగ్రత్తగా ఉండాలి? మరియు

సహాయార్థం **"బైబిలు అధ్యయన విధానం"** అనే గ్రంథాన్ని చదువుము.

నీవు ఏ భాగాన్ని ప్రకటించుటకు లేదా బోధించుటకు ఎన్నుకున్నా, నీకు నీవే అధ్యయనం చేసి, ఆ భాగం నీతో మాట్లాడనిమ్ము, ఆ తరువాతే వ్యాఖ్యానాలను, సందేశాలను చూడుము. మరొకరు ఎంగిలి చేసిన ఆహారాన్ని భుజించకుము. నీ ఆహారాన్ని నీవే నమలి మ్రింగుము. చక్కటి వాక్య ప్రకటన మనసు నుండి కాక హృదయం నుండి వస్తుంది. దేవుని వాక్యం నిన్ను ఆక్రమించుకునేలా నీవు అనుమతినిచ్చినప్పుడు, నీతో మాట్లాడుటకు ఇష్టపడినప్పుడు మాత్రమే నీవు ఇతరులతో పంచుకోగలవు. నీ మనసులోని మాటలే అయితే వారి మనసులోని మాటలుగానే మిగిలిపోతాయి. దేవుని వాక్యం వారి హృదయాలను చేరాలంటే మొదట ఆ వాక్యం నీ హృదయాన్ని తాకనీయాలి. ప్రారంభించుటకు వీలుగా నీ కోసం కొన్ని నమూనా సందేశాలను ఈ గ్రంథం చివరిలో ఉంచాను. అయితే నీ స్వంత అధ్యయనానికి అవి ప్రత్యమ్నాయాలు కాకూడదు. ఇతరులు సిద్ధపరచిన సంక్షిప్త వివరణలు నీ సంక్షిప్త వివరణలు ఎలాగు సిద్ధపరచుకోవాలో నేర్పించుటకు మాత్రమే. ప్రారంభంలో అవి నాకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. అవసరమైన మార్పులు, చేర్పులతో వాటిని స్వేచ్ఛగా వాడుకొనుము. అంతేగాని నీ స్వంత అధ్యయనాన్ని మానుకోవద్దు.

### డి. ఏ భాగాన్ని వాడాలో నీకు తెలియనప్పుడు

ఏ భాగాన్ని ప్రకటించాలో నీకు తెలియనప్పుడు, నీతో మాట్లాడమని నీవు దేవుని ప్రార్థించుము. నీ స్వంత ధ్యాన సమయంలో నీవు బైబిలును చదువుచున్నప్పుడు, దేవుని నడిపింపును జాగ్రత్తగా వినుము. నీవు వాడని అంశాలను, లేఖన భాగాలను గురించి ఆలోచించుము. ప్రజలు తమ జీవితాలలో ఏ సమస్యను ఎదుర్కొంటున్నారో ఎలాంటి లేఖన భాగం వారికి సహాయపడుతుందో ఆలోచించుము. నీ ప్రజలను పోషించే దానిని గురించి ఆలోచించుము అనుదిన జీవన పోరాటాలలో వారికి ఉపయోగపడే అంశాలతో వారిని ప్రోత్సాహపరచుము.

### ఈ. ధారావాహిక సందేశాలను అందించుట మంచిది

ధారావాహికసందేశాలను అందించుట వలన తరువాత రాబోయే అంశాన్ని తెలుసుకొనుటకు సహాయ పడగలవు. మొత్తం బైబిలు గ్రంథాన్ని సిద్ధాంతాలను లేదా వ్యక్తుల జీవితాలను అధ్యయనం చేయవచ్చును. వారం వెంబడి

వారం నీవు ధారావాహికంగా వాక్యాన్ని ప్రకటించవచ్చును. శ్రోతలకు కూడా అంశం (శీర్షిక) ముందుగానే తెలిసిపోతుంది గనుక తేలికగా అనుసరించగలరు. దేవుని వాక్యం నుండి ఘనమైన ఆహారాన్ని వారికి అందిస్తుండగా ప్రజలు కూడా నీ సందేశాన్ని వినుటకు ఆసక్తితో వస్తారు (1కొరింథీ 3:2).

**యఫ్: ప్రసంగాన్ని సిద్ధపరచుకోవాలని నీకు అనిపించనపుడు**

వాస్తవానికి, అది కఠినమైన శ్రమతో కూడిదైననప్పటికీ దేవుని వాక్యాన్ని అధ్యయనం చేయడం దానిని ఇతరులకు తెలుయజేయడం గొప్ప ఆనందాన్నిస్తుంది. అయితే అసలు ప్రసంగాన్ని సిద్ధపరచుకోవడం ఇష్టం ఉండని సందర్భాలు కూడా ఉంటాయి. వాయిదా వేస్తూ పోతాము, మరికొన్ని సార్లు బైబిలును తెరవడానికే భయం వేస్తుంది. అలాంటప్పుడు మనమేమి చేయాలి?

మొదటిగా, నీ జీవితంలో పాపం లేకుండగా చూసుకొనుము. అలాగే నీవు ఎలాంటి సమస్యను ఎదుర్కొంటున్నప్పటికి దేవునియందే నమ్మకము ఉంచుము. నీ జీవితంలో, కుటుంబములో, సంఘంలోను వున్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుము. వాటి పరిష్కారానికి నీవు చేయగలిగినంత చేయుము. తరువాత దేవునికి అప్పగించుము. నీకు దేవునికి మధ్య ఎలాంటి సమస్య లేక పోయినా ప్రసంగాన్ని తయారు చేసుకోవాలనిపించకపోవచ్చును దానికోసం సమయం దృష్టిపెట్టుట ఉంటుంది. మరియు కఠనమైన శ్రమ అవసరం ఉంటుంది. శరీరము వీటిని వ్యతిరేకిస్తుంది. అలాగే సాతాను కూడా వ్యతిరేకిస్తాడు. తరచుగా అది ఆధ్యాత్మిక పోరాటం కాబట్టి మనం ముందుకు కొనసాగుటకు దేవుని ఆత్మ నియంత్రణ క్రింద ఉండాల్చిన ఆవశ్యకత ఉంది. దేవునికి విధేయులమై ముందుకు సాగిపోవాలి. నీ కోసం నీ భార్య పోషకాహారాన్ని సిద్ధం చేయాలని ప్రతిరోజు ఆమెకు అనిపించక పోవచ్చును గదా! అనుకున్న అనుకోకపోయినా వంట చేయక తప్పదని వంట చేస్తూనే ఉంటుంది. అలాగే ప్రసంగం చేయాలనిపించకపోయినా, ప్రసంగాన్ని సిద్ధం చేసుకోవాలనిపించినా, అనిపించకపోయినా చేయుటకు పూనుకోవాలి.

అధ్యయనం చేయుటకు నీకు దేవుని సహాయం అవసరం ఉందనే విషయాన్ని ప్రార్థన పూర్వకంగా దేవునికి తెలియజేయడం మరిచి పోకూడదు.

మంచి స్నేహితుల, విశేషంగా మరో కాపరితో మాట్లాడుము, నీ కోసం ప్రార్థించమని అడుగుము, కొన్నిసార్లు నూతనమైన లేఖన భాగం లేదా అంశం నిన్ను ప్రేరేపించవచ్చును. అయితే నీకు నీవే బలవంతంగా అధ్యయనానికి పూనుకోవాలి. వాయిదా వేయకూడదు, ప్రత్యామ్నాయాలను వెదక కూడదు. బైబిలు తెరచి చదవడం ఆరంభించుము, నీవు వింటూ ఉండగా దేవుడు నీతో మాట్లాడును. గొర్రెలను మేపుటే కాపరి పొందిన అతి గొప్ప ఆజ్ఞ (యోహాను 21:17). కాపరులుగా, బోధకులుగా మన బాధ్యతలను నెరవేర్చుటకు మనం చక్కగా చేయవలసిన పని ఇది (మత్తయి 25:21, 2 తిమోతి 4:7).

**జి) ఒక ప్రసంగాన్ని సిద్ధం చేసుకొనుటకు ఎంతకాలం పడుతుంది?**

ఎంతకాలం పడుతుందో చెప్పాలంటే అందుకు దోహదం చేసే అనేక విషయాలను పరిగణలోకి తీసుకోవాలి – ఎంతకాలం నీవు బైబిలును అధ్యయనం చేస్తున్నావు, సందేహాలను, పాఠాలను వ్రాయుటలో నీకు ఎంత అనుభవం ఉంది. గతంలో నీవు బైబిలును అధ్యయనం చేసినప్పుడు చక్కని నోట్స్‌ను తయారు చేసుకొని ఉంటే, అది ఇప్పుడు నీకు ఉపయోగపడుతుంది, సమయం ఆదా అవుతుంది. ఏదైనా మంచి చేయాలంటే సమయం కావాలి. మన సందేశాన్ని తయారు చేయుటకు శాయశక్తుల కృషి చేసినప్పుడు మనం దేవుని, ఆయన వాక్యాన్ని గౌరవించిన వారమౌతాం (2 తిమోతి 2:15).

నీవు ఉత్సాహంగా ఉల్లాసంగా ఉన్న వేళ అధ్యయనానికి పూనుకుంటే చక్కగా నోట్స్ తయారు చేసుకోవచ్చును నా విషయానికి వస్తే అది ఉదయ కాలం, అనేకులకు కూడా ఈ సమయం అనుకూలమే. ఈ సమయములో మనసు ప్రశాంతంగా ఉంటుంది. ఆలోచనలు కూడా ఎక్కువగా ఉండవు మనం అధ్యయనం చేస్తున్నా లేఖన భాగాలోంచి దేవుడు మాట్లాడుచుండగా చక్కగా వినగలం. అంతరాయాలు లేకుండా చూసుకొనుము, తొందర పాటు కూడా వద్దు. ఒక సందేశాన్ని సిద్ధం చేసుకోవాలంటే కనీసం 10–15 గంటల కాలం పడుతుంది. నీకు బాగా అర్థమైన లేఖన భాగంలోని సందేశాన్ని తయారు చేసుకోవడానికి తక్కువ కాలం పట్టవచ్చును గాని కఠినమైన క్రొత్త లేఖన భాగాన్ని వాడుతూ సందేశాన్ని సిద్ధం చేసుకోవాలంటే ఎక్కువ కాలం పడుతుందని గుర్తుంచుకొనుము,

దేవుని వాక్యాన్ని నేర్చుకోవడం దానిని ఇతరులకు అందించాలని సిద్ధపరచుకోవడం ఆధ్యాత్మిక పోరాటం. శరీరము మరియు సాతాను వ్యతిరేకించడం, ఆటంకాలు కల్గించడం మానవని గుర్తించుకొనుము.

## హెచ్. సందేశం ఎప్పుడు ముగించాలో తెలుసుకోవడం

సందేశం పూర్తి అయ్యే సమయం ఒకటి వస్తుంది. వివరాలను మరోసారి పరిశీలించుకుంటూ పదాలను వాక్యాలను సరిచేసుకుంటూ ఉండాలి. మరో సందేశాన్ని సిద్ధం చేసుకోవలసిన అవసరత ఉండవచ్చును గాని ముందు ఇప్పుడు తరువాత చేస్తున్న సందేశాన్ని పూర్తిగా వ్రాసుకొని ముగించుము.

నీ సందేశం పూర్తి అయ్యిందని ఎలాగు తెలుసుకొంటావు? నీవు క్రమంగా వాక్యాన్ని ప్రకటిస్తూపోతే ఈ నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకుంటావు. నీవు మంచి సందేశానికి సంపూర్ణమైన సందేశానికిగల తేడాను గుర్తుంచడం నేర్చుకోవాలి. కొన్ని సందేశాలు మాత్రమే పరిపూర్ణమైన శ్రేష్టమైన సందేశాల కోవలోకి వస్తాయి. శ్రోతలు వింటున్నప్పుడు , వారు వెళ్ళి పోయిన తరువాత కూడా ప్రోత్సాహించబడేలా దేవుని ప్రజలకు మంచి సందేశాన్ని వినిపించుటకు సిద్ధపడుము. అప్పుడు దేవుడు సమస్తాన్ని అనుకూల పరుస్తాడు. ఇంకా ఏమైనా కలపాల్సి వస్తే తగిన స్ఫూర్తినియ్యమని దేవుని ప్రార్థించుము. నీవు సిద్ధపరచుకున్న సందేశం నీ మనస్సులోను హృదయములోను స్థిరపడునట్లు ఇంకా దేవుడు ఏమైనా బయలుపరిస్తే వాటిని కూడా పొందుపరచుకునేలా అనుకూలంగా ఉండుము.

## ఐ. ఒక సందేశానికి ఎంత సమయాన్ని తీసుకోవాలి?

ప్రజలు ఎంత ఎక్కువ సేపు శ్రద్ధపెట్టగలరో దానికి కొంచెం తక్కువ సమయంలో ముగించబడేదై ఉండాలి. శ్రోతలు ఇక చాలు అనుకునేదాని కంటే ముందే నీ సందేశాన్ని ముగించాలి. వారు విసిగి పోయాక నీవు ఎంత మొత్తుకున్న లాభం లేదు. ఆహారాన్ని తిరిగి వండితే ఏ విధంగా నిరుపయోగమౌతుందో అలాగే సందేశం కూడాను. ఒక సారి పౌలుకు కూడా ఇలాగే జరిగింది (అ.కా. 20:7-9). అతడు వారికి చెప్పాల్సిందెంతో ఉండెను అతడు తప్పుచేశాడని నేను చెప్పను అతడు దేవునిచే నడిపంచబడెను. గాని పౌలు చెప్పుతూ ఉండగా వింటూ ఒకడు నిద్రలో మేడ గది కిటికీలోనుండి క్రింద పడిపోయాడు.

అటూఇటూ ఊగిసలాడకుండా ముఖ్య విషయంమీద దృష్టిని పెట్టి

సుదీర్ఘంగా మాట్లాడకుండా తక్కువ సమయంలో ముగించుము. అన్ని విషయాలను ఒక సందేశాంలో చెప్పాల్చిన అవసరం లేదు. మరో సందేశంలో దానిని చెప్పవచ్చును. ఒకసారి భోజనాన్ని తగినంతనే భుజించగలము గదా! అలాగే ఆధ్యాత్మిక ఆహారాన్ని కూడా కొంత పరిమాణంలోనే స్వీకరించగలము. నీ బోధ తాజాగాను ఉంటుంది. ఆకలి ఎక్కువగాఉంటే తరువాత కూడికలో నీవు చెప్పేవి వినుటకు ఆసక్తిని కనబరుస్తారు. నీ శ్రోతల నాడిని కనిపెట్టుటకు నేర్చుకొనుము. వారు కూర్చునే విధానం, తదేకంగా చూసే చూపు శ్రద్ధగా వింటున్నారనే భావన వారి ఆసక్తి స్థాయిని వివరిస్తుంది. వారు వినుటకు ఆసక్తిని చూపనప్పుడు దేవుని సత్యాలను బోధిస్తే వారికేమి ఉపయోగం ఉండదు.

నా పరిచర్యలో నేను సుమారు 10వేల సందేశాలను ఇచ్చివుంటాను. కేవలం 30నిముషాల వ్యవధిలోనే నా సందేశాన్ని ముగిస్తాను. మహా అయితే 45నిముషాలు. ఎప్పుడైన ఒక గంట సేపు ప్రసంగిస్తే, అలాంటి సమయంలో శ్రోతలు గ్రహించేది కొద్ది మాత్రలోనే. దృశ్యాలను చూపిస్తూ బోధిస్తాను, అలాగే మధ్యలో వారిని లేపి నిలుచోమని చెప్పి ప్రసంగాన్ని కొనసాగిస్తాను. అయితే 45 నిముషాలు సరైన సమయం. నీ శ్రోతలు లేదా ప్రేక్షకులు ఏ విధంగా వింటున్నారో గమనించుము, దాని ప్రకారం నీ సమయాన్ని సర్దుబాటు చేసుకొనుము.

**జె) నీ సందేశాన్ని వ్రాసి పెట్టుకొనుము**

సందేశాన్ని వ్రాసి పెట్టుకొనుటకు ఎక్కువ సమయం పడుతుంది. అయినా ఫర్వా లేదు, ఇది ఎంతో ఉపయోగకరం. నీ ఆలోచనలను స్పష్టంగా వివరించుటకు సరైన పదాలను ఎంపిక చేసుకొనుటకు ఇది సహాయపడతుంది. ప్రతి సందేశాన్ని వ్రాసుకోవలసిన అవసరం లేదు కొందరు అలాగు చేస్తారు. నీవు క్రొత్తగా ప్రసంగాలు చేస్తున్నప్పుడు ఈ విధానం ఉపయోగకరంగా ఉంటుంది. కఠినమైన సందేశాన్ని అందించేటప్పుడు అంశాలను వ్రాసికొని సిద్ధపడడం శ్రేష్టం.

సందేశాన్ని వ్రాసుకోవడం మంచిదే దానిని ప్రజలకు ఉన్నదున్నట్లు చదివి వినిపించడం మంచిది కాదు. వారితో వ్యక్తిగత హావభావాలతో మాట్లాడకుండా నీవు కేవలం వ్రాసింది చదివితే శ్రోతలలో ఆసక్తి తగ్గిపోతుంది, దిక్కులు చూడడం మొదలు పెడతారు. మొత్తం సందేశాన్ని వ్రాసుకోకపోయినా, ముఖ్యమైన ఆలోచనలను వ్రాసుకొనుము నీవు ఏమి చెప్పబోతున్నావో ఎలా చెప్పబోతున్నావో

తెలుసుకొని ఉండాలి. ఎందుకంటె ప్రజల శ్రద్ధను ఆసక్తిని ప్రసంగం సమయం అంతా కొనసాగేలా చూడలి. ఉపోద్ఘాతాలు, ముఖ్య అంశాలు మరియు ముగింపు ఈ మూడింటిని సరైన సమయంలో సరైన రీతిలో క్రమాను సారంగా వాడాలి.

**కె) శాయశక్తులా ప్రయత్నించుము గాని సంపూర్ణతను ఆశించకుము**

బ్యాట్ బాల్ ఆటను ఆడే టప్పుడు ప్రతిసారి బంతిని స్టేడియం బయటికి కొట్టాలని ప్రయత్నిస్తారు. అయితే అన్ని సార్లు బంతిని బయటకి కొట్టలేరు ఎప్పుడో ఒకప్పుడు అలా జరుగుతుంది. కొన్నిసార్లు బ్యాట్ బంతిని కూడా తాకదు. అయితే శ్రేష్టమైన బ్యాట్స్‌మెన్ బంతిని అతను బయటికి కొట్టాలని ప్రయత్నించడు. బంతి బ్యాట్‌తో తాకుతాడు, పరుగులు అవే వస్తాయి. ఇలాంటి వారి వలన జట్టు విజయం సాధిస్తుంది. సందేశాన్ని సిద్ధపరచుకునే విషయంలో కూడా ఇది నిజం. చక్కగా తయారు చేసుకున్న సందేశాలు చాలా చక్కగా ప్రజల మీద ప్రభావాన్ని చూపిస్తాయి. అయితే అది అన్ని సార్లు విజయవంతం కాదు. ప్రతిసారి అలాంటి సందేశాలనే తయారు చేసుకోవాలని ప్రయత్నించడం వలన నిష్పృహకు గురౌతాం, నిరాశ పడతాం. అయితే దేవుని సత్యం మీద ఆధారపడి సందేశాన్ని సిద్ధం చేసుకొనుటకు ప్రయత్నిస్తే మన హృదయాలను తాకిన విషయాలను మన శ్రోతలకు వినిపించాలని భావిస్తే అప్పుడు మనం నిలకడగా మంచి సందేశాలతో మన ప్రజలను పోషించగలం. దేవుడు కోరుకునేది ఇదే. పేతురు ఒక పెంతుకోస్తు సందేశాన్నిచ్చాడు. మిగతావారు దేవుడు వారిని వాడుకున్నట్లు ఎన్నో విషయాల మీద వివిధ సందేశాలను అందించారు.

మనం సందేశాన్ని సిద్ధపరచకునేటప్పుడు చెప్పబోయే లేఖన భాగం మీదే దృష్టిని నిలపాలి. అయితే మనం దృష్టిని నిలపాల్సింది కేవలం లేఖన భాగంమీద మాత్రమే కాదు, శ్రోతల మీద కూడా ఉంచాలి. ఆహారం చక్కగా అందరికి సిద్ధపరచాలి. అయితే అది ఆ సమయంలో వారికి పోషకాహారమై ఉండాలి.

## బి) ప్రజల మీద దృష్టిని నిలుపుట ద్వారా

**1. యేసు, పేతురు, పౌలు ప్రజలు అవసరాలను బట్టి ప్రకటించారు**

**ఎ) ప్రజల అవసరత మీద దృష్టినిలిపే విధంగా యేసు ప్రకటించెను**

యేసు తన శిష్యులను తన యొద్దకు వచ్చిన వారితోను అనేక సార్లు

మాట్లడెను సువార్తల నన్నింటిలో చిన్న చిన్న ఉదాహరణలు ఇవ్వబడినవి గాని మన కోసం రెండు ప్రసంగాలు మాత్రమే నమోదుచేయబడినవి: కొండ మీద ప్రసంగం (మత్తయి 5–7) అందరికోసము మరియు ఓలివ కొండ మీద ప్రసంగం కేవలం తన శిష్యుల కోసము (మత్తయి 24–25 అధ్యా). ప్రతి సందేశం భిన్నంగా ఉండెను గాని అయితే ప్రతి అంశం కూడా శ్రోతలు అవసరతలను దృష్టిలో పెట్టుకొని చెప్పబడెను. వారికి తన రాజ్యన్ని అందించినప్పుడు వారికి తానేమి ఇవ్వబోతున్నాడో తానేమై ఉన్నాడో వారికి వివరించెను రెండవ ప్రసంగం భవిష్యత్‌లో ఏం జరగ బోవుచున్నదో అని తన శిష్యులు అడిగిన ప్రశ్నకు స్పందనగా అది చెప్పబడెను. ఆయన మాట్లాడిన ప్రతిసారి తన శ్రోతల అవసరాలే తన ప్రసంగ పాఠం యొక్క ముఖ్యంశంగా ఆయన చేర్చి బోధించెను. నికోదేముతో అతినికి రక్షణ అవసరతను గురించి మాట్లడినప్పుడు (యోహాను 3 అధ్యా) భిన్నంగా వ్యవహరించెను సమరయ స్త్రీతో బావిదగ్గర మాట్లడిన తీరు భిన్నంగా ఉండెను. వారికి మౌలికంగా ఒకే విషయాన్ని బోధించినప్పటికీ ధర్మాశాస్త్రాన్ని తూచా తప్పకూండా పాటించే యూదా పాలకుడు ఒకరైతే మరోకరు సమరయ స్త్రీ ఇద్దరికి రక్షణ ఆవశ్యకతను బోధించాడు గాని విధానం భిన్నంగా ఉండెను.

**బి) పేతురు ప్రకటనకూడా ప్రజల అవసరాల మీదే దృష్టిని నిలిపెను**

మన కోసం బైబిలలో పేతురు ప్రసంగాలు ఎన్నో నమోదు చేయబడినవి మొదట పెంతుకొస్తు ప్రసంగం (అ.పో. 2:14–39). దేవాలయం దగ్గర బిక్షమొత్తుకొను వానితోను జనసమూహముతోను మాట్లడెను (అకా 3:11–4–4). మొదటి సారిగా బంధింపబడినప్పుడు మాట్లడెను (అ.కా. 4:8–12). రెండవ సారి బంధింపబడినప్పుడు మాట్లడెను (అ.కా. 5:29–32).కొర్నెలీ ఇంటి యొద్ద మాట్లడెను (అ.కా 10:34–43). మొదటి సందేశం యూదులకు చివరికి అన్యులకు కోర్నేలీతో మాట్లడెటప్పుడు పేతురు పాత నిబంధనలోని లేఖన భాగాలను చెప్పలేదు అయితే పెంతుకొస్తు నాడు యూదులను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో పాత నిబంధనలోని వాక్యాలను వివరించాడు. ప్రతి ప్రసంగంకూడా శ్రోతల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేసినదే. తన శ్రోతలెవలో పేతురుకు బాగా తెలుసు గనుక వారిని ఉద్దేశించి తన ప్రసంగం చేసెను.

**సి) పౌలు ప్రకటన కూడా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని చేసెను**

పౌలు 12 సార్లు ప్రసంగించినట్లు అ.కార్యాలలో వ్రాయబడెను. దమస్కులో (9:20) సలమోస్ (13:5) పిసిడియాలోని అంతియొకయలో (13:41–44)13:44–48), ఈకోనియాలో (14: థేస్సలోనికయ (17:1–4) బెరయ (17:10–14) ఏథేన్స్ (17:17) కొరింథీ 18:4) ఎఫెసీ (18:19–19 8) మరియు గృహ నిర్భంధంలో ఉన్నప్పుడు (28:17–29). కచ్చితంగా ఇంకా ఎన్నో చోట్ల ప్రకటించి ఉండవచ్చును మన బైబిలులో చేర్చబడిన ఆయన వ్రాసిన పత్రికలు కూడా ఆయన ప్రసంగాలుగా భావించ వచ్చును ఎందుకంటె అవి పాఠకులను చేరుటకు వ్రాయబడెను.

అన్యులతో పౌలు మాట్లడి నప్పుడు (లుస్త్రలో అకా 14:8–20 ఏథెన్స్ 17:22–34) సందేశం భిన్నంగా ఉండెను అయితే తనపైన నియమించబడిన అధికారి అన్యుడైనప్పుడు ఆయన మాట్లడిన తీరు భిన్నంగా ఉండెను (ఫిలిప్పు అ.కా. 24:10–25) మిగతా సమయంలో వ్యక్తిగత జీవితాన్ని సాక్ష్యంగా పంచుకొనె శ్రోతలు తెలుసుకోవలసిన అవసరం ఉందని ఎరిగి (యెరూషేలేము జన సమూహాములకు ( అ.కా 22:1–29 )అగ్రిప్ప రాజు (అ.కా. 26:1–32)

పౌలు యొక్క పూర్తి ప్రసంగాన్ని పిసిడియాలోని అంతియొకయ సమాజ మందిరంలో చేసినదని పేర్కోన వచ్చును అకా 13:16–41 పౌలు యొక్క ఇతర ప్రసంగాలను లూకా అ.కా గ్రంధంలో వ్రాయలేదు ఎందుకనగా పైన పేర్కోన బడిన ప్రసంగం విలక్షణమైనది నిర్మాణంలోను విషయంలోను. అయినా ప్రతి సందేశం శ్రోతల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేయబడెను. పిసిదియలోనున్న అంతి యొకయలో (అ.కా.13:16–41) యూదులలో యూదల చరిత్రను గురించి ప్రస్తావించాడు. వారికి తెలిసిన సంగతేగనుక అంగీకరించారు (అ.కా13:16–23) గాని ఏథెన్స్‌లో (అ.కా. 17:22–34, ఆయన అన్యులతో మాట్లాడుతూ వారికి యూదుల చరిత్ర ఇష్టం ఉండదు గనుక పౌలు దేవుడు మానవుని రక్షణ నిమిత్తం ఏవిధంగా వెదకు చున్నాడో అని తన ప్రసంగాన్ని ఆరంభించాడు. (అ.కా. 17:22–34). లుస్త్రలో దేవుడు నిరంతరం సూర్యునిలో, గాలిలో, వర్షంలో మరియు ప్రకృతి ఎదుగుదలో ఏ విధంగా పని చేస్తున్నడో దాని మీదే దృష్టిని

నిలిపెను (అ.కా. 14:15-17). తన శ్రోతల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ప్రసంగం చేసాడు.

**డి) ఇతరుల ప్రకటనలు కూడా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేయబడెను.**

నూతన నిబంధనలో ఇతరులు చేసిన ప్రసంగాలు కూడా గలవు ఉదా: అ.కా. 7వ అధ్యాయంలో స్తెఫన్ మత నాయకులలో తర్కించబడిన యేసే మెస్సీయా అని ప్రకటించెను. శ్రోతల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అతని మాటలు ఉండెను అవి వారికి అన్వయించబడెను అలాగే అకయలో అపోల్లో యూదులతో మాట్లడినపుడు (అ.కా. 18:6-28). అతను కూడా తన మాటలను ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాడెను.

అలాగే హెబ్రీ గ్రంధకర్త ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సందేశాలను అందించెను. యేసు నుండి యూదా మతంలోనికి మరలుటలోని అపాయాన్ని గురించి వారిని హెచ్చరించెను (హెబ్రీ 4:14-16 10:19-21). అలాగే పాత నిబంధన ప్రవక్తలు కూడా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మాట్లడారు. విశేషంగా భక్తి హీనులు పశ్చాత్తాప పడి దేవుని వైపు మరలి రావలసిన అవసరాన్ని అదేవిధంగా భక్తిపరులకు గల నిరీక్షణ ఆదరణ గురించి వారు మాట్లడారు.

**ఈ) మనకోసం పాఠాలు బైబిలులో అనేక రకలైన ప్రసంగాలు ఉన్నాయి**

కొన్ని అవిశ్వాసులను ఉద్ధేశించి చేయబడినవి (అ.కా. 2,3,13) లేదా అవిశ్వాసులైన అన్యులను ఉద్దేశించి (అ. కా17) అలాగే విశ్వాసులను ఉద్దేశించి (అ .కా 20) అవి పేతురు, పౌలు మిగాతా వారిచే చేయబడినవి గాని వారంతా శ్రోతల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేశారు. మనం ప్రకటించునప్పుడు మనం వాడే లేఖన భాగాన్ని అర్థం చేసుకోవాలి. అంతేగాక వారి అవసరాలు, గాయాలు, నిరుత్సాహాలు, భయాలు, సందేహాలు, సంఘర్షణలపై దృష్టిని నిలపాలి.

**2. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రకటించాలి**

**ఎ) ప్రజల అవసరాల మీద దృష్టిని నిలపాలి**

మనం దేవుని ప్రేమిస్తున్నాము గనుక అయన సత్యాన్ని ఇతరులకు తెలియజేయాలని కోరుతున్నాడు గనుక మనం ప్రకటిస్తున్నాయి. ఇతరులతో

పంచుకునే శ్రేష్టమైన సమాచారం (వార్త) మన దగ్గర ఉంది దానిని పంచుకోవడం లోనే ఆనందం ఉంది. అంతేగాక మనం దేవుని ప్రజలను ప్రేమిస్తున్నాము గనుక మనం ప్రకటిస్తున్నాం. మనం సేవించే ఈ అద్భుతమైన ప్రభువును రక్షణను ఇతరులకు తెలియజేయాలని కోరుతున్నాం. తన బిడ్డలు ఎదగాలని, వారిని సంరక్షించాలని, వారికి శిక్షణ ఇవ్వాలని తల్లి ఏ విధంగా అంతరంగంలో ప్రేరణ కలిగి ఉంటుందో అలాగే దేవుడు తన కిచ్చిన బిడ్డలను కాపరి చూస్తాడు. సణగడం, తిట్టడం, విమర్శించడం, తప్పులు ఎత్తి చూపడం వలన బిడ్డలు ఆరోగ్యవంతులగా ఎదగరు. అలాగే నీవు సేవించే నీ ప్రజలకు కాడా ప్రయోజనం ఉండదు (ఎఫెసీ 4:15). ప్రేమతో సత్యాలను పలకవలెను, దేవుడు కాడా మనకు అలాగే బోధిస్తాడు, గనుక అదే విధానాన్ని మనం పాటించాలి.

ప్రకటించడం లేదా బైబిలను బోధించడం థియోలాజికల్ కాలేజీలలో క్లాసులో బోధించినట్లు కాదు. అక్కడ బోధించడంలో ఉద్దేశం, బైబిలు గురించి ఎక్కువ వాస్తవాలను, సత్యాలను వారు నేర్చుకోవాలని. ప్రకటించు లేదా బోధించు మనకు అది మొదటి భాగము, అయితే తరువాత వారికి బోధించిన సత్యాలను వారు ఏ విధంగా అర్థం చేసికొని అన్వయించుకునేలా వారిని ప్రేరేపించడం మన కర్తవ్యం. జీవితంలో మార్పును తీసికొని వచ్చుటకు మనం ప్రకటిస్తాం. కేవలం సత్యాన్ని తెలియజేయడమే కాదు వారు చేయాల్సిందేమిటో వారికి మనం చెప్పాలి. ఎందుకు ఎలాగు చేయలో కూడా చెప్పాలి. తరువాత తమకు తాముగా ఆలోచనచేయునట్లు వారిని ప్రోత్సాహిస్తాం, ప్రేరేపిస్తాం. యేసు మరియు ఇతరులు చేసింది ఇదే.

మన ప్రజల పట్ల దేవునికి ఎంతో శ్రద్ధ ఉంది. అందుకే వారికోసం సిలువమీద చనిపోవుటకు ఆయన భూమి మీదికి వచ్చాడు. ఆయన వలె మనం కూడా వారి పట్ల శ్రద్ధను కనబరచవలెను. సందేశాలు ప్రజలను ప్రభావితం చేయుటకు లేదా వారి తప్పులను ఎత్తి చూపుటకు మాత్రమే కాకూడదు గాని యేసు వలె వారు మారునట్లుగా వారికి సహాయం చేయాలి (2 తిమో 2:1–2; మత్త 28:19–20).

**బి) ప్రజల అవసరాలను ఏ విధంగా తెలుకుకోవాలి**

అధ్యయనం చేయుట ద్వారా మనం బైబిలు లేఖన భాగాన్ని అర్థం

చేసుకొంటాం. ఆ భాగాన్ని జాగ్రత్తగా పరిశీలించుట ద్వారా ఆ భాగంలో వున్న విషయాలను గమనిస్తాం. అలాగే మన ప్రజల అవసరాలను కూడా అర్థం చేసుకోంటాం, వారితో కలిసి మాట్లడుతాం, వారు చెప్పేది వింటాం. వారు ఎలాగు చేస్తున్నారో తెలుసుకుంటాం, వారి జీవితాలలో జరుగుచున్న విషయాలను అడిగి తెలుసుకుంటాం. వారిని ప్రశ్నిస్తాం. దేవుని జ్ఞానం కోసం ప్రార్థిస్తాం (యాకోబు 1:5). ప్రజల బాధలను విని అర్థం చేసుకొనుము. దేవుని పరిశు ద్ధాత్మ మాటలను కూడా వినాలి. తల్లిదండ్రులు తమ ప్రతి బిడ్డ బలాలను బలహీనతలను ఏ విధంగా తెలుసుకొని వారిని కాపలా కాస్తు ఉంటారో కాపరి కూడా తన కాపుదలకు అప్పగంచబడిన ప్రజల విషయంలో కూడా జరిగించాలి.

## సి. లేఖన భాగాన్ని మరియు ప్రజల అవసరాలను ఒక చోటికి తీసుకొనిరావాలి

### 1. ప్రతి భాగంలో ఒక ముఖ్య తలంపు ఉంటుంది

ప్రతి పాఠం లేదా సందేశం లేదా ప్రసంగం చక్కగా అభివృద్ధి చేయబడిన ముఖ్య తలంపు ఉండాలి. చెప్పే ప్రతి మాట ఆ ముఖ్య తలంపుకు నేరుగా సంబంధం కలిగి ఉండాలి. ఇది సందేశం యొక్క సారాంశముయొక్క లక్ష్యం. తాను చేరుకోవలసిన లక్ష్యం ఏమిటో ప్రసంగీకునికి తెలియాలి. తన సందేశంలో లక్ష్యాన్ని శ్రోతలకు తెలియజేయాలి. దానిని ఇతరులతో చెప్పేముందు ప్రసంగీకుని మనస్సులో స్పష్టత ఉండాలి. తనకే స్పష్టత లేకపోతే శ్రోతలు స్పష్టంగా వినలేరు. నీకు కచ్చితమైన తలంపు లేకపోతే నీవు సాధించాలనుకున్న లక్ష్యం ఏమిటో ఎలాగు తెలుస్తుంది? దేవుని వాక్యంతో శ్రోతలకు నమ్మకంగా పోషకాహారాన్ని ఎలాగు అందించగలవు?


అనేక విషయాల ప్రస్తావిస్తూ అనేక అంశాలతో కూడిన ఎన్నో సందేశాలను విని ఉంటాం. యేసు నందు నమ్మకం ఉంచడం గురించి, దశమ భాగం చెల్లింపును గురించి, సాక్ష్యం ఇచ్చుటను గురించి, ప్రార్థించుటను గురించి, ఆదివారం క్రమంగా మందిరానికి రావడం గురించి, ప్రసంగీకుడు ఒకే ప్రసంగంలో చెప్పాడనుకోండి అది శ్రోతలను తికమక పెడుతుంది, గురి లక్ష్యం లేనిదిగా ఉంటుంది. ప్రసంగీకుడు చెప్పదలచుకున్నది ఏమిటో నిర్థిష్టంగా తెలియజెప్పలేక పోతాడు. ప్రసంగీకుడు

దృష్టి నిలుపలేని అంశాలు ఆ ప్రసంగంలో ఉన్నవి. ఆచరణలో పెట్టే ఒక్క అంశం కూడా ఆ ప్రసంగంలో లేదు. అది గురి లేకుండా తుపాకిని పేల్చినట్లుగా ఉంటుంది. గురి కలిగి పేల్చిన తుపాకి గుండులా ప్రసంగం ఉండాలి.

బైబిల్ రచయితలు తమ గ్రంథాలను వ్రాసినప్పుడు, ప్రతి గ్రంథానికి ఒక ముఖ్య తలంపు, ప్రతి లేఖన భాగానికి ఒక తలంపు ఉండేవి. ప్రతి లేఖన భాగం యొక్క ముఖ్య తలంపు ఆ అధ్యాయం లేదా విభాగం యొక్క ముఖ్య తలంపుకు అనుసంధానం చేయబడి ఉంటుంది. ఉదా: గలతీ పత్రికలో క్రీస్తు దాస్యాన్ని కాక స్వతంత్ర్యాన్నిస్తాడని పౌలు ప్రజలకు చూపించుటకు వ్రాశాడు. మొదటి రెండు అధ్యాయాలలో యేసు ద్వారా దేవుడు తనకు ఏ విధంగా స్వతంత్రాన్నిచ్చాడో పౌలు చెబుతాడు. అలాగే క్రైస్తవులను దాస్యం క్రిందకు తెచ్చుటకు కాక స్వతంత్రులను చేయు ఉద్దేశంతోనే వారికి వ్రాస్తున్నాని చెప్పాడు. మూడు, నాలుగు అధ్యాయాలలో ఎలాగు ధర్మశాస్త్రం, దాస్యం స్వేచ్ఛను ఇవ్వలేక పోయాయో వివరిస్తాడు. ఇక్కడ తన స్వంత అనుభవాన్ని పేర్కొంటాడు (3:1-5); పాత నిబంధనను (3:6-14); దేవుని వాగ్దానాలను (3:15-22); మిగతా ఋజువులతో తాను చెప్పే విషయాన్ని సమర్ధించుకుంటాడు. చివరి రెండు అధ్యాయాలలో మన జీవితాలలో స్వతంత్ర్యం యొక్క ప్రభావాలను వివరిస్తాడు. స్వతంత్రం అంటె ఏమిటో వివరిస్తాడు. నేను వ్రాసిన **"బైబిల్ సంక్షిప్త వివరణ"** లో బైబిల్ లోని ప్రతి గ్రంథం యొక్క ముఖ్య తలంపును ఇది ఇతర గ్రంథాల ఆలోచనకు ఇది ఎలాగు అనుబంధాన్ని కలిగి ఉందో వివరించాను. మన ప్రసంగాలు పాఠాలు కూడా ఇలాగే ఉండాలి. నీవు ప్రకటించక ముందు బోధించక ముందు ఒకే వాక్యంలో నీ ముఖ్య తలంపును చెప్పాలి. అప్పుడు నీవు బోధించాక వారు ఏమి నేర్చుకోన్నారో చెప్పుమని అడిగినప్పుడు వారు నీవు చెప్పిన ముఖ్య తలంపును గుర్తుపెట్టుకోగల్గితే నీవు విజయం సాధించినట్లే.

ఒక చిత్రకారుడు ఒక బొమ్మను గీస్తే చూసే వారికి అది ఏ బొమ్మో గుర్తుపట్ల గల్గేంత స్పష్టంగా ఉండాలి. స్పష్టంగా లేనప్పుడు ఎవరికి తోచిన అర్థాన్ని వారు చెప్పే అవకాశం ఉంటుంది. కాపరులముగా మాటలతో చిత్రాలను గీస్తాము. ఆ మాటలు మనం చెప్పదలచుకున్న ముఖ్య తలంపును స్పష్టంగా తెలియజేయాల్సి ఉంటుంది.

పేతురు పెంతుకొస్తు రోజున మాట్లాడినప్పుడు అతని ముఖ్య తలంపు యేసు క్రీస్తు (అ.కా.2). ఆయన మీదే దృష్టిని నిలిపెను. పేతురు పౌలు నిబంధన లేఖన భాగాలను వక్కానించాడు ఎందుకంటే శ్రోతలు అవి దేవునిచే వ్రాయబడిన వని, వాటితో ఆయన అధికారం కలదని తెలుసు. యోవేలు 2:28 (అ.కా. 2:17); దావీదు కీర్తన 16లో (అ.కా. 2:25–28); కీర్తన 110 (అ.కా. 2:34) వాడి మెస్సీయాగా ఉండుటకే భూమి మీదికి వచ్చిన దేవుడే యేసు అని తన ముఖ్య తలంపుకు మద్దతుగా వాడెను. పేతురు దృష్టి అంతయు వారిని నిందించుటకు లేదా విమర్శించుటకు కాదు గాని వారికి క్షమాపణను, నిరీక్షణను శుభవార్తగా అందించుట మీదే నిలిపెను (అ.కా. 2:21). కొంత మంది ప్రసంగీకులు వారి స్వంత తలంపుకు లేఖనాల మద్దతును వెదకుతారు. అలా చేయడం లేని అర్థాన్ని లేఖన భాగంలోకి చొప్పించడం. అందుకు భిన్నంగా లేఖన భాగంతో ఆరంభించి, ఆ భాగం ఏమి చెబుతుందో నేర్చుకోవడం మంచిది. మనం చెప్పే ప్రతిది లేఖనాలనుండే వచ్చేలా చూడాలి మన స్వంత తలంపులను లేఖన భాగానికి ఆపాదించ కూడదు ఏ విషయం అయినా బైబిలు స్పష్టంగా చెప్పకపోతే మనం కూడా స్పష్టంగా చెప్పకూడదు. నీ స్వంత ఆలోచన మద్దతుగా లేఖనాలను వాడకూడదు. మనం దేవుని పక్షాన మాట్లాడాలి. మనం ఆయన పరికరాలము మాత్రమే, మన ద్వారా ఆయన తన సమాచారాన్ని ఇతరులకు అందజేస్తాడు. మన అభిప్రాయాలను మనలోనే ఉంచుకోవాలి. అవి బైబిలులో స్పష్టంగా చెప్పబడినవైతే ఫర్వాలేదు. అప్పుడు అవి మన అభిప్రాయాలు కావు దేవుని సత్యాలు.



## 2. ముఖ్య తలంపు శ్రోతల అవసరాన్ని తీర్చాలి

బాణం వేసే విలుకానిని గురించి ఆలోచించుము. ప్రసంగీకుడు తన మాటలతో ఏ విధంగా వ్యవహరించాలో అప్పుడు అర్థమౌతుంది. ముఖ్య తలంపు నీవు వేసి బాణం అదే నీ సందేశానికి ముఖ్య తలంపు. బాణం లక్ష్యాన్ని తాకాలంటే సూటిగా వెళ్లాలి, నీ ముఖ్యతలంపు కచ్చితంగా ఉండాలి, స్పష్టంగా గురిని తాకేదై ఉండాలి.

నీ బాణం యొక్క గురి శ్రోతల అవసరమై ఉండాలి. సమాధి కార్యక్రమంలో అది ఆదరణ కలిగించేది. నిశ్చయత నిచ్చేదై ఉండాలి. కాబట్టి నీ సందేశం యేసు క్రీస్తులో మనకున్న నిత్య జీవము అనే నిరీక్షణను గురించినదై ఉండాలి. ప్రజలు హింసలను ఎదుర్కోంటు ఉండే అన్యయించుకో దగిన అనేకమైన లేఖన భాగాలు సందేశాలు ఉన్నవి. ఏది ఏమైన యేసుకు నమ్మకంగా ఉండుట. సమస్తమైన వాటిమీద దేవుని సార్వభౌమత్వము, కష్ట కాలం గుండా పయనించినందుకు పొందే ప్రతిఫలాలు, దేవుడు సమస్తాన్ని సమకూర్చి మేలుకరంగా జరిగిస్తాడు (రోమా 8:28). హింసలను ఎదుర్కోంటున్న ప్రజల అవసరతను తీర్చే విధానాలు అవి. అనేకమైన సందేశాలు ముఖ్యతలంపు అదే అవసరత గురించి చెప్పవచ్చును. ఏదీ వాడిన ప్రజలు అవసరాన్ని దృష్టిలో పెట్టుకోవాలి; దానిని తీర్చేదై ఉండాలి.

బాణం గురిని తాకాలంటే బాణం యొక్క చివరి భాగం పదునుగా ఉండాలి. అలాగే మనం ప్రసంగించినప్పుడు దాని పరిచయం బాణం కొనలా పదునుగా ఉండి శ్రోతలు హృదయంలో గుచ్చుకొనేలా ఉండాలి. బాణం నేరుగా వెళ్ళుటకు ఒక చివరన ఈకలు ఉండాలి. మన సందేశం ఒక క్రమంలో ఉండుటకు మనం వాడే ఉదాహారణలు మరియు విశదీకరణలు ఆ ఈకల లాంటివి.

ప్రసంగీకుడు బాణమును వదిలే విల్లు లాంటి వాడు అనుకోండి! మనం అనేక పద్ధతులను వాడవచ్చును గాని ముఖ్యమైనవి మాటలే. చిత్రాలను వస్తువులను చర్చలను ప్రశ్నోత్తరాలను వాడవచ్చును. దేవుని సత్యాన్ని శ్రోతలకు స్పష్టం చేయుటకు నేను కొన్ని సార్లు మ్యాజిక్ తంత్రాలను వాడతాను.

## 3. ముఖ్యతలంపులను కనుగొనుట

నీవు బైబిలను అధ్యయనం చేస్తుండగా ముఖ్యతలంపును కనుకొనగలవు.

నేను వ్రాసిన **"బైబిలు అధ్యయనం విధానం"** అనే గ్రంధాన్ని చదవండి. నీ ప్రజలను అధ్యయనం చేసినప్పుడు వారి అవసరాను తెలుసుకుంటావు. అప్పుడు నీ ముఖ్య తలంపు ప్రజల అవసరాలను ఏ విధంగా తీర్చుతావు అన్నది. ఇది ఆరంభం ఏ ప్రసంగానికైన పునాది. ఉదాహారణకు కీర్తన 103: 1-14ను అధ్యయనం చేస్తున్నావనుకోండి, ఇది మన కందరికి బాగా తెలిసిన కీర్తన భాగము, దేవుడు కరుణా వాత్సల్యం గలవాడై మన పాపములను బట్టి శిక్షించక క్షమిస్తాడు అన్నది ముఖ్య తలంపుగా నీవు తీసుకున్నావు. ఇప్పుడు నీ ప్రజలను గురించి వారి అవసరాన్ని గురించి ఆలోచించుము. వారిలో కొందరు వారి చేసిన తప్పుకై దేవుని క్షమాపణను పొందుటకు ఇబ్బంది పడుచున్నవారు అక్కడ ఉండవచ్చును. ఈ లేఖన భాగం వారికి అన్వయించబడుతుంది. లేదా నీ ప్రజలు ఒకరినొకరు క్షమించుకోలేక పోవచ్చును. అలాంటి వారికి దేవుడు మనలను ఏ విధంగా ప్రేమిస్తున్నాడు అదే విధంగా మనం కూడా ఇతరులను ప్రేమించ బద్ధులమనే విషయాన్ని వారికి నేర్పుంచుటకు ఈ భాగాన్ని వాడాలి. అప్పుడు క్షమించబడ్డామని వారు తెలుసుకుంటారు. అయితే తమకు తాము క్షమించుకొనుటకు ఇబ్బంది పడతారు. అలాంటి సమయంలో ఈ లేఖన భాగం వారిలో ఏ విధంగా మాట్లాడుతుందో తెలుసుకొని వారు క్షమించుకోగల్గుతారు. మరి కొంత మంది క్షమింపబడటకు దేవునికి వారేదో ఒకటి చేయాలనే ధర్మాశాస్త్రాన్ని అనుసరించి ఆలోచించవచ్చును. అలాంటి వారికి కూడా ఈ లేఖన భాగం కనువిప్పుకల్గించ వచ్చును.

ఒక్క లేఖన భాగమే నీ ప్రజల యొక్క అనేక అవసరాలను తీర్చగలదు. నీవు ప్రకటించే భాగంలో ముఖ్య తలంపును కనుగొనుము. అప్పుడు ప్రజల ఏ అవసరాన్ని ఇది తీర్చుతుందో చూపించమని దేవుని అడుగుము. తరుచుగా మొదట నీ జీవితంలో ఏ అవసరాన్ని ఇది తీర్చుతుందో చూపెడుతూ ప్రజల అవసరాన్ని చూపిస్తాడు.

### 4. ఏది తెలుసుకోవాలి? ఏమి చేయాలి?

గుర్తుంచుకొనుము కేవలం మనం శ్రోతల మనస్సులకు మాత్రమే సత్యాన్ని చేరవేయము గాని వారి జీవితాలను ప్రభావితం చేసే విధంగా చేస్తాం. ముఖ్య

ఆలోచనలో ఈ రెండు ఇమిడి ఉండాలి. శ్రోతలు దేవుని సత్యాన్ని ఎరగాలి లేకపోతే వారు అన్వయించుకోలేరు(రోమా 17:1-2). దానితోపాటు వారి జీవితంలో మార్పు కలగాలంటే మరోకటి చేయాలి. కాబట్టి ప్రతి ముఖ్య తలంపు, నీ శ్రోతలు ఏమి తెలుసుకోవాలో మరియు వారు ఏమిచేయాలో ఈ రెండు అంశాలను వెల్లడిచేయాలి. దేవుని వాక్యాన్ని వినేవారు ఈ రెండింటిని చేయాలి. కేవలం సెమినరీలో చెప్పినట్లు వాస్తవాలను మాత్రమే చెప్పితే సరిపోదు అది ఎంతో ఆసక్తికరంగాను ఉండి, ప్రాముఖ్యమైన విషయం అయినప్పటికీ అది జీవితాలను ప్రభావితం చేయకపోతే దాని వలన ప్రయోజనం ఏమిటి? దీనిని తెలుసుకుంటే నాకేంటి లాభం అలాగే వారికి గ్రహింపును కలిగించకుండా ఇలా చేయండి, అలా చేయండి అని చెప్పడం కూడా భావ్యం కాదు.

ఈ విషయాన్నే కీర్తన 103:1-14 కు అన్వయించుదాం. నీ శ్రోతలు వినవలసిన విషయం దేవుడు కరుణగల వాడు; మన పాపములను క్షమించి వేస్తాడు, మనలను శిక్షించడం అనే భావనతో వారేమి చేయాలో చెప్పడం. వారి అవసరాన్ని బట్టి అన్వయం ఉంటుంది. తమకు తాము క్షమించు కోలేక ఇబ్బంది పడుతుండ వచ్చును దేవుడు క్షమించినట్లు ఒకరుకొకరు క్షమించుకోవాలి అని చెప్పాలి. క్షమించబడుటకు తమ వంతుగా దేవునికి చెల్లించాల్సింది ఏమి లేదని చెప్పాలి. దేవుడు తన కృపను బట్టి ఉచితంగా క్షమించాడు అని చెప్పాలి

ఈ ఉదాహరణలు వారికి చెబుతుండగా నీ ముఖ్య తలంపును నిర్థిష్టంగా చెప్పగల్గాలి. సామాన్యంగా కాకుండా ఇతరులను క్షమించుట ముఖ్య ఆలోచన కాకూడదు. దేవుడు బేషరుతుగా మనలను క్షమించాడు గనుక మనం ఇతరులను క్షమించాలి అని చెప్పాలి. వారు తెలుసుకోవలసినది (దేవుడు భేషరతుగా క్షమించాడు) మరియు వారు చేయ వలసింది (ఇతరలను క్షమించాలి). నీవు దృష్టి పెట్టాల్సిన సత్యం అది, దీనిని గుర్తు పెట్టుకొని వాడుకోవచ్చును.

యేసును వారు రక్షకునిగా అంగీకరించేలా చేయుట ముఖ్య లక్ష్యం. విశ్వాసుల విషయంలో ఆయన లక్ష్యం- మన తపంపులలోను, ప్రవర్తనలోను యేసువలె ఎదిగేలా చేయుట. కాబట్టి ప్రతి ప్రసంగం ప్రజలను రక్షిణలోకి నడిపించేదై ఉండాలి. మరియు రక్షింపబడిన వారిని యేసు సారూప్యంలోనికి మార్చేదై ఉండాలి.

మరికొంత మంది ప్రసంగీకులు లేఖన భాగాన్ని మరియు ప్రజలను అధ్యయనం చేసిన తరువాత ఈ రెండింటిని కలిపే ముఖ్య తలంపును అభివృద్ధిచేయడం చేస్తారు. అలాగు చేయడం పునాది వేయకుండానే బిల్డింగ్ నిర్మించినట్లు ఉంటుంది. మొత్తం ప్రసంగం లోపభూయిష్టంగా ఉంటుంది. అలాగు చేస్తేనే ఎక్కువ సమయం వృథా అవుతుంది. ప్రభావం కూడా అంతంత మాత్రమే. అధ్యయనం చేస్తుండగా ముఖ్య తలంపును మార్పులు చేర్పులు చేయవచ్చును గాని ముఖ్య తలంపును చివరలో ప్రతిపాదించుకోవడం, నీ ప్రజలు ఏమి తెలుసుకోవాలో, ఏమి చేయలో చెప్పుటకు ప్రసంగం చివరి వరకు ఆగాల్సిన పని లేదు. పరిచయంలోనే నీవు దానిని ప్రస్తావిస్తే ప్రసంగం అయిపోయేసరికి వారికి భాగా అర్థమైపోతుంది. నీ ప్రసంగమంతటిలో వారు ఏమి తెలుసుకోవాలో అది మాత్రమే చెప్పకుండా వారేమి చేయాలో కూడా చెప్పి ముగించాలి. ప్రారంభం నుండే ఈ రెండింటిని కలిపి చెప్పాలి.

## 3. అధ్యాయం


# ప్రసంగాన్ని ప్రణాళిక వేయుట

ఇప్పుడు లేఖన భాగాన్ని అధ్యయనం చేయుము, ప్రజల అవసరాలను తెలుసుకొనుము, ముఖ్యతలంపును తెలుసుకొనుము. ప్రసంగాన్ని తయారు చేయుటకు సిద్ధపడుచున్నావు. అయితే తొందరపడకుండా ప్రారంభంనుండి మొదలు పెట్టుము. దేవుని వాక్యాన్ని ఇతరులకు అందించుటకు తేలికైన మార్గాలు లేవు. ఇంత వరకు నీవు నమ్మకంగా పనిచేసినట్లుయితే మిగతాది కూడా సవ్యంగా జరిగి చక్కటి ప్రసంగం తయారౌతుంది. పునాది పని లేకుండా సందేశాన్ని నిర్మించుకోవడం కష్టతరం అవుతుంది అంతేగాక ప్రసంగం కూడా ప్రభావాన్ని చూపలేదు.

ఇప్పుడు నీవు సిద్ధపరచుకున్న ప్రసంగాన్ని అందజేయుటకు సిద్ధపడుము. వంట వండిన తరువాత గిన్నెలోకి భోజనాన్ని విసిరివేయము కదా, అకర్షణీయంగా ఉవ్విళ్లూరించే విధంగా వడ్డిస్తాం. పోషక పథార్థాలు అవే అయినప్పటికి చక్కగా వడ్డించుట ద్వారా భోజనాన్ని ఆస్వాదించ గల్గుతాము. శ్రోతలకు అందించుటకు ప్రసంగాన్ని క్రమంగా అమర్చుకొనుము.

### ఎ) పద్ధతి

### 1. ఉపన్యాసము




వాక్యాన్ని సంపూర్ణమైన దీర్ఘశాంతములో ఉపదేశించాలని ఆజ్ఞాపించబడింది (2 తిమో4-2 ) ఎజ్రా యెహోవా ధర్మశాస్త్రాన్ని పరిశోధించి దాని చొప్పున నడుచుకొనుటకును, ఇశ్రాయేలీయులకు దాని కట్టడలను విధులను

నేర్పుటకును దృఢనిశ్చయము చేసికొనెను (ఎజ్రా 7:10). ఆ విధంగా ఎలా చేయ గలిగాడు? దేవుని సత్యాన్ని ప్రభావబరితంగా అందించుటకు ఎజ్రా ఏ పద్దతులను వాడాడు?

ఈ క్రింది వివరణను గమనించి చూడుము. గురి యొద్దకు చేరేలా ఎక్కు పెట్టబడిన ధనుస్సు బాణాన్ని వేగంగా వదులుతుంది. శ్రోతలు హృదయాలకు మనస్సులకు మనం చేప్పేది చేర్చేది ఏమిటి?

చాలా మట్టుకు మన మాటలు. మనం పలికే మాటలనే ప్రకటించుట లేదా బోధించుట అంటాం. తన శిష్యులకు బోధించుటకు యేసు వాడిన పద్ధతి ఇది. ఈ పద్ధతిని రెండు ముఖ్య ప్రసంగాలలో చూడ గలం; కొండ మీద ప్రసంగం (మత్త 5-7) మరియు ఓలీవల కొండ మీద ప్రసంగం (మత్తయి 24-25).

పెంతుకొస్తు రోజున సువార్తను పంచుకొనుటకు పేతురు మాటలనే వాడెను (అ.కా. 2:14-39). దేవాలయ మెట్లమీద బిక్షగాడి చోటుచేరిన జనసమూహానికి ఇచ్చిన సందేశంలో కూడా మాటలనే వాడాడు (అ.కా. 3:11-4-4). మొదటి సారి బంధింపబడినప్పుడు మత నాయకులతో మాట్లాడినప్పుడు (అ.కా. 4:8-12), తరువాత రెండవసారి బంధింపబడినప్పుడు మత నాయకులకుతో మాట్లడినప్పుడు (అ.కా 4:8-12). తరువాత రెండవసారి బంధింపబడినప్పుడు (అ.కా. 5:29-32), కొర్నేలీ గృహంలో మాట్లాడినప్పుడు (అ.కా 10:34-43), శ్రోతలు భిన్నమైన వారు అయినా మాటల ద్వారానే దేవుని సత్యాన్ని చేరవేసే విధానం ఇది.

పౌలు కూడా తన సందేశాలలో ఇదే పద్దతిని వాడాడు (అ.కా. 13:16-41). అన్యులతో మాట్లాడినప్పుడు (అ.కా 14:8-20 17:22-34), యూదులతో మాట్లాడినప్పుడు (అ.కా. 13:16-41), యెరూషలేములో గుంపుతో మాట్లాడినప్పుడు (అ.కా 22:1-29), అగ్రిప్పరాజుతో మాట్లడినప్పుడు (అ.కా. 26:1-32). ఫిలిప్పి చెరసాల అధికారితో మాట్లాడినప్పుడు (అ.కా. 16:25-34) రోమా అధికారి ఫెలిక్స్‌తో మాట్లాడినప్పుడు (అ.కా. 24మ10-25). ప్రాధమికంగా పౌలు మాట్లాడెను శ్రోతలు విన్నారు. ఉపన్యసించడం అనే ప్రాధమిక పద్దతిని వాడెను.

సత్యాన్ని జనులకు చేర వేయుటకు ఉపన్యసించడమే ఒకే ఒక విధానం అని భావించకూడదు. సమాచారాన్ని ఇతరులకు చేర వేయుటకు అనేక విధానాలు ఉన్నవి. లిఖితమైన మాటలను వాడవచ్చును (బైబిలు), సంగీతం నృత్యం, నాటకం, చిత్రలేఖనం ద్వారా కూడా ఇతరులకు సమాచారాన్ని చేరవేయవచ్చును. బైబిలు సత్యాన్ని ఇతరులకు చేరవేయటకు ఈ పద్దతులనన్నింటిని వాడవచ్చును. బోధించేవారు, ప్రకటించేవారు కూడా పై పద్దతులను వాడవచ్చును గాని ముఖ్యమైన విధానం మాట్లాడడం.

ఉపన్యాసం అనే పద్దతిని ఉపయోగించి దేవుని సత్యాన్ని తేలికగా అందజేయవచ్చును. అయితే విన్నదంతా జ్ఞాపకం పెట్టుకోవడం శ్రోతలకు కఠన మౌతుంది. ఒక విషయాన్ని ఉదాహరణల ద్వారా దృశ్యరూపకంగా చూపించినచో మూడు రెట్లు ఎక్కువగా గుర్తు పెట్టుకోగలరు. అది ముఖ్యం. పైన పేర్కొనిన ఇతర విధానాలను ప్రసంగంలో వాడుకోవడం వలన మరింత ప్రభావవంతంగా ప్రకటించ గల్గుతాము.

## 2. కథ చెప్పడం

యేసు బోధనలో వాడిన ముఖ్య విధానం ఉపన్యసించడం అయితే శ్రోతలు తన మాటలను గుర్తుంచుకొనుటకు అర్థం చేసికొనుటకు అనేక ఇతర పద్దతులను వాడాడు. ఉపమానాలు మార్కు 4:3- కథలు చెప్పకుండా ఆయన ఎన్నడు మాట్లాడ లేదు. ఆయన చేసి చెప్పేవాడు. శిష్యుల పాదాలను కడిగి ఆ విధంగా నడుచుకొమ్మని బోధించాడు (యోహాను 13:1-11). విన్నపం గురించి చెప్పటకు చిన్న పాపను వాడాడు (మార్కు 9:33-37; మత్తయి 18:1-14). అద్భుతాలు చేయుట ద్వారా తన శక్తిని ప్రదర్శించెను. శరీరాలను స్వస్థపరచుట ద్వారా అదృశ్యమైన ఆత్మలను కూడా బాగుచేయగలనని నిరుపించాడు. ప్రజలను పోషించుటకు రొట్టెలను, చేపలను ఆశీర్వదించెను. తుఫానును ఆపెను. శిష్యులు వల చినిగెలా చేపలు పట్టెలా చేసెను. తన మాటలను క్రియల ద్వారా ప్రదర్శించి చూపుటకు ఎన్నో విషయాలను చేసెను. శిష్యులను ఆయన ప్రశ్నలను కూడా అడిగెను. ప్రజలు తన్ను గురించి ఏమను కుంటున్నారు? అవి ప్రశ్నించెను. తన పాఠం చెప్పక ముందు తలెత్తే సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలి. అవి ప్రశ్నించెను. వారు నేర్చుకున్న వాటిని ఆచరణలో పెట్టుటకు ఆయన వారిని ఇద్దిరేసి చొప్పున

పంపెను. ఆయన వాడిన పద్దతి కేవలం ఉపన్యసించడం కాదు. అందుకే ఆయన విజేత బోధకునిగా ఖ్యాతి గాంచెను.

### 3. వివిధ పద్దతులు

మనం చెప్పేది సరిగ్గా అర్థమైయ్యేలా చేయుటకు అనేక పద్ధతులు ఉన్నవి – చిహ్నాలను. గుర్తులను అక్షరాలను, ఆలోచనలను వాడవచ్చును. శ్రోతల మనసులో మాటలను వాడుతూ దృశ్యాలను విశదీకరించగలము. ఇది ఎంతో ప్రభావవంతంగా ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా అనేక సంవత్సరాలనుండి కథలు చెప్పడం గొప్ప విధానం. ఒక కథను విశదీకరించి వివరించ వచ్చును. నాటకంగాను లేదా చిత్ర ప్రదర్శనం ద్వారా గాని చెప్పవచ్చును. మంచి కథను వినడానికి అందరు ఇష్టపడతారు. అందుకే చలన చిత్రాల ఎంతో ప్రసిద్ధికెక్కాయి. కథలు సత్యాన్ని తెలియజేయడమే కాకుండా నీతిని వివరిస్తాయి. నాతాను రాజైన దావీదు చేసిన పాపాన్ని గురించి తెలియజేయుటకు ఒక కథను చెబుతాడు (2సమూ 12:1-4). ఆ కథ ద్వారా దావీదుకు తాను చేసిన తప్పేమిటో తెలిసిపోయింది. మన పొరుగు వాడు ఎవరు అని చెప్పుటకు యేసు మంచి సమరయుని కథను చెబుతాడు (లూకా 10:25-37). విశదీకరించుట ఎలాగో వివరించేటప్పుడు ఇలాంటి విధానాలను గురించి విపులంగా చెప్పుకుందాం.

శ్రోతలు శ్రద్ధగా విని గుర్తుంచుకొనెలా చేసే మరో మంచి పద్ధతి చర్చ. చర్చించే విధానం ప్రజలను నేర్చుకునే ప్రక్రియలోకి నడిపిస్తుంది. కేవలం కూర్చోని వినేలా చేయకుండా ప్రశ్నించేలా చేయడం, కనీసం వారికి వారే ప్రశ్నించుకొని జవాబిచ్చుకునేలా చేస్తుంది. ఇది ఎంతో ప్రభావ వంతమైనది.

నేను బోధించేటప్పుడు కొన్ని ట్రిక్స్ వాడతాను. యేసు రక్తం ప్రతి పాపాన్ని తీసి వేస్తుంది, బైబిలు మీద దాడి చేయవచ్చును గాని ధ్యంసం చేయలేరు. అన్ని నామములకంటే యేసు నామము బలమైనది లాంటివి నేను కథలు చెప్పి ఉదాహారణాలు ఇస్తాను. నేను చేప్పే విషయాన్ని గురించి చిత్రాలను గీస్తాను. గట్టిగా జవాబును ఆశించకుండానే ప్రశ్నలు వేస్తాను. అయితే శ్రోతలు తమలో తాము ప్రశ్నించుకునేలా ప్రేరేపిస్తాను. కొన్ని సార్లు నేను బైబిలులోని పాత్రలవలె దుస్తులు ధరించి, బైబిలలో చెప్పబడిన వ్యక్తిగా శ్రోతలతో మాట్లాడుతాను.

ఈ విధానం సందేశాన్ని అర్థం చేసుకొనుటకు గుర్తు చేసుకొనుటకు ఎంతో సహకారిగా ఉంటుంది. శ్రేష్టమైన విధానం అంటూ ఏదీ లేదు. వైవిధ్యమైన విధానమే శ్రేష్టం. నీవు వాడే విధానం శ్రోతల గుంపు, వయస్సు మరియు సైజును బట్టి ఉంటుంది అంతేగాక సమయం మీద కూడా ఆధారపడి ఉంటుంది.

## 4. శీర్షిక సందేశాలు

బైబిలును బోధించుటకు లేదా ప్రకటించుటకు రెండు విధానాలు గలవు; లేఖనాలోంచి ఒక లేఖన భాగాన్ని తీసికొని బోధించడం దీనినే వివరణత్మకంగా ప్రకటించుట అంటాము. ఎందుకంటె, లేఖనభాగం వివరించబడుతుంది. మరో రకమైన బోధ, శీర్షికాధారమైనది. ఒక శీర్షికను తీసుకొని దాని గురించి బైబిలు ఏమి చెబుతుందో వివరించడం. ఇక్కడ ముఖ్య ఆలోచనను ముందు అభివృద్ధి చేసికొని తరువాత సందేశాన్ని నిర్మించుకుంటుంది.

ఉదాహరణకు, నీవు ప్రార్థిన గురించి బోధించాలనుకున్నవనుకోండి దాని మీద నీ సందేశాన్ని కేంద్రీకరిస్తావు. ప్రార్థన గురించి చేప్పే బైబిలులోని భాగాలను సేకరించి ప్రార్థన అంటే ఏమిటి, ప్రార్థన ప్రాముఖ్యత మున్నగు విషయాలను వివరిస్తావు. ఇది శీర్షికాధారిత సందేశం. నీ ప్రజలకు అవసరమైన అంశాన్ని గురించి బోధించుటకు ఇది మంచి పద్ధతి. నీ సందేశాన్ని చేరవేయుటకు పైన పేర్కొనిన ఏ విధాన్నైనా వాడవచ్చును.

అయితే ఇందులో అపాయం ఉంది. కొన్నిసార్లు ప్రసంగీకులు తన స్వంత ఆలోచనలను బోధించుటకు పూనుకుని అందుకు మద్దతుగా లేఖనాలను ఎంచుకునే అపాయం. మరో అపాయం ఏమిటంటే బైబిలు లోని అన్ని భాగాలు ఈ పద్ధతి ద్వారా వాడబడవు. కేవలం కొన్ని భాగాలను మాత్రమే వివరించగలం. మరో విషయం ఏమిటంటే ప్రతి లేఖన భాగం వేరు వేరుగా బోధింపబడుతుంది గనుక గ్రంథం అంతటిలో చెప్పబడినసత్యాన్ని చెప్పలేము. వివిధ భాగాలకు వున్న సంబంధం పోతుంది. ఆ విధంగా తమ వ్యక్తిగత అభివృద్ధికి ప్రజలు బైబిలును వాడుకోలేరు. కఠినమైన అలోచనలు లేదా లేఖన భాగాల జోలికి వెళ్లరు. కొన్ని సార్లు బైబిలు ఏమి చెబుతుందనే దాని మీద కాక తాను ఏమి నమ్ముతున్నడో దాని మీద దృష్టిని నిలుపుతాడు.

## 5. వివరణాత్మక సందేశాలు

మరో రకమైన ప్రకటించే విధానం, వివరణాత్మక బోధ ఒక లేఖన భాగాన్ని ఎంచుకొని ఒక్కొ వచనాన్ని వివరించుకుంటూపోవడం. ఇక్కడ ముఖ్య ఆలోచన లేఖన భాగాల్లోంచి వస్తుంది. తరువాత ప్రజల అవసరాలకు అన్వయించబడుతుంది. ముఖ్య తలంపుతో బోధకుడు ఆరంభిస్తాడు. అంతకు భిన్నంగా లేఖన భాగంతో మొదలు పెట్టి అందుల్లోంచి అర్థాన్ని స్వీకరిస్తాడు. నేను వ్రాసిన **" బైబిలు అధ్యయన విధానం"** అనే గ్రంథంలో లేఖన భాగాన్ని ఏ విధంగా అధ్యయనం చేయాలి, ముఖ్య తలంపును ఏ విధంగా కనుక్కొవాలో వివరించాను. ఈ విధానాన్ని యేసు (లూకా: 24:27) ఎజ్రా (ఎజ్రా 7:6,10) , నెహెమ్యా (నెహెమ్యా 1-9), పౌలు (అ.కా. 17:2) వాడారు. బెరయా వారు (అ.కా. 17:11) మరియు అపోల్లో ( అపొ. కా. 18:20)వారు వివరణాత్మక విధానంలో శ్రోతలకు బైబిలును బోధించారు. ప్రజలు వారు దేనిని జ్ఞాపకంపెట్టుకోవాలో ఆ విషయాన్ని తెలియజేయుటకు వివిధ పద్ధతులను వాడారు.

వివిరణాత్మక బోధవలన అనేక ప్రయోజనాలు గలవు: మొదటిది, దేవుని ఎజెండాను మనకు చూపిస్తుంది. ఎందుకనగా లేఖన భాగం చెప్పేది అది బైబిలులోని అన్ని భాగాలను ఈ విధానం ద్వారా బోధించవచ్చును. అధికారంతో చెప్పవచ్చును. సందేశం బైబిలు నుండే వస్తుంది, శ్రోతలు దేవుని వాక్యం మీద ప్రాధన్యతలో పౌలు తమకు తాము ఏ విధంగా అధ్యయనం చేసుకోవాలో తెలుసుకుంటాం. రాబోయే వారం తరువాత భాగాన్ని అధ్యయనం చేస్తాం. గనుక శ్రోతలు సత్యాన్ని వారం వెంబడి వారం గ్రహించుటకు సహాయకరంగా ఉంటుంది. జీవితాలకు అన్వయించుకునే వీలుంటుంది. చాలా మట్టుకు సందేశాలు వివరణాత్మంకంగా ఉంటే మంచిది. ఇలాంటి సందేశాలను సిద్ధం చేసుకొనుటకు ఎక్కువ సమయం పడుతుంది అయినా ఫర్వాలేదు అందుకు తగిన ఫలితం ఉంటుంది.

## బి) సందేశాన్ని సంక్షిప్త పరచడం

## 1. సందేశాన్ని సంక్షిప్తంగా వ్రాసుకోవడం యొక్క ప్రాముఖ్యత

ప్రసంగించడం అంటే ప్రజలతో మాట్లాడడమని మనం చూశాం. అయితే

అది ముందుగా ప్రణాళిక బద్ధంగాను క్రమంగాను వ్యవస్థీకృతమైనరీతిలో మాట్లాడేది. ఏదో నిలుచుని ఏది మనసుకు తోచితే దానినే మాట్లాడేది గాదు. ఏమి చెప్పాలో వక్తయొక్క మనస్సులో ముందే క్రమంగా ప్రణాళిక బద్ధంగా రూపొందించబడి ఉండాలి. పేతురు ప్రసంగాలన్నియు ఇలాంటివే. అ.కా. 2:21-38, అ.కా. 3:13-19లో పేతురు యూదులకు ప్రకటిస్తాడు. అ.కా. 10:36-45లో అన్యులతో అతడు మాట్లాడుతుండగ పేతురు సందేశాల నిర్మాణం ఒకేలా ఉంటుంది. తన శ్రోతలను ఉద్దేశించి పరిచయ పలుకులతో పేతురు తన ప్రసంగాన్ని ప్రారంభిస్తాడు, ఆ తరువాత యేసును గురించి ఆయన పరిచర్యను గురించి చెబుతాడు (అ.కా 2:21-22, 3:13, 10:36-39), తరువాత యేసు తిరస్కరించబడి చంపబడెను అని చెబుతాడు (అ.కా. 23:3-15, 10:39). అయితే దేవుడు అతనిని మరణం నుండి లేపెను (అ.కా. 2:24-32 3:15, 10:40-41). ఇవన్నియు యేసు ప్రభువు అని ఎలాగు చూపెడుతున్నాయో వివరిస్తాడు (అ.కా. 2:33 10:42). వారి పాపాలకు అపరాధ రుసుమును చెల్లించుటకు యేసు వచ్చాడు గనుక ఆయన మరణం గెలిచి తిరిగి లేచాడు అలాంటి యేసును తిరస్కరించక పశ్చాత్తాపడి తమ పాపములనుండి తిరగాలని శ్రోతలకు సవాలు విసురుతాడు (అ.కా. 2:38 3:19 10:42) బాహ్య బాప్తిస్మము ద్వారా అంతరంగ పశ్చాత్తాపాన్ని చూపాలని కోరుతాడు. వారి జీవితంలో యేసునే వెంబడించుటకు సమర్పించుకొన్నామని తెలియజేయాలని కోరుతాడు (అ.కా 2:38, 10:47-48). అలాగు చేస్తే వారి పాపాలు క్షమించబడతాయనే నిశ్చయతను కల్గిస్తాడు అ.కా. 2:38, 3:19, 10:44-45)

సందేశంలో నిర్మాణం ఉండాలి. సత్యాన్ని అభివృద్ధిపరచి అన్వయించాలి. ఆహారాన్ని వడ్డించినట్లు జాగ్రత్తగా అమర్చాలి. ఏదో ఒక గిన్నెలో పడేసి కలిపినట్లు కాదు. సత్యాన్ని గ్రహించాలన్నా దాని మీద నిర్మాణం చేయలన్న మన మనసులకు ఒక రూపం కావాలి. కాబట్టి బోధకులముగా వాక్యాన్ని ప్రకటించే వారముగా మన సందేశాలలోకి దానిని తీసుకొని రావాలి.

ప్రతి సందేశానికి ఒకే రకమైన సంక్షిప్త వివరణను వాడలేము. శ్రోతల అవసరాలను తీర్చేందుకు మనం ప్రయత్నిస్తున్నాం, శ్రోతల అవసరాలు మారుతూ

ఉంటాయి. కాబట్టి సంక్షిప్త వివరణలు కూడా మారుతూ ఉంటాయి కైసరయలో కొర్నేలీ ఇంటిలో పేతురు ప్రసంగాన్ని (అ.కా. 10:34-43) అంతియకయలో (పిసిడియాలోని) పౌలు ప్రసంగంతో (అ.కా. 13:16-41) పోల్చి చూడండి. మొదటి గుంపులో భక్తిగల అన్యులు ఉన్నారు రెండవ గుంపులో యూదులు ఉన్నారు. అందుకే పౌలు తాను చేప్పే విషయాలకు మద్దుతుగా పాత నిబంధనలోని లేఖన భాగాలను ఉదహరిస్తున్నాడు. ఎందుకంటే వారు వాక్యం యొక్క అధికారాన్ని నమ్మరు. అయితే పేతురు కొర్నేలీ ఇంటిలో చేసిన ప్రసంగంలో పాత నిబంధన లేఖన భాగంల్లోంచి ఎలాంటి భాగాలను ఉదహరించ లేదు. ఎందుకంటె కొర్నేలీ అన్యుడు. వారికి యూదుల లేఖన భాగాల గురించి తెలియదు, వాటి ప్రాశస్తత వారికి అర్థం కాదు. అయినా ఈ రెండు ప్రసంగాల నిర్మాణం ఒకే విధంగా ఉంది. ఇద్దరు కూడా చరిత్రతో ఆరంభిస్తారు (అ.కా 10:34, 13:16-22); తరువాత మన రక్షకుని గురించి చెబుతారు (అ.కా. 10:36,13-23); అలాగే యేసు జీవితంలో బాప్తీస్మమిచ్చు యోహాను పాత్ర గురించి చెబుతారు (అ.కా. 10:37, 13:24-25); మానవాళిని విమోచించుటకు పంపబడిన యేసునందు నమ్మకం ఉంచాలని చెబుతూ ముగిస్తారు (అ.కా 10:36,13:26).

దేవుని వాక్కును ప్రకటించిన ప్రతిసారి కూడా పౌలు ఇదే మాదిరిని అనుసరించాడు. రాబోయే యేసును గురించి చెప్పుటకుముందు చరిత్రను ప్రస్తావిస్తాడు. అంతియొకయలో యూదా జీవిత చరిత్రను ప్రస్తావిస్తాడు (అ.కా 13.16-23). ఏథేన్స్‌లో ఆత్మ దేవుని కొరకు వెదికే చరిత్రను ప్రస్తావిస్తాడు ( అ.కా. 17:23-28). లుస్త్రలో ప్రకృతిలో దేవుని నిరంతర క్రియాశీలతను గురించి చెబుతాడు (అపొ.కా. 14:15-17). దేవుడు దూరంగా లేడని మానవ జీవిత వ్యవహారాలలో నిరంతరం క్రియచేయుచున్నాడని పౌలు వివరిస్తాడు. పిసిడియాలోని అంతియొకయలో ఈ విధంగా ప్రకటించుటకు ఆధారం, పాత నిబంధన యూదులకు అర్థం అవుతుంది (అ.కా. 13:16-41). గ్రీకు పండితులే ఏమి చెబితే అదే అధికారం కలిగినవని అన్యులు నమ్ముతారు గనుక పౌలు వారి మాటలను వక్కానించెను (అ.కా. 17:22-34). మిగతా శ్రోతలకు ఇవేవి తెలియవు గనుక వాటి గురించి ప్రస్తావించలేదు (అ.కా. 14:15-17).

అప్పుడు ప్రతి స్థలంలోను యేసును వారికి పరిచయం చేయుటకే ప్రయత్నించెను. యేసుక్రీస్తు ద్వారా దేవుడు మానవ జీవితంలో ప్రవేశించాడు కాబట్టి మానవుడు ఆయనను అనుసరించ బద్ధుడు (అ.కా. 13:23,32,38,39,14:16 17:31). యేసు తిరస్కరించబడి, సిలువ వేయబడినప్పటికీ (అ.కా. 13:27–29) పునరుత్థానం ఆయన భూమి మీదికి వచ్చిన దేవునిగా నిరూపించింది (అ.కా. 13:26–29.17:31). ఈ విషయాన్ని ఋజువుపరచుటకు అంతియొకయలో పౌలు పాత నిబంధన ప్రవచనాలను వక్కానించాడు (అ.కా. 13:34–37). అపొస్తలుల సాక్ష్యాన్ని వాడాడు (అ.కా. 13:31). రెండంతల సాక్ష్యం యేసునందు విశ్వాసముంచడంలోని ప్రాముఖ్యతను చెబుతూ పౌలు ముగించాడు. తీర్పును ఎదుర్కోనవలసి వస్తుందని హెచ్చరిస్తూ ముగిస్తాడు (అ.కా. 13:40–4 17:30–31, 14:16).

ఈ మూడు సందేశాలలో పౌలు యొక్క ముఖ్య ఆలోచన యేసుక్రీస్తు రాకడ, ఆయన విశ్వసించువారికి పాప క్షమాపణ, తిరస్కరించువారికి తీర్పు ఉంటుంది గనుక ఆయన రాకడ చరిత్రలో ఒక నిర్ణయాత్మకమైన ఘట్టం. శ్రోతల అవసరాలను బట్టి పౌలు తన సందేశాన్ని సిద్ధపరచుకున్నాడు, అయితే సందేశం అదే నిర్మాణాన్ని, క్రమాన్ని కలిగి ఉంది. యేసు దేవుడని రక్షకుడని వాదిస్తు తన సందేశాన్ని నిర్మించాడు. తన ఆలోచనలు క్రమపరచబడి చక్కగా కూర్చబడినవి.

ప్రకటించక ముందు మనం కూడా అలాగే చేయాలి. సంక్షిప్త సందేశం మన ఆలోచనలను హేతుబద్దంగా వివరించుటకు దాని మీద మన సందేశాన్ని నిర్మించుటకు ఉపయోగపడతాయి. శ్రోతలు గ్రహించుటకు గుర్తుపెట్టుకొనుటకు వీలుగా వక్త తాను చెప్పదలచుకున్న విషయాలను వరుస క్రమంలో కూర్చుకొని సహేతుకంగా వివరించుటకు సంక్షిప్త వివరణ ఉపయోగ పడుతుంది. అస్థి పంజరాన్ని చూసి నట్లుగా సంక్షిప్త వివరణ సందేశాన్ని చూపిస్తుంది. సందేశం పూసలు గ్రుచ్చునట్లుగా అవిచ్ఛిన్నంగా శ్రోతలకు చేరుతుంది. దీనివలన బోధకునికి ఎక్కడ మొదలు పెట్టాలో ఎక్కడ ముగించాలో ఖచ్చితంగా తెలిసిపోతుంది.

మంచి బోధకులు సంక్షిప్త వివరణ రూపంలో సందేశాన్ని వ్రాసిపెట్టు కుంటారు. అలాగుననే నవలలు వ్రాసేవారు, నాటకాలు వ్రాసేవారు, చలన

చిత్ర రచయితలు వ్రాసి పెట్టుకుంటారు. మంచి పేరు తెచ్చుకోవాలనుకునే ప్రతి ప్రసంగీకుడు అభివృద్ధి చేసుకోవలసిన నైపుణ్యం ఇది.

## 2. ఒక సందేశాన్ని సంక్షిప్త వివరణగా ఎలా వ్రాసుకోవాలి

### ఎ. ప్రార్థించుము

మనము ఇంతకు ముందు చూచినట్లు సందేశాన్ని సిద్ధం చేసుకునేముందు, సిద్ధపరుస్తున్నప్పుడు అనంతరం కూడా ప్రార్థించుట చాలా ముఖ్యం. తొందరలో వున్నా, పరుగెత్తాల్సిన అవసరం ఉన్నా, ప్రార్థనలో గడుపుట మానవద్దు. **"ఒకడు బాగా ప్రార్థించాడు అంటే బాగా అధ్యయనం చేశాడు"** అని మార్టిన్ లూథర్ అన్నాడు. ఈ యం బేండ్స్ అనే భక్తుడు ఇలా అన్నాడు – **"మన ప్రకటన యొక్క గుణలక్షణాన్ని నిర్ణయించేది ప్రార్థించే గుణము ప్రార్థనను తేలికగా తీసుకుంటే ప్రసంగం కూడా అంతే పరిమాణంలో ఉంటుంది. దేవుని పక్షాన మనుష్యులతో మాట్లాడడం గొప్ప సంగతే గాని మనుష్యుల కోసం దేవునితో మాట్లాడడం మరీ గొప్ప సంగతి."** వ్యక్తిగతంగా భక్త్‌సింగ్ గారి మాదిరి జీవితం నాకు ఇష్టం ఎందుకంటే ఆయన ప్రజలతో మాట్లాడెముందు రాత్రంత ప్రార్థించేవాడంట.

### బి. లేఖన భాగాన్ని అధ్యయనం చేయుము

బైబిల్ అధ్యయన విధానం అనే నేను వ్రాసిన గ్రంథం ఈ అంశాన్ని విపులంగా వివరిస్తుంది. బైబిలు సందేశాలను సిద్ధం చేసుకోవాలంటే దీని చదవండి. దానిలో పొందుపరచిన విషయాల సారాంశాన్ని ఇక్కడ పెర్కోంటున్నాను.

**మొదటి మొట్టు – పరిశీలన**

1. ప్రార్థించుము
2. లేఖన భాగాన్ని గట్టిగా వివిధ అనువాదాలలో అనేక సార్లు చదువుము
3. ప్రశ్నలను వ్రాసుకోనుము రచయత నీతో పాటు కూర్చోని వుంటే ఆయన్ని నీవు ఏ ప్రశ్నలను అడుగుతావు? ఎవరు? ఏమిటి? ఎందుకు? ఎక్కడ? ఎలాగు? జవాబిచ్చుటకు ప్రయత్నించవచ్చు, కేవలం ప్రశ్నించాలి
4. భాగాలను గమనించుము –లేఖన భాగాల సంక్షిప్త వివరణను వ్రాసుకోనుము
5. వివరాలను గమనించుము; మొదటి సారి చూస్తున్నట్లయితే లేఖన భాగాల

వంక చూడుము. లేఖన భాగాన్ని నీ స్వంత మాటల్లో తిరిగి వ్రాయుము పోలికలను, భేదాలను, పునరుశ్చరణలను, హేతుబద్ధ సంబంధాలను, సాధారణ విషయాలను, పురోభివృద్ధిని గమనించుము.

**రెండవ మెట్టు – వివరణ**

1. నీకు సౌకర్యవంతంగా ఉండే విధంగా నీ పనిని వ్యవస్థీకరించుకొనుము
2. ప్రతి విషయాన్ని సంధర్భసహితంగా ఉంచుము.

ఎ) లేఖన సందర్భం – లేఖన భాగాల ముందు తరువాత వచ్చేవాటిని గమనించుము

బి) భౌగోళిక సందర్భం – సంఘటన జీవించిన స్థలం, స్థల ప్రాధాన్యత

సి) చరిత్రక సందర్భం – ఎవరు? ఎక్కడ? ఎందుకు? ఎప్పుడు? ఎలాగ? ఇలాంటి వాటికి జవాబిమ్ము

డి) సంస్కృతిక సందర్భం – లేఖన భాగాన్ని అర్థంచేసుకునేందుకు సహాయపడే అలవాటు జీవనశైలి
ఎలాగుండేది?

**3. ముఖ్య ఆలోచన**

ఈ లేఖన భాగంలో రచయిత చెప్పాలనుకుంటున్న ముఖ్య ఆలోచన ఏమిటి? ఈ లోక భాగం యొక్క ముఖ్య ఆలోచన ఏమని అలనాటి శ్రోతలు అనుకున్నారు.

**4. వాఙ్మయం యొక్క రకాలు**

ఎ) చరిత్ర – ఎవరు? ఏమిటి? ఎందుకు? ఎక్కడ? ఎలాగు?

బి) బోధ – ముఖ్య ఆలోచనను సంక్షిప్త వివరణంగా వ్రాసుకోవాలి

సి) పద్యకావ్యల – లయ, మొదటి రెండవ పంక్తుల ముఖ్య సంబంధం ముఖ్య ఆలోచన రూపాలంకారాలు

డి) ఉపమానాలు – చరిత్ర ప్రశ్నలు, అలనాటి సంస్కృతి, ఒకే ఒక ముఖ్య ఆలోచన.

ఈ) ప్రవచనం – రచనల అర్థం ఏమిటి? పాఠకులు ఏమని అర్థం చేసుకున్నారు

సంకేతాలను సంస్కృతిని తెలుసుకొనుము

యఫ్) సామెతలు – సత్యాన్ని బోధించే చిన్న ఉపమానాలు – సూత్రాలు, వాగ్దానాలు కావు.

**5. వివరణ మూల సూత్రలు**

ఎ) నిర్మాణం, వ్యాకరణం– క్రియలు, పద భాగాలు, విభక్తాలు

బి) రూపాలంకారాలు – సాదృశ్యాలు, పోలికలు, వ్యక్తీకరణలు

సి) సాధారణ, సామాన్య, అక్షరార్థ వివరణ– రచయిత దృష్టిలో అర్థం, ప్రాఠకులు గ్రహించిన అర్థం

డి) రకాలు – సంఘటన, వ్యక్తి, ఆధ్యాత్మిక సత్యాన్ని తెలుయజేసే వస్తువు

ఈ) అంకెలు – రచయిత భావించిన ప్రకారం పాఠకులు గ్రహించిన ప్రకారం

**6. ఇతర వనరులు** – గ్రంధాలు, ఇంటర్‌నెట్, నీ ఆహారాన్ని నీవే నములుము!

**7. లోతైన అధ్యాయనం** – పదం, ఆంశం, పాత్రల అధ్యయనం

1) ఒక పదం ఆలోచన లేదా వ్యక్తికి సంబంధంచిన బైబిలు రెఫరెన్స్‌లను అన్నింటిని వ్రాసి పెట్టుకోనుము.

2) ప్రతి భాగం చేప్పే విషయాన్ని చిన్న సారాంశంగా వ్రాసుకొనుము

3) ఒకే విషయాన్ని చెప్పే భాగాలను ఒక గుంపుగా చేర్చి దానికి పేరు పెట్టుము

4) పదాన్ని లేదా ఆలోచనను స్పష్టంగా నిర్వచించుము.

5) నీవు నేర్చుకొన్న దానిని ఒక సాధరణంగా వ్రాసిపెట్టుకొనుము.

**మూడవ మొట్టు – అన్వయము**

అయితే ఏమిటి? నేనెలా స్పందించగలను? నేను నేర్చుకొన్నదానితో నేనేమి చేయాలి!

**1. మంచి అన్వయాన్ని అభివృద్ధిచేసుకొనుట**

బైబిలు మన కోసం వ్రాయబడింది గాని మనకు కాదు ఒకే ఒక వివరణ – రచయిత భావించింది. పాఠకులు అర్థం చేసుకున్నది – అయితే అనేకమైన

అన్వయాలు వివరణలో ఆమోదం పొందాలి, మొత్తం బైబిలుతో నిర్ధిష్టంగా కొలువ గలిగినదై ఉండాలి.

**2. అన్వయపు రకలు**

విధేయత చూపుటకు ఏదైనా ఆజ్ఞ ఉందా? ఒకవేళ ఉంటే. అది నేడు నాకు ఏ విధంగా అన్వయించబడుతుంది?

అనుసరించుటకు మాదిరి ఏదైనా ఉందా? ఒకవేళ ఉంటే. అది నేడు నాకు ఏ విధంగా అన్వయించబడుతుంది?

స్వీకరించుటకు సవాలు ఏదైనా ఉందా? ఒకవేళ ఉంటే. అది నేడు నాకు ఏ విధంగా అన్వయించబడుతుంది?

విడిచిపెట్టాల్సిన పాపం ఏదైనా ఉందా? ఒకవేళ ఉంటే. అది నేడు నాకు ఏ విధంగా అన్వయించ బడుతుంది?

నేర్చుకోవలసిన పాఠం ఏదైనా ఉందా? ఒకవేళ ఉంటే. అది నేడు నాకు ఏ విధంగా అన్వయించబడుతుంది?

తీసుకోవలసిన చర్య ఏదైనా ఉందా? ఒకవేళ ఉంటే. అది నేడు నాకు ఏ విధంగా అన్వయించబడుతుంది?

ప్రార్థించాల్సిన అంశం ఏదైనా ఉందా? ఒకవేళ ఉంటే. అది నేడు నాకు ఏ విధంగా అన్వయించబడుతుంది?పొందుకోవలసిన వాగ్దానంఏదైనా ఉందా? ఒకవేళ ఉంటే. అది నేడు నాకు ఏ విధంగా అన్వయించబడుతుంది?

**3. విధేయత చూపుటకు నేర్చుకొనుము**

– నీవు నేర్చుకున్నదానిని మొదట నీ జీవితానికి అన్వయించు కొనుటకు నేర్చు కొనుము.

**4. ముఖ్యమైన వచనాన్ని కంఠస్థం చేయుము**

**సి. లేఖన భాగం ముఖ్య ఆలోచన మీద దృష్టిని నిలుపుము**

విజయవంతమైన సందేశంలో ముఖ్య ఆలోచనయే కీలకం, అది బాణము కొన లాంటింది, అది నేరుగా వెళ్ళి లక్ష్యాన్ని ఛేదించాలి. అది ఏ మాత్రం వంకర

తిరిగినా లక్ష్యాన్ని చేర లేదు, దిశ మారుతుంది. ముఖ్య తలంపును తెలుసుకొని అభివృద్ధి చేసుకోవడం వలననే సందేశం నేరుగా ముందుకు సాగుతుంది. నీవు ప్రజలు ఏమి తెలుసుకోవాలని కోరుతున్నావో  అదే ముఖ్య తలంపు.

ఉదాహరణకు నేను పౌలువలె డ్రస్‌వేసికొని, ఆయనలా నటిస్తూ ఆయన జీవితం గురించి చెబుతూ,  ఆయన రక్షింపబడక ముందు పౌలు తలంపులు, ఆయన సాధించిన వాటిని ఒక్కోక్కటి వివరిస్తాను అది ఈ విధంగా ఉంటుంది.

1. రక్షింపబడక ముందు – పౌలును ఏదీ సంతృప్తి పరచలేదు

2. రక్షింపబడే సమయంలో – యేసు మాత్రమే సంతృప్తి పరుస్తాడని పౌలు కనుగొంటాడు.

3. రక్షింపబడిన తరువాత యేసు పౌలు జీవితంలో అవసరాలనన్నింటిని తీర్చుతూ ఉండెను.

ఈ నాటికకు నేనిచ్చిన శీర్షిక కేవలం యేసు సంతృప్తి పరచును.  నా ముఖ్య తలంపు అదే, యేసు మాత్రమే సంతృప్తి నిస్తాడు ఇంకేమి ఇవ్వజాలవు. ఇది ప్రజలు తెలుసుకోవాలని నా కోరిక.  అంతే గాక వారు చేయాల్సింది వారి జీవితాలలో సంతృప్తి కోసం యేసు మీదే ఆధారపడాలి, మరేటి మీద కాదు.

నేను నా ప్రజలలో మాట్లాడునప్పుడు, నా లక్ష్యం ఏమిటంటే నా లక్ష్యం వైపు వారిని తీసుకొని పోవడం అందుకు గాను వారున్న చోటు నుండి నేను ప్రారంభించాలి. తరువాత నేననుకున్న మార్గంలో గమ్యం వైపు తీసుకొని పోవాలి. వారికి ఏమి తెలుసునో, వారి జీవితంలో ఏమి జరుగుతుందో అక్కడ ఆరంభించి నా మాటల ద్వారా నేననుకున్న లక్ష్యానికి వారిని తీసుకొని వెళ్తాను. నా సందేశం యొక్క ఉద్దేశం ఇదే.

నేను ఒక గదిలో నడిచేటప్పుడు ఒక చోట ఆరంభించి మరో చోటుకు నడుస్తాను అక్కడికి ఎలాగున అడుగువెంబడి అడుగులేస్తు చేరగల్గాను. అదే విధంగా ప్రకటించడం కూడ అలాంటిదే. ఒక చోటు నుండి మరో చోటికి అడుగులు వేస్తు కదులుతూ చేరుతాము, ప్రతి అడుగు ఒకే దిశలో వేస్తాము.  అలాగే ఒక పాఠాన్ని లేదా సందేశాన్ని అభివృద్ధి చేసేటప్పుడు, మెట్లను క్రమంగా వాడుకొనుము.

వారెక్కడున్నారు? వాటిని ఎక్కడికి చేర్చాలో క్రమంగా వ్రాసుకోనుము

వ్యవస్థీకరించుటకు సందేశంలో అనేకమైన భాగాలు ఉన్నవి. తరువాత వాటిని చూద్దాం.

**డి) పరిచయం**

లక్ష్యాన్ని ఛేదించేది బాణము యొక్క కొన అది నేరుగా పదునుగా ఉండాలి. ఎందు కంటే లక్ష్యాన్ని తాకేది అదే పరిచయము యొక్క ముఖ్య ఉద్దేశం శ్రోతల శ్రద్ధను ఆకర్షించే సందేశాన్ని వినుటకు ఆసక్తిని కల్గించడమే.

ఉదా: నేను పౌలు జీవితాన్ని నాటకీయంగా చెప్పినప్పుడు నేను పౌలువలె వస్త్రధారణ చేశాను అప్పుడు అందరు ఆసక్తితో నేను చెప్పేది విన్నారు. పరిచయం గురించి మరింత తరువాత తెలుసుకొందాం!

**ఈ) ముగింపు**

ముగింపులో చెప్పబడిన విషయాల సంక్షిప్త సారాంశం, దానికేది కలుపకూడదు, కేవలం సమీక్ష చేయాలి. ముఖ్య తలంపును సమీక్షించి మరో రూపంలో తెలియ జెప్పాలి. ముగింపు మాటలే గుర్తిండి పోతాయి. చివరి ముద్ద అన్నం రుచి గుర్తు చేసేదిగా ఉన్నట్లు.

నేను పౌలులా వస్త్రధారణచేసి మాట్లాడినప్పుడు పౌలు జీవితంలో సంతృప్తినివ్వని వాటన్నింటిని పేర్కొని కేవలం యేసు మాత్రమే సంతృప్తి పరుస్తాడని, దృష్టిని పౌలు మీద కాక, యేసు మీద నిలిపి ముగించాను. ముగింపును గురించి తరువాత వివరంగా తెలుసుకొందాం.

**యఫ్: మలుపులు**

సందేశంలోని ఒక భాగం నుండి ఇంకో భాగానికి మారే దశలు, ఇవి చాలా ముఖ్యమైనవి ఎందుకంటే శ్రోతలను గలిబిలికి గురి చేయకుండా అనుసంధాన పరిచే విధంగా ఉండాలి. ఎవరికైన దారి వివరించే సమయంలో మలుపులను జాగ్రత్తగా వివరించాలి. మలుపులను సరిగ్గా వెంబడించక పోతే గమ్యాన్ని చేరలేము. బోధించేటప్పుడు, ప్రకటించేటప్పుడు కూడా అంతే.

నేను పౌలు జీవితాన్ని నాటకీయంగా వివరించినప్పుడు శ్రోతలు నన్ను

వెంబడించేలా ఒక విభాగం నుండి మరో విభాగానికి జాగ్రత్తగా తీసుకెళ్తాను. ముందు చెప్పిన దానిని సారాంశంగా చెబుతూ తరువాత వచ్చేదానిని మొదలుపెడతాను. అప్పుడు నేను చెప్పేది ప్రజలు జాగ్రత్తగా వింటారు. మరిన్ని వివరాలు తరువాత చూద్దాం.

**జి. విశదీకరణలు**

బాణము నేరుగా వెళ్లినప్పటికీ, కొన ఎంత పదునుగా ఉన్నప్పటికీ దాని వెనుక ఈకలు ఉంటేనే నేరుగా పయనించ గలదు. ఈ ఈకలే బాణాన్ని నేరుగా దూసుకెళ్లేలా చేస్తాయి. ఇవి లేకుంటే వివిధ దిశలో దూసుకెళ్తుంది. లక్ష్యాన్ని ఛేదించ లేదు. విశదీకరణాలు సందేశానికి ఈకలు లాంటివి. మర్మంగా ఉన్న సత్యాలును వివరిస్తాయి. సత్యం ఏ విధంగా అన్వయించబడుతుందో చూపిస్తాయి. ధనవంతుడు పేదవాని ఒకే ఒక గొఱ్ఱెను దొంగిలించాడని నాతాను దావీదుతో చెప్పిన కథ బెత్షెబ పట్ల దావీదు చేసిన పనిని సాదృశ్య రూపకంగా వివరించేందుకు నాతాను ప్రయత్నించెను (2 సమూ 12:1-4). తానే ధననంతుడనని భావించి, దావీదు తాను చేసింది తప్పని గ్రహించాడు.

## 3. ప్రాథమిక సంక్షిప్త వివరణ

నేను ప్రస్తుతం ఉంటున్న ఇంటికి మారినప్పుడు నేను కొన్ని పెట్టెలను తీసుకొని వాటిలో నా వస్తువులను సర్ధిపెట్టాను, అన్ని ఒకే సైజువి, వంట సామానులన్నియు ఒక పెట్టెలోకి, స్నానపు గదికి సంబంధించివి ఒక పెట్టెలోకి, అలాగు అన్నింటిని పెట్టెలలో సర్దేశాను. తరువాత ఒక్కొ దాని మీద సంఖ్యవేసి, దానిలో ఏమేమి ఉన్నాయో వ్రాశాను. అలాగు చేయడం ద్వారా పని తేలికైంది.

ఇదే విధంగా ఆలోచనలను కూడా ఒక మొదడులోనుండి ఇంకొకరి మొదడులోకి మార్చగలము. ఆలోచలను ఒక గుంపులోకిచేర్చి క్రమంగా అమర్చినప్పుడు, తేలికగా శ్రోతలు విని గ్రహించ గలుగుతారు.

**1. ముఖ్య తలంపును అభివృద్ధి చేయుము.** లక్ష్యాన్ని చేరుకునే బాణము :

ప్రజలు ఏమి **తెలుసుకోవాలి** అని నీవు కోరుకుంటున్నావు

వారేమి **చేయాలని** నీవు కోరుకుంటున్నావు

**2. ముఖ్య విషయాలను పేర్కొనుము**

1.

2.

3.

**3. ప్రతి ముఖ్య విషయాన్ని విడగొట్టాలి**

1.. ఎ.

బి.

సి.

**4. సంక్షిప్త వివరణలో మిగత భాగాన్ని పూరించుము**

1.

ఎ

1.

2.

**5. పరిచయం, ముగింపును కలుపుము**

**6. మలుపులను కలుపుము**

**7. విశదీకరణలను కలుపుము (ముఖ్య తలంపులకు)**

**4. మెట్టు మెట్టుగా సంక్షిప్త వివరణను అభివృద్ధి చేయుము**

ఒకవేళ నీవు మార్కు 5:1–20 చదివి ముఖ్య తలంపును కనుగొన్నావనుకో, అదే మాట, యేసు సాతాను కంటే గొప్పవాడు గనుక దయ్యము పట్టిన వారిని ఆయన విడిపించగలడు అని ప్రజలకు తెలియజేయాలని రచయత కోరుకుంటున్నాడు. అప్పుడు పాఠకులు యేసు నందు విశ్వాసముంచి, దయ్యాలమీద, సాతాను మీద జయం పొందుటకు ఆయనను వెంబడించాలి అని రచయత అభిష్టం.

నీవు లేఖన భాగాన్ని అధ్యయనం చేయాలి, అనేక ముఖ్య భాగాలుగా దానిని విభజించి ఉంటావు. సందేశాలలో సమాచార ప్రవాహం ఎలాగుంటుందంటే ఒక సమస్యని జోడించి దీనికి పరిష్కారాన్ని ఇచ్చుట. ఇక్కడ

సమస్య ఏమిటంటే, అతనికి దయ్యము పట్టింది దాని పరిష్కారం, యేసు అతనిని విడుదల చేయుటకు వచ్చెను.

**1. యేసు ఆ వ్యక్తిని కలుసుకుంటాడు - 1-5**

**2. యేసు దయ్యాలను ఓడిస్తాడు - 6-13**

**3. యేసు ప్రజలను పలకరిస్తాడు - 14-20**

ఇది మంచి ఆరంభ సంక్షిప్త వివరణ అయితే ప్రతి భాగము పెద్దదిగా ఉండి, దీనిని చిన్న విభాగాలుగా విభిజించాలి. ప్రతి **విభాగము** అభివృద్ధి పరచాలి. వంట గదిలోని సామానులు పట్టుటకు వీలుగా విభజించుట లాంటిది. అలాగే ప్రతి గదిలోను కూడా చేయాలి.

**1. యేసు ఆ వ్యక్తిని కలుసుకుంటాడు 1-5**

ఎ) స్థలం (ఎక్కడ?) - 1 గెరాసేన

బి) ప్రజలు (ఎవరు?) 2- యేసు, ఆ వ్యక్తి

సి) సమస్య (ఏమిటి?) 3-5 ఆ వ్యక్తికి దయ్యాలు పట్టిన విషయం

**2. యేసు దయ్యలను ఓడిస్తాడు - 6-13**

ఎ) ఆ వ్యక్తి యేసు నొద్దకు వస్తాడు - 6

బి) దయ్యాలు ఆ వ్యక్తిని వదలి వెళ్ళాయి

సి) పందులు చెరువులో మునిగి పోవుట 13వ

**3. యేసు ప్రజలను పలకరిస్తాడు 14-20**

ఎ) ప్రజలచేత తిరస్కారం 14-17

బి) దయ్యం వదలిననాడు స్వాగతం పలుకుట 18-20

సి) నేడు ఆయనకు స్వాగతం పలకాలి

ఇంకా చిన్న విభాగాలుగా కొన్ని సార్లు విడగొట్టవచ్చును. వంట పాత్రలు - భోజనపాత్రలు, టీ కప్పులు, చెంచాలు, గిన్నెలు, మున్నగునవి.

**1. యేసు ఆ వ్యక్తిని కలుస్తాడు 1-5**

**ఎ) స్థలం** (ఎక్కడ?) 1-1 గెరాసేనా

**బి) ప్రజలు - (ఎవరు) -2-యేసు, వ్యక్తి**

1. యేసు

2. ఆ వ్యక్తి - (వ్యక్తులు)

ఎ) సాతాను - నాయకుడు

బి) దయ్యాలు- సహాయకులు

**సి) సమస్య (ఏమిటి?) 3-5-దయ్యంపట్టింది**

1. చీకటి మరియు భయం
2. కోపము, దుఃఖము
3. నియంత్రణ లేకపోవుట
4. బాధ, స్వీయ నాశనం
5. లైంగిక వక్రీకరణ
6. దయ్యం పట్టిన లక్షణాలు

**2. యేసు దయ్యాలను ఓడిస్తాడు 6-13**

**ఎ) ఆ వ్యక్తి యేసు నొద్దకు వస్తాడు 6**

**బి) దయ్యలు ఆ వ్యక్తిని విడిచి వెళ్ళుట 7-13**

1. దయ్యలు యేసుకు భయపడుట
2. దయ్యలు యేసుకు లోబడ్డాయి

**సి) పందులు చెరువులో మునిగిపోయాయి 13**

**3. యేసు ప్రజలను పలకరించుట 14-20**

**ఎ) ప్రజలచే తిరస్కారం 14-17**

**బి) దయ్యం వీడిన వ్యక్తి స్వాగతం 18-20**

**సి) నేడు మనం ఇచ్చే స్వాగతం**

1. దేవుడు అధికారాన్నిస్తాడు (మత్తయి 28-20 లూకా 10:18-19)
2. దేవుడు శక్తినిస్తాడు (లూకా 17:10, అ.కా. 1:8)

3. మనకు అధికారం, శక్తి ఇవ్వబడింది (లూకా 9:1)

ప్రతి విభాగం క్రింద, నీవు చెప్పదలచుకున్న వాటిని వ్రాసిపెట్టుకోవచ్చును. ఉదాహరణ 1-13.1.యేసు దేవుడని, ఆయన భూమి మీదకి వచ్చాడని, ఆయన దేవుడని చూపించటకు అద్భుతాలు చేస్తున్నాడని, ఆయన యందు ప్రజలు విశ్వాసముంచుతున్నారని చెప్పవచ్చును. ఈ దయ్యము పట్టిన వానిని ఆయన ఎంత గానో ప్రేమిస్తున్నాడని, తాను చేస్తున్న పనిని మాని, గలిలయా సముద్రాన్ని దాటి ఈ వ్యక్తి యొద్దకు వచ్చాడని, తుఫానును పంపించి సాతాను ఆయనను ఆపాలని ప్రయత్నించాడు గాని, యేసు తుఫానును గద్దించి, నిమ్మళింపజేశాడని చెప్పవచ్చును (మార్కు 4:35-41)

ఇప్పుడు సందేశాన్ని ఏ విధంగా అభివృద్ధి చేసుకో వచ్చును నీకు తెలిసింది గాని ఇప్పుడు స్పష్టమైన పరిచయాన్ని అభివృద్ధిచేచుకోవాలి. అందరి దృష్టిని ఆకర్షించేదై ఉండాలి. అలాగే సందేశంలోని ముఖ్య తలంపును సారాశం కలిగిస్తూ చక్కటి ముగింపును కూడా అభివృద్ధి చేసుకోవాలి.

**పరిచయం**

నీ జీవితంలో నీవు ఎదుర్కొన్న దయ్యపు పీడనం గురించి ఆ తరువాత ఏం జరిగిందో వివరిస్తు ప్రాముఖ్యతను. వారి జీవితాలలో ఎప్పుడైనా ఇంలాంటి తిరస్కారాన్ని వారు పొందారేమో అని ప్రజలను అడుగుము. అప్పుడు శ్రోతలలో ఆసక్తి చెలరేగుతుంది.

**ముగింపు**

యేసు సాతాను కంటే గొప్పవాడు గనుక సాతాను శక్తుల నుండి ఆయన మనుష్యులను విడిపించగలడు కాబట్టి ఆ సాతానుపై దయ్యాలపై విజయం సాధించుటకు యేసు నందు నమ్మకం ఉంచి, ఆయనను వెంబడించాలని శ్రోతలను కోరాలి. దయ్యముల నుండి విడుదల పొందిన వ్యక్తి అలాంటి అనుభవాన్ని కలిగి ఉన్నాడు. యేసు నందు నమ్మకం ఉంచి, ఆయనను వెంబడిస్తే మనం కూడా విడుదల పొందగలము, యేసు నామంలో మనకివ్వబడిన అధికారాన్ని, బలాన్ని వాడుకోగలము. బైబిలు నుండి ఒక చక్కటి క్లుప్తమైన కథను వాడుకోవచ్చును. తరువాత ప్రార్థనతో ముగించుము.

ఇప్పుడు అన్నింటిని సంధానపరుస్తూ చక్కటి సందేశాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నావు

మలుపు:

**పరిచయం:**

**మలుపు**

డజనులకొద్ది పోరాటాలను యేసు దయ్యలలో ఎదుర్కొన్నాడు.

అయితే గెలిచేలా విలక్షణమైన ఒక ఎదురు పోరాటాన్ని ఎదుర్కొన్నాడు.

**1. యేసు ఒక వ్యక్తిని కలుసుకుంటాడు 1–5**

ఎ) స్థలం – ఎక్కడ? 1

**మలుపు**

సమాజంలో అధినాయకుని కలుసుకోవడానికి ఇష్టపడతాము గాని యేసు ఒక దయ్యం పట్టిన వానిని కలుసు కొనుటకు ఇష్టపడ్డాడు.

బి – ప్రజలు (ఎవరు) 2–యేసు, ఆ వ్యక్తి.

1 యేసు

**మలుపు**

యేసు సాతానును పరలోకంలో, అరణ్యంలోను ఓడించెను (40 రోజులు శోధనలు) ఇప్పుడు భూమి మీద సాతాను రాజ్యంలోను, దయ్యలలో పోరాటంచేస్తున్నాడు.

2. ఆ వ్యక్తి (మనుష్యులు)

ఎ – సాతాను – నాయకుడు

బి – దయ్యలు – సహాయకులు

**మలుపు**

మార్కు అధ్యాయంలోకి అన్వయింపును తీసుకొని వస్తాం

**సి – సమస్య–ఏమిటి** – 3–5– ఆ వ్యక్తికి దయ్యాలు పట్టాయి

1. అంధకారం మరియు మరణం

2. కోపం, దౌర్జన్యం

3. నియంత్రణలేకపోవుట

4. బాధ, స్వీయనాశనం

5. లైంగిక వికారము

6. దయ్యంపట్టిన వాని లక్షణాలు

**మలుపు**

సమస్యలు - దయ్యాలు పట్టడం, బంధకం (1-5)

పరిష్కారం - యేసు (6-13)

**11 - యేసు దయ్యాలను ఓడిస్తాడు 6-13 (తెలుసుకొనుటకు)**

ఎ) ఒక వ్యక్తి యేసు నొద్దకు వచ్చుట

మలుపు

ఆ వ్యక్తి యేసు నొద్దకు వస్తాడు గాని ఆ వ్యక్తి ఇంకా దయ్యాల ఆధీనంలోనే ఉన్నాయి.

బి) దయ్యాలు ఆ వ్యక్తిని విడిచి వెళ్తాయి 7-13

**1. దయ్యాలు యేసుకు భయపడతాయి**

**మలుపు**

కేవలం దయ్యాలు యేసుకు భయపడడమే కాకుండా, అవి యేసుకు విధేయత చూపాలి.

**2. దయ్యాలు యేసుకు లోబడాలి**

**మలుపు.**

కాబట్టి దయ్యాలు యేసుకు లోబడ్డాయి అది ఆవ్యక్తిని విడిచి పందులలో చొరబడ్డాయి

**సి. పందులు చెరువులో మునిగి పోయాయి (13)**

**మలుపు**

ఇది వారిపై ఎలాంటి ప్రభావాన్ని చూపించెను?

**111. యేసు ప్రజలను పలకరిస్తాడు (14-20) చేయుటకు**

**ఎ) ప్రజలచే తిరస్కారం నొందెను 4-17**

**మలుపు**

ప్రజలు తిరస్కరించినప్పటికీ ఈ వ్యక్తి వెంబడించెను

**బి) దయ్యాల నుండి విడుదల పోందిన వ్యక్తి యేసుకు స్వాగతం పలికాడు 18-20**

**మలుపు**

ఇప్పుడు ఈ వ్యక్తి దయ్యాలమీద విజయం సాధించాడు యేసులో ఇతరులు కూడా విజయం పొందేలా సహాయపడగలడు - అలాగే మనం కూడా.

**సి. నేడే మనం స్వాగతం పలకాలి**

**1. దేవుడు అధికారాన్నిస్తాడు**

**మలుపు**

దేవుని అధికారానికి దయ్యాలు లోబడకపోతే ఏం జరుగు తుంది?

**2. దేవుడు శక్తినిస్తాడు**

**మలుపు**

మనకు కావలసిన అధికారాన్ని బలాన్ని అందిస్తాడు.

**3. మనకు అధికారం, శక్తి ఉన్నాయి.**

**ముగింపు**

- ఆఖరు మొట్టు - **విశదీకరించాలి**

సంక్షిప్త వివరణలో మరికొన్నింటిని కలుపుకోవచ్చును. ప్రతి ముఖ్య విషయానికి ఒక విశదీకరణనను వాడ వచ్చును.

**పరిచయం**

**విశదీకరణ-** నీ జీవితంలో దయ్యల బారిన పడిన సంధర్భాన్ని వివరించుము, తరువాత ఏం జరిగించి?

**1. యేసు ఆ వ్యక్తిని కలుకుకుంటాడు 1-5**

**ఎ) స్థలం - ఎక్కడ? -1** గెరాసేనా

**బి) ప్రజలు - ఎవరు ? 2- యేసు మరియు వ్యక్తి**

1. యేసు

2. వ్యక్తి (వ్యక్తులు)

1. సాతాను (నాయకుడు

2. దయ్యలు - సహాయకులు

**సి) సమస్య ఏమిటి? - 3-5** అ వ్యక్తికి దయ్యం పట్టింది

**1. అంధకారం మరియు మరణము**

విశదీకరణ - నేడు ప్రజలు మరణము, అంధకారం, చీకటి మున్నగు విషయంలలో మునిగి పోయారు.

**2. కోపము, దౌర్జన్యము**

విశదీకరణ- హత్యలు, నేరాలు, ద్వేషాలు, నేడు, మహిళలపై దౌర్జన్యలు, బిడ్డలపై దౌర్జన్యం

**3. నియంత్రణ లేక పోవడం**

విశదీకరణ - వ్యసనాలు, మద్యం మందులు సెక్స్ ప్రజలు వెర్రెత్తిపోయారు.

**4. బాధ స్వనాశనం**

విశదీకరణ-తమకు తాము గాయపరచుకోవడం, పచ్చబొట్లు, ఆత్మహత్యలు, ఇతరులను గాయపరచడం. అన్నింటిని విశదీకరించాల్సిన అవసరం లేదు. ఒకటి రెండింటికి ఇస్తే సరిపోతుంది.

**5. లైగింక వైపరీత్యం**

**6. దయ్యము పట్టిన వాని లక్షణాలు**

**11- యేసు దయ్యాలను ఓడిస్తాడు 6-13**

**ఎ) ఆ వ్యక్తి యేసు నొద్దకు వస్తాడు**

**బి) దయ్యాలు ఆ వ్యక్తిని వదలిపెట్టాయి**

1) దయ్యాలు  యేసుకు భయపడ్డాయి

2) దయ్యాలు  యేసుకు లోబడ్డాయి

**విశదీకరణ-** ఏదైన ఒక కథను చెప్పుము యేసు విజయానిచ్చిన ఏదైన ఒక కథను బైబిలులో నుండి చెప్పుము.

**సి) - సముద్రంలో పందులు మునిగి పోయెను 13**

**111 - యేసు ప్రజలను పలకరిస్తాడు 14-20**

**ఎ) యేసు ప్రజలచే తిరస్కరిండబడుతాడు 14-17**

**బి) దయ్యాల నుండి విడుదల పొందిన వ్యక్తి యేసుకు స్వాగతం పలుకుతాడు 18-20**

**సి) నేడు మనం ఆయనకు స్వాగతం పలకాలి**

**1. దేవుడు అధికారాన్నిస్తాడు** - మత్త 28:18-20, లూకా 10:18-19

**విశదీకరణ** - చట్టాలను అమలు పరచుటకు, నేరస్తులను అరెస్టు చేయుటకు పోలీసు వారికి అధికారం కావాలి. ప్రభుత్వం వారికి అధికారాన్నిస్తుంది.

**2. దేవుడు శక్తి నిస్తాడు** ( లూకా 17:10 ( అ.కా. 1:8) వాడుకొనుటకు కావలిసినవి

**3. మనకు అధికారం, శక్తి ఉంది** (లూకా 9:1)

**విశదీకరణ** - పోలీసు వారి బ్యాడ్జ్, ఆయుధాలు యేసును వెంబడించే వారికి కూడా దేవుని అధికారాన్ని  శక్తి నిస్తాడు.

**ముగింపు :**

**విశదీకరణ** - బైబిలు నుండి క్లుప్తమైన కథను వాడాలి. యేసు నొద్దకు వచ్చిన వ్యక్తి ఏ విధంగా విడుదల పొందాడో వివరించుము.

**5. అంశాల సందేశాలకు సంక్షిప్త వివరణ ఇచ్చుట**

**"వివాహంలో సేవకత్వం"** అనే సందేశం మీద అంశం సందేశాన్ని ఉ దాహరణగా తీసుకుని ఏ విధంగా సంక్షిప్త వివరణ వ్రాయలో చూద్దాం. ఈ

సందేశం వివాహంలో ఒకరినొకరు భార్యభర్తలు సేవించుకోవలసిన ప్రాధాన్యతను వివరిస్తుంది. ఒకరి నొకడు సేవించుకొనుటలోని ఆవశ్యకతను, కారణాలను వనరులను శ్రోతలు తెలుసుకోవాలని నేను కోరుతున్నాను. యేసు వారికి సేవ చేస్తునట్లు వారి జీవితాలను అన్వయించుకొని సేవించుకోవాలని నేను కోరుతున్నాను. మీరు  అలాగే వివిధ లేఖన భాగాలను సేకరించి ఒకటిగా కూర్చి అంశం సందేశంగా తయారు చేసుకోవాలి.

**పరిచయం:**

**1. సేవకత్వం ప్రత్యేకత (మత్త 20:28-29- ఫిలి 2:5-11).**

**2. సేవక తత్వానికి అవసరమైనవి (ఎఫెసీ 5:21-33)**

ఎ) **భర్త** - సేవక నాయకుడు

1. సేవక నాయకుడు బాధ్యతను స్వీకరిస్తాడు (ఎఫెసీ 5:21)

2. సేవచేస్తు నాయకత్వం వహిస్తాడు (ఎఫె 5:25-31)

3. భేషరతుగా ప్రేమిస్తాడు (ఎఫె 5:28)

బి. **భార్య -**  లోబడే సేవకురాలు

1. ప్రేమకు స్పందిస్తు లోబడును ఎఫె 5:22-24)

2. గౌరవాన్ని, ఘనతను చూపుతుంది (ఎఫె 5:21-24)

**3. సేవక ప్రధానత్వం కోసం కారణాలు**

ఎ. దేవునిపట్ల విధేయత (ఫిలి 2:2-8) ఎఫె 5:33)

బి.. దేవుని నుండి దీవెనలు

1. భర్తకోసం (ఎఫె 5:31)

2. భార్యకోసం (1పేతురు 3:1-6)

3. ఇద్దరికోసం (ఆది 2:18)

4. పిల్లలకోసం

**4. సేవక ప్రధానత్వం కోసం వనరులు**

ఎ. దేవునితో అన్యోన్య సంబంధం (యెహాను 15:1-8)

బి. త్యాగపూరిత ప్రేమకు అంకితం (రోమా 12:1–2

సి. ఆత్మచేత నింపబడాలి (గలతీ 5:22–24)

డి. యేసు మాదిరిని అనుసరించాలి (మత్త20:26–28 10:24–25)

**ముగింపు**

## 6. వివరణాత్మక సందేశాల యొక్క సంక్షిప్త వివరణ

బైబిలోని ఒక గ్రంధాన్ని లేదా లేఖన భాగాన్ని బోధించేటప్పుడు సంక్షిప్త వివరణ చాలా ముఖ్యం రచయత ఒక లేఖన భాగాన్ని ఎక్కడ ఆరంభిస్తాడో అక్కడే మనం ఆరంభిస్తాము. రచయిత ముందుకు వెళ్తున్నా కొద్ది మనం ముందుకు కదులుతాము. రచయత పెట్టెలను ఏ విధంగా అమర్చాడో చూస్తాము ఏ పెట్టెలో ఏమి పెట్టాడో తెలుసుకొని, మన శ్రోతలకు వాటిని విప్పి చూపెడతాము. ప్రతి సారికూడా వారికి ఆ విషయాలను అన్వయిస్తు ఉండగా ప్రజలు దానిని గ్రహించేలా చూడాలి. అర్థంకాకపోతే అన్వయించుకోలేరు గదా!

2 తిమో 3:14–17 లేఖన భాగాన్ని వివరణాత్మక సందేశం కోసం ఎంచుకొని దానికి దేవుని వాక్యం యొక్క గొప్పతనం అని పేరుపెట్టుము. మనం తెలుసుకొనుటకు, మన జీవితాలకు అవ్వయించుకొనుటకు బైబిలు దేవుని యొక్క పరిపూర్ణమైన వాక్యం అని శ్రోతలు తెలుసుకోవాలని నేను కోరుతాను. పద అధ్యయనాలు విశదీకరణలు, ఉదాహరణలు అర్థాన్ని స్పష్టంగా వివరించుటకు ఉ పయెగపడతాయి.

**పరిచయం**

**1. దేవుని వాక్యంలో కొనసాగుము** (2తిమో 3:14) నీవు నేర్చుకొని రూఢీయని తెలిసి కొన్నవి ఎవరివలన నేర్చుకుంటావో ఆ సంగతి తెలుసుకొని వాటి యందు నిలకడగా ఉండుము.

ఎ) నేర్చుకొనుము (మనస్సు) నీవు నేర్చుకొనిన వాటి యందు నిలికడగా ఉండుము– ముఖ్యతలంపు వారు ఏమి తెలుసుకోవాలని కోరుతున్నావో అవి

బి. అన్యయించుకొనుము (జీవితం) రూఢీయని తెలుసుకున్నవి (ముఖ్యతపలంపు వారేల చేయాలని కోరుతున్నారో)

**2. దేవుని వాక్యంలో నమ్మకం ఉంచుము** (2 తిమో 3:14-15)

క్రీస్తు యేసు నందుంచ వలసిన విశ్వాసము ద్వారా రక్షణార్థమైన జ్ఞానము నీకు కలిగించుటకు శక్తిగల పరిశుద్ధ లేఖనములను బాల్యం నుండి నీవెరుగుదువు గనుక.

ఎ) ఇతరుల జీవితాన్ని అది మార్చును గనుక 2 తిమో 3:14 ఎవరివలన నేర్చుకుంటివో ఆ సంగతి తెలుసుకొని (2 తిమో 3:14)

బి) దాని విలువ నీకు తెలుసును గనుక 2 తిమో 3:15 భాగాల నుండి పరిశుద్ధ లేఖనాల శక్తిని ఎరిగితివి గనుక (ముఖ్యతలంపు - తెలుసుకోనుట)

సి) అది నీ జీవితాన్ని మార్చింది గనుక (2తిమో 3:15) క్రీస్తు యేసు నందుంచ వలసిన విశ్వాసము ద్వారా రక్షణర్థామైన జ్ఞానము నీకు కలిగించినందు వలన (ముఖ్యతలంపు - చేయుట)

**3. దేవుని వాక్యం చేత సన్నద్ధుడవుకమ్ము** (2తిమో 3:16-17) దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండు నట్లు దైవా వేశము వలన కలిగిన ప్రతి లేఖనము, ఉపదేశించుటకును ఖండించుటకును తప్పుదిద్దుటకును నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నది.

**ఎ) లేఖనాలు దేవుని నుండి వచ్చినవి** (2 తిమో 3:16) దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము

**బి) లేఖనాలు సన్నద్ధులను చేస్తాయి** (2 తిమో3:16-17 ఉపదేశించుటకు, ఖండించుటకున, తప్పుదిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నవి.

1. ఉపదేశించుట ద్వారా
2. ఖండించుట ద్వారా
3. తప్పుదిద్దుట ద్వారా
4. నీతియందు శిక్షచేయుట ద్వారా

**ముగింపు**

## సి) సందేశంయొక్క శరీరము

ఇప్పుడు ప్రసంగీకుడు తన ముఖ్య తలంపు ఏమిటో తెలుసుకున్నాడు గనుక ఇప్పుడు సందేశాన్ని పూర్తిగా అభివృద్ధి చేసుకుంటాడు. సంక్షిప్త వివరణను వ్రాసుకొంటున్నప్పుడే సందేశ శరీరాన్ని వ్రాసుకుంటాడు గాని అది సంపూర్ణం కాదు, ఇప్పుడది పూర్తిగా అభివృద్ధి చేసుకోవాలి.

### 1. వాక్యం యొక్క అధికారం

మనకు మనంగా ఎలాంటి అధికారాన్ని కలిగి లేము. మన అధికారం దేవుని వాక్యం నుండే వస్తుంది. అందుకే మనం మన స్వంత ఆలోచనలను కాక, ఆయన వాక్యన్నే బోధించాలి. మనం చెప్పే దంతా ఆయన వాక్యంలో నుండే రావాలి. అప్పుడే మన శ్రోతలు ధైర్యంగా మనం చెప్పే దాన్ని విని అన్వయించుకోవాలి. నేను గాక దేవుడే వారిలో మాట్లడుచున్నడని పాఠకులు తెలుకుకునేలా నేను వ్రాసిన పుస్తకలలో లేఖనాల రెఫరెన్స్‌లను ప్రతి మాట తరువాత వ్రాస్తాను.

ఒక భాగాన్ని నీవు బోధించినా, ప్రకటించినా, నీవు చెప్పేదానికి మద్దతుగా లేఖన భాగాలను చెప్పడం మంచిది. అపో కార్యలు 2:10-14లో పేతురు అలాగే చేసెను. ప్రారంభ ప్రకటన చేశాక (2:15) యోవేలు ప్రవచనాన్ని ఉదహరించినాడు 2:28-32 (అ.కా. 2:16-21). తరువాత అ.కా. 2:22-24 లో మరో ప్రకటన చేశాడు దీనికి మద్దతుగా కీర్త 16:8-11 ఉటంకించాడు అ.కా. 2:25-28). మూడవ ప్రకటన చేశాడు 2:29-33, దానికి కీర్తన 110:- ను ఉదహరించినాడు (అ.కా. 2:34-35). తరువాత ముగింపు పలికెను అ.కా. 2:36-40). నమ్ముటకు తన శ్రోతలకు తన మాటలు అధికారంతో ఉండాలని పేతురుకు తెలుసు. పాత నిబంధన లేఖనాలు అధికారం గలవని శ్రోతలు గుర్తించారు గనుక వాటినే తన ప్రకటనలను మద్ధుతుగా పేతురు ఉదహరించినాడు.

అలాగే పౌలు కూడా తాను చెప్పిన విషయాలకు మద్దతుగా లేఖనాలను ఉదహరించినాడు. పిసిడియా లోని అంతియొకయలో (అ.కా. 13:13-43) పౌలు యేసు పునరుత్థనం గురించి మాట్లాడుచుండెను. అతను చెప్పిన దానికి మద్దతుగా పాత నిబంధన లేఖన భాగాలను ఉదహరించినాడు. అది అతని

అధికారము యేసు పునరుత్థనం గురించి చెప్పిన తరువాత (అ.కా. 13:32-33) దానికి మద్దతుగా కీర్త 2:7, ను ఉటంకించాడు అ.కా. 13:13) మరోసారి పునఃరుత్థానాన్ని గురించి ప్రకటించి దానికి మద్దతుగా యెషయా 55:3, కీర్తన 16:10లను ఉటంకించాడు ఈ లేఖన భాగాలను వివరించి వాటిని యేసుకు అన్వయించెను (అ.కా. 13:36-37). తరువాత వారు యేసు నందు విశ్వాసముంచమని సవాలు విసిరాడు (అ.కా. 13:38-40). ముగింపులో ఆఖరు లేఖన భాగాన్ని ఉదహరించినాడు హబక్కూకు 1:5, వారు విశ్వాసముంచకపోతే ఏమి జరుగుతుందో (అ.కా. 13:41).

యేసు కూడా అలాగే చేశాడు తన బోధలో ద్వితి 8:3ను ఉదహరించినాడు (మత్తయి 4:4, లూకా 4:4 ), ద్వితి 6:3(మత్తయి 4:10; లూకా 4:8), యెషయా 61:1-2 (లూకా 4:17-19) నిర్గమ 20:13 (మత్తయి 5:21) నిర్గమ 20:14 మత్తయి 5:27, ద్వితి 24:1-4 (మత్తయి 5:31, లేవీ 19:12 మత్త 5:33, నిర్గమ 21:23-25 మత్తయి 5:38), హెూషేయా 6:6 మత్త 9:13 మీకా 7:6 మత్తయి 10:35-36 మలాకీ 3:1 మత్తయి 11:10), యెషయా 6:9-10 (మత్తయి 13:14) మరో ఇరవై పాత నిబంధన లేఖన భాగాలను ఉదహరించినాడు. తాను చెబుతాన్న దానికి మద్దతుగా యేసు పాత నిబంధన అధికారన్ని వాడెను. నేను కూడా యేసు పేతురు పౌలు వలె ఈ విషయాన్ని చెప్పుటకు లేఖన భాగాల అధికారన్ని వాడుటకు అలాగే నీ శ్రోతలకు నీవు చెప్పే విషయాలకు మద్దతుగా లేఖనాలను అధికారాన్ని వాడాలి.

క్రొత్త నిబంధనలోని ప్రతి గ్రంధం ఏ ప్రకటన చేసినా బోధ చేసినా పాత నిబంధన లేఖన భాగాలను అధికారంగా ఉదహరించినాడు. హెబ్రీ గ్రంధం 86 పాత నిబంధన లేఖన భాగాలను ప్రకటన గ్రంధంలో 249 పాత నిబంధన లేఖన భాగాలను వాడారు. మొత్తంగా క్రొత్త నిబంధనలో 850 పాత నిబంధన లేఖన భాగాలను ఉదహరించినాడు. జరిగింది మొత్తం యెహాను సువార్త అంత భాగమౌతుంది. మూడు గ్రంధాలు తప్ప క్రొత్త నిబంధన మొత్తం సైజు కంటె ఎక్కువ . క్రొత్త నిబంధన రచయితలకు పాత నిబంధన లేఖన భాగాల ఉదహరించినాడు. అధికారికంగా ఎంత స్పష్టం ప్రస్తుతం మనకు వాడుకొనుటకు

క్రొత్త నిబంధన కూడా ఉంది. కాబట్టి మన ప్రకటన, బోధ కేవలం దేవుని వాక్యం అధికారం మీదే ఆధారపడి ఉండాలి. ఇది మన ఆఖరు, కచ్చితమైన అధికారం, మనం చెప్పే ప్రతిదీ దీని మీదే ఆధారపడి ఉండాలి.

**2. యేసు బోధ నుండి ఉదాహరణలు**

యేసు లాంటి చక్కటి బోధకుడు మరోకరు లేరు. ఆయన మాదిరిని అనుసరించడం కంటె శ్రేష్టమైన విధానం మరోకటి లేదు. ఆయన సందేశం స్పష్టమైన సంక్షిప్త వివరణలో నిండి ఉండేది. యేసు బోధను మనం పరిశీలించి చూచితే తాను చెప్పదలచుకుంది శ్రోతలకు స్పష్టంగా అర్థం అయ్యేలా చేయుటకు తరువాత ఆయన కొంచెం నొక్కిచెప్పడం, అలాగు చేసి చెప్పడాన్ని గమనించగలము. ఉదా. పాపం చేయుటకు నిన్ను నీ చేయి పురికోల్పితే నీ చేతినే నరికివేయాలి అని చెప్పాడు (మత్త 5:29–30). ఇతరులకు తీర్పు తీర్చేవారి తమ కండ్లలో దూలమును కలిగి ఉన్నారు అని చెప్పెను మత్త 7:3–5. ఆయనను అనుసరించేవారు తమ కుటుంబాలను ద్వేషించాలి అని చెప్పెను (లూకా 14:20). ఇలాంటి వాక్యాలను అక్షరార్థంగా తీసుకోకూడదు, అవి శ్రోతల శ్రద్ధను ఆకర్షించేందుకు, తాను చెప్పదలచుకున్న విషయాలను నొక్కి చెప్పుటకు ఉద్ధేశించినవి.

యేసు తాను బోధించేటప్పుడు శ్రోతలకు గుర్తుండేలా సొంపైన మాటలను వాడేవాడు. అవి ఆయన మాతృభాషలో చెప్పేటప్పుడు అంత సొంపుగా ఉండేవి, అయితే అనువాదం చేయబడినప్పుడు పదాల అందం తగ్గిపోయినవి. ఉదా: తీర్పు తీర్చకుడి , అప్పుడు మిమ్మును గూర్చి తీర్పు తీర్చుబడదు. నేరము మోపకుడి అప్పుడు మీ మీద నేరము మోపబడదు (లూకా. 6:37–38). మరోకరిగూర్చి ఉదాహరణ: బంగారు నియమము (లూకా 6:31) నీవు యేసు వలే బోధించాలనుకుంటే ఎప్పటికి గుర్తిండే వాక్యములనే వాడుము.

కొన్ని సార్లు వ్యాఖ్యనాలను చేయడం మాని జవాబులకై శ్రోతలు ఆలోచించేలా ప్రశ్నలను వేసేవాడు. శ్రోతల బుర్రలకు పదునుపెట్టుటకు, జవాబులకై ఆలోచించుటకు వీలు కలిగేది. తరువాత జవాబును జాగ్రత్తగా విని గుర్తుపెట్టుకొనుటకు తహతహలాడెవారు. ఉదాహరణను మత్త 16:26 లేదా 22:20–21 ను చూడండి నీవు బోధించేటప్పుడు అప్పుడప్పుడు శ్రోతలును

ప్రశ్నలను అడుగుతూ ఉండుము. జాగ్రత్తగా విని జవాబులను కనుగొనేందుకు ఆలోచిస్తారు, గుర్తుంచుకోగలరు.

పదేపదే చెప్పడం కూడా యేసు వాడిన మరో విధానం. ముఖ్యమైన విషయాలను పదే పదే బోధించాడు. ఉదాహారణకు, యేసు తన మరణ పునరుత్థానాలను గురించి అనేక మారులు ప్రస్తావించాడు మార్కు 8:3,9:31 10:33-34- (కనీసం ఏడు మారులు ). అయినా శిష్యులు అర్థం చేసుకోలేక పోయారు. కొన్ని సార్లు మెదడుల్లోకి నొక్కిపోయేదాక అనేక సార్లు ఒకే విషయాన్ని పదేపదే వినాల్సి ఉంటుంది. పదేపదే చెప్పడం వలన జ్ఞాపకం ఉ ంచుకుంటారు. అయినప్పటికీ ఒకే విషయాలను తిరిగి చెప్పేటప్పుడు వివిధ పద్ధతుల్లో శ్రోతలలో ఆసక్తిని రేకెత్తించే విధంగా బోధించుము.

మంచి కథను వినుటకు ఎవరైనా ఇష్టబడతారు. యేసు ప్రతిసారి కథలను ఉధహారణగా చెప్పేవాడు గనుక గొప్ప బోధకునిగా ఖ్యాతి గడించాడు (మత్తయి 4:34). ఆధ్యాత్మిక సత్యాన్ని వివరించుటకు, శ్రోతలు గుర్తుపెట్టుకొనుటకు మరియు తమ జీవితాలకు అన్వయించుకొనుటకు వీలుగా ఆయన ఉపమానాలను వాడాడు. తప్పిపోయిన కుమారుని ఉపమానాన్ని ఆలోచించడానికి (లూకా 15:11-32). 11 నీవు దేవునికి ఎంత దూరంగా వెళ్ళినప్పటికీ ఆయన నిన్ను ప్రేమిస్తున్నాడు గనుక ఆయన నిన్ను స్వాగతంతో చేర్చుకుంటాడు అని యేసు ఒక్క ముక్కలో చెప్పవచ్చును అయితే , తన కుటుంబం నుండి వేరై దూరంగా వెళ్ళిన వాడిని గురించిన కథను శ్రోతలకు చెప్పాడు. అతడు ఆస్తిలో భాగాన్ని పంచుకుని కుటుంబానికి దూరంగా వెళ్ళిపోయాడు, తరువాత దుర్వ్యాపారంలో ఆస్తిని పోగొట్టుకొని, తండ్రి క్షమాపణకై ఆశపడి తిరిగి వచ్చిన కుమారుని తండ్రి ఏ విధంగా ప్రేమతో అంగీకరించాడో చెప్పే కథ ఇది. దీనిని చాలా శక్తి వంతంగా బోధించాడు.

స్పష్టంగా తన బోధను వివరించుటకు కొన్ని సార్లు యేసు చేసి చూపాడు. సేవక నాయకత్వన్ని బోధించుటకు తానే స్వయంగా శిష్యుల పాదాలను కడిగాడు (యోహా 13:3-17). పిల్లల విశ్వాసం గురించి బోధించుటకు చిన్న పిల్లలకు తన దగ్గరకు పిలుచుకున్నాడు (మత్తయి18:1-4); కానుకుల పెట్టెలో బీద

విధవరాలు వేసిన రెండు కాసులను వేయడం చూసి నిస్వార్థపు దాతృత్వాన్ని గురించి వివరించాడు (మార్కు 12:41-44) ; విత్తువాని ఉ పమానం చెప్పినప్పుడు ఆయన పొలములో వ్యవసాయం చేయువారిని చూసి చెప్పెను (మత్తయి 13:1-9).

కేవలం వినుట ద్వారా శ్రోతలు జ్ఞాపకం పెట్టుకొనుట కంటె మూడు రెట్లు ఎక్కువగా చేసి చూపెట్టినప్పుడు జ్ఞాపకం పెట్టుకుంటారు గనుక నేను వ్యక్తిగతంగా చేసి చూపిస్తాను. దేవుని పరిశుద్ధాత్మ చే నింపబడుట అంటె ఏమిటో బోధించుటకు నేను చేతి తొడుగును (గ్లౌసు) వాడుతాను. రక్షింపబడినప్పుడు నా పిడకిలి (పరిశుద్ధాత్మ కు సాదృశ్యముగా) చేతి వెళ్లను తొడుగులోకి మార్చడం రెండవ దశ. నీవు చెప్పేసత్యం తేలికగా అర్థం అయ్యేలా చేయుటకు, శ్రోతలు గుర్తు పెట్టుకోనుటకు సృజనాత్మక ప్రక్రియలను వాడుకోవాలి

**3. సువార్తను చేర్చుము**

ప్రతి సందేశం లేదా పాఠంయొక్క ముఖ్య తలంపు ఏదైనను దేవుని యొద్దకు చేరే ఏకైక మార్గం యేసు అని ఎత్తి చూపాలి. సువార్త శుభవార్త (మత్త 4:23; 9:35). ప్రతి సందేశంలో ఇది ఒక భాగమై పోవాలి. నీవు ప్రకటిస్తున్న ప్రతి సమయంలో, ప్రతిచోట యేసునందు విశ్వాసముంచనివారు ఉండి ఉంటారు. లేదా విశ్వాసాన్ని పునరుచ్చరించాల్చిన క్రైస్తవులు ఉండి ఉంటారు. దేవుని కుమారుని గురించి ఎక్కడో చివరన ప్రస్తావించక సందేశంలో ముఖ్య భాగంగా చేయాలి. సవివరంగా సుదీర్ఘంగా ఉండాల్సిన అవసరం లేదు గాని దేవుని ఆత్మ ఆకలిగొనిన ప్రాణాన్ని ఆయన యొద్దకు తీసుకొని వచ్చేలా ప్రతి సందేశంలో యేసుక్రీస్తును గురించి ప్రస్తావించాలి. యేసు ద్వారా రక్షణ పొందడం ఎలాగో ప్రతి సందేశంలో వివరించాలి.

**డి. పరిచయం**

నీ సందేశం ఎలాగుండాలో, నీ ముఖ్య తలంపు ఏమిటో కచ్చికంగా నీకు తెలిస్తే నీ సందేశాన్ని ఏ విధంగా పరిచయం చేయాలో తెలుస్తుంది. ఒక భాగానికి పదునైన కొనలా నీ ఉద్దేశాన్ని ఛేదిస్తుంది. సందేశానికి పరిచయం ప్రజలలో ఆసక్తిని రేకెత్తించాలి. నీవు చెప్పేదాంట్లో వున్న ముఖ్యమైన విషయాలను

చూడ గల్గేలా చేయడంలో పాటు శ్రద్ధగా వినేలా చేస్తుంది. నా జీవితంలో జరిగిన ఒక సంఘటనను, చరిత్ర నుండి ఒక ఉదాహరణను, ప్రకృతి నుండి ఒక సాదృశ్యాన్ని, లేదా తాజా పరిస్థితిలో నుండి ఒక విషయాన్ని ప్రస్తావిస్తూ సందేశాన్ని శ్రోతలకు పరిచయం చేసే పని చేస్తాను.

నీ పరిచయంలో నీవు శ్రోతలలో ఒకనిగా గుర్తించి, నీవు వారిపట్ల శ్రద్ధను కలిగి ఉన్నావని, వారికి కేవలం బోధించడమేకాక వారు తెలుకునేలా చేయాలి. మన పితరులు అని యూదులను సంబోధిస్తు పౌలు తన ప్రసంగాన్ని మొదలు పెట్టాడు (అ.కా. 13:17). ఏథేన్స్‌లో వారికున్న మతాసక్తిని బట్టి వారిని మెచ్చుకొన్నాడు (అ.కా. 17:22). ప్రజలచే గుర్తించుకోవడం చేత, తాను చెప్పే విషయాలపట్ల వారి ఆసక్తిని నమ్మకాన్ని చూరగొన్నాడు.

ప్రజలు మన మాట వినకుండా పోతారేమో అనే భయం బోధకులకు ఉంటుంది. మరీ ఘోరం ఎప్పుడంటే వారు ఇంకా వినుటకు నేర్చుకోకపోతే. వారు వినుచున్నట్లుగా కనబడవచ్చును గాని వారి ఆలోచనాలు ఎక్కడో ఉండవచ్చును. బోధకులు తమ మాటలలో ధైర్యాన్ని ప్రదర్శించాలి ప్రజలలో నేరుగా చూస్తూ , మాట్లడాలి. అందుకోసం నీవు నీ సందేశాన్ని వ్రాసుకోవాలి. నీ పరిచయాన్ని వ్రాసుకోవాలి. లేదా కంఠస్థం చేయాలి. మొదటి సారి సదాభిప్రాయాన్ని పొందాలి, రెండవ సారి అవకాశం వస్తుందో లేదో తెలియదు.

ఉదా. నేను నా సందేశాన్ని మార్కు 5 అధ్యాయం మీద సిద్ధపరచుకొని – "యేసు దయ్యములతో ఎక్కువగా పరిచయం కలగి ఉన్నాడు. బైబిలులో అందరికంటె ఎక్కువగా దయ్యాల గురించి చెప్పగలడు" అని చెబుతు పరిచయాన్ని వివరిస్తాను. అది శ్రోతలలో ఆసక్తిని పుట్టుస్తుంది. లేదా నా వ్యక్తిగత అనుభవాన్ని చెప్పవచ్చును – " నాకు ఈ మధ్యకాలంలో ఒక విచిత్రమైన అనుభవం ఎదురైంది మీరు దానిని విని విస్తుపోతారు" అని మొదలు పెట్టవచ్చును లేదా కొంత మంది దయ్యములను నమ్ముతారు, మరికొంతరు దయ్యములకు భయపడతారు, మరికొందరు దయ్యములను ఆరాధిస్తారు. క్రైస్తవులుగా దయ్యాలు వాస్తవంగా ఉన్నాయని మీకు తెలుసు గాని వాటి ప్రభావం నుండి భయట పడడం ఎలాగు? అని ప్రశ్నిస్తే శ్రోతలలో ఆసక్తిరేకెత్తుతుంది. శ్రద్ధగా వినుటకు వారు ప్రేరేపితులౌతారు.

నీ పరిచయ వాక్కులలో సృజనాత్మకంగా ఉండుము. క్లుప్తంగా, సూటిగా చెప్పుము. వ్రాసి పెట్టుకొనుము లేదా కంఠస్థం చేయుము. పరిచయం ఒక్కటి రెండు మాటలలో ఉంటుంది గాని మొత్తం సందేశానికి అది ఒక వరవడిని సృష్టిస్తుంది.

**ఈ. మలుపులు**

సందేశంలో ఒక అంశం నుండి మరో అంశానికి మారేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ఒక కారును నీవు కారులో అనుసరిస్తు ఉంటే ముందు వెళ్తున్నా కారు మలుపులు సమయంలో సిగ్నల్ వెస్తు వెళ్తుంది గనుక నీకు సమస్యగా ఉండదు. ముందు వెళ్తున్న కారును నీవు అనుసరించకపోతే దారి తప్పే ప్రమాదం ఉంది. సందేశంలో కూడా ఇది నిజం. నీ శ్రోతలను ఒక విషయం నుండి మరో విషయానికి మలుపు త్రిప్పేటప్పుడు చాలా జాగ్రత్త తీసుకోవాలి. శ్రోతలు నీతో పాటు వచ్చేలా చూడాలి. నీకు అనుభవం వచ్చేదాక ఇలాంటి మలుపులను జాగ్రత్తగా వ్రాసిపెట్టుకోవాలి. మలుపుల ప్రాముఖ్యతను గురించి మార్కు 5 అధ్యాయంపై నేను వ్రాసుకున్న సందేశాలలోని మలుపులను గమనిస్తే తెలుస్తుంది.

**యఫ్: విశదీకరణలు**

నీ సందేశం లేదా పాఠం దాదాపు సంపూర్ణమైంది గాని ఇంకొకటి బాకీ ఉంది అదే ఉదాహరణలు లేదా విశదీకరణలు. నీవు సందేశాన్ని సిద్ధపరచుకునేటప్పుడే విశదకరణలను గురించి తలంచి ఉంటావు. అయితే ఇప్పుడు మరోసారి పునఃపరిశీలన చేసుకోవలసిన అవసరం ఉండకూడదు. గదిలో వున్న వస్తువులను స్పష్టంగా చూచుటకు తెరచినట్లుగా విశదీకరణలు నీవు చెప్పే విషయాలను స్పష్టంగా శ్రోతలకు గ్రహింపును గల్గించాలి. నీ పాఠాన్ని వివరించుటకు కథను చెప్పే విధానాన్ని అభ్యాసం చేసి, అభివృద్ధి పరచుకొనుము.

విశదీకరించుటకు వస్తువులను కొద్దిగా వాడుకోవచ్చును. దేవుడు ప్రత్యక్ష గుడారాన్ని బోధించే పరికరంగా వాడుకున్నాడు అయన తెలియజేసే దైవజ్ఞాన సత్యాలకు అచరణాత్మక మార్గమని అది చూపించింది గనుక బలి వ్యవస్థ యాజకుల వస్త్రధారణ, విధులు మరియు అనేక యూదుల ఆచారాలు దేవుడు వారికి ఏ సత్యాలను తెలియ పరచాలనుకున్నాడో వాటిని స్పష్టం చేశాయి. బైబిలులో

రచయితలు, బోధకులు అనేకమైన విశదీకరణలను, వస్తువులను వాడి వారి సందేశాన్ని వివరించారు.

విశదీకరణ ఒక విషయాన్ని స్పష్టం చేయుటకు వాడవచ్చును. తప్పిపోయిన గొఱ్ఱె, నాణెము లాంటి యేసు చెప్పిన ఉపమానములు పాపాన్ని ఒప్పింప జేయుటకు పేద వానికున్న ఏకైక గొఱ్ఱెను ధనవంతుడు తీసుకొనిన ఉపమానాన్ని నాతాను దావీదుకు చెప్పిన కథ శ్రోతలను ప్రేరేపించి, చర్యకు పురికొల్పుటకు ఉపయోగపడుతుంది ( అలాగే తప్పిపోయిన కుమారుని కథ లేదా మంచి సమరయుని కథ); సత్యాన్ని నిరంతరం జ్ఞాపకం చేసుకునేలా చేయుటకు ఒంటె సూది బెజ్జము గుండా దూరుట, కన్నుగుడ్డును పీక్కోనుట మున్నగున్నని.

ప్రభావబరితంగా ఉండుటకు, ఒకనికి తగినవిధంగా అతుక్కోపోయే దుస్తులు ఉండేటట్లు విశదీకరణ చెప్పే సత్యానికి అతుక్కోపోయే ఉండాలి. సుదీర్ఘంగా ఉండవచ్చు లేదా అదే ముఖ్య విషయంగా ఉండకూడదు. అది ముఖ్య తలంపును తేట పరిచేదై ఉండాలి. ఎక్కువ విశదీకణలు తికమక పెడతాయి. విశదీకరణ ముఖ్య విషయాన్ని నొక్కి చెబుతుంది. ఆ విధంగా కొన్ని విషయాలను మాత్రమే నొక్కి చెప్పగలం. నీవు అంతగా ఒక విషయాన్ని నొక్కి చెబితే ఏది నిలచిఉండదు. సాధ్యమైనంత వరకు విశదీకరణ క్లుప్తంగా ఉండాలి. ఒక్క మాటలో యేసును గొఱ్ఱెల కాపరి అని పిలిస్తే ఒక్క మాటలో చెప్పవచ్చును. నీకు నీవు వివరించకొనుటకు విశదీకణలను వాడవద్దు, ముఖ్యంగా నిన్ను గొప్పచేసి చెప్పేవి, అప్పుడు దృష్టి బోధకుని మీద ఉంటుంది గాని సందేశం మీద ఉండదు.

అనుదిన జీవితంలో, బైబిలులో నీవు అనేక కథలను, విశదీకరణలను పొందగలవు నూతన సంఘటనలు, విజ్ఞాన శాస్త్రం, చరిత్ర నీవు విన్న ఇతర సందేశాలు, నీవు చదివిన పుస్తకాలు, నీవు చూసిన సినిమాలు, ఆటలు, హాస్యం, పద్య కావ్యాలు, సంఘ చరిత్ర మున్నగు వాటి నుండి విశదీకంణలను సేకరించి వాడుకోవచ్చును. అను దిన జీవితాన్ని పరీక్షించితే విశదీకంణలు అనేకం దొరుకుతాయి. వాటిని వ్రాసి పెట్టుకుంటె అవసరమైనప్పుడు వాడుకునేందుకు ం వీలుగా ఉంటుంది. కంప్యూటర్‌లో ఆన్‌లైన్‌లో వెదికితే కొన్ని వేల విశదీకణలు దొరకుతాయి.

## ఈ. సందేశాన్ని ముగించుట

### 1. ఒక మంచి ముగింపు

ముగింపు కూడా చాలా ముఖ్యమే. ఆఖరు మాటలు గుర్తుండిపోతాయి. చనిపోయే వ్యక్తి చివరి మాటలు చాలా ప్రాముఖ్యమైనవి, పాట యొక్క అంతిమ పలుకులు, ఒక అరంభం లేదా చిత్రం యొక్క ముగింపు చాలా ముఖ్యమైనది. అదే మాదిరి విన్న సందేశాన్ని మరోసారి గుర్తుచేసుకునేలా ముగింపు చేస్తుంది. ముగింపుకు క్రొత్త అంశాన్ని చేర్చకూడదు. వారి ఏమి నేర్చుకోవాలని నీవు కోరుతున్నావో వాటినే క్లుప్తంగా వారికి తెలిపాలి. పరిచయాన్ని సందేశంలోని ముఖ్య అంశాల ప్రస్తావనలో ముగింపు పలుకులను జోడించాలి.

ముఖ్య తలంపులను మరోసారి నొక్కి చెప్పుటకు ఒక చిన్న కథ లేదా విశదీకరణ ఎంతో సబబుగా ఉంటుంది. మంచి విశదీకరణ ఒక దానిని పరిచయయి సమయంలో, ఒక దానిని ముగింపు సమయంలో నేను వాడుతాను.

ముగింపును చక్కగా వ్రాసుకోవడం మంచిది. చూపును వాల్చకూండా నేరుగా శ్రోతలనుఉద్దేశించి పలకాలి. సరైన ముగింపు లేకపోతే మంచి సందేశం కూడా ప్రభావాన్ని కోల్పోతుంది. కాబట్టి ముగింపు చక్కగా ఉండేలా శ్రద్ధ తీసుకోనుము. ముఖ్యతలంపుపై ముందే దృష్టిని సారించుము.

### 2 ఆహ్వానించాలి - బహిరంగంగా లేదా వ్యక్తిగతంగా

యేసు క్రీస్తునందు విశ్యాసముంచుటకు ఇష్టంగల వారు ముందుకు రావాలని కొన్ని సంఘాలలోఆహ్వానాన్ని పలుకుతారు. సందేశం ముగింపు అనంతరం, కొందరు ప్రతి సారి మరికొందరు అప్పుడప్పుడు ప్రత్యేక సభలలో ఆహ్వానం పలుకుతారు. ప్రతి విశ్వాసి బహిరంగంగా యేసును ఒప్పుకోవడం ప్రాముఖ్యమైన విషయమే. అయితే రక్షింపబడుటకు అందరు అలా చేయాలని ఏమి లేదు. బహిరంగంగా బలిపీఠం దగ్గరకు వెళ్లడం కొందరికి నచ్చికపోవచ్చును ఎందుకంటె భక్తి వ్యక్తిగతమైనది. మరికొందరికి ముందుకు వెళ్లి నిలుచుంటే రక్షింపబడతామనే తప్పుడు అభిప్రాయం కలుగవచ్చును. అంతేగాక ముగింపు ఆహ్వానం కేవలం రక్షింపబడనివారు గాక రక్షింపబడిన వారికి సహితం పునరంకితం చేసుకునేలా ప్రేరేపించుటకని తెలుసుకోవాలి. బహిరంగంగా

ముందుకు రమ్మని ఆహ్వానించడంలో కచ్చితంగా ఎలాంటి తప్పు లేదు. దాని ఉద్దేశం స్పష్టంగా గ్రహించినచో అయితే ప్రతి వారం అలాగు చేయాల్సిన పనిలేదు

**3. ముగింపు ప్రార్థన**

సందేశాన్ని ప్రార్థన పూర్వకంగా ముగించడం ముఖ్యం. నీ సందేశం ముగింపులో ప్రార్థన ఉండాలి . విశదీకరణ ఉపమానాలు ఉండ కూడదు. ప్రార్థన నేర్చుకున్న విషయాలను అన్వయించుకునేలా పరిశుద్ధాత్మ సహాయాన్ని కోరుతూ దేవునితో మాట్లడేదీ.

ఇప్పుడు నీ సందేశం అందజేయుటకు సిద్ధంగా ఉంది. చక్కగా నీ సందేశాన్ని సిద్ధపరచుకున్నందుకు అభినందనలు.

## 4. అధ్యాయం

# ప్రసంగమును అందించుట

ఇప్పుడు నీ సందేశం సిద్ధపరచబడి, పేపరుమీద వ్రాయబడింది. తరువాత చేయాల్సింది, దానిని నీ శ్రోతలకు ప్రకటించడమే. నీవు ఒక వేళ ఒక పుస్తకాన్నిగాని లేదా ఒక వ్యాసాన్ని గాన్ని వ్రాయుటకు పూనుకుంటె ఇదే పద్ధతిని ఇక్కడి వరకు అనుసరించాల్సిందే. అయితే మాటలను పలుకుటకు బదులు వాటిని వ్రాసుకుంటావు. నీవు మాట్లాడుతుంటే ప్రజలు వింటారు. సందేశాన్ని ఎంత చక్కగా తయారుచేసుకున్నప్పటికీ దానిని సరిగ్గా అందించలేకపోతే వ్యర్థమౌతుంది. అది చక్కటి బోజనాన్ని ఏర్పాటుచేసి సరిగ్గా వడ్డించకుండా చిందరవందర చేసినట్లుగా ఉంటుంది. చక్కగా వడ్డించినప్పుడు ప్రజలు లొట్టలేస్తూ, ఆస్వాదిస్తూ భుజిస్తారు.

## ఎ. బోధకుడు సందేశాన్ని అందిస్తాడు

### 1. చక్కగా సందేశాన్ని అందించుట యొక్క ప్రాముఖ్యత

నాకైతే వ్యక్తిగతంగా సందేశాన్ని చేరవేసేదాని కన్న, సందేశాన్ని వ్రాసుకోవడమే సహజంగా నాకు అలవాటు. నేను ఆరంభం చేసేటప్పుడు నా మాటలు తడబడతాయి. కొన్ని సార్లు నేను ఆరంభించగానే జనాలు బయటికి వెళ్లి పోయేవారు. నేను సందేశాన్ని ఎంత చక్కగా వ్రాసుకున్నా దానిని సరిగ్గా అందించ లేక పోవుట వలన దానిని వలన ఎక్కువ ప్రయోజనం కలిగేది కాదు. కాబట్టి సందేశాన్ని చక్కగా ఏ విధంగా అందించాలో నేను అభ్యాసము చేయసాగాను. నా పరిచర్య అంతటిలో సహజంగా నేను మంచి వక్తను కాదు గాని శ్రోతలు శ్రద్ధగా వినేలా సందేశాన్ని అందించుటకు నేను అభ్యాసంచేసి కొని మెలకువలు నేర్చుకున్నాను. వాటినే మీతో పంచుకోవాలనుకుంటున్నాను. పేతురు విషయానికి వస్తే అతడు సహజంగా మంచి వక్త పేతురు మాటలే సువార్తలలో ఎక్కువగా నమోదైయ్యాయి. అందుకే తాను చెప్పిన విషయాలను ధైర్యంగా, స్పష్టంగా గట్టిగా శ్రోతలందరు చక్కగా వినేలా ప్రకటించేవాడు (అ.కా. 2:14). పేతురు స్వరం కూడా మధురంగా ఉండెను. (అ.కా. 2:40). తన సందేశం యొక్క ప్రాధాన్యత అతనికి తెలుసు. సందేశాన్ని అనేకులు తిరస్కరిస్తారని కూడా తెలుసు, శ్రోతలు కండ్లలోకి చూస్తూ, నేరుగా తన సందేశాన్ని ప్రకటించేవాడు.

వారిని అన్వయంలోనికి నడిపించేవాడు. (అ.కా. 2:22–29 36). పేతురు పరిశుద్ధాత్మచే నింపబడి సున్నితంగా జ్ఞానముతోను ధైర్యంగా ప్రకటించాడు (అ.కా2:4–48).

## 2. సందేశాన్ని చక్కగా అందించుటకు సహాయపడే కొన్ని సలహాలు, సూచనలు

నాది ఎక్కువగా మాట్లాడి, ఉద్వేగాలను ప్రదర్శించే మనస్తత్వం కాదు. కాబట్టి నేను సిద్ధపరచుకున్న సందేశాన్ని శ్రోతలకు చక్కగా అందించుటకు నేనెంతో ప్రయాసపడాల్సి వచ్చింది. ఇతరులతో నేను మాట్లడేటప్పుడు నేను ఎల్లప్పుడు సిగ్గుపడుతూ స్వీయ చైతన్యం కలిగి ఉండేవాడిని . మంచి వక్తగా ఉండుటకు ముందుగా ఇతరులు నన్ను గూర్చి ఏమనుకుంటున్నారు అని ఆలోచించడం మానేసి సందేశాన్ని అందించడం మీద దృష్టిని నిలిపేవాడ్ని . సందేశం నా గురించినది కాదు ఆయన వాక్యంలో బయలు పరచిన విధంగా దేవుని సత్యాన్ని ప్రకటించే విధానం. ఆయన వాడే ఒక పరికరాన్ని మాత్రమే. ప్రజలకు నీరు అందించే ఒక గొట్టాని మాత్రమే. గొట్టము మీద దృష్టిని నిలుపక నీటి మీదనే నిలపాలి. సత్యం మీద దృష్టి నిలుపుట ద్వారా, ప్రార్థించుట ద్వారా, సత్యాన్ని అవసరంలో వున్న వారికి అందించగలుగుతాము. నా మీద దృష్టిని నిలిపివేయడం మానేశాను, కాబట్టి సందేశాన్ని చక్కగా అందించే వీలైంది.

బహుశా నీవు సహజంగానే మంచి వక్తవు కావచ్చును. ప్రజలలో తేలికగా కలిసిపోయి, వారిలో ఆసక్తిని రేకెత్తించే మాట కారివి కావొచ్చును. అలాంటి వరాన్ని బట్టి దేవునికి వందనాలు చెల్లించాలి అయినప్పటికీ, మాట్లాడే ఉద్దేశం శ్రోతలకు వినోదాన్ని కల్గించుటకు కాదు దేవుని సత్యాన్ని తెలియజేయుటకు ప్రజలు దృష్టిలో పడుటకు సందేశాన్ని అందించే వేదికను వాడుకో వద్దు. ప్రజలు ప్రశంసల మీద దృష్టిని నిలుపక బైబిలు సత్యాల మీద దృష్టి నిలుపుము. ఆయన మీద కాక మనమీదే దృష్టిని నిలుపుకొనుటకు దేవుని వాక్యాన్ని వాడుటచే దేవుని మహిమను దొంగిలించే దోషాన్ని మనం మూట కట్టుకొనక ఉందుము గాక!

మంచి వక్తలు చేసే మరో పొరపాటు ఏమటంటే, సందేశాన్ని సిద్ధపరచుకొనుటకు అంత శ్రద్ధ చూపరు, సందేశం సారాన్ని బైబిలులో నుండి సేకరించకుండా చమత్కరంలో కూడిన మాటలను వల్లిస్తు ఉంటారు. ప్రజలు

నేర్చు కొని, ఎదుగు నిమిత్తము బైబిలు సత్యాలతో కూడిన చక్కటి సందేశాన్ని సిద్ధపరచుకొని అందించాల్చిన బాధ్యత ప్రతి ప్రసంగీకుని మీద ఉంది.

వక్తలందరు గమనించాల్చిన విషయం ఏమిటంటే, దృష్టిని మనమీద గాక దేవుని సత్యం మీదే నిలపాలి. ప్రజలతో నేరుగా కండ్లలోకి చూస్తు మాట్లడాలి. పరిచయం, మలుపులు, ముగింపు మున్నగు విషయాలను కంఠస్థం చేసినప్పుడు శ్రోతలను నేరుగా చూస్తూ మాట్లాడగలం.

నేను మాట్లడేటప్పుడు చెప్పేది జాగ్రత్తగా వింటున్న వారి మీదే దృష్టిని సారిస్తాను. అప్పుడు గుంపుతో కాకుండా వ్యక్తులతో మాట్లడుతున్నట్లుగా ఉంటుంది. వాస్తవానికి నేను సందేశాన్ని వ్రాసుకునేటప్పుడు అలాంటి వారినే దృష్టిలో పెట్టుకొని వ్రాస్తాను. అప్పుడు ఒక పాఠాన్ని కాక ఒక సందేశాన్ని సిద్ధపరచుకునేలా సహాయ పడుతుంది. అయితే ఒకే వ్యక్తిని అదేపనిగా చూడను అనుకోండి, చూపును అలా కదుపుతు పోతాను. సందేశం ఇస్తుండగా కొంత మంది నిద్రపోతు ఉంటారు. అలాంటి వారిని చూసినప్పుడు కొంత నిరుత్సహం కలుగుతుంది. గాని వెంటనే మనసులో వారిని గురించి ప్రార్థిస్తాను, తరువాత వారి వంక చూడను, వారిని గురించి ఆలోచించకుండా నాపనేదో నేను చేసుకుంటూ పోతాను.

సందేశాన్ని అందించేటప్పుడు చిరునవ్వు కూడా స్నేహ పూర్వక వాతావరణాన్ని కల్గిస్తుంది. కోపాన్ని, విమర్శను, ప్రక్కన పెట్టి చిరునవ్వులో ప్రసంగాన్ని మొదలు పెట్టాలి. అలాగుననే హావభావాలు, దేహ భాషను వాడినప్పుడు శ్రోతలలో ఆసక్తిని పుట్టించి శ్రద్ధగా వాక్యాన్ని వినేలా చేస్తుంది. ఇంకో విషయాన్ని మరచిపోకూడదు. ప్రకటనలో వైవిద్యాన్ని చూపాలి. సందేశం అయిపోయాక ఎలాగు వాక్యాన్ని ప్రకటించావో, ఏవైనా అభ్యంతరకరమైన విషయాలు ఉన్నాయేమో చెప్పమని అడుగుము. వారి విమర్శలను, సలహాలను సహృదయంతో స్వీకరించుము. హావభావాలను వ్యక్తం చేసేటప్పుడు నీ చేతులను భుజాల నుండి కదిలించాలేగాని మోచేతి నుండి కదిలించకూడదు. ముఖ్యమైన విషయాన్ని నొక్కి చెప్పునప్పుడు పెద్దగా చేతులు చాచి చెప్పవచ్చును. శ్రోతల కంటే పెద్దగా నీ చేతులను వింతగా చూపకూడదు.

నీవు ప్రసంగించేటప్పుడు ఎవరిని అనుకరించక నీవు నీవే అన్నట్లుగా

ఉండుము. నీ స్వాభావిక లక్షణాలను అనుసరించి వ్యవహరించుము. పౌలు ప్రసంగించే విధానం పేతురు ప్రసంగించే విధానానికి భిన్నంగా ఉంటుంది. ఇద్దరు కూడా పరిశుద్ధుత్ముని శక్తితో, నిశ్చయతలో ప్రసంగించారు (అ.కా. 13:9). దేవుడు ఒక్కొక్కరిని విశిష్ఠమైన రీతిలో చేశాడు. ఇతరులను కాపీ కొట్టుటకు ప్రయత్నించకుము. నీ మొత్తం జీవితం సందేశాన్నిస్తుంది. నీవు బోధించే వాటిని ఆచరిస్తున్నాను అనే విధంగా ప్రకటించుము. మంచి కాపరి, మంచి తల్లిదండ్రుల మొదట లక్షణం, చెప్పేది చేసి చూపించాలి.

నీవు ఇతరులకు ప్రకటిస్తు ఉండగా నీకు నీవు ప్రకటించుకుంటున్నావనే విషయాన్ని మరచిపోకూడదు. దేవుని ఆరాధించుము, స్తుతించుము నీశ్రోతలు కూడా అలాగు చేయునట్లు నడిపించుము. నిన్ను నీ శ్రోతలను నీ సందేశాలకు తగినట్లుగా దేవుని ప్రార్థించుము. ప్రకటించుటకు కొన్ని రోజులు ముందే నీ సందేశాన్ని సిద్ధపరచుకోనుము. చివరి క్షణాలలో సిద్ధపరచుకున్న సందేశాలు అంతగా రాణించవు. ప్రణాళిక బద్ధంగా సిద్ధపరచబడిన భోజనానికి, అప్పటి కప్పుడు వండిన భోజనానికి తేడా ఉంటుంది కదా! నీ శ్రోతలు నీవు సందేశానికి ఎంత జాగ్రత్తగా సిద్ధపరచావొ ఇట్టే పసిగట్టగలరు. ప్రకటించుటకు ఒక రోజు ముందే నీవు సిద్ధపరచుకున్న సందేశాన్ని ఒక్కసారి తిరిగేయుము. క్రొత్తగా మార్పులు చేర్పులు చేయాల్సి ఉంటే ముందే చేసుకొనుము. ప్రకటించ వలసిన రోజున ప్రజలతో కలిసి ప్రార్థించుటకు, ఆరాధించుటకు ముందుగా సభాస్థలికి చేరుకొనుము.

నీవు మాట్లడేటప్పుడు చిన్న పిల్లలకు సహితం. అందరికి తేలికగా అర్థమయ్యే పదాలను వాడుము. దేవుని వాక్యంతో విసుగు పుట్టించడం లేక తికమక పెట్టడం ఎంత సిగ్గుకరము? వివరించకుండా క్రైస్తవ పదజాలాలను వాడకుము, మరీ విశేషంగా అలాటి పదజాలలను పిల్లలు , అంతగా చదువుకోలేని పెద్దవారున్న చోట వాడకుము. విశ్వాసం, కృప, తిరిగి జన్మించుట, యేసుకు అప్పగించుకొనుట, లాంటి పదాలు అంత తేలికగా అర్థం కావు.

ప్రజలు వింటూఉండగా నీవు గమనిస్తూ ఉండుము , వారు అర్థం చేసికోగల్గుతున్నరా? లేదా విసుగు చెందుచున్నరా లేదా తికమకపడి ఉన్నారనేది లేదా నీవు చెప్పే విషయాలను బట్టి వారు ప్రభావితులయ్యిరా అని గమనిస్తు ఉ

ండాలి. వారి స్పందనను బట్టి నీ ప్రసంగ ప్రవాహ వేగాన్ని నియంత్రించుకునేందుకు వీలుగా వారి మనో భావాలను గ్రహిస్తు ఉండాలి. గుర్తించుకోవలసిన మరో విషయం – అందరికి స్పష్టంగా వినబడేలా స్పష్టంగాను, గట్టిగా మాట్లాడుము. తొందర తొందరగా  మాట్లాడవద్దు మాటలను మ్రింగకూడదు. నీ తలను నిటారుగాను, నీ శ్వాస లోతుగా ఉండనిమ్ము. ఒక వచనం మొత్తన్ని స్పష్టంగా గట్టిగా పలుకుము,  అరవకూడదు, యేసు, పేతురు, పౌలు మృదువుగాను, గట్టిగాను పలికారు. తిట్లను వినుటకు ఎవరికి ఇష్టం ఉండదు,  ప్రేమతో సత్యాన్ని పలకాలి (ఎఫే 4:15). నీవు మాట్లడుచున్నప్పుడు ప్రజలు యేసును చూస్తున్నారు అనే విషయాన్ని జ్ఞాపకం చేసుకోవాలి. అది ఎంతో గంభీరమైన బాధ్యత.

నీవు ప్రకటించే విధానాన్ని మెరుగు పరచుకునేందుకు, నీవు గౌరవించే వారి నుండి సూచనలను కోరుము లేదా మరో ప్రసంగీకుని నీ ప్రసంగాన్ని విని తన అభిప్రాయాన్ని చెప్పమని అడుగుము లేదా నీవు ప్రసంగిస్తు ఉండగా రికార్డు చేసుకొని తిరిగి విన్నట్లయితే తప్పొప్పులు తెలిసిపోతాయి. ఇలా చేయుట ద్వారా మెరుగు పరచుకునే వీలుంది, మనలను మనం తగ్గించుకునేందుకు దోహదపడుతుంది.

**3. ప్రసంగాన్ని వ్రాసిపెట్టుకొన వచ్చునా? లేదా ?**

కొందరు మొత్తం సందేశాన్ని వ్రాసిపెట్టుకొని చదువుతారు. ఇలా చేస్తే ప్రజలలో సంధాన పరచబడి ఉండలేము. కండ్లలోకి చూసి చెప్పలేము, తల నిటారుగా ఉంచక చదవాలి కాబట్టి వంచాల్సి ఉంటుంది. మాటలు కూడా స్పష్టంగా ఉండక తడబడతాయి. అయితే నీవు చెప్పదలచుకున్న విషయాలను మరచిపోకుండా క్రమంగా నీవు వ్రాసుకున్నట్లుగా చెప్పగల్గుతావు. అయితే మొత్తం సందేశాన్ని చదివి వినిపించినట్లు గాక ముఖ్యాంశాలను చూచుట వరకే అయితే ఫర్వాలేదు.

మరికొందరైతే అసలు నోట్సునేవాడరు. వారు బైబిల్ అధ్యయనం ద్వారా నేర్చుకొని, గుర్తుపెట్టుకొనిన వాటిలో నుండి చెబుతుంటారు. కండ్లల్లోకి చూస్తు చెప్పగల్గుతారు. వారి తలను నిటారుగా ఉంచగల్గుతారు, హృదయాంతరంగంలోంచి యధార్థంగా మాట్లాడగల్గుతారు. వారు పరిశుద్ధాత్మ నడిపింపును వినగల్గుతారు.

అయితే ముఖ్యమైన అంశాలను గుర్తుపెట్టుకొనే చక్కటి జ్ఞాపకశక్తి వీరికి అవసరం. మధ్యలో మరచిపోతే ప్రసంగం ప్రవాహం ఆగిపోతుంది. ఇలాంటి పద్ధతిని నీవు వాడాలనుకుంటే నీ ప్రసంగం యొక్క సంక్షిప్త వివరణ కంఠస్థం చేయాలి.

నాతో సహ చాలా మంది ప్రసంగీకులు తాము చెప్పబోయే విషయాలను సంక్షిప్తంగా వ్రాసి పెట్టుకుంటారు. కొన్ని ముఖ్య పదాలను గుర్తు పెట్టుకోవాలని నేను వారికి బోధిస్తాను. మొత్తం సందేశాన్ని సంక్షిప్తంగా వ్రాసుకున్నాం గనుక ముఖ్యవిషయాలను మరచిపోయే అవకాశం లేదు. ఇలాగు తయారు చేసుకున్న సంక్షిప్త సందేశాన్ని రాబోయే రోజుల్లో వాడుకునేందుకు, పరిశోధనకు కూడా ఉ పయోగపడుతుంది .

## 4. ఫలితాన్ని దేవునికి వదలివేయుము

సాధ్యమైనంత వరకు చక్కటి సందేశాన్ని సిద్ధపరచుకొని అందించడం మన బాధ్యత. అంతకు మించి మన బాధ్యత ఉండదు. ఒక్క సారి మాటలు మన పెదవులను దాటాక శ్రోతల ఇష్టం మీద దాని ప్రభావం ఆధారపడి ఉంటుంది. బంతిని పట్టుకునే వ్యక్తి చక్కగ పట్టుకునేలా విసరడం వరకే విసిరేవ్యక్తి బాధ్యత, ఆ తరువాత పట్టుకోవలసిన వ్యక్తి బాధ్యత. అలాగే సందేశం కూడా. మనం చక్కగా సందేశాన్ని సిద్ధపరచుకొని అందించడం మన బాధ్యత ఫలితాన్ని దేవునికే వదిలి వేయాలి. శ్రోతలు యొక్క స్పందన, వారి మధ్యను మరియు దేవుని మధ్యన జరుగును. వినిన సంగతులను శ్రోతల జీవితాలకు అన్వయింపజేసే పని పరిశుద్ధాత్మనిది. మనం వీటిని ప్రజల యొద్దకు చేరవేసే గొట్టాలం మాత్రమే మనం. వారు జీవజలాన్ని పొందిన తరువాత ఏమి చేస్తారనేది మన బాధ్యత కాదు అది వారికి దేవునికి సంబంధించిన విషయము, మన బాధ్యత కేవలము సందేశాన్ని అందించడం వరకే అక్కడి నుండి దేవునిదే బాధ్యత (యెషయా 55:11).

ప్రసంగం ముగించాక కొందరు వచ్చి, కొన్ని అంశాలు చాలా నచ్చాయని చెప్పడం అనేక సార్లు జరుగుతుంది. ప్రజల అవసరం ఏమిటో కచ్చితంగా మనకైతే తెలియదు గాని దేవునికి తెలుసు. మనం ప్రసంగిస్తు ఉండగా దేవుని ఆత్మకూడా మాట్లడుతాడు (యోహాను 16:13-15). మనం ఏలాంటి మాటలను వాడాలో

ఆయనే మనకు ఇస్తాడు, ఆ తరువాత ఆ మాటలను శ్రోతల మనస్సుల్లో, హృదయలలో అన్వయింప జేస్తాడు. నీవు చెప్పేవాటిని దేవుడు తన మహిమార్థం వాడుకొంటాడని నమ్ముము.

**5. ప్రసంగించాక...**

ప్రార్థించాక, నీవు చేసిన ప్రసంగాన్ని దేవునికి అప్పగించి అయనే తగిన రీతిలో వాడేలా అప్పగించుము. నీవు సరిగ్గా ప్రసంగించ లేకపోయిన దానిని గురించి ఎక్కువగా ఆలోచించకుము. ఇతరులు ఏమనకుంటారో అని తలంచవద్దు, నమస్తాన్ని దేవునికే సమర్పించుము. నీవు ఏదైనా పొరపాటు చేశావని తెలిస్తే వెంటనే వాటిని వ్రాసిపెట్టుకొని మరోసారి అలాగు జరుగుకండా జాగ్రత్త తీసుకొనుము. విశ్రమించుము, దేవుడు నీకు పరిచర్య చేయనిమ్ము . చక్కటి ప్రసంగం చేశావని ప్రజలు ప్రశంసించి నప్పుడు వారికి ధన్యవాదాలు తెలుపుము గాని అంతరంగంలో దేవునికే మహిమ చెల్లించుము. ఆయున మహిమను దొంగిలించకుము. ఆయన సహాయం లేకుండా నీవేమి చేయలేవని నీకు తెలుసు. ప్రసంగించడం అంటే అంత తేలిక కాదు. ఎంతో వ్యయప్రయాసాలకు గురి కావలసి వస్తుంది. నిరుత్సాహానికి, గర్వానికి గురైయ్యే పరిస్థితి ఉంటుంది. సందేశం చక్కగా ప్రకటిస్తే అందరూ మెచ్చుకుంటే గర్వం సరిగ్గా చెప్పలేక పోతే నిరుత్సహం కలుగుతుంది.

**బి. శ్రోతలు వింటారు**

చక్కటి దైవ భక్తిలో కూడిన సందేశాన్ని సిద్ధపరచుకొని దానిని తేలికగా అర్థం అయ్యేలా స్పష్టంగా అందించడం ఎంత ముఖ్యమో దాని గురించి మాట్లడుకున్నాము. ఇంకోక మొట్టు ఉంది నీవు చెప్పుచున్నది శ్రోతలు నిజంగా వింటున్నారు. నీవు బంతిని బాగానే విసిరావు గాని దానిని క్యాచ్, పట్టగలవా?(రోమా 10:17). వారు వినిన దానిని ఏమి చేయబోతున్నారో శ్రోతల స్వేచ్ఛా చిత్తాన్ని బట్టి ఉంటుంది.

ప్రజలు వింటారు గాని గ్రహించరు. ఆయన మాటలను విన్నవారితో ఈ మాటలను అన్నారు –" వారు వింటారు గాని గ్రహింపనే గ్రహింపరు " (మార్కు 8:18). కైసరయలో పేతురు అదే సందేశాన్ని అన్యులకు అందించాడు

(అ.కా. 10:34-35), అంతియొకయలో యూదులకు (అ.కా. 15:16-41) అయితే అన్యులు సంతోషంగా అంగీకరించారు గాని యూదులు తిరస్కరించారు. ప్రసంగీకుడు లేదా సందేశం కాదు భేదం కలిగించింది. శ్రోతలు హృదయాలు భేదాన్ని కలిగించాయి..

కాపరి తన శ్రోతల చక్కగా వినాలని ప్రార్థించాలి. వింటున్నప్పుడు సాతాను వారి శ్రద్ధకు భంగం కల్గిస్తాడు, మనస్సును ఇతరమైన వాటి మీద మళ్ళించుట ద్వారా లేదా వినిన సంగతులను వెంటనే మరచిపోయేలా చేయుట ద్వారా (మత్తయి. 13:1-8). ఆత్మ నేర్చుకొని ఎదగాలనుకుంటుంది గాని శరీరము బలహీనమైనది, సోమరితనం గలది (మత్త 26:41, మార్కు 14:38). కొన్ని నిమషాలకంటె ఎక్కువసేపు వినడం ప్రజలకు తెలియదు వారికి స్వల్పకాల ఏకాగ్రత మాత్రమే ఉంటుంది. నీవు మాట్లాడుతుండగా శ్రద్ధగా ఆలకించేలా నీ శ్రోతలకు తర్ఫీదు నిమ్ము. నీపట్ల, దేవుని వాక్యంపట్ల గౌరవాన్ని ఇది చూపిస్తుంది. సందేశానికి ముందు కొన్ని మాటలు విశేషంగా శ్రద్ధగా వింటున్నందుకు, ధన్యవాదాలు తెలపాలి. నిద్రపోతు ఉండే, అందరు లేచి నిలువబడి, పాట ఒక చరణం పాడమని చెప్పాలి.

ప్రజలు శ్రద్ధగా వినుట లేదనిపించినప్పుడు ప్రశ్నలను అడుగుము అప్పుడు వారిలో ఆసక్తి కలుగుతుంది. ఉదా. నేను క్షమించడం యొక్క అవసరతను గురించి మాట్లాడుతూ ఉన్నటప్పుడు మనము ఇతరులను క్షమించుట ముఖ్యం అని చెప్పి, కొన్ని కారణాలను ఇవ్వకుండా ఇతరులను క్షమించుట ఎందుకు ముఖ్యం అని ప్రశ్నిస్తాను. తరువాత కొంత సమయాన్ని ఇచ్చి వారి నుండి జవాబు వచ్చేలా చేస్తాను. తరువాత మనం క్షమించకపోతే ఏమౌతుంది అని మరో ప్రశ్న వేస్తాను. దేవునితో మన సంబంధంపై అది ఎలాంటి ప్రభావాన్ని చూపుతుంది? ప్రశ్నించడం వలన ప్రజలను మానసికంగా ఆలోచింపజేస్తుంది. శ్రోతలలో ఆసక్తిని రేకెత్తిస్తుంది. అలాగే నీవు చెబుతున్నప్పుడు నోట్స్ వ్రాసుకునేలా శ్రోతలను ప్రోత్సాహించుట ద్వారా కూడా వారిలో ఏకాగ్రతను పెంచవచ్చును. అనువైన కథలు లేదా విశదీకరణలు చెప్పుట ద్వారా కూడా వారి దృష్టిని నిలిపేల చేయగలము. ఇది ముఖ్యము దీనిని గుర్తుంచుకొనుడి దీనిని వ్రాసిపెట్టుకొనుడి అని చెప్పుట

ద్వారా కూడా శ్రోతలు చక్కగా వినేలా చేయగలము. మరల మరలా చెప్పుట ద్వారా చెప్పే విషయాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పగలము. నీతో వారు వచ్చేలా ప్రతి ముఖ్య అంశాన్ని అనుసరించేలా నీ లక్ష్యానికి చేరువుగా వారిని తీసుకొని వెళ్ళాలి.

నా సందేశం అందించడం అయిపోయాక గాని ముందు గాని నా సంఘంలోని చిన్న పిల్లలతో మాట్లాడుతాను. వారికి కథ చెబుతు లేదా ఒక దృశ్యరూపక పాఠాన్ని చెబుతుంటే చిన్నపిల్లలవలె పెద్దవారు కూడా వింటారని నేను కనుగొన్నాను. ఇలాగు ముందుగా చేయుటవలన పెద్ద వారికి బోధించేటప్పుడు మరింత మెరుగ్గా చెప్పెగల్గడాన్ని నేను గమనించాను.

## 5. అధ్యాయం

# ప్రసంగానికి విలువ కట్టుట

సందేశాన్ని అందించడం ముగిసింది. నీవు సందేశాన్ని సిద్ధపరచుకున్నావు, అందించావు, ప్రజలు విన్నారు గాని భద్రపరచుకొని, మరచిపోక ముందు ,సందేశానికి విలువ కట్టాలి. దానిలోని లోటుపాటులను కనుగొని తరువాత సందేశంలో అమలు చేయాలి. చక్కటి వంట చేసి వడ్డించిన తరువాత ఆ పదార్థలు ఏ విధంగా ఉన్నాయో వాటిలో వున్న లోటుపాట్లు ఏమిటో వినాలని ప్రతి వారు కోరుకుంటారు. నీవు సందేశాన్ని అందించి అందరు తమ ఇండ్లకు వెళ్లక ముందు సందేశ సారాన్ని వివరించమని ఎవరినైనా ఒకరిని అడుగుము. ముఖ్యమైన విషయాన్ని వారు గుర్తు పెట్టుకున్నారో లేదో అడిగి తెలుసుకొనుము. ఏదైన కష్టమైన విషయాలు ఉన్నాయేమో లేదా సందేహాలు ఉన్నాయేమో అడిగి తెలుసుకొనుము.నీ కుటుంబ సభ్యులు లేదా సంఘ సభ్యులలో ఒకరిని చెప్పమని అడగాలి. నా భార్య ఈ విషయంలో నాకు ఎంతో సహాయం చేస్తుంది. ఎంతో యధార్థంగా సందేశంలోని లోటుపాట్లను సందేశాన్ని అందించేటప్పుడు దొర్లిన తప్పుఒప్పులను చూపెడుతుంది. తద్వారా నేను సరిచేసుకోగల్గుతున్నాను.

మంచి బోధకునిగా ముందుకు సమయాన్ని తీసుకొని నైపుణ్యాన్ని పెంచుకొనుము. ఎక్కువగా మాట్లాడుట వలన మెరుగు పరచుకొనలేము. నీవు చెప్పేదానిని ముందే ప్రణాళిక బద్ధంగా సిద్ధపరచుకొని అందజేసి తరువాత విలువకట్టాలి. మంచి ప్రసంకగీకుల ప్రసంగాలను వింటే కూడా మనం నేర్చుకోగలము. నీ ప్రసంగాన్ని వారికి వినిపించి సలహాలను స్వీకరించుము. ప్రతి సందేశం గొప్పగా ఉండాలనుకోవద్దు. కొన్ని ప్రభావబరితంగా ఉంటాయి. కొన్ని ఉండవు. జాగ్రత్తగా సిద్ధపరచుకొనుటకు, అందజేయుటకు శాయశక్తులా ప్రయత్నించుము. మిగతాది దేవునికి వదలివేయుము. నేను మొదటిసారి ఎత్తబడుట అనే అంశం మీద చక్కగా సిద్ధపరచుకొని వ్రాసుకున్నాను, 45 నిషాల సమయం పట్టింది. అయితే నేను ఆతృతపడి 7నిమిషాలలో ముగించాను. బిల్లీగ్రహం గారు కూడా ఆయన మొదటి ప్రసంగాన్ని ఆందోళన చెందడం వలన గంట సేపు చేయాల్సిన ప్రసంగాని 10ని॥లో ముగించాడట.

పౌలు బోధిస్తున్నప్పుడు ఒకడు బాగా నిద్ర పోయి కిటికీ గుండా క్రిందపడి, చనిపోయేస్థితికి చేరుకున్నాడు. అయితే దేవుడు అతనిని బ్రతికించెను (అ,కా. 20:9).

కొన్ని సార్లు నీ సందేశాన్ని విమర్శించవచ్చును వారి కఠినమైన మాటలలో ఏదైనా వాస్తవం ఉందో లేదో తెలుసుకొనుము , వారు దురుసుగా కఠినంగా మాట్లాడితే క్షమించుము ( లూకా 23:34). ఏది మంచిదో ఏది సరైనదో ఏది ముఖ్యమైనదో ఏవి పవిత్రమైనవొ వాటి మీదే దృష్టిని నిలపాలి. విమర్శలకు ప్రాధన్యత ఇవ్వకూడదు. (ఫిలి 4:8). నిన్ను నిరుత్సహపరచడానికి ఓడించడానికి సాతాను ఇలాంటి వారిని వాడుకుంటాడు. నీవు తరువాత సందేశాన్ని సిద్ధపరచకునేటప్పుడు ఇలాంటి తప్పులు దొర్లకుండా శ్రద్ధ తీసుకోవాలి. అది మంచైనా చెడైనా సలహాలను విమర్శలను పరిశీలించి వాటిలో స్వీకరించగలవాటిని స్వీకరించి మీగతా వాటిని తిరస్కరించాలి. వాటిని పట్టించుకోకూడదు.

**ముగింపు**

సందేశాన్ని తయారు చేయడం అంటే ఒక ఇంటిని కట్టినట్లే . మంచి ఇల్లు మంచి సందేశం వలె ఆదరణను ఎదుగుదలను సంరక్షణను ప్రోత్సాహాన్నిస్తుంది. ఇంటిని నిర్మించాలనుకున్నాప్పుడు ముందు నేల ఎలాంటిదో తెలుసుకోవాలి. ఇంటిని కట్టేటప్పుడు మొదటి సారిగా చేయాల్సినది త్రవ్వాలి, నింపాలి కట్టాలి. మనం సందేశాన్ని ఏర్పాటు చేస్తుండగా పరిశుద్ధాత్మాడే మన శక్తివనరు. ఆయన సహాయము లేకుండా సందేశాన్ని సిద్ధపరచుకోవడం వ్యర్థప్రయత్నమే.

ఇంటి నిర్మాణానికి ముందు దానికి సంబంధించిన ప్లాన్ వేయాలి, నమునాను ఏర్పాటు చేసుకోవాలి. అలాగే సందేశాలను కూడా ఆ విధంగా ప్రణాళిక బద్ధంగా సిద్ధపరచుకోవాలి. ఇంటి నిర్మాణం చేసేటప్పుడు వివిధ రకాలైన నిర్మాణ పరికరాలను ఏ విధంగా వాడుకోవాలో తెలుసుకోవాలి. అదే విధంగా కాపరి కూడా సందేశాన్ని సిద్ధపరచుకొనుటకు బైబిల్ కన్‌కార్డెన్స్ (నిఘంటువు) లాంటి పరికరాలను ఎలాగు వాడుకోవాలో తెలుసుకోవాలి. నిర్మాణం చేసేటప్పుడు ఇతరులనుండి నేర్చుకుంటాడు. అదే మాదిరి సందేశాలను సిద్ధపరచుకొనెటప్పుడు కూడా ఇతరులనుండి పాస్టర్ నేర్చుకోవాలి.

ఇల్లు దృఢంగా స్థిరంగా ఉండాలంటే మొదటి గట్టిపునాది వేయాలి. మంచి సందేశానికి మంచి పునాది దృఢమైన బైబిలు అధ్యయనం. నీవు ఎంపిక చేసుకున్న లేఖన భాగాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. దేవున వాక్యం మీదే దీనిని నిర్మించాలి. పునాది తరువాత భవంతిని నిర్మించాలి. అలాగే సందేశానికి కూడా సంక్షిప్త వివరణను వ్రాసుకోవాలి. ముఖ్యతలంపు, నీవు చెప్పదలచుకున్నది, స్పష్టంగా వ్రాసుకోవాలి. ఇది సందేశానికి సంక్షిప్త వివరణ. అస్తిపంజరం లాంటిది. ఇది ఎంత దృఢంగా ఉంటే సందేశం అంత పటిష్టంగా ఉంటుంది. ఇంటికి గోడలు, కిటికీలు ఎంత ముఖ్యమో సందేశానికి కథలు, విశదీకరణాలు, ఉ దాహరణలు అంత ముఖ్యం.

ఇంటికి ద్వారం ఎంత ముఖ్యమో అలానే సందేశానికి అన్వయం కూడా అంతే ముఖ్యం. సందేశంయొక్క ఉద్దేశం విని వినోదం పొందడానికి కాదు. గాని నేర్చుకున్న సత్యాలను తమ వ్యక్తిగత జీవతంలో అన్వయించుకొనగల్గాలి.

ఇంటికి పైకప్పు ఎంత అవసరమో ప్రార్థన కూడా సందేశానికి అంత అవసరం. పైకప్పు దృఢంగా ఉంటేనే ఎండ వేడిమి, వర్షం, గాలుల నుండి రక్షిస్తుంది. అదే మాదిరి ప్రార్థన కూడా.

దేవుని వాక్యాన్ని ఇతరులకు ప్రకటించడం గొప్ప ఆధిక్యత ఘనత. అయితే అందుకు కఠిన శ్రమ శ్రద్ధ అవసరం. యేసు వడ్రంగి, ఇంటి నిర్మాణకుడు. తన అనుచరులను పోషించుటకు సన్నద్ధులను చేయుటకు ఆయన బలమైన బైబిల సందేశాలను ఏర్పాటుచేసి అందించాడు. తన గొఱ్ఱెలను మేపే దేవుడిచ్చిన బాధ్యతను నెరవేర్చుటకు మనం ఆయన అడుగుజాడల్లో నడుచుదుము గాక! (యోహా 21:15-17; 2 తిమో 4:1-2)

నీవు ఇతరులను మేపుతుండగా దేవుడు నిన్ను పుష్కలంగా మేపును గాక! (2 తిమో 2:6). యేసు క్రీస్తు ప్రభువును సేవించడం కన్న గొప్ప ఆధిక్యత మరొకటి లేదు. తన గొఱ్ఱెలను మేపుటకు ఆయన నిన్ను ప్రత్యేకమైన వానిగా ఎంపిక చేసుకుంటే అందుకు అయనకు వందనాలు చెల్లించి ఆయన ఇచ్చిన ఆధిక్యత ఘనతను బట్టి సేవ చేయుము. ఈ భూమి మీద దేవుడిచ్చిన ఈ స్వల్ప కాలాన్ని గడుపుటకు ఇంతకంటే శ్రేష్టమైన అవకాశం మరొకటి లేదు. నిత్యత్వంలో

నీవు బహుగా ప్రతిఫలాన్ని పొందుతావు, కాబట్టి సాధ్యమైనంత వరకు శ్రేష్ఠంగా ఆయనను సేవించుటకు ప్రయాసపడుము. నీవు పరలోకం వెళ్ళినప్పుడు నా కోసం వెదుకుము, అప్పుడు మనం ఇద్దరం కలిసి మన రక్షకుడును, రాజైన యేసు క్రీస్తు ప్రభువును స్తుతించుదాం!

# నమూనా ప్రసంగాలు

సందేశాలను స్వంతంగా తయారు చేయుట ఎట్లో మీకు సహాయపడుటకు కొన్ని నమూనా సందేశాలను మీకు అందిస్తున్నాను. ఇవి కేవలం సహాయపడుటకేగాని వీటి మీదే ఆధారపడాలని కాదు. నేను ప్రకటించుటకు ఆరంభించినప్పుడు ఇతరులు తయారు చేసిన సందేశాల సంక్షిప్త వివరణలు నాకెంతగానో ఉపయోగపడ్డాయి. మొదట పేర్కొనిన సందేశాల సంక్షిప్త వివరణలు సవివరణగా ఇవ్వబడినవి తరువాత అవి క్లుప్తంగా సామాన్యమైనవిగా వివరించబడినవి. వివిధ విధాలైన సంక్షిప్త వివరణలు ఇవ్వబడినవి, వాటిని నీకు నీవే చేసుకోవచ్చును. మీరు అవసరాన్ని బట్టి మార్పులు చేర్పులు చేసికొని వాడుకోవచ్చును. అయితే నీవు స్వంతంగా సందేశాలను తయారు చేసుకోవడానికి ఇవి సహాయపడే విధంగా చూసుకోవాలి. వాటికి ఇవి ప్రత్యామ్నాయం కావు.

గుర్తుంచుకోండి. కేవలం ప్రారంభంలో నీకు ఉపయోగపడేందుకే ఇవి ఏర్పాటు చేయబడినవి, నీ స్వంత ఆలోచనలను, విశదీకరణలను, బైబిలు వచనాలను వాడుకొనుము. మెరుగుపరచుకొనేలా ఉపయోగపడేందుకు అవి కేవలం అస్తిపంజరాలు మాత్రమే.

**కొన్ని నమూనా పంక్షిప్త వివరణ సందేశాలు:**

**ఆధ్యాత్మిక పోరాటం మరియు యేసు** (మార్కు 5:1-20) ఆధ్యాత్మిక పోరాటం

**యేసు నామంలో శక్తి మరియు అధికారం** (లూకా 9:1, 10:1, 17-19) ఆధ్యాత్మిక పోరాటం

**యేసు జీవితానికి అర్థాన్నిస్తాడు** (ప్రసంగి 1:1-8, 3:1-8, 12:1-13 సమాధి కార్యక్రమం

**వాక్యం యొక్క అధికారం** (2 తిమోతి 3:16-17, హెబ్రీ 4:12) - బైబిలు

**యేసును అనుసరించుట** (1 కోరింథీ 2:15, 3:1-3)- శిష్యత్వము, బాప్తిస్మం

**బూర ధ్వని వినుట** (యోహాను 14:1-3, 1థెస్స 4:13-18) ప్రవచనం, ఎత్తబడుట

**జీవపు గుర్తులు - నేను క్రైస్తవుడనని ఎలాగు నిశ్చయంగా తెలుసుకోగలను** (1 యోహాను) రక్షణ నిశ్చయత

**భార్యభర్తలనుండి దేవుడేమి ఆశిస్తున్నాడు** (ఎఫె 5:22-33 1పేతురు 3:1-7) - వివాహం

**తల్లిదండ్రులనుండి దేవుడేమి ఆశిస్తున్నాడు** (ఎఫె 5:22-23 1పేతురు 3:1-7 కుటుంబము, బిడ్డలు

**చిన్న బిడ్డల్లాంటి విశ్వాసము** (మార్కు 10:15, మత్త 6:25-34 18:3, 19:14). విశ్వాసము

**దేవుని గురించి క్రిస్మస్ మనకు ఏమి బోధిస్తుంది (** లూకా 2:1-20) - క్రిస్మస్

**సంఘము యొక్క ఉద్ధేశము, విధి** - (అ.కా. 2:4142,హెబ్రీ 10-25) - సంఘం

**దేవుని కృప** (లూకా 7:11-17, మార్కు 12:41-44) - దేవుని కృప

**యేసు అవసరమున్న ప్రజలను పునరుద్ధరించును**- (మత్తయి 15:21-28, లూకా 5:12-14, మార్కు 5:25-35) దోషం అవమానము, ఘనత

**యేసును వెంబడించుట తీవ్రమైన వ్యాపారం** (లుకా 9:52-62) - శిష్యత్వము -

**మూడు కాలాలలో కృతజ్ఞతాస్తుతులు చెల్లించుట** - కీర్త 66 - కృతజ్ఞత చెల్లించుట ఆరాధించుట

**సమాధికార్యక్రమం నుండి పాఠాలు** (2 కొరింధి 5:8, కీర్తన 23:4, 1 కొరింధి 15:20-26, సమాధి కార్యక్రమం)

**చిన్నబిడ్డలు ప్రత్యేకమైన వారు** (మత్త 18:2-6 మార్కు 9-35-37, 10:13-16)- బిడ్డ ప్రతిష్ట, పుట్టిన రోజు )

**దానియేలు నమ్మకత్వము** (దానియేలు గ్రంథం) - నమ్మకత్వం

**వివాహధన్యతలు** (ఎఫెసీ 5:22-33, 1పేతురు 3:1-7) వివాహం, వార్షికోత్సవం

**బిడ్డలు బాణముల వంటి వారు** (కీర్తనలు 127:4-5)- బాబు లేదా బేబి ప్రతిష్ట

**సావార్తీకరణ సందేశం** - సావార్తీకరణ

## ఆధ్యాత్మిక పోరాటం

# 1. ఆధ్యాత్మిక పోరాటం - యేసు

## (మార్కు 5:1-20)

(ఈ సందేశాన్ని పూర్తిగా వ్రాశాను. భారత దేశంలో కాపరుల సదస్సులో తరుచుగా వాడుతుంటాను. అయినా మీకు నచ్చిన విధంగా మార్పులు, చేర్పులు చేసికొని వాడుకో వచ్చును.)

**ముఖ్య ఆలోచన:** సాతాను మీద, దయ్యాల మీద మనకున్న విజయాన్ని అర్థం చేసికొని, మన జీవితాలలో దానిని వాడుకొనుట

**పరిచయం**

విశదీకరణ - దయ్యలలో ముఖ్యముగా పోరాడి యేసు నామంలో గెలిచిన సందార్భాన్ని నీ జీవితంలో లేదా ఇతరుల జీవితంలో జరిగిన దానిని గురించి చెప్పుము. అయితే మనుష్యులను గాక దేవునికే మహిమకలిగెలా శ్రద్ధ చూపాలి.

**దేవుడు లోకమును సృజించక ముందే తనను సేవించుటకు దేవదూతలను సృజించెను.** అయితే దేవ దూతలలో ఒక దూత తాను ఆరాధింపబడాలనీ ఆలోచనను కలిగి ఉండెను. దేవుడు భూమి మీదికి ఆ దేవదూతను పడద్రోసెను. అతనితో పాటు మూడవ వంతు దేవదూతలు పడద్రోయబడ్డాయి. వాటినే అపవిత్రాత్మలు అంటాము, వారికి నాయకుడు సాతాను.

**పడద్రోయబడిన దూతల ఉద్ధేశము దేవుని విరోధించడం, లోకాన్ని నియంత్రించడం.** సాతాను దేవుని అంత శక్తి మంతుడు కాడుగాని మనకంటె బలవంతుడు.

**క్రైస్తవులు మీద అతనికి నియంత్రణ లేదు.** మనం మాత్రమే సాతాను చీకటి విస్తరించకుండా ఆపి వెలుగును నింపగలం. అతడు విజయం సాధించాలంటే సంఘాన్ని ఆపాల్సివుంది. దేవుడు గొప్పవాడు అయితే అయనలో విజయాన్ని ఏ విధంగా కలిగి ఉండాలో మనం తెలుసుకోవాలి. దయ్యాల మీద దేవుని శక్తి తెలిపే కొన్ని ఉదాహరణలను మనం చూద్దాం-మార్కు 5:1-6.

**1. గెరాసేనుల దేశమునకు  యేసు వెళ్లుట** - మార్కు 5:1-6.

సముద్రమునకు అద్దరినున్న గెరాసేనుల దేశమునకు యేసు వెళ్లెను. సహాయం కోసం తన దగ్గరకు రాబోయే వ్యక్తికి మేలు చేయాలనుకున్నాడు. సాతాను ఆ వ్యక్తిని వదలిపెట్టుటకు ఇష్టం లేక పోయెను. అయితే యేసు సముద్రమీద రాకుండా దోనెను నీళ్లలో ముంచి వేయుటకు సాతాను పెద్ద తుఫానును పంపించెను.  అయితే యేసు గాలిని గద్దించెను అప్పుడు గాలి అణగి మిక్కిలి నిమ్మళమాయెను.

**మార్కు 5:1-13 చదువుము.**

ఆయన దోనె దిగగానే అపవిత్రాత్మ పట్టిన వాడొకడు సమాధిలోనుండి వచ్చి ఆయన కెదురు పడెను. ఈ వ్యక్తిని గమనిస్తే అపవిత్రాత్మ పట్టినప్పుడు ఎలాంటి లక్షణాలు కలుగుతాయో తెలుసుకోగలము.

**2. . దయ్యము పట్టిన వారిలో కలిగే లక్షణాలు**

- సమాధిలో నివాసం చేసేలా దయ్యాలు వ్యక్తులను ప్రేరేపిస్తాయి.
- దయ్యాలు మరణాన్ని, చీకటిని ప్రేమిస్తాయి
- దేవుడు వెలుగు, జీవమునై యున్నాడు, సాతాను మరణము, చీకటి
- ఈ వ్యక్తి కోపంతో ఊగిపోయేవాడు దగ్గరకు వచ్చిన వారిని గాయపరిచేవాడు
- ఇతరులను గాయపరచడం, బాధించడం అంటే ఇష్టపడేవాడు.

అంతేగాదు తనకు తాను గాయపచుకునేవాడు పదునైన రాళ్ళతో గీచుకొనే వాడు. అపవిత్రాత్మ అతని మనసును ప్రేరేపించి ఆలాగు చేయుచుండేను. తానుకోరుకున్న ఆలోచనలు కావవి, దేవుడిచ్చిన ఆలోచనలు కావు అవి, దయ్యముల వలన కలిగినవి అయితే ఆవిషయం ఆ వ్యక్తికి తెలియదు. ఆలోచనలను విని వాటి ప్రకారం నడుచుకునేవాడు అంతే. నేడు కూడా అపవిత్రాత్మలు అలాగే పని చేస్తాయి. ఇష్టపడని ఆలోచనలను వ్యక్తుల మనస్సుల్లోకి చొప్పిస్తాడు. వారికి తెలుసు ఆ ఆలోచనలు దేవునినుండి వచ్చినవి కూడా కావని, గాని అవే ఆలోచనలు పదే పదే వారి మనస్సుల్లో మెదలుతూ ఉంటాయి.

భయంకరమైన పాపం చేసే ఆలోచనలుకావచ్చును. కోపానికి సంబంధంచిన ఆలోచన కావచ్చును ఇతరులను లేదా తనకు తాను గాయపరచుకునే ఆలోచన కావచ్చును.

లోభత్వం లేదా అసూయకు సంబంధించిన ఆలోచన కావచ్చును భయానికి సంబంధించిన ఆలోచనలు కావచ్చును, దేవుని మీద నమ్మకం ఉంచని ఆలోచనలు కావచ్చును.

కామవికారానికి సంబంధంచిన ఆలోచనలు కావచ్చును దైవదూషణ ఆలోచనలు కావచ్చును.

యేసు దేవుడుకాదు దేవుడు నన్నెన్నడు ప్రేమించడు పరలోకం తీసుకెళ్ళడుల్లాంటి ఆలోచనలు కావచ్చును.

మన మందరం మనవికాని ఆలోచనలను కలిగిఉంటాం. మనం వాటిని ఒప్పుకొని ప్రార్థిస్తే వాటిని మనం అధిగమించగలం. మనమేమి చేసిన అలాంటి ఆలోచనలు మనలను వీడకపోతే కచ్చితంగా అపవిత్ర్మ పనే అది.

క్రైస్తవులకు అవిశ్వాసులకు కూడా ఇలాంటి పరిస్థితిరావచ్చును. ఎందుకు కొందరు ఎక్కువగా మరికొంత మంది తక్కువగా ప్రభావితులౌతారు?

ఎందుకీ వ్యక్తి ఇన్ని అపవిత్ర్మాలచే బాధింపబడు చున్నాడని బైబిల్ చెప్పడం లేదు. అయితే అపవిత్రాత్మలు మనలోప్రవేసించి, దాడి చేయగలవని కొన్ని కారణాలును వివరిస్తుంది.

పాపాన్ని మన జీవితంలో అనుమతిస్తే, ద్వారం తెరచినట్లే అపవిత్రాత్మలు లోపలికి ప్రవేశిస్తాయి. దేవుని శక్తిని గాక మరే శక్తిని మనం అప్పగించికున్న ఆ శక్తిని బట్టి మనలో ప్రభావం చూపుతాయి. విగ్రహాలను వాడినా, ఆచారాలను చేసినా అది అపవిత్రాత్మలు ప్రవేశించునట్లు ద్వారాలను తెరచినట్లే అవుతుంది. అవి లోపలికి ప్రవేశించి, ఆవ్యక్తి మొత్తం మీద ఆధిపత్యాన్ని కలిగి ఉంటాయి. బిడ్డలమీద మనుష్యుల, మనమలు మనవరాండ్ర మీద కూడా పెత్తనాన్ని చెలాయిస్తాయి.

అందుకే అదే పాపం తరతరాల మీద ప్రభావాన్ని కలిగి ఉండడం చూస్తాము. మద్యపానం వ్యసనంగా మారడం. అది తరతరాలుగా వస్తూ ఉంటుంది. భార్యను కొట్టే మనస్తత్వాలు వంశపారంపర్యలుగా వస్తుంది. నీవు భారత దేశంలో కాపరివై యున్నందుకు నీ మీద దాఢి జరుపవచ్చును.

సాతాను తన సైన్యన్ని విభజిస్తాడు. వివిధ గ్రూపులను ఏర్పాటు చేసి ఆ యా ప్రాంతాలలో నియమిస్తాడు. భారత దేశానికి బలమైన అపవిత్రాత్మలను నియమించాడు.

భారత దేశాన్ని అనేక సంవత్సరాలుగా అంధకారంలో ఉంచాడు. నీవు వెలుగును తీసుకొని వచ్చినప్పుడు నిన్ను నాశనం చేయటకు ఏదైనా చేయుటకు సిద్ధపడతాడు.

భారతదేశంలో కొన్ని ప్రాంతాలు అపవిత్రాత్మకు మరీ స్వేచ్ఛను కలిగి ఉన్నవి ఏదో ఒక భూభాగంలో ఏదైనా జరిగే అపవిత్రాత్మలను ఆహ్వానిస్తారు. ఆ ప్రాంతాలలో అపవిత్రాత్మలు తిష్ట వేస్తాయి. బహుశా అక్కడ ఒక పుణ్యక్షేత్రం ఉండి ఉండవచ్చును. ఆచరకర్మకాండలు, పూజపునస్కారాలు జరిగి ఉండవచ్చును బహుశా భయంకరమైన పాపం జరిగి ఉండవచ్చును.

ఆ స్థలాన్ని తమ ఆధీనంలోకి తీసుకుంటాయి అపవిత్రాత్మలు. అప్పుడు ఆస్థలంలో ఇంటినిగాని, లేదా చర్చిని కాని కడితే నీకు వ్యతిరేకంగా పని చేస్తాయి.

ఇంతకు ముందు విగ్రహరాధన జరిగిన ఇంట్లో నీవు ప్రస్తుతం ఉంటున్నట్లయితే ఇంకా ఆ ఇంటిని అపవిత్రాత్మలు కోరుకుంటాయి.

ఆ ఇంట్లో నీవు చేరినప్పటినుండి నీ ఇంటి వారి ఆరోగ్యం బాగా లేక పోవడాన్ని నీవు గ్రహించి ఉంటావు. లేదా ఇంట్లో ఎప్పటికి గొడవలు జరుగుతూ ఉండడం గమనించి ఉండవచ్చును లేదా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోంటూ ఉండవచ్చును. అపవిత్రాత్మ ఆ స్థలాన్ని ఆక్రమించుకునే ప్రయత్నం కావచ్చును.

నీ మీద ఎవరైన శాప వచనాలు పలికితే అపవిత్రాత్మలు నీకు

వ్యతిరేకంగా పనిచేయుటకు ఆస్కారం ఏర్పడుతుంది. నీవు పాస్టర్ అని నీ వంటే కొందరికి గిట్టక పోవచ్చును అలాంటి వ్యక్తుల హృదయాలలో అపవిత్రాత్మ వ్యతిరేకముగా, ద్వేషాన్ని నీకు విరుద్ధంగా పుట్టింప వచ్చును.

ఈ సంఘం వర్థిల్ల కూడదని అ పాస్టర్‌కు కీడు జరిగితే బాగుండును ఇలాంటి మాటలు సాతానుకు చేసే ప్రార్థనలు అపవిత్రాత్మలు వీటిని విని జవాబులిచ్చే ప్రయత్నంచేస్తాయి.

మనకు వ్యతిరేకంగా అపవిత్రాత్మలు ఎందుకు పనిచేస్తాయో అని చెప్పుటకు ఇవి కారణాలు.

ఈ రోజు పని ముగించక ముందే మనం ప్రార్థించి వాటిని పారద్రోలాలి. అలా చేయక ముందు అపవిత్రాత్మల మీద యేసు అధికారాన్ని తెలుయజేసే కథను ముగించనీయండి.

యేసు అపవిత్రాత్మలను ఓడిస్తాడు యేసు ఆ ప్రాంతానికి అలాగే ఆ వ్యక్తి యేసు పాదాల మీద పడ్డాడు. ఎన్ని అపవిత్రాత్మలు ఒక వ్యక్తిలో ఉన్నప్పటికి యేసువైపు ఆ వ్యక్తి మరలుకోగలడు యేసు అపవిత్రాత్మలు కంటె గొప్పవాడు.

1 యోహాను 4:4- "మనలో ఉన్నవాడు లోకంలో ఉన్నవాని కంటె గొప్పవాడు." ఆధ్యాత్మిక పోరాటంలో ఈ వాక్యాన్ని కంఠస్థం చేసి వాడుకోగల మంచి వచనం ఇది.

ఈ వ్యక్తిలో అనేకమైన అపవిత్రాత్మలు ఉండెను. వారిలో బలవంతుడు మిగతా వాటికి నాయకుడు, ప్రతినిధి. అతని పేరేమిటని చెప్పాడు? నాపేరు సేన అనగా, 5000ల నుండి 6000ల దాకా సైనికులు ఉండవచ్చును.

మేము బలముగల వారం, యేసూ! మేము వేలలో ఉన్నాము అని అపవిత్రాత్మ చెబుతుంది. అయితే వేలకొలది అపవిత్రాత్మలా? లేదా యేసా? ఎవరు బలివంతులు?

యేసు వాటికి ఆజ్ఞాపించగానే అని వెళ్ళిపోవలసిందే.

ఎక్కడికి పంపించమని కోరాయి? పందుల్లోకి.

అపవిత్రాత్మలు వ్యక్తిలోకి చోరనివ్వకుంటే జంతువులో కూడా నివాసం చేయాలను కుంటాయి.

దయ్యాలు పందుల్లోకి వెళ్లినప్పుడు పందుల పరిస్థితి ఏమైంది? పందులు చనిపోయి నీటిలో మునిగి చనిపోయాయి.

దయ్యాలు ఎల్లప్పుడు మరణాన్ని నాశనాన్ని తెస్తాయి.

ఎన్ని? పందులు?

కనీసం 2000 పందులు ఉండే ఉంటాయి.

అపవిత్రాత్మ వదలిపెట్టిన ఆవ్యక్తిలో ఎలాంటి మార్పు జరిగింది?

స్వస్థచిత్తుడై కూర్చుండెను. ఎప్పుడైతే యేసు అపవిత్రాత్మలను వెళ్లగొడతాడో అప్పుడు జీవితం మారిపోయింది.

అపవిత్రాత్మ వీడిపోగానే ఆ వ్యక్తి స్వస్థచిత్తుడైయ్యాడు. అనుమతిస్తే ఆయన ఇంకా అనేకులను మార్చి ఉండేవాడు గాని వారు ఆయనను వెళ్లపొమ్మని బ్రతిమిలాడారు.

**మార్కు 5:14-20 చదవండి.**

**3. యేసు అక్కడవుండకుండా వెళ్లిపోవాలని ప్రజలు కోరుకున్నారు**

జరిగిన వింతను చూడడానికి చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి ప్రజలు అ స్థలానికి చేరుకున్నారు. ఒకప్పుడు అపవిత్రాత్మచే పీడింపబడుచూ ఎలాగుండే వాడో ఇప్పుడు స్వస్థచిత్తుడై ఎలాగున్నాడో చూసి తెలుసున్నారు. తమకు కూడా అలాంటి మేలు చేస్తే బాగుండునని అనేకులు అనుకున్నారు. అయితే యేసు అక్కడ ఉండుట వారికి ఇష్టం లేదు అపవిత్రాత్మలను పారద్రోలడం వారికి ఇష్టం లేదు. ప్రజలను నియంత్రించుటకు అపవిత్రాత్మలు భయాన్ని వాడుతాయి. మనం అనుకున్నంత శక్తి వాటికి లేదు. మనలను భయపెట్టి శక్తి గలవని అనుకునేలా చేస్తాయి.

దేవుడు ఎంత వరకు అనుమతిస్తాడో అంత వరకే అపవిత్రాత్మలు

పని చేయగలవు. యోబు మీద దాఢి చేయుటకు సాతానుకు దేవుని అనుమతి అవసరమైంది. ఆయన మహిమార్థం, మన ఎదుగుదల నిమిత్తం అవసరమైనంత వరకు పని చేయుటకే దేవుడు అపవిత్రాత్మలకు అనుమతినిస్తాడు.

వారు అపవిత్రాత్మలకు భయపడినందున యేసును వారు అక్కడి నుండి వెళ్లిపోవాలని కోరారు. యేసు వారికి విడుదల కలుగజేస్తాడని ప్రజలకు చెప్పినా సరే వారు అంధకారంలో నే ఉండిపోవుటకు ఇష్టపడ్డారు. వారిని బలవంత పెట్టక యేసు అక్కడి నుండి వెళ్ళిపోయెను.

**4. అపవిత్రాత్మలనుండి విడుదలపొందిన వ్యక్తి సాక్ష్యమిచ్చుటకు ఉండిపోయెను**

అయితే అక్కడ ఒక మిషనరీని వదలి వెళ్ళాడు. వెలుగును గురించి సాక్ష్యన్నిచ్చుటకే యేసు ఆ స్థలానికి వెళ్ళాడు. అందుకు ఆయన ఆ స్థలంలో వున్న ప్రముఖుని విధ్యావంతుని ఎన్నిక చేసేవాడుగాని ఆయన ఎంపిక చేసుకునేవాడని అనుకున్నారా కాదు గాని ఆయన ఎంపిక చేసుకున్న వ్యక్తిని చూడండి.

దేవుడు నాలాంటి వాడిని ఎలాగు వాడు కుంటాడు? అని కొన్ని సార్లు మనం అనుకుంటాం. నాకు విద్యలేదు, నేను ప్రముఖడను కాను అని అనుకుంటాం. నేను అలాంటి వాడిని, గతంలో భయంకరరమైన పాపం చేశాను అను కుంటాం. అయితే దేవుడు వాడుకునేందుకు ఎంపిక చేసుకునేది ఇలాంటి వారినే.

ఈ వ్యక్తికి యేసు ఒక ముఖ్యమైన పనిని అప్పగించాడు. యేసుతో పాటు వెళ్ళాలనుకున్నాడు. అయితే యేసు ఆ వ్యక్తిని తనతో రావద్దని నివారించాడు. ఆ స్థలంలో అతనికి పరిచయం ఉంది గనుక అందరు ఆ వ్యక్తిని గుర్తుపట్టగలరు. పరిచర్యలో దేవుడు నీవున్న చోటనే ఉంచుతాడు.

జరిగిన సంగతిని ప్రజలతో చెప్పమని ఆ వ్యక్తికి చెప్పాడు. ఆ వ్యక్తి బైబిల్ స్కూల్‌కు వెళ్లలేదు ఆ వ్యక్తికి తెలిసిందల్లా యేసు తన జీవితంలో చేసిన కార్యము గురించి సాక్ష్యమిచ్చాడు.

యేసు నీ జీవితంలో ఏదైనా చేశాడా? నీకు చేసిన దానిని ఇతరులకు

చెప్పాలని దేవుడు కోరుతున్నాడు. ఆయనకు సాక్షిగా ఉండాలని నిన్ను కోరుతున్నాడు.

కోర్టులో సాక్షి తనకు తెలిసిందే చెబుతాడు. కోర్టులో న్యాయవాదులుకూడా ఉంటారు.

న్యాయవాదికి సాక్షికి తేడా ఏమిటి? తానే సరైన వాడినని ఇతరులను ఒప్పించేందుకు న్యాయవాది వాదిస్తాడు, సాక్షి తనకు తెలిసిన విషయాలను కోర్టులో చెబుతాడు.

యేసు మనలను సాక్ష్యులుగా ఉండమన్నాడా? లేదా న్యాయవాదులుగా ఉండమన్నాడా?

సాక్ష్యులుగా ఉండమని పిలిచాడు.

యేసు తనకు చేసిన దానిని సాక్ష్యమిచ్చుటకు ఆ వ్యక్తి ఆ స్థలంలోనే ఉండిపోయాడు. యేసు తన స్వ దేశానికి వెళ్లపోయి అక్కడ పరిచర్యను కొనసాగించాడు.

కొంత కాలానికి ఆయన సిలువ వేయబడ్డాడు అటు తరువాత పరలోకానికి ఆరోహణమైయ్యాడు. యెరుషలేములో ఆదిమ సంఘము ప్రారంభమైనది. ఆ సంఘం ఎదుగుతూ ఇతర ప్రాంతాలకు మిషనరీలను పంపించారు. చాలా మంది మిషనరీలు ప్రజలకు సువార్తను చెప్పుటలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారు. అయితే ఈ వ్యక్తివున్న చోటుకి వారు వచ్చినప్పుడు అనేకులు యేసునందు విశ్వాస ముంచారు. ఎందుకంటే యేసు తనకు చేసిన దానిని నమ్మకంగా ప్రజలకు సాక్ష్యమిచ్చాడు.

అనేక సంవత్సరాలుగా ఈ వ్యక్తి ప్రజల హృదయాలలో నమ్మంకంగా విత్తనం నాటుటకు సిద్ధపరచుచుండెను. కాబట్టి ఎప్పుడైతే క్రైస్తవులు ఈ ప్రాంతాన్ని దర్శించారో వారు గొప్ప పంటను కోశారు.

ఈ వ్యక్తి పంటను కోయుట చూడలేదు. ఎందుకంటె అంత కాలం అతను జీవించ ఉండలేదు. అయితే తను బ్రతికి ఉన్నంత వరకు యేసు చేసిన దానిని తెలుయజేస్తూనే ఉండెను.

అలాంటి వ్యక్తిని పిలిచినట్లే దేవుడు అనేకులను పరిచర్యకు పిలిచాడు. నీవు అంధకార స్థలంలో వుండి మొదటిసారి విత్తనాన్ని నాటావు. ఇది చాలా కఠినమైనపని, ఫలించింది తక్కువే కాని నమ్మకంగా ఉండి యేసును గురించి చెబుతూనే ఉండుము. ఒక రోజున నీవున్న చోటనే గొప్ప కోతను ఇస్తాడు. నీవు అప్పటికి ఉండకపోవచ్చును, నీవు కోయక పోవచ్చును గాని దేవుడు నీవు చేసిన దానిని వాడి గొప్ప పంటను ఇస్తాడు. నిరుత్సాహపడకుము, నమ్మకంగా ఉండుము.

ఫలితం కనబడుట లేదు గనుక క్రైస్తవునిగా నీలో ఏదోఒక లోపం ఉందనుకొనవద్దు. ఒక నూతన స్థలంలో దేవుని పనిని ప్రారంభించడం గొప్ప ఆధిక్యత పంటను కోయవాడు ఎంత ధన్యుడో నీవు కూడా అంత ధన్యుడవు.

ఆయన మహిమార్థం ఆయన రాజ్యం కోసం యేసు ఈ వ్యక్తిని వాడుకున్నాడు. అపవిత్రాత్మల మీద విజయాన్ని ఏ విధంగా సాధించాలో తన శిష్యులకు బోధించుటకు యేసు ఈ వ్యక్తిని వాడుకున్నాడు.

**5. మనం కూడా అదే అధికారాన్ని శక్తిని కలిగివున్నాము**

దయ్యాలనన్నింటిని వెళ్లగొట్టుటకు యేసు తన శిష్యులకు అధికారాన్ని, శక్తినిచ్చాడు (లూకా 9:1)

వారికి దయ్యాల మీద అధికారం ఉందని ఆయన వారిని పంపివేసెను. వారి తిరిగి వచ్చి ఎంతో సంతోషించారు. నీ నామంలో దయ్యాలు సహితం లోబడుచున్నావని వారు చెప్పారు.

యేసు నామంలోనే మనకు శక్తి వుంది మరే నామంలో లేదు దయ్యాలు యేసుకు లోబడవలసిందే నీ, నా మాటను వినాల్సిన పనిలేదు.

పౌలు ఈ అధికారాన్ని వాడాడు. ఒక రోజున పౌలు వీధిగుండా నడిచి వెళ్ళు చుండగా దయ్యము పట్టిన బానిస అమ్మాయి అతని వెంబడించెను తిరిగి చూచి యేసు నామంలో ఆ అమ్మాయిని విడిచి వెళ్లమని ఆజ్ఞాపించెను. వెంటనే ఆ దయ్యము అమ్మాయిని విడిచి పెట్టెను.

నీకుగాని నీ కుటుంబానికి గాని వ్యతిరేకంగా ఏ దయ్యం పని

చేయకుండా ఆ అధికారాన్ని శక్తిని వాడుకోవాలని నేను కోరుచున్నాను.

ఎలాంటి దయ్యం ఉన్న తక్షణమే విడిచివెళ్లేలా ప్రార్థించమని కోరుతున్నాను. నీ కోసం నీ సంఘం కోసం ఏ విధంగా ప్రార్థించాలో చూడమని నిన్ను కోరుతున్నాను.

**విడుదల కోసం అందరు కలసి ఇలాగున ప్రార్థించండి.**

ప్రియమైన యేసు, నీనామంలో వున్న రక్షణను బట్టి నీకు వందనాలు. నీవు సాతాను అతని దయ్యాలకంటె గొప్ప వాడివని మాకు తెలుసు- మీలో వున్నవాడు లోకములో వున్న వానికంటె గొప్పవాడు (1 యోహాను 4:4).

నీకు దయ్యల మీద అధికారం ఉందని మాకు తెలుసు. యేసు నామంలో ఆ శక్తిని మాకు ఇచ్చినందుకు వందనాలు. నాకు, నా కుటుంబానికి, నా సంఘానికి వ్యతిరేకంగా పనిచేస్తున్న దయ్యాన్ని నేను నిషేదిస్తున్నాను. నాకు వ్యతిరేకంగా పని చేయుటకు వాడులాగున నేను ఏదైనా పాపం చేస్తే దానిని యేసు రక్తం క్రిందికి తెస్తున్నాను (1 యోహాను 1:9).

వంశపారం పర్యంగా ఏదైనా శాపం వెంటాడుతు ఉంటే దాని యేసు నామంలో ఇప్పుడే తెంచుతున్నాను (2 కోరింథి 5:17)

నా గృహము, మందిరము ఉన్న ఈ స్థలాన్ని యేసునామంలో దేవునికి ప్రతిష్ట చేస్తున్నాను.

యేసు నా గురించి శాపముగా మారెను (గలతీ 3:13).

ఏ కారణం చేతనైనా దయ్యాలు నాకు నా కుటుంబానికి గాని సంఘానికి వ్యతిరేకింగా పని చేస్తు ఉంటే యేసు నామంలో నిషేదిస్తున్నాను. నన్ను నేను నా కుటుంబాన్ని నా సంఘాన్ని కేవలం దేవునికే సమర్పించుకుంటున్నాను. నీ పరిశుద్ధాత్మాచే నింపుము, నీ దూతలను చూట్టు కాపలావుంచుము నీ మహిమార్థమై నన్ను వాడుకొనుము. ఆమేన్!

## ఆధ్యాత్మిక పోరాటం

# 2. యేసు నామంలో శక్తి, అధికారం

## (లూకా 9:1, 10:1, 17:19)

(మిగతా సందేశాలకంటే ఈ సందేశం భిన్నంగా ఉంటుంది ఎందుకంటే సవివరంగా వ్రాయబడింది. ఇది చిన్నదే అయినా దీనిని మీరు విస్తరించుకో వచ్చును, మార్కు 5వ అధ్యాయం ఆధ్యాత్మిక పోరాటం మరియు యేసు అనే సందేశంతో సంయుక్తపరచవచ్చును. మార్పులు చేర్పులతో వాడుకోవచ్చును

**ముఖ్యతలంపు :** సాతాను మీద అపవిత్రాత్మల మీద మాకు అధికారము, ఉందని తెలుసుకొని విజయం కోసం ఎలాగు వాడాలో గ్రహించుట.

**పరిచయము**

**విశీదీకరణ:** వ్యక్తిగతంగా లేదా ఇంకోకరి ద్వారా గాని అపవిత్రాత్మ బారిన పడిన వ్యక్తిని యేసు నామంలో ఎదుర్కొని విజయం సాధించిన సంఘటన ఏదైనా ఉంటే చెప్పుము. దేవునికే మహిమ కలగాలి గాని మనుష్యులకు కాదు.

యేసు శక్తి సాతాను, అపవిత్రాత్మల బలంకంటె గొప్పది, ఆ శక్తిని మనతో కూడా ఆయన పంచుకుంటాడు.

**లూకా 9:1 చదవండి.**

**1. అధికారం**

ఆయన తన పండ్రెండు మంది శిష్యులను పిలిచి, సమస్తమైన దయ్యముల మీద శక్తిని అధికారమును, దోషములు స్వస్థపరచు వరమును వారికనుగ్రహించెను.

**విశదీకరణ :** నేను భారత దేశానికి వచ్చినప్పుడు డిల్లీ విమానాశ్రయంలో దిగాను. అక్కడ అనేక మంది సైనికులు వారి యునిఫాం బ్యాడ్జీలు ధరించి ఉన్నారు. ఆ బ్యాడ్జీ (బిళ్ల) వారికి అధికారాన్నిచ్చింది. అధికారంలో చట్టాన్ని అమలుచేసే పనిని వారికి భారత ప్రభుత్వం ఇచ్చింది వారంతట వారే ఆ

పనిచేయలేరు. ప్రభుత్వం వారు బ్యాడ్జీ ఇచ్చినప్పుడు వారికి అధికారాన్ని కూడా ఇచ్చింది.

అలాగే ఆయన నామంలో పని చేయుటకు యేసు క్రైస్తవులకు తన అధికారాన్ని ఇచ్చాడు.

మనం క్రైస్తవులమైనప్పుడు ఇది ఇవ్వబడింది

ఆ సమయంలోనే ఆయన మనకు ఇంకెన్నింటినో ఇచ్చాడు. ఆయన మన పాపాలన్నింటిని క్షమించాడు ఆయన కుమారులుగా, కుమార్తెలుగా మనలను చేసుకున్నాడు.

మనం కోరుకున్నప్పుడల్లా ఆయనతో మాట్లాడే హక్కునిచ్చాడు. ఆయన నిత్యత్వం పరలోకంలో ఉండేలా అభయాన్నిచ్చాడు.

(ఇంకా ఏమైనా ఉంటే కలుపుము.....)

మన క్రైస్తవులమైనప్పుడు ఆయన మనకు ఎన్నో ఇచ్చాడు. అయితే మనకివ్వబడిన వాటిని మరచిపోయి వాడుకోము.

**విశదీకణ:** ఒక మురికి వాడలో ఒక అనాథ బాలుడు జీవిస్తు ఉండెను. అతనికి నా అన్నవారు లేరు. ఒక రోజున ఒక ధనవంతుడు తన కారులో వెళ్తు వెళ్తు ఈ అనాథ బాలుని చూశాడు. ఈ బాలునికి సహాయం చేయాలనుకున్నాడు గనుక తన ఇంటికి తీసుకొనివెళ్లాడు. తన కుమారునిగా దత్తత తీసుకున్నాడు. ఇప్పుడు ఆ ధనవంతుని కుమారునిగా అన్ని సౌఖర్యాలను కలిగి ఉన్నాడు. అది అతనికి ఎంతో ఆశ్చర్యంగా అనిపించింది అయితే కొన్ని సార్లు తనకున్న వాటినన్నింటిని మరచి పోయేవాడు. ఆకలి వేసినప్పుడు తనకు ఉన్నదేంట్లో గుర్తు రాగానే తన తన తండ్రి ఇంటికి వచ్చేవాడు మనం కూడా కొన్ని సార్లు ఈ బాలునిలా ప్రవర్తిస్తు ఉంటాము. యేసులో మనకు కావలసిన వన్నియు మనకు ఉన్నవి గాని ఆ విషయాన్ని మరచి పోయి ఓడిపోయిన జీవితాన్ని జీవిస్తాము.

దేవుడు తన అధికారాన్ని మనకు ఇచ్చాడనే విషయాన్ని ఎన్నడు మరచిపోకూడదు అంతేకాదు ఆయన ఇంకా ఎన్నో ఇచ్చాడు.

## 2. శక్తి

ఆయన శక్తినికూడా ఇచ్చాడు.

విమానాశ్రయంలో వున్న సైనికులకు బ్యాడ్జ్‌తో పాటే ఒక తుపాకీ కూడా ఉంది. మాట వినకపోతే తుపాకీని ఎక్కిపెట్టి భయపెడతారు. దేవుడు తన అధికారాన్నిచ్చాడు. గాని దానితోపాటు ఆయన తన శక్తిని కూడా ఇచ్చెను. అది మన శక్తికాదు, ఆయన శక్తి పరిశుద్ధాత్ముడు మన మీదకి వచ్చినప్పుడు మనం శక్తివంతులమౌతాము అని బైబిలు తెలియజేస్తుంది.

## 3. శిష్యులు అధికారాన్ని మరియు శక్తిని వాడిరి

అపవిత్రాత్మల మీద మనకు అధికారం శక్తి ఉంది యేసు వారి కిచ్చిన అధికారాన్ని శక్తిని ఆరంభ శిష్యులు వాడినట్లు బైబిల్ చెబుతుంది **లూకా 10:1, 17-19 చదవండి.**

''ప్రభువా'' దయ్యములు కూడా నీ నామము వలన మాకు లోబడుచున్నవి అని శిష్యులు నివేదించిరి. అందుకు యేసు సాతాను మెరుపు వలె ఆకాశము నుండి పడుట చూచితిని ఇదిగో పాములను తేళ్లను త్రొక్కుటకును శత్రువు బలమంతటి మీదను మీకు అధికారము అనుగ్రహించి యున్నాను. ఏదియు మీకెంత మాత్రమును హాని చేయదు.

## 4. పౌలు అధికారాన్ని శక్తిని వాడాడు

శిష్యులు ఆ శక్తిని వాడారు పౌలు కూడా వాడెను. అ.కా. 16:16-18 దయ్యము పట్టిన ఒక చిన్నది పౌలును వెంబడించుచుండెను. సోదె చెప్పుట చేత తన యజమానులకు బహు లాభము సంపాదించుచుండెను.

వాస్తవంగా, అపవిత్రాత్మలకు భవిష్యత్ తెలియదు అయితే చాలా కాలంగా అక్కడ ఉంటున్నాయి గనుక ఊహగానాలు చేయగలవు. అంతేగాక అపవిత్రాత్మలు కలిసి పని చేస్తాయి. గనుక భవిష్యత్‌ను తెలుసు అన్నట్లుగా నటిస్తాయి. ఆ చిన్నదానిలోవున్న అపవిత్రాత్మ ఏదో జరుగబోవుచున్నదని చెబుతుంది మిగతా అపవిత్రాత్మలు అది జరిగేలా చేస్తాయి. ఆ విధంగా

భవిష్యత్ తమకు తెలుసును అన్నట్లుగా వ్యవహరిస్తాయి.

ఆ అమ్మాయిలో వున్న అపవిత్రాత్మను బట్టి పౌలు వ్యకులపడ్డాడు. దానివైపు తిరిగి నీవు ఈ మెను వదలిపొమ్మని యేసు క్రీస్తు నామమున ఆజ్ఞాపించుచున్నానని ఆ దయ్యముతో చెప్పెను. వెంటనే అది ఆమెను వదలిపోయెను.

## 5. యేసు నామంలో

పౌలు ఏమి చెప్పెనో గమనించండి. యేసు నామంలో పౌలు నామంలో నేను ఆజ్ఞాపించుచున్నాను అంటె ఎలాగుండేది?

డెబ్బది మంది శిష్యులు సంతోషముతో తిరిగి వచ్చి ప్రభువా దయ్యములు కూడ నీ నామము వలన మాకు లోబడుచున్నవి అని చెప్పెరి (లూకా 10:17). యేసు నామంలోనే అధికారమున్నది మన నామంలో లేదు.

మన పేరులో ఏమి లేదు, ఆయన నామంలోనే సమస్తమున్నది. ఏది శ్రేష్టము మన పేరా? యేసుపేరా?

మనం యేసు నామంలో ప్రార్థిస్తాము. యేసు నామంలోనే అధికారమున్నది ఇప్పుడు మనం ప్రార్థించి, ఆ అధికారాన్ని వాడుకోబోచున్నాము. దయ్యలు ప్రవేశించే కారణాలనన్నింటిని యేసు నామంలో ప్రార్థించి మూయబోవుచున్నాము నేను ప్రార్థిస్తాను, తరువాత మీరు తిరిగి పలకండి.

మరో సారి గుర్తుంచుకోండి. నా నామంలో కాదు యేసు నామంలో ప్రార్థించాలి.

నీవు కలిగివున్న అధికారాన్ని శక్తిని ఏవిధంగా వాడుకుంటావో నేను చూడాలని కోరుతున్నాను అలాగే నీ కుటుంబం మరియు సంఘం కోసం కూడా అదే విధంగా ప్రార్థించుము.

## విడుదలకై గ్రూపు ప్రార్థన

ప్రియమైన యేసు, యేసు నామంలో మాకిచ్చిన రక్షణకై నీకు వందనాలు నీవు సాతాను మరియు అతని దయ్యాలకంటె గొప్ప వాడివని మాకు తెలుసు వాటి మీద నీకు శక్తి అధికారం ఉందని మాకు తెలుసు యేసు నామంలో ఆ అధికారాన్ని శక్తిని మాకిచ్చావని మాకు తెలుసు.

ఏ దయ్యమైనా నాకు లేదా నా కుటుంబానికి లేదా నా సంఘానికి వ్యతిరేకంగా పనిచేస్తూ ఉంటే యేసునామంలో గద్దిస్తున్నాను.

యేసు నామంలో నాకు వ్యతిరేకంగా పనిచేయుటకు అనుకూలించే కారణాలను నిషేదిస్తున్నాను. నాకు వ్యతిరేకంగా పని చేయుటకు దయ్యాలకు అవకాశం కలిగించే పాపాన్ని నేను చేసి నట్లయితే యేసు రక్తం క్రిందికి దానిని తెస్తున్నాను. యేసు నామంలో అవి పనిచేయకుండా నిషేదిస్తున్నాను వెంటనే విడిచి వెళ్లమని ఆజ్ఞాపిస్తున్నాను. యేసు నామంలో వంశపార పర్యంగా సంక్రమించే బలహీనతలు తెంచేస్తున్నాను. దేవుని కుటుంబంలో నేను నూతన సృష్టిని నా పేరున లేదా నా వంశం పేరున ఏదైనా లోపం ఉంటే దానిని నిషేదిస్తున్నాను. యేసు నామంలో నా ఇల్లు లేదా మందిరము ఉన్న స్థలాన్ని దేవునికి ప్రతిష్టించుచున్నాను ఈ స్థలాలను ఆయన సన్నిధితో నింపి, వాడుకోవాలని అడుగుచున్నాను.

ఆ స్థలాల మీద దయ్యాలకు పట్టువుంటే వాటిని తెంచి వేస్తున్నాను. నాకు విరుద్ధంగా ఎవరైనా శాపవచనాలు పలికితే, లేదా నాకుటుంబానికి లేదా నా సంఘానికి ఆ శాపాన్ని తెంచివేస్తున్నాను.

యేసు నా శాపాలనన్నింటిని సిలువ మీద మోశాడు. నాకు వ్యతిరేకంగా శత్రువుకు ఎలాంటి అధికారం ఉన్నా ఆయన శక్తి దీనిని తొలగిస్తుంది. కాబట్టి యేసు నామంలో నాకు, నా కుటుంబానికి నా సంఘానికి వ్యతిరేకంగా పని చేయకుండా దయ్యలను నిషేదిస్తున్నాను. నాకు నేను, నా కుటుంబాన్ని నా సంఘాన్ని దేవునికే అప్పగించు చున్నాను.

నీ పరిశుద్ధాత్మచే నింపుము నీ దూతలచే నన్ను ఆవరింపజేయుము. నీ మహిమార్థం నన్ను వాడుకోనుము యేసు నామంలో ప్రార్థిస్తున్నాను, ఆమేన్!

సమాధి కార్యక్రమము

# 3. యేసు జీవితానికి అర్థాన్నిస్తాడు

## (ప్రసంగి 1:1-8, 3:1-8 12:1-13)

**ముఖ్యతలంపు:** దేవుడు లేకుంటే జీవితం ఎంత శూన్యమో ప్రజలకు చూపించుటకు సమాధి నేపద్యములో వివరించుట. అయితే యేసును కలిగి ఉంటే అర్థం ఉద్దేశం జీవితానికి ఉంటుంది. రక్షణ కోసం యేసు నందు విశ్వాసం ఉంచుటకు ప్రజలను ఆయనకు విధేయులుగా జీవించుటకు ప్రోత్సాహించాలి.

**పరిచయము**

**చదవండి** కీర్తన 42:1-2, 19

సమాధి కార్యక్రమంలో వాడుటకు ఉపయోగపడే లేఖన భాగాలు : కీర్తన 23, యోహాను 14:1-3, 27

సోలోమోను మహాజ్ఞాని.

జీవితాన్న పూర్తిగా గ్రహించిన వ్యక్తి సొలోమోను అతనితో మాట్లాడడం, ప్రశ్నలను అడగడం ఎంతో ఆసక్తికరంగా ఉంటుంది.

జీవితం యొక్క ఉద్దేశం ఏమిటో, జీవితానికి అర్థాన్ని ప్రాముఖ్యతను ఎలాగు కనుగొనగలమో అయనను అడిగి తెలుసుకుందాం.

అదృష్టవశాత్తు ఈ ప్రశ్నలకు జవాబు ప్రసంగి గ్రంథంలో దొరుకుతాయి. ఆ గ్రంథంలో జీవితం గురించి నిత్యత్వము గురించి ఏమి చెప్పబడిందో సొలోమోను ఏమి చెప్పాడో చూద్దాం.

## 1. దేవుడు లేకుంటే జీవితం అంతా శూన్యం

ప్రసంగి 1:1-2 చదువుము

అర్థరాహిత్యం హెబ్రీ భాషలో ' హేబెల్ ' 29 వచనాలలో 35 సార్లు వాడబడింది. అర్థరాహిత్యం అనగా ఎలాంటి విషయం లేకుండా, విలువ లేకుండా, ప్రాధాన్యత లేకుండా, అర్థం లేకుండ, సార్థకత లేకుండా ఉండడం.

**ప్రసంగి 1:3 చదవండి**

"సూర్యుని క్రింద" 27వచనాలలో 29 సార్లు చెప్పబడింది. కేవలం ఈ జీవితపు దృష్టిలో జీవితాన్ని చూస్తే అర్థం, ప్రాధాన్యత ఈ లోక విషయాలలో తెలియదు.

ఎ) నేనెవరిని?

బి) నేనెక్కడి నుండి వచ్చాను?

సి) ఇక్కడ నేనెందుకున్నాను?

డి) ఈ జీవితం తరువాత ఏం జరుగుతుంది?

సమాధికార్యక్రమం ఇలాంటి ప్రశ్నలను మన మనస్సులోకి తెస్తుంది. దేవుడు లేని జీవితం శూన్యం అర్థరహితం.

విశదీకరణ: మన స్వంత జీవితంలో నుండి దీనికి ఉదాహరణలను ఇవ్వండి, లేదా నీకు తెలిసినవారి జీవితం లేదా నీవు విన్న వాటి నుండి.

మన చుట్టు చూస్తే జవాబులు దొరకవు. జీవితంలో ఏదీ మారదు అనిపిస్తుంది.

**ప్రసంగి 1:4-7 చదవండి**

ఇంకా దురవస్థ ఏమిటంటే ఏదీ సంతృప్తినివ్వదనిపిస్తుంది.

**ప్రసంగి 1:8 చదవండి**

**మలుపు**

దేవుడు లేకుంటే జీవితం ఎంత శూన్యమో చూపించాక సొలోమోను దేవుని కోసం జీవించిన పరిపూర్ణ జీవితం ఎలాగుంటుందో చూపిస్తాడు.

## 2. దేవుని కోసం జీవించిన జీవితం యొక్క ఉద్దేశము

ఈ సందర్భంలో మనం ఇక్కడ ఎందుకున్నాము, జీవితం అంటె ఏమిటి అనే ప్రశ్నలకు జవాబిచ్చేందుకు ప్రారంభిస్తాడు.

**ప్రసంగి 3:1-8 చదవండి**

**ప్రసంగి 3:1 మరోసారి చదవండి**

**కాలము** : నియమించబడిన చక్రము

**ఈ జీవితానికి దేవుడే యజమాని.**

- ఆయన సమస్త విషయంలో ఒక సమయాన్ని పథకాన్ని కలిగి ఉన్నాడు.
- ఆయన సంకల్పించిన ప్రకారమే సమస్తం జరుగును. ప్రసంగి 3లో 14 వ్యతిరేకతలు (ఏడు పరిపూర్ణ సంఖ్య 7+7)

2వ - పుట్టుటకు, చచ్చుటకు సమయము కలదు. వీటిమీద మానవులకు ఏ మాత్రం నియంత్రణ ఉండదు. కేవలం దేవుడే నియంత్రిస్తాడు. విధానం ఆరంభించుటకు, ముగించుటకు సమయం కలదు. వ్యక్తి పుట్టుటకు చనిపోవుటకు సమయము గలదు ఈ రెండు కూడా జీవితంలో భాగమే.

**3వ-** నాటుటకు నాటబడిన దానిని పెరికి వేయుటకు. వసంత ఋతువులోనే నాటాలి. శరదృతువులో నాటి వసంత ఋతువులో పంటను కోయలేము. విత్తకుండానే కోయలేము. మన జీవితాలలో అన్నింటికి దేవునికి ఒక సమయం కలదు, ఆ సమయలను మార్చలేము. చంపుటకు బాగుచేయుటకు సమయము కలదు. జాతిని మొత్తం ఊడ్చుటకు దేవుడు తెగుళ్లను మరణాలను అనుమతినిస్తాడు, తరువాత స్వస్థత వలయాలుగా వస్తుంది.

- పడగొట్టుటకు కట్టుటకు సమయము కలదు, వినాశనము, కృళ్లిపోవుట జీవితం యొక్క చక్రాలు అయితే ఆ కాలం ఎల్లకాలం నిలువదు, తరువాత ఎదుగుదల నిర్మాణం జరుగుతాయి.

**4వ-** ఏడ్చుటకు నవ్వుటకు సమయం కలదు దు:ఖంచుటకు నాట్యమాడుటకు జీవితం అంటె సరదా సంతోషాలే కావు గాని అలాగే దు:ఖం, విచారం కాదు, బాధలు, సంతోషాలకు నిలయం జీవితం.

**విశదీకరణ:** మన స్వంత జీవితం నుండి ఉదాహరణ, లేదా నీకు తెలిసిన వారి నుండి, విన్నదానినుండి రాళ్లను పారవేయుటకు రాళ్లను కుప్పవేయుటకు సమయం కలదు. తోటలో నుండి రాళ్లను ఏరిపారవేస్తాము, నిర్మాణం

చేయుటకు కూర్చుతాము.

కౌగలించుటకు కౌగిలించుట మానుటకు భార్యభర్తలు కౌగలించుకోనుటకు, ఇతర పనులు చేయుటకు సమయం కలదు.

**6**వ - వెదకుటకు పోగొట్టు కొనుటకు సమయము కలదు తప్పిపోయిన వాటిని వెదకుటకు దొరక లేవని విడిచి పెట్టుటకు సమయం కలదు దాచుకొనుటకు పారవేయుటకు సమయం కలదు ముఖ్యమైన పని చేయుటకు సమయము వినోదం కోసం సమయం కలదు. చింపుటకు కుట్టుటకు సమయం కలదు. దు:ఖంలో బట్టలు చింపుకొనుట విచారం తగ్గగానే కుట్టుకొవాలి.

**7**వ - మౌనంగా ఉండుటకు మాటలాడుటకు సమయము కలదు. ఎప్పుడూ మాట్లాడే కంటె వినుట మంచిది. మౌనంగా ఉండకుండ మాట్లాడే అవసరం ఉంటే తప్పక మాట్లాడాల్సిందే.

**విశదీకరణ:** నీ స్వంత జీవితం నుండి కాని, ఇతరుల జీవితాల నుండి నీవు విన్న వారి విషయమై ఉదాహరణలు తీసుకోవచ్చును.

**8**వ - ప్రేమించుటకు ద్వేషించుటకు కుటుంబాన్ని దేవుని ప్రేమించాలి. పాపాన్ని చెడును, అన్యాయాన్ని ద్వేషించాలి.

యుద్ధం చేయుటకు సమాధాన పడుటకు సమయం కలదు. మన స్వేచ్ఛను, అమాయకులను సంరక్షించుటకు యుద్ధం అని వార్యం గాని నిరంతర యుద్ధం కాదు, సమాధాన పడి యుండే పరిస్థితులు కూడా ఉంటాయి. దేని కాలమందు అది చక్కగా నుండునట్లు సమస్తమును ఆయన నియమించియున్నాడు. అని సొలోమోను వాదించాడు (3:11)

**ప్రసంగి 3:11 చదవండి**

దేవుడు సమస్తానికి కాలమును నియమించడమేగాక, ఆయన నియంత్రించుచున్నాడు. ఆయన సమస్త వస్తువులకు అందాన్ని ఇస్తున్నాడు (జీవం, అర్థం, ఉద్దేశం).

**ఆయన శాశ్వత కాల జ్ఞానమును నరుల హృదయ మందుంచి యున్నాడు:**

ఆయన ద్వారానే జీవితానికి అర్థాన్ని వెదకి కనుగొనాలని నరుల హృదయంలో వాంఛను ఉంచాడు. ఈ జీవిత కాలము స్వల్పం-నిత్యత్వం నిత్యం ఉంటుంది. చనిపోయాక ఏమౌతామనేది ఆశ్చర్యపడడం నరులకు సహజమే.

"నేను ఇక్కడ ఎందుకున్నాను"

"నా జీవితానికి ఉద్దేశం ఏమిటి"?

"నేను చనిపోయాక ఏం జరుగుతుంది"?

"సూర్యుని క్రింద" వీటికి జవాబులు దొరకవు, అనగా ఈ జీవితంలో. అయితే దేవునిలోనే జవాబులను కనుగొనగలము. దేవుడు చేసినదే నిత్యం ఉంటుంది.

**ప్రసంగి 3:14-చదవండి**

 ే విస్తృత పరుస్తూ ఆఖరు అధ్యాయానికి వస్తాడు.

**ప్రసంగి 12:1 చదవండి.**

దేవుని కోసం జీవిస్తూ జీవించడం ఆరంభించుము. నీ కోసం నీవు ఎన్ని రోజులు జీవించిన అది జీవితం కాదు. అప్పుడు జీవితానికి అర్థాన్ని పరమార్థాన్ని గ్రహించగలవు. సొలోమోను తన జీవితం యొక్క వేదాంతాన్ని ఈ మాటలతో ముగిస్తాడు.

**ప్రసంగి 12:13 చదవండి**

**దేవునికి భయపడుము**

భయం అనగా గౌరవం, దేవుని శక్తిని సామార్థాన్ని గుర్తించుట

**ఆయన ఆజ్ఞలను పాటించుట**

ఆయనకు విధేయులమై ఆయన ఆజ్ఞలకు లోబడుట

జీవితం యొక్క ఉద్ధేశం - యేసు కొరకు జీవించుట

ఆయన మనకోసం మరణించాడు గనుక మనం ఆయనకోసం జీవిస్తున్నాం.

**ముగింపు:** (రక్షణ అంటె ఏమిటో యేసు కొరకు జీవించుట అంటె ఏమిటో అందరు తెలుసుకోగల్గునట్లు రక్షణ ప్రణాళికను వివరించుము)

**ముగింపు ప్రార్థన.**

బైబిలు

# 4. వాక్యం యొక్క అధికారం

## 2 తిమోతి 3:16-17, హెబ్రీ 4:12

**ముఖ్యతలంపు:** దేవుడు ఉన్నాడని మరియు బైబిలు దేవుని నిజమైన వాక్కు అని దానిని ఎరిగి విధేయత చూపుట ప్రాముఖ్యమైన విషయమని మనకు చూపించుట. బైబిలును ఏ విధంగా అధ్యయనం చేయాలి మరియు ఏ విధంగా అన్వయించుకోవాలి తెలుసుకొనుటకు సహాయపడుట.

**పరిచయం**

నీకు ఇష్టమైన గ్రంథం ఏదీ? అదంటే నీకు ఎందుకు ఇష్టం ?

**1. దేవుని వాక్యం యొక్క సత్యం**

**ఎ) దేవుడు సత్యమైయున్నాడు**

ఆయన ఉనికి వివరించబడలేదు, నిరూపించబడలేదు గాని భావించబడుతుంది. ప్రకృతిలో చూడగలం- రోమా 1:20 కీర్త 19:1-6

లోకం నిర్మాణం దేవుని కనుగొంటుంది నీవు ఒక గడియారాన్ని చూస్తే దానిని చేసిన వ్యక్తి గుర్తుకొస్తాడు దానికదే ఉనికిలోకి రాలేదు.

ప్రకృతిలోను, మన శరీరాలోను అద్భుతమైన రూపకల్పన ఉంది. దేవుడు మాత్రమే నింపగల శూన్యాన్ని హృదయంలో సృష్టించాడు. అయినా ఎందుకు అనేకులు తిరస్కరిస్తారు?

<u>మలుపు</u>

ఒకవేళ దేవుడు ఉంటే ఆయనను మనం ఎలాగు తెలుసుకోగలము?

**బి) బైబిలు సత్యమైనది**

సత్యమైన ప్రేరేపితమైన అధికారపూర్వక నివేదిక

**2 తిమోతి 3:16-17 హెబ్రీ 4:12 చదవండి**

దేవుని నుండి సత్యమైన కచ్చితమైన ప్రత్యక్షత **సాధ్యమే**, అది **అత్యవసరం** కూడా ఇది **సాధ్యమే.**

ఒక వేళ దేవుడు ఉంటే, తనకు తాను మానవులకు ప్రత్యక్ష పరచుకునే అవకాశం ఉంది. సృష్టిలో మనస్సాక్షి ద్వారా దేవుడు ఎలాగుంటాడో ఒక ఊహ చిత్రాన్ని నిర్మించుకోవచ్చును.

- పరిపూర్ణమైన, కచ్ఛితమైన ప్రత్యక్షత లిఖిత వాక్యం

- ఆయన విశ్వాన్ని సృష్టించగలడు, ఆయన తనకుతాను ఒక గ్రంథంలో ప్రత్యక్ష పంచుకొని నేటికి కచ్ఛితంగా ఉంచగలడు.

**ఇది అత్యావసరం**

కచ్ఛితమైన ప్రత్యక్షత అవసరం ఎందుకంటే మనలను ఆయన ఏ విధంగా జీవించాలని కోరుతున్నాడో మనకు తెలియదు.

బైబిల్ మానవుడు తలంచి వ్రాసినది కాదు. మానవునికి సృష్టి ఏక దేవుడు త్రిత్వము నిత్యత్వము భవిష్యత్ తెలియదు బైబిల్‌లోని సమస్తాన్ని సైన్స్, చరిత్ర ఋజువుపరుస్తుంది. నెరవేరిన వందలాది ప్రవచనాలు బైబిల్ సత్యమని చూపిస్తాయి

నెరవేర్పు అవకాశం: వేలాది సార్లు ప్రతి నక్షత్రమును నింపుటకు సరిపోయేంత వెండి డాలర్లు.

**<u>మలుపు</u>**

బైబిల్ దేవుని వాక్యామైతే ఎందుకు అనేకులు దీనిని తిరస్కరిస్తారు?

**బైబిల్‌ను నేటికి మనుష్యులు ఎందుకు తిరస్కరిస్తూనే ఉన్నారు?.**

అనేక సంవత్సరాలు క్రితం ఒక వ్యాపారవేత్త ఇగ్లాండును దర్శించాడు. అశ్చర్యపోయేవాడు. ఒక రోజున

రాత్రి భోజనం కోసం సిద్ధపరచబడిన భోజనాన్ని పరిక్షించాడు. ఆ ఆహారంలో ఉన్న చిన్న సూక్ష్మ జీవులు ప్రాకులాడుతున్నట్లు మైక్రోస్కోప్ ద్వారా కనుగొన్నాడు. అది చూసి ఆ ఆహారాన్ని తినాలనిపంచడం లేదు, అయితే తనకిష్టమైన ఆహారం అది. ఏమి చేయాలో తెలయటం లేదు. వెంటనే తాను ఎంతో డబ్బు పెట్టి కొన్న మైక్రోస్కోప్‌ను నేలకేసి కొట్టాడు, అది ముక్కలైపోయింది.

అలాగే బైబిల్ వారి పాపాన్ని బయలు పరుస్తుంది గనుక తిరస్కరిస్తున్నారు. పరిశుద్ధుడైన దేవునికి లెక్క అప్పజెప్పుటకు వారికిష్టం లేదు గనుక వారికిష్టంవచ్చినట్లు జీవించటకు నిర్ణయించుకున్నారు గనుక వారు దేవుని ఆయన వాక్యాన్ని తిరస్కరిస్తున్నారు. ఒకవేళ వారు దేవుని అంగీకరిస్తే బైబిలు ఆయన చిత్తాన్ని బయలుపరుస్తుంది గనుక వారు లెక్క అప్పజెప్పాల్సి ఉంటుంది. అప్పుడు వారికిష్టం వచ్చినట్లు జీవించటకు వీలుండదు గనుక వారు దేవున్ని, ఆయన వాక్యాన్ని తిరస్కరిస్తూ ఉన్నారు.

మలుపు:

కాబట్టి దేవుని వాక్యం సత్యమైనది ప్రేరితమైనది గనుక మనకు అది ప్రాముఖ్యమైనది.

## 2. దేవుని వాక్యం యొక్క ప్రాముఖ్యత

### ఎ)- దేవుని వాక్యం నిత్యమైనది

**నేడు లోకం** అస్థిరంగా ఉంది. దేనిమీద ఆధారపడ లేము దేనిమీద జీవితాన్ని నిర్మించుకోలేము - ఆర్థిక పరిస్థితి - ఎప్పుడు సంక్షోభంలోకి వెళ్లిపోవచ్చును ఉద్యోగం ఎక్కువకాలం పనిచేయలేము ఆరోగ్యం క్షీణిస్తు ఉంటుంది వృద్ధాప్యం వెంటపడుతుంది సంబంధాలు మారుతూ ఉంటాయి ప్రజలువస్తూ, పోతూ ఉంటారు. ప్రతి ఒక్కరు ఏదో ఒక లోపంలో బాధపడుతూ ఉంటారు. ఒకే ఒక స్థిరాంకం దేవుడు, ఆయన వాక్యం నిత్యం నిలుచును

**కీర్త 119:89 చదవండి**

### బి) దేవుని వాక్యమే మన ఆయుధం

దేవుని వాక్యమే మనం వాడదగిన ఆయుధం

**ఎఫేసీ 6: 17 చదవండి**

శోధింపబడినప్పుడు యేసు బైబిలులోని వాక్యాన్నే వాడాడు. మనం శోధింపబడినప్పుడు కూడా వాక్యాన్నే వాడాలి.

**దేవుని వాక్యం** ప్రయోజనకరమైనది శక్తివంతమైనది, ఖడ్గం చేసినట్లు చేస్తుంది.

**హెబ్రీ 4:12 చదవండి**

**బైబిల్ సత్యమైనదైతే అది నీలో ఎలాంటి మార్పును తీసుకొని వస్తుంది?**

1) బైబిల్ చెప్పేవన్ని సత్యమైనవి పరలోకం నరకం పాపం రక్షణ కృప దేవుని ప్రేమ మరియు కరుణ

2) అస్థిరత్వం నిరంతరం మారుతూ ఉండే లోకంలో కచ్ఛితమైన ప్రమాణాన్ని బైబిలు మనకు ఇస్తుంది.

3) దేవుని మనసులోని ఆలోచనలను తలంపులను గ్రహించిగల్గుతాము ఆయన ప్రపంచ దృష్టికోణం మనది

4) బైబిలోని వాగ్ధానాలు, ఆదరణ నిజమైనవి వమ్ముకాజాలవు

5) పాపం మీద, లోకం మీద యేసు విజయం తథ్యము ఇక్కడ త్వరలోనే ఆయన తన రాజ్యాన్ని స్థాపిస్తాడు.

**3. దేవుని వాక్యం యొక్క వాడుక**

**ఎ) అనుదిన అభ్యాసము**

**అ.కా. 17:11 చదవండి**

బెరయా సంఘస్థులు లేఖనాలను అనుదినం పరిశోధించుచుండిరి - మీరు చేస్తున్నారా? వారానికి ఒక సందేశంతో ఎవరు కూడా బైబిల్ పండితులు కాలేరు. బైబిలు మన ఖడ్గం దానిని ఏవిధంగా వాడాలో తెలుసుకోవాలి. కేవలం మ్యూజియంలో వున్న ఖడ్గాన్ని అదే పనిగా చూస్తు దానిని ఏలాగు వాడాలో ఎవరు తెలుసుకోలేరు. ఎవరో ఒకరు చెప్పగా ఒక సందేశాన్ని విని దేవుని వాక్యపు ఖడ్గాన్ని వాడాలి అంటే నిరంతరం సాధనచేయాలి. సహజంగా రాదు, అభ్యాసం చేయాలి. సాతాను సమయం దొరకకుండా ప్రాధాన్యత నియ్యకుండా చేస్తాడు

**మలుపు:**

ఇతరులనుండి బైబిలును నేర్పుకోవడం సరే గాని మనం స్వయంగా అధ్యయనం చేయాలి. నేర్చుకోవాలి.

## బి. వక్తిగత అభ్యాసము

ఇతరులు నీకు వాక్యం అందించాలని ఎదురుచూడ వద్దు, నీకు నీవే అధ్యయనం చేయుము.

సందేశాలు, బైబిలు అధ్యయనం మంచిదే అయితే వీటి మీదే ఆధారపడకూడదు. గ్రంధాలు, రేడియో, ప్రసంగాలు, టేపులు అవన్నియు సరే గాని నీ ఆహారాన్ని నీవే నమిలి మ్రింగాలి. ఇతరులు ద్వారా నీవు బైబిల్‌ను నేర్చుకుంటన్నావంటే ఇతరులు నమిలిన దానిని మ్రింగుతున్నావు అనగా ఎంగిలిని మ్రింగితున్నవని అర్థం. నీ అధ్యాత్మిక ఆహారాన్ని నీవే నమిలి మ్రింగుటకు నేర్చుకొనుము నీకు నీవే బైబిలు అధ్యయనం చేయుము.

## 2 తిమోతి 3:16-17 చదవండి

దైవావేశం అనగా దేవునిచే ప్రేరిపించబడడం ఉపదేశించుటకు - అర్థం - బైబిలు ఎలాగు ఉపదేశిస్తుంది? నీ స్వంత జీవితంలో ఉదాహరణ.

ఖండించుటకు - అర్థం - బైబిలు ఎలాగు ఖండిస్తుంది? నీ స్వంత జీవితంలో ఉదాహరణ.

తప్పు దిద్దుటకు - అర్థం - బైబిలు ఎలాగు తప్పు దిద్దుతుంది? నీ స్వంత జీవితంలో ఉదాహరణ.

నీతియందు శిక్ష చేయుట - అర్థం - బైబిలు ఎలాగు నీతియందు శిక్ష చేయును? నీ స్వంత జీవితంలో ఉదాహరణ.

ప్రతి సత్కార్యము - అర్థం - బైబిలు ఎలాగు ప్రతి సత్కార్యమును చేయును? నీ స్వంత జీవితంలో ఉదాహరణ.

పూర్ణముగా సిద్ధపడుట - అర్థం - బైబిలు ఎలాగు పూర్ణముగా సిద్ధపరచును? నీ స్వంత జీవితంలో ఉదాహరణ

## సి) దేవుని వాక్యాన్ని కంఠస్థం చేయుట జీవితంలో విజయం

## కీర్తనలు 119:9-11 చదవండి

పాత నిబంధనలో చాలా భాగాన్ని యేసు కంఠస్థం చేశాడు శోధింపబడినప్పుడు ద్వితీయోపదేశ కాండంలోంచి 3సార్లు ఉదహరించాడు.

శోధనలపై, సాతానుపై, అపవిత్రాత్మలపై విజయం సాధించాలంటే మనం కూడా అలాగే చేయాలి.

**డి) దేవుని వాక్యాన్ని ధ్యానించాలి**

**కీర్త 1:2 చదవండి** దీని గురించి ఆలోచించుము లేఖనాలతో మనస్సును నింపుకొనుము, ధ్యానించుము నీ ఆలోచనలను, తలంపులను వ్రాసుకొనుము. ఆధ్యాత్మిక అంశాలను వ్రాసిపెట్టుకొనుము.

**ముగింపు:**

నీ స్వంత బైబిలును కలిగి ఉండడం ఆధిక్యత. లోకం గతించినప్పటికీ దేవుని నోట నుండి వచ్చిన ప్రతి మాట నిత్యం నిలుచును. జీవవాక్యం పఠంచుటకు అధ్యయనం చేయుటకు ముఖ్యమైనది.

**యెషయా 40:8 55:11 చదవండి**

బైబిల్ నాశనం చేయబడదు బైబిల్ నిత్యం నిలుచును

**మత్తయి 24:35, 1పేతురు 1:24-25 చదవండి**

బైబిల్‌ను గురించి నీవు నేర్చుకొన్నది ఈ నాటి జీవితానికి ముఖ్యమైనది. నిత్యత్వం వరకు నీతో నిలిచి ఉంటుంది. నీతో పాటు పరలోకానికి తీసుకొనిపోయేది బైబిలు, జీవం మాత్రమే, నిత్యత్వంలో కూడా వాడుకోగలవు కాబట్టి నేర్చుకొనుము. ఇప్పుడే విధేయత చూపుము.

శిష్యత్వము, బాప్తీస్మము

# 5. యేసును వెంబడించుట

## (1 కొరింథీ 2:15 3:1-3)

**ముఖ్య తలంపు:** యేసు కోసం జీవించుటకు రక్షణను అంగీకరించిన వారికి బాప్తిస్మము యొక్క అర్థాన్ని ఉద్దేశాన్ని నేర్పించుట. యేసు కోసం జీవించుటకు సమర్పించుకున్న వారికి, ఒకవేళ సమర్పించుకోకపోతే సమర్పించుకునేలా ప్రోత్సాహించుట.

**పరిచయము**

ఏ సంబంధమైన పని చేయాలంటే అంకిత భావం ఉండాలి. వివాహం మంచి ఉదాహరణ. ఒకరినొకరు సమర్పించుకోకపోతే కలిసి జీవించలేరు.

అదే విధంగా దేవునితో మనకున్న సంబంధం కూడాను అది పని చేయాలంటే సమర్పణ అవసరం. ఆయన మనకోసం అర్పించుకున్నాడు. మనం ఆయనతో ఉండుటకు ఆయన సిలువ మీద మరణించాడు.

అలాగే ఆయన కోసం మనం సమర్పించుకోవాలి.

**మలుపు**

ఈ ప్రక్రియలో రెండు మెట్లు మనం ఎక్కాల్సి వుంటుంది.

**1. రక్షణ యోహాను 3:16 చదవండి**

**ఎ) సహజమైన అవిశ్వాసి**

**1 కొరింథీ 2:14 చదవండి**

దేవుడు లేకుండా పాపంలో మరణించాడు అతని జీవితంలో స్వార్థానికే పెద్ద పీఠ యేసుకు స్థానం లేదు ఆయన గూర్చి విన్నాడు ఆయన గురించి తెలుసుకున్నాడు మంచి వానిగా ఉండుటకు ప్రయత్నించాడు.

సమస్య: పాపం దేవుని నుండి వేరు చేస్తుంది.

**విశదీకరణ:** ఆసుపత్రిలో ఆపరేషన్ గది ఎలాంటి సూక్ష్మ జీవులు లేకుండా కాలుష్యం లేకుండా రోగక్రిములు లేకుండా పరిశుభ్రంగా

సూక్ష్మక్రిములరహితంగా ఉండాలి. కాబట్టి అలాగే పరలోకంలో దేవుడు ఉంటాడు గనుక పవిత్రంగా పాపరహితంగా ఉండాలి.

**పరిష్కారం:-** మన పాపాల నిమిత్తం యేసు సిలువ మీద

**బి) లోక సంబంధమైన విశ్వాసి**

**1 కొరింథీ 3:1-3 చదవండి**

దేవుని ఉచిత వరమైన రక్షణను అంగీకరించాడు.

**విశదీకరణ:** నీ స్వంత జీవితాలు అదెప్పుడు జరిగెనో చెప్పుము, నీ రక్షణ అనుభవంను క్లుప్తంగా వివరింపుము. స్వార్థం ఇంకా సింహాసనం మీద ఉన్నాను రక్షంపబడక ముందు జీవిస్తున్నట్లే బ్రతుకుతున్నావు అయితే యేసును రక్షకునిగా అంగీకరించావు యేసును రక్షకునిగా అంగీకరించి చాలా కాలం అయింది గాని జీవితంలో మార్పేమిలేదు. యేసు నీ జీవితంలో ఉన్నాడు గాని సింహాసనం మీద లేడు. ఇంకా నీ ఇష్ట ప్రకారమే జీవిస్తున్నావు,

నైతికంగా క్రమశిక్షణలో జీవిస్తున్నావు అయితే ఆయన కోసం బ్రతకడం లేదు, ఆయనను సేవించుట లేదు, ఆయనకు ప్రధమ స్థానం ఇవ్వడంలేదు నీవు దేవుని వాడుకుంటున్నావు గాని దేవునిచే వాడబడుటకు అందుబాటులో లేవు.

**మలుపు**

**బాహ్యంగా** చూస్తే ఇద్దరు యేసు కొరకు కాక లోకం కోరకు జీవిస్తున్నారు.

**అంతరంగంలో** లోక సంబంధమైన విశ్వాసి పరలోకం వెళ్తాడు అవిశ్వాసి నరకం పాలౌతారు. అయితే మూడవ ప్రత్యామ్నాయం శ్రేష్టమైనది ఉంది.

**2. శిష్యత్వం**

ఉచితమైన ఆహారం మరియు స్వస్థత కొరకు అనేకులు యేసును వెంబడించారు. అయితే కొద్ది మంది సవాలు చేయబడి అయననే అంటి పెట్టుకొని ఉన్నారు వారే శిష్యులు.

**1 కొరింథీ 2:15, 3:1 చదవండి**

జీవితంలో అన్ని రంగాల మీద యేసుకు ప్రథమస్థానం ఇవ్వాలనే నిర్ణయం రక్షణ గలవారుగా జీవితాన్ని మెరుగుపరచుకొనుటకు ఆయనను వాడుకొనుట కాదు, ఆయన మహిమార్థం వాడబడుటకు ఇష్టపడుట

**విశదీకరణ** నీ జీవితంలో ఇలాంటి మార్పు ఎప్పుడు జరిగిందో చెప్పుము. యేసును వెంబడించుటకు తీర్మానం చేసుకున్న క్లుప్త సాక్ష్యం.

| **రక్షణ** | **శిష్యత్వం** |
|---|---|
| రక్షణను అంగీకరించుట | సమర్పించుకొనుట |
| నిత్యత్వాన్ని దృష్టిలో పెట్టుకొని | ఈ జీవితాన్ని దృష్టిలో పెట్టు |
| రక్షకునిగా క్రీస్తు | ప్రభువునిగా క్రీస్తు |
| నేనే దేవుని మీద ఆధారపడ్డాను | దేవుడు నా మీద ఆధారపడతాడు |
| నాకు ఉచితం | నాకు ఖరీదైంది |
| రక్షింపబడకపోతే : నరకం | పరలోకంలో ప్రవేశం అయితే ఈ జీవితంలో యేసుకొరకు జీవించుటలేదు. |

ప్రతి ఒక్కరు ఎవరినో ఒకరిని సేవిస్తునే ఉంటారు స్వార్థం లేదా దేవుడు దేనిని సేవించకుండా దేవుని కోసం జీవించ కుండా ఉంటే నీకు నీవు సేవించుకుంటున్నావు అని అర్థం

శిష్యుడు అనుచరుడు యేసుకోసం జీవిస్తాడు తన కొరకు కాక యేసు దేని కోసం పిలిచాడో దాని కోసం జీవిస్తాడు.

**లూకా 14:25-27, 33 ఫిలి 3:2-8; 1 యోహా. 2:15-17 చదవండి**

**విశదీకరణ** - ఒకే సారి రెండు కుర్చీలో కూర్చోలేము. ఏదో ఒక దానిని ఎంపిక చేసుకోవాలి. అలాగే జీవితంలో కూడ యేసు కోసమైనా లేదా మనకోసమైన జీవించాలి. ఎవరినో ఒకరిని ఎంచుకోవాలి.

**రక్షణ మొదటి మెట్టు**

**శిష్యత్వము రెండవ మెట్టు** - ఎవరికోసం జీవించాలి? యేసు కొరకా? మనకొరకా?

**బాప్తీస్మము** - ఈ నిర్ణయం చేసుకున్నానని చూపించుట.

**యేసును వెంబడించుట** - ఆయన మీదే దృష్టిని నిలపాలి, సమస్యల మీద కాదు, లోకం, స్వార్థంమీద కాదు.

**మొదట జీవితాన్ని చక్కదిద్దుకోవలసిన పనిలేదు.**

**ప్రకటన 3:20 చదవండి.**

గుర్తుంచుకొనండి - దేవుడు ఖాళీగా వదలిపెట్టిన దానిని హృదయపు శూన్యతను నిండుగా నింపుతాడు.

**ముగింపు**

**రక్షణ -** ఉచిత వరం, యేసు మూల్యం చెల్లించాడు, మనం కేవలం స్వీకరించాము - క్షమించబడ్డామని, నిత్యం పరలోకంలో జీవిస్తామని ఎరుగుదుము - అయితే ఈ జీవితం గురించిన సంగతేమిటి? ఇప్పుడు ఎవరికోసం జీవిస్తున్నాం?

**శిష్యత్వం** - ఈ జీవితంలో యేసు కోసం జీవించాలనే సమర్పణ. ఇది ఖరీదుతో కూడినది - ఎందుకంటే మనం కోరిన విధంగా కాక ఆయన కోరిన విధంగా నడుచుకుంటాము.

మనం పరలోకం వెళ్తుమా, వెళ్లమా అనేది శిష్యత్వం నిర్ణయించదు ఎందుకంటే ఉచితంగా అది మనకు అనుగ్రంచబడింది మనం ఈ జీవితాన్ని ఏ విధంగా జీవించాలో నిర్ణయిస్తుంది.

**విశదీకరణ :** ఒక స్త్రీ యాత్రకు బయలు దేరుతూ తన దగ్గరవున్న విలువైన దొంగలెత్తుకుపోయారు, గాని తన స్నేహితురాలి యొద్ద దాచినవి భద్రంగా ఉండిపోయాయి. మనం దేవునికి ఏమి అప్పగించామో అది దేవుని యెదుట భద్రంగా ఉంటాయి, మన వేటినైతే దాచుకుంటామో వాటిని పోగొట్టుకుంటాం.

ప్రవచనం, ఎత్తబడుట

# 6. బూర ధ్వని వినుట

(యోహాను 14:1-3, 1థెస్స 4:13-18)

**ముఖ్యతలంపు :**

**తెలుసుకొనుట** యేసు తిరిగి వచ్చుట, దానికొరకు సిద్ధపడివుండుటలో ప్రాముఖ్యత

**చేయుట :** ఆయనతో ఏ క్షణాన్నైనా ఉండగలమని ఎరిగి ఈ జీవితం ఎంత తాత్కాలికమో గ్రహించి, యేసు కొరకు జీవించుట మీద దృష్టిని నిలపాలి.

**పరిచయం**

మన చుట్టూవున్న లోకాన్ని చూసి, పాపాన్ని శ్రమను, కీడును, కష్టాలను చూస్తాము వీటన్నింటికంటె దేవుడు శ్రేష్ఠుడు అని చూస్తాము - అయితే అది ఎప్పుడు సాధ్యం? యేసు ఎప్పుడు తిరిగివస్తాడని బైబిలు చెబుతుంది?

## 1. యేసు తిరిగి రాకడ వాగ్దానం

**యోహాను 14:1-3 చదవండి -**

యేసు అప్పగించబడని రాత్రి ముందు, ఆఖరు రాత్రి భోజనం చేశాక, శిష్యుల పాదాలను కడిగి, ఆయన తన అప్పగింత, మరణాన్ని గురించి ముందే చెప్పెను. బైబిలులో మొదటి సారి (ఎత్తబడుట) క్రీస్తు తిరిగి రాకడను గురించి పేర్కొనబడింది ఈ సందర్భంలోనే.

**"కలవరపడకుడి" - స్థలం సిద్ధపరచ వెళ్లుచున్నాను"** - అక్షరార్థంగా, అన్ని వసతులను సమకూర్చ వెళ్లు చున్నాను.

ఇప్పుడు యేసు పరలోక ఇంటిని మనకోసం నిర్మిస్తున్నాడు. ఖరీదెంతా అన్నది ముఖ్యం కాదు, చక్కగా అమర్చబడుచున్నది. మొత్తం లోకాన్ని సృజించడానికి 6 రోజులు పట్టింది గాని మన పరలోక గృహాన్ని నిర్మించుటకు రెండువేలకు పైగా సమయం పడుతుంది.

**"నా తండ్రి ఇంటి" - "నివాస స్థలం"** అని అర్థం - తల్లి దండ్రుల చుట్టు, ఆవరణంలో బిడ్డలు ఇల్లు కడతారు - మనం దేవునితో నిరంతరం జీవించబోతున్నాం **"నేను తిరిగి వచ్చి"** - తప్పక వస్తాననే నిశ్చతాభిప్రాయం.

"ఇదే యేసు" - అరచేతుల్లో మేకుల గాయాలు కలిగిన వ్యక్తి.

సిలువవేయబడితే - అంతం కాదు.

పునరుత్థానం వలన సిలువకు విలువ, పునరుత్థానానికి ఎంత శక్తివుందో నిరూపిస్తుంది సిలువ.

**ఆరోహణము :** సంపూర్ణ పునరుత్థానం. పరలోకానికి తిరిగి వెళ్లాడు గాని అది ముగింపు కాదు - యేసు ఇప్పుడు దూరంగా ఉన్నాడు గాని వెళ్లిపోలేదు !

ఇప్పుడు మనకోసం ప్రార్థిస్తున్నాడు, విజ్ఞాపన చేస్తున్నాడు నడిపిస్తున్నాడు, ఆయనలో ఉండుటకు గృహాన్ని సిద్ధపరుస్తున్నాడు.

ఒక రోజున తిరిగి వస్తాడు.

సిలువవేయబడి, పునరుత్థానం చెందుట ద్వారా సాధించిన విజయ లక్ష్యం ఆయనతో నిరంతరం ఉండుట. తిరిగి వస్తాడు వాగ్ధానం, అభయం, నిశ్చయత

**విశదీకరణ:** రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో అమెరికా ప్రకారి డగ్లల్ మాక్ఆర్థర్ ఫిలప్పీన్స్‌ను యూదులకు వదిలి వెళ్లెను, ఓటమిలో వైదొలగుతున్నాడు అనిపించుటకు, అయితే ఆస్ట్రేలియా చేరగానే ఒక మాటను చెప్పి పంపాడు - నేను మరలా వస్తాను మూడు సంవత్సరాల తరువాత నేను తిరిగి వస్తాను అని మాట నిలుపుకున్నాడు.

**ఏ రీతిగా పరలోకమునకు వెళ్లుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చును అందరికి కనబడేలా భౌతికంగా వాస్తవంగా.**

**అ.కా. 1:10-11 చదవండి**

ఆరోహణం సమయంలో ఆయన ఏరీతిగా వెళ్లెనో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చును అని దూతలు ప్రకటించారు.

**మలుపు**

ఈ మధ్యలో మనం ఆయన రాకడ కోసం సిద్ధపడుతూ ఎదురు చూస్తున్నాము

**2 యేసు రాకడ కోసం ఎదురుచూచుట**

ఎఫెసీ **5:25-27 చదవండి**

ఆయన రాకడ కోసం సిద్ధపడుటకు మనలను పరిశుద్ధ పరుస్తుఉన్నాడు ఆయనతో నిత్యం ఉండుటకు ఎదురుచూస్తు ఉండాలి. ఎల్లప్పుడు కనిపెడుతూ (మత్త 25:1-13)

**మార్కు 13:32 చదవండి** - యేసు ఎప్పుడు తిరిగి వస్తాడో మనకు తెలియదు కాబట్టి సిద్ధంగా ఉండాలి.

**3. పెండ్లి కుమారుని రాకడ**

**1దెస్స 4:13-18 చదవండి**

**పెండ్లి** కుమారుని మరియు పెండ్లి కుమార్తె కోసం చెలికెత్తెల రాక, యేసు మనకోసం రావడాన్ని వర్ణిస్తుంది.

**'నిద్రపోవుట'** - శరీరకంగా ఆధ్యాత్మికంగా కాదు మరణ సమయంలో ప్రేమించగల ఆలోచించ గల మన అసలు భాగం పరలోకానికి చేరుతుంది.

''నేడు నీవు పరదేసులో ఉందువు''

'' వెడలిపోయి క్రీస్తుతో ఉండగోరుదును'' - ఫిలి 1:23

''శరీరకంగా వేరై ప్రభువుతో ఉండుటకు...'' (2 కొరింథీ 5:8)

సంఘటనల క్రమం

**1. శరీరకంగా ఇంతకు ముందే చని పోయిన వారు**

- శరీరం చనిపోయింది, శిధిలమైపోయింది, ఆత్మ నేరుగా పరలోకం వెళ్లిపోయింది.

అక్కడ తాత్కలికంగా ఆధ్యాత్మిక దేహం ఇవ్వబడింది భౌతిక శరీరం పునరుత్థానమైయ్యేంత వరకు.

**2. ఇంకా భూమి మీద సజీవంగా ఉన్నవారు**

**శబ్దాలు:**

**“దేవుని బూర ప్రకటన”** - వరుసగా నిలబడాలనే పిలుపు

**“ప్రధాన దూత శబ్ధం”** - మిఖాయేలు దూతలు యేసు వస్తున్నాడని కేకలు వేస్తారు.

**“ ప్రభువు కేక”** - గ్రీకు భాషలో సైనిక ఆజ్ఞ, దేవుడు తన ప్రజలను ఇంటికి పిలుస్తున్నాడు.

**“ఆదరణ” -** ప్రోత్సాహం హెచ్చరిక ఈ సత్యం గొప్ప సమాధానాన్ని ఆదరణను ఇస్తుంది.

**మలుపు**

1 కొరింథీయులకు పౌలు మరింత వివరంగా వ్రాశాడు.

**1 కొరింథీ 15:51-55 చదవండి**

**“మర్మము”** - యేసు తిరిగి రాకడను గురించి క్రొత్త నిబంధనలో మాత్రమే బయలుపరచ బడింది పాత నిబంధనలో కాదు.

**“రెప్పపాటున”** - అకస్మాత్తుగా జరుగుతుంది.

**“మార్పు చెందుతాము” -** భౌతిక శరీరం నిత్యత్వపు శరీరంగా మారుతుంది

**“అక్షయమైన అమర్త్యమైన శరీరంగా మార్చబడుతుంది”** - యేసు దేహం వలె

అపరిమితమైనది ( దృశ్యం అదృశ్యమై మూసివున్న తలుపుగుండా కూడా వెళ్తుంది)

ఇది భౌతికమైనది (తినగలడు మాట్లాడగలడు)

నిత్యమైనది (ఎలాంటి మార్పు లేకుండా ఉంటుంది)

**విశదీకరణ:** ఒక తోటలో రెండు చిన్న పిచ్చుకలు గూడుకట్టుకొని ఉండెను. ఆ గూటిని ఐదు సంవత్సరాల పాప కనుగొంది. ఆ గూటిలో నాలుగు గుడ్లు గలవు. కొన్ని రోజుల తరువాత ఒక రోజున ఆ పాప ఆ గూటి దగ్గరకు వెళ్లి గుడ్లను చూసింది. అయితే గుడ్లన్నియు చితికిపోయి పైకప్పులు మాత్రమే కనబడినవి. “ అయ్యో!” అని ఏడ్చింది, అందమైన గుడ్లు చితికిపోయి పాడైపోయినవి. అయితే ఆమె అన్న - “ఏమీ!, ఆ గుడ్లు పాడైపోలేదు అవి పిచ్చుకలై ఎగిరిపోయినవి” అని చెప్పెను.

**తరువాత ఏమి జరుగు తుంది?** మనం యేసులో నిత్యం పరలోకంలో ఉండబోతున్నాము.

భూమి మీద ఏడేండ్ల భయంకరమైన తీర్పు తరువాత ఏదోను తోట స్థితికి భూమి శుద్ధిచేయబడి పున:రుద్ధరించబడుతుంది.

మరింత సమాచారం కోసం జెర్రీ స్మోయర్ రచించిన **"బైబిలు ప్రవచనము"** అనే గ్రంథాన్ని చదవండి.

**ముగింపు**

**ఇప్పుడు అనుదిన జీవితం మీద ప్రభావం.**

**1. యేసును రక్షకునిగా అంగీకరించుము**

**రక్షణ ప్రణాళిక**

**2. అనుక్షణం యేసు కొరకు జీవించుము**

ఈ లోక జీవితం ఉరిలో చిక్కుకొనకుము. జీవితానికి అర్థం ఉద్దేశం సంతృప్తిని యేసు నుండే పొందాలి, లోకం నుండి కాదు. శోధనలు, నిరుత్సహాలు, బాధలు ఇబ్బందులు తాత్కలికమే. ఆయన నిన్ను ఎక్కడ ఉంచాడో ఆ స్థలంలోనే నమ్మకంగా పనిచేయుము.

**రోమా 8:18 చదువుము**

ఇక్కడ మనం పొందిన శ్రమలకంటే నిత్యమైన ప్రతిఫలం, ఆశీర్వాదాలు పొందుతాము.

**మత్త 24:42, 44** - కావున ఏ దినమున మీ ప్రభువు వచ్చునో మీకు తెలియదు గనుక మెలకువగా నుండుడి. మీరనుకొనని గడియలో మనుష్యకుమారుడు వచ్చును గనుకనే మీరును సిద్ధంగా ఉండుడి.

**విశదీకరణ:** ఒక రోజున ఒక పాఠశాలకు ఒక వ్యక్తి వచ్చి విధ్యార్థులలో మాట్లాడి నేను మరలా ఒక రోజున వస్తాను అప్పుడు ఎవరి బల్ల శుభ్రంగా ఉంటుందో వారికి బహుమతినిస్తానని చెప్పి వెళ్లాడు. ఒక పాపకు బహుమతి పొందాలనే ఆశతో ప్రతి శుక్రవారం శుభ్రంగా పెట్టుకునేది. ఒకవేళ ఆయన మరోక వారం వస్తేను శుక్రవారం, మరోకవారం కూడా శుభ్రంగా పెట్టుకొనేది. అలాగు ప్రతిరోజు

ఈ రోజు వస్తే ఎలాగు? అనే సందేహం కలిగి రోజు శుభ్రంగా ఉంచుకునేలా ప్రయాసపడింది. ఉదయం సాయంత్రం అన్నీ వేళాలా ఎప్పుడోచ్చిన తన బల్ల శుభ్రంగా ఉండేలా శ్రద్ధ తీసుకుంది. మన విషయంలో కూడా ఇది వస్తవమే,

నీవు యేసు నందు విశ్వాస ముంచితే ఆయన వచ్చినప్పుడు ఎత్తబడతావు. నీ జీవితంలో పాపం ఉన్నప్పటికీ గాని అయితే ఆయన తిరిగి వచ్చిప్పుడు పాపం లేకుండా ఉంటే ఇంకెంత మంచిదో కదా!

**3. ఆదరించబడింది ప్రోత్సాహించబడండి**

శ్రమలు నిరూత్సహలు, బాధలు తాత్కలికమే ఏ సమయంలోనైన అంతమై పోతాయి.

అవన్నియు తాత్కలికమే యేసులో నిత్యము జీవితం కఠినమే అయితే యేసు త్వరలో రాబోవుచున్నాడు అని గుర్తుంచుకొని ఒపిక పట్టండి!

రక్షణ నిశ్చయత

# 7. జీవం లక్షణాలు: నేను క్రైస్తవుడనని కచ్చితంగా ఎలాగు తెలుసుకోగలను?

## (1 యోహాను)

**ముఖ్యతలంపు** యేసును రక్షకునిగా అంగీకరించిన వానిలో ఎలాంటి లక్షణాలు ఉంటాయో **తెలుసుకోనుట.** వారు నిజంగా రక్షింపబడిన వారని చెప్పుటకు ఎలాంటి సందేహం ఉండదు లేదా పోగొట్టుకుంటాము అని కూడా అనుకోలేరు.

**చేయుటకు** -రక్షణను పోగొట్టుకుంటామనే భయం లేకుండా రక్షణ నిశ్చయతను కలిగి ఉండగలరు.

**పరిచయము:**

**విశదీకరణ** **పా**ప పుట్టగానే బ్రతికి ఉందా లేదా చనిపోయిందా అని ఏ విధంగా చెప్పగలము?

ఒక వ్యక్తి ఆధ్యాత్మికంగా తిరిగి జన్మించాక బ్రతికి ఉన్నాడా? లేదా చనిపోయాడా అని ఎలాగు చెప్పగలము?

### 1. నూతన జీవం యొక్క ముఖ్య లక్షణాలు (1యోహాను)

పాప పుట్టగానే ఆ పాప బ్రతికి ఆరోగ్యంగా ఉందని చెప్పుటకు ముఖ్య లక్షణాల కోసం తక్షణం వెదకుతాము. ప్రాణం ఉందని నిరూపించే కచ్చితమైన లక్షణాలను బట్టి ప్రకటిస్తాం. అదే విధానం ఆధ్యాత్మిక విషయంలో కూడా అమలు చేయబడుతుంది.

### ఎ. రక్షకునిగా ప్రభువునిగా యేసు నందలి నమ్మకం

**1 యోహాను 5:1 చదవండి**

**గుర్తు** మన పాపములకు రుసుము చెల్లించుటకు భూమి మీదికి వచ్చిన దేవుడు యేసు అని హృదయంలో ఎరుగుట. కేవలం క్రైస్తవ గృహంలో జన్మ నిచ్చినందువలన నీవు క్రైస్తవుడవు కావు లేదా చర్చికి వెళ్లడం వలన క్రైస్తవుడవు కావు.

సమీక్ష:- రక్షణ ప్రణాళికను వివరింపుము ('' సౌవార్తీకరణ సందేశం''ను చూడుము).

**బి. లోక విధానాల మీద విజయము**

**1 యోహాను 5:4 చదవండి**

గుర్తు: లోకం కోసం జీవించుట మాని, లోకం నీ అవసరంను తీర్చుతుందని ఆదారపడకుండా యేసు వాటిని నూతనంగా తీర్చును వస్తువులను భిన్నంగా చూడడం ప్రాధన్యతలను ప్రేరణలను లక్ష్యాలను పున:ర్విమర్శించుకోవడం చేస్తాము.

ఇంకా మనం పాపం చేస్తు ఉంటాము, పరిపూర్ణలము కాము గాని మనం ఇప్పుడు పాపం చేయుటకు ఇష్టపడడం లేదు గనుక పోరాడుతున్నాము. ఇంతకు ముందు పాపంచేయకుండా ఉండలేక పోయాము ఇప్పుడు దేవుని శక్తితో పాపంపై విజయం పొందగలం

**సి. జీవితంలో పాపంపై విజయం సాధించుటకు బలమైన కోరిక**

**1 యోహాను 5:18 చదవండి**

గుర్తు: పాపం పట్ల పూర్తిగా భిన్నమైన దృక్పధం ఇంతకు ముందులా పాపాన్ని ఆస్వాదించలేడు పాపాన్నంతటిని పూర్తిగా అధిగమించలేక పోతాడు (జీవితాంతం జరిగే ప్రక్రియ) ఆధ్యాత్మికంగా ఎదుగుతున్నా కొద్ది పాపంపై విజయం సాధిస్తు ఉంటాము. ఒక వేళ మనం నిజంగా రక్షింప బడినట్లయితే, పాపాలను బట్టి విచారిస్తాము, ఒప్పుకుంటాము, వాటి మీద విజయం సాధిస్తాము.

**డి. దేవుడు వేటినైతే సరైనదని భావించాడో వాటినే చేయుట**

**1 యోహాను 2:29 చదవండి**

గుర్తు: నీతిమంతునిగా జీవించుట పరిశుద్ధమైన జీవన విధానాన్ని అనుసరించుట దేవునికి ఇష్టంగా జీవించాలనే కోరిక కలుగుట మార్పు చెందిన జీవనం విశ్వాసంలో ఎదగాలనే కోరిక యేసువలె మారాలనే కోరిక, రక్షింపబడుటకు ఎదుగుట కాదు గాని రక్షింపబడ్డాక ఎదుగుట.

**విశదీకరణ:** *భార్య చనిపోయాక. ఇంటి పనులను చేయుటకు ఒకతను ఒక*

స్త్రీని పనికి పెట్టుకున్నాడు, కొన్ని రోజుల తరువాత ఆమె ఆ ఇంటిని శుభ్రంగా చూసుకుంటు ఉండేది. అయితే ఇంతకు ముందులా జీతం పుచ్చుకోవడం లేదు. ప్రేమతో చేస్తుంది అలాగే ప్రేమతో మనం దేవుని సేవించాలి.

**2 పేతురు 3:18-చదవండి**

**మన ప్రభువును రక్షకుడు నైన యేసుక్రీస్తు కృపయందను జ్ఞానయందును ఎదుగుడి.**

1. **కృపలో ఎదగాలని ఆజ్ఞాపించబడ్డాము** (అనుదినం క్రైస్తవ అనుభవము (బాహ్య ఎదుగుదల)

2. **జ్ఞానమందు ఎదగాలి** - దేవుని వాక్యాన్ని నేర్చుకొనుట (అంతరంగంలో ఎదుగుదల)

**ఈ : ఇతర విశ్వాసుల పట్ల ప్రేమ**

**1 యోహాను 3:14 చదవండి**

**గుర్తు** : అందరికి యేసు ఒక్కడే గనుక ఇతర విశ్వాసులతో సంబంధం కలిగి ఉంటాము. ఇతరుల పట్ల శ్రద్ధ చూపుతాము, సహాయం చేస్తాము, వారితో కలిసి ఉండుటకు ఇష్టపడతాము నిజంగా రక్షింపబడిన వరు కరుణ చూపగల్గుతారు, ఇది గుర్తు. విశ్వాసులపట్ల, అవిశ్వాసుల పట్ల. దేవుని కుటుంబంలో సహోదరీ సహోదరులను ప్రేమిస్తున్నావా? నిజంగా రక్షింపబడినవారు విశ్వాసుల కుటంబ సభ్యులతో, దేవుని కుటుంబంలో కలిసి సంతోషిస్తారు, వారిని దీవిస్తారు.

<u>మలుపు :</u>

పాప పుట్టగానే ప్రాణం ఉందో లేదో లక్షణాలకోసం వేదకాలి జీవపు గుర్తులు లేకపోతే (రక్షణ కోసం ప్రార్థించుము). తరువాత రోగాలుబారిన పడకుండా తగిన చర్యలను తీసుకోవాలి నూతన విశ్వాసులు సందేహం అనే రోగం బారినపడే అవకాశం ఉంది.

**2. సందేహం అనే రోగం నుండి సంరక్షణ**

## ఎ) సందేహాల అనే రోగం

**రక్షణ విషయంలో సందేహం :** సరిగ్గా చేయుట లేదు. నిజంగా రక్షింపబడలేదు.

**వాగ్దానం :** నీవు నిత్యజీవం పొందాలని నమ్మకపోతే సాతాను నీ మనస్సులో సందేహాన్ని ఉంచి అనందాన్ని, సమాధానాన్ని అనుభవించకుండా చేస్తాడు.

నీవు రక్షింపబడిన తేదీని వ్రాసిపెట్టుకొనుము ఆతేదీని నీవు సందేహం కల్గినప్పుడల్లా చూసుకోవచ్చును. (ఈ రోజు తేదీయైన పర్వాలేదు ఇంతకు ముందు వ్రాసిపెట్టుకోకపోతే),

**రోమా 3:28, యోహాను 3:16 చదవండి**

ఉచితమైన వరము - మనకైతే ఉచితము అయితే దేవునికి ఖరీదైనది !

**విశదీకరణ :** నేను నీకు ఒక ఉచిత బహుమతిని ఇచ్చాను, నేను దానిఖరీదును నేనే భరించాను. రక్షణ విషయంలో కూడా ఇది నిజం, యేసు మూల్యం చెల్లించాడు.

**ఎఫెసీ 2:8-9 చదవండి** - రక్షణ దేవుని కృప ద్వారా కాబట్టి దానిని పోగొట్టుకోలేము.

నీకు సందేహం కలిగినప్పుడు : రక్షణ కావాలనే కోరికను సూచిస్తుంది - ఋజువు - దేవుడు పని చేస్తూన్నాడు.

జీవితంలో పరిశుద్ధాత్మ కార్యం జరుగకపోతే పట్టించుకోవలసిన అసరం లేదు.

## బి. భయం అనే రోగం

రక్షణ పోతుందేమోననే భయం, అది పోదు

**రోమా 6:14 చదవండి** - మనం కృపక్రింద ఉన్నాము, ధర్మశాస్త్రం క్రింద లేము - కాబట్టి రక్షణను పోగొట్టుకుంటామేమోనన్న భయం అనవసరం.

**2 తిమోతీ 2:11-13-** దేవుని కుటుంబంలో జన్మించాము - పుట్టి పుట్టకుండా ఉండలేము.

**విశదీకరణ :** తప్పిపోయిన కుమారుడు - విడిచివెళ్లిపోయాడు, పాపం చేశాడు, అయినా కుటుంబంలోఉన్నాడు.

**మత్తయి 12:20, కీర్తన 37:24**- దేవుడు మనలను సంరక్షిస్తాడు. కాబట్టి పోగొట్టుకోము.

**రోమా 4:6-8 -** యేసు పూర్తి రుసుమును చెల్లించాడు గనుక మన పాపాలు పూర్తిగా వెళ్లిపోయాయి.

**యోహాను 10:28-29, రోమా 8:37-39** - దేవుని నుండి మనలను ఏమి వేరు చేయలేరు. మనకు కావాలన్న జరుగదు.

**ముగింపు**

**విశదీకరణ:** - శారీరకంగా, ఆధ్యాత్మికంగా ఆరోగ్యవంతంగా ఎదుగుచున్న పాప కథలో ముగించుము. ఈ విషయాన్నే ఆధ్యాత్మిక ఎదుకుదలకు కూడ అన్వయించుము.

వివాహం

# 8. దేవుడు భార్యలు మరియు భర్తల నుండి ఏమి ఆశిస్తున్నాడు?

## (ఎఫెసీ 5:22-33 1 పేతురు 3:1-7)

**ముఖ్య తలంపు:** పురుషులు తమ భార్యల పట్ల త్యాగపూరితమైన ప్రేమను చూపాలి మరియు భార్యలు తమ భర్తలపట్ల విధేయత చూపాలని, అది ఎలాగు చేయాలో గ్రహించుట.

**పరిచయం**

దేవుడు నరులను సృష్టించాక చేసిన మొదటిపని వివాహ వ్యవస్థను ఏర్పాటు చేసాడు. వారు దేవునితో నడిచినా, మాట్లాడినా ఏదో ఒక లోపం ఉండెను. కాబట్టి దేవుడు పురుషుని కోసం స్త్రీని సృష్టించాడు, స్త్రీ కోసం పురుషుని సృష్టించాడు. ఒకరి కొకరు తోడు లేకుంటే పరిపూర్ణులు కారు (ఆది 2:16).

భార్య భర్తల సంబంధం యేసుకు ఆయన సంఘానికి గల సంబంధాన్ని సాదృశ్యంగా చెప్పబడింది. ఎఫెసీ 5. పురుషుడు తన భార్యకు దైవిక భర్తగా లేకపోతే దేవుడు ఆ వ్యక్తి ప్రార్థనను వినడు (1పేతురు 3:7). వాస్తవానికి, ఒక వ్యక్తి కాపరిగా ఉండాలంటే అతడు దైవభక్తి గల మంచి భర్తగా తన భార్యపట్ల వ్యవహరించాలి (1తిమో 3:4-5).

**మలుపు:**

కాబట్టి దైవభక్తిగల భర్త (పురుషుడు) దైవ భక్తిగల భార్య (స్త్రీ)గా ఉండుట ముఖ్యం. దైవభక్తిగల భార్య లేదా భర్త అంటే ఏమిటి?

**ఎఫెసీ 5:22-23 చదవండి**

### 1. భర్తలు: త్యాగ పూరితమైన ప్రేమ

భర్తలు ప్రథమం - నాయకుడు, కుటుంబానికి బాద్యులు. ఆమె తనకు ఎలాంటి మేలు చేస్తుందని కాదు గాని ఆమెకోసం తానేమి చేయాలని దేవుడు కోరుతున్నాడు?

భర్తలేమి చేయాలని దేవుడు కోరుతున్నాడు –

త్యాగ పూరితమైన ప్రేమ !

ఆమె ఎదుగుదలను నీ భార్యను భేషరతుగా ప్రేమించుట ముఖ్యము –

నిన్ను బట్టి నీ భార్య చక్కటి క్రైస్తవ వారసురాలా?

లేదా నీ కోసం ఆమె అలాగుందా?

**1 తిమోతి 3:4-5 చదవండి**

కేవలం పాస్టర్లకోసమే కాదు, ఆయనను సేవించే వారు, ఆయన కోసం జీవించాలనుకునేవారు పాటించాల్సిన ప్రేమా – ఆమెకు ప్రథమ స్థానానివ్వడం – త్యాగపూరిత ప్రేమ.

**ఎ) త్యాగ పూరితమైన ప్రేమ అంటె ఏమిటి?**

దేవుని ఆజ్ఞలు, సూచనలు కావు, భర్తలందరికి అన్ని కులాలకు, అన్ని సంస్కృతులకు – అమెరికా, ఇండియా.

**ఎఫెసీ 5:25, 33 చదవండి**

**బైబిలులో ప్రేమ**

**ఫిలియో** – స్నేహం (ఫిలదెల్ఫియా) – మొదటి వివాహం ఇది షరతులతో కూడినది ఒకవేళ అందువలన ప్రేమ శుభ్రంగా ఇల్లును ఉంచితేనే, చక్కటి రుచికరమైన భోజనం సిద్ధపరిస్తేనే, ముక్కు సూటిగా మాట్లాడితేనే ప్రేమిస్తాను.

**అగాపే** – అయినప్పటికి ప్రేమిస్తాను అనేది, బేషరతు, ఆమె చేసే దానిని బట్టి కాక ఆమెను బట్టి ప్రేమించే ప్రేమ

**విశధీకరణ:** హోషేయ గోమేరును ప్రేమించినట్లు (హోషేయా గ్రంథం నుండి కథ చెప్పుము)

ఫల భరితమైన వివాహాలకు **ప్రేమ కీలకం.**

**మలుపు**

– ఆజ్ఞ 1 – భార్య భర్తచే ప్రేమించబడుచున్నానని భావించునట్లు భర్తలు భేషరతుగా ప్రేమించాలి.

**బి) లోప పూరిత ప్రేమికులుగా ఎలాగు ఉండగలము?**

**1. క్రీస్తులా ఉండుటకు అనుకరించుట.** ఎఫెసీ 5:25, 28–29 క్రీస్తు సంఘమును ప్రేమించినట్లు" (2 సార్లు)

భార్య పట్ల భర్త ప్రేమకు నమూనా – అగాపే ప్రేమ "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను" యోహాను 3:16 – తండ్రియైన దేవుని మాదిరిని అనుసరించుట – ప్రేమ చూపుటకు చొరవచూపాలి. స్త్రీ – కేవలం స్వీకరిస్తుంది, స్పందిస్తుంది. యేసు నీపట్ల వ్యవహరించినట్లే నీవు ఆమెను వివాహమాడి వ్యవహరించాలి.

యేసు నిన్ను ప్రేమించినట్లే ఆమెను ప్రేమించుము" ఇది ఆజ్ఞ, సూచన కాదు, ఐచ్ఛికం కాదు.

**ఫిలి 2:5–8 చదవండి (**మన పట్ల యేసు తాను చూపిన ప్రేమను గూర్చి, మన కోసం ఆయన చేసిన పనిని గురించి చెబుతుంది)

ఆమె కోసం చనిపోయేంతగా నీవు ఆమెను ప్రేమిస్తున్నావా?

ఆమెకోసం అనుదినం జీవించేటంత ఆమెను ప్రేమిస్తున్నారా? ఆమె అవసరాలను గురించి ఆలోచించి, వాటిని తీర్చుతున్నావా? ఆమె చెప్పేది వింటూ ఆమెకు జాలి, సానుభూతిని తెలుపు చున్నావా?

చాలామంది పురుషులు స్త్రీలు తమకు సేవచేయుటకే, గౌరవించుటకే ఉన్నారని భావిస్తారు. అయితే మొదట యేసు మనలను గౌరవించి సేవ చేసినట్లు మనము ఆమెను గౌరవించి, సేవించాలి.

**మలుపు:**

1. క్రీస్తు సంఘాన్ని ప్రేమించినట్లే పురుషుడు తన భార్యను ప్రేమించాలి.

2. ఆమెకోసం త్యాగం చేస్తూ ఆమెను ప్రేమించాలి. ఆమె తనకు త్యాగం చేయాలని ఆశించకూడదు.

**2. నీకు నీవు త్యాగం చేస్తూ ఆమెను ప్రేమించాలి.**

**ఎఫెసీ 5:25 చదవండి – " ఆమెకోసం అర్పించుకొన్నాడు"** సేవకుడు అంటే ఇతరులకు ప్రాధాన్యత నిచ్చువాడు. కొందరు భార్యలు ప్రేమలో కాక

విధిగా చేస్తారు అలా చేయకపోతే జరిగే పర్యవసానాలకు భయపడతారు.

యేసు మన పట్ల చేసినట్లు భర్తలు తమ భార్యలకు (ఎల్లప్పుడు) ప్రాధాన్యత నివ్వరు.

నిజమైన ప్రేమ – ఇతరులకు ప్రాధాన్యత నిచ్చుట – త్యాగం చేయుట

**వివాహం** – స్త్రీగా ఆమె అవసరాలను గుర్తించి, తన స్వంత అవసరాలకంటె ఆమె అవసరాలకు ప్రాధాన్యత నిచ్చుట.

పిల్లల పాలనలో, ఇంటిపనుల్లో సహాయపడాలి. ఆమెకు బాగా లేకపోతే శ్రద్ధ కనబరచాలి. భారం మోయించ కూడదు. ఆమెకు కావలసిన వాటిని సమకూర్చుట ఆమె కుటుంబ సభ్యులను చూసుకోవాలి. నీ కుటుంబ సభ్యులను చూచుకొనుచున్నట్లు.

**మలుపు**

ఆమెకోసం త్యాగం చేయాలి. ఇంతకంటె ఆమెకు ప్రాధాన్యత నిచ్చుట.

**3. విడిచిపెట్టుట, హత్తుకొనుట**

**ఆది 2:24–25 చదవండి**

వివాహం పటిష్టంగా ఉండాలంటే ఈ వచనం కీలకం. బైబిలులో 4సార్లు వక్కానించబడింది.

**ఎ) విడిచిపెట్టుట** – నీ తల్లిదండ్రుల కంటె మొదటి స్థానం ఇవ్వాలి.

తల్లిదండ్రుల మీద ఆధారపడడంమనే మాట విడిచిపెట్టాలి, వదలిపెట్టాలి, విడుదల పొందాలి.

తలిదండ్రులకు సహాయ పడడం మానివేయకుండుట గాని వారి మీద ఆధారపడకుండా నీ భార్య మీద ఆధారపడుము.

తలిదండ్రుల మీద కాక – 1, భార్య – 2 కాదు, భార్య – 1, తల్లిదండ్రులు – 2

నీకంటే, తలిదండ్రుకంటె నీ భార్యను ముందుంచాలి.

అయితే తల్లిదండ్రులను మరచిపొమ్మని కాదు, నిర్లక్ష్యం చేయుమని

కాదు, నీభార్యకే ప్రథమ స్థానం ఇవ్వాలి. వారిని ప్రేమించాలి. సహాయపడాలి గాని నీ ఉద్దేశపరమైన విషయాలకు నీ భార్యమీదే ఆధారపడుము.

**బి) హత్తుకొనుము – అంకితం కావడం**

**తన భార్యను** – ఏకపతివ్రతం

**హత్తుకొనుట** – నూటికి నూరు శాతం

దేవుడు ...... భార్యతో అన్యోన్యంగా, హత్తుకొని ఉండాలి.

భార్యే – ప్రాణ స్నేహితురాలు

నీ బాధలు, ఇబ్బందులు, సంతోషాలను ఆమెతో పంచుకోవాలి.

ఆమె నీ అవసరాలను తీర్చుతుంది, సంఘంగాని, ఇతరులుగాని కాదు.

**మలుపు:**

దేవుడు భర్త తన భార్యపట్ల త్యాగపూరిత ప్రేమను చూపించాలని కోరుతున్నాడు.

**సామెతలు 18:22 చదవండి –**

దైవభక్తిగల భార్య దేవుని బహుమానము. భర్తపట్ల భార్య చూపాల్సినది విధేయత. ఇదే దేవుడు ఆశిస్తున్నాడు.

## 11. భార్యలు: లోబడాలి

**ఎ – లోబడుట అంటె ఏమిటి?**

వేటి నుండి ఆజ్ఞలు, సూచనలు కావు – భర్తలందరికి, అన్నికాలలకు, సంస్కృతులకు లోబడుట

**ఎఫెసీ 5:22–24 1పేతురు 3:1 చదవండి**

**విధేయత చూపుట** – అధికారానికి స్పందించుట స్త్రీ – స్పందించేదై ఉండాలి.

భర్త యజమాని, ఆజ్ఞాపించేవాడు అని కాదు గాని యేసువలె భర్త చొరవ చూపుట, ఆమె అవసరాలకు ప్రాధాన్యత నిస్తాడు. అనగా , యేసుకు వలె ఆమె తన భర్తను నమ్మాలి, స్పందిస్తుంది.

“భార్యలారా, ప్రభువుకు వలె మీ స్వపురుషులకు లోబడి ఉండుడి”

యేసువలె భార్యలు స్పందించాలి, సరిగ్గా స్పందించుటకు యేసువలె భర్తలు

తమ భార్యలతో వ్యవహరించాలి.

**లోబడుట** – నడిపించుటకు భర్తకు అనుమతినివ్వాలి, నమ్మాలి, స్పందించాలి. భేషరుతు ప్రేమ, భయంతో కాదు, విధిగా కాదు. పురుషుని గౌరవించి, దేవుడు నియమించిన ప్రకారం చేయాలి. కుటుంబం విషయంలో భర్త దేవునికి జవాబుదారి. ప్రేమతో చొరవ చూపాలి. అప్పుడు భార్య లోబడుతుంది.

**విశధీకరణ** – యోసేపు మరియకు ప్రాధాన్యత నిచ్చాడు. అపనమ్మకాలు ఉన్నా, వివాహం చేసుకొనుటకు ఇష్టపడ్డాడు కనుక ఆమె అతన్ని నమ్మింది.

మొదటి మెట్టు: భర్త త్యాగ పూరితమైన, బేషరతు ప్రేమతో చొరవ చూపుతాడు.

రెండవ మెట్టు: భార్య నమ్మకం, విధేయత, భేషరతు ప్రేమతో స్పందిస్తుంది.

పురుషులు: క్రియల ద్వారా స్త్రీల నమ్మకాన్ని గౌరవాన్ని, ప్రేమను సంపాదించుకోవాలి.

హక్కుతో ఆమె విధేయతను కోరుకోవడము – మనపట్ల యేసువలె!!!

**మలుపు**

1. లోబడే ఆత్మ ఏమిటి?
2. ఎందుకు భార్యలు ఆలాగు నడుచుకోవాలి?

**బి: లోబడే ఆత్మను ఎలాగు కలిగి ఉండాలి?**

**1. అతని ప్రేమకు స్పందిస్తూ,**

**ఎఫెసు 5:22-23,** "ప్రభువునకు వలె"

ఇష్టపూర్వకముతో, ప్రేమపూర్వకముతో, నీ ప్రయోజనం కోసమే, స్పందించాలి. ప్రభువుకు లోబడకపోతే నీ భర్తకు లోబడలేవు.

దేవునితో – భార్య: నీపట్ల ప్రేమను, భక్తిని ఎలాగు చూపగలను?

దేవుడు – భార్యతో: నీ భర్తకు లోబడుట ......

అన్యోన్యతకు పెద్ద శత్రువు – **భయము**

– స్త్రీలందరు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. (పురుషులలోకూడా భయం ఉంటుంది)

**మలుపు:**

లోబడే ఆత్మను ఎలాగు కలిగి ఉండగలం? ఆయన ప్రేమకు స్పందిస్తూ, గౌరవించుట చేయాలి.

**2. గౌరవించుట, గౌరవం**

**1పేతురు 3:2 ఎపెసీ 5:33**

**అతన్ని గౌరవించుము**

ప్రతి భర్త తన భార్యచే గౌరవించబడాలని, మర్యాద పొందాలని కోరుకుంటాడు.

భార్యలకు ప్రేమ ఎంత ఇష్టమో, భర్తలకు భార్య నుండి గౌరవం ఇష్టపడతారు.

భార్య చేసే ప్రశంస భర్తను ఉత్తేజపరుస్తుంది.

అతనికి కృతజ్ఞత తెలిపితే ఉప్పొంగిపోతాడు.

అతని బట్టి నీవు అతిశయపడుతున్నానని, గర్వంగా భావిస్తున్నానని చెప్పుము.

నీకోసం, నీకుటుంబం కోసం అతడు చేసేదానిని ప్రశంసించుము, మెచ్చుకొనుము.

**ఇతరులతో అతని పోల్చకూడదు**

నీవు ఇతరులతో పోల్చబడుటకు ఇష్టముండదు కదా! అతని పోల్చుటతో సహా.

**అతనిని ప్రోత్సహించుము**

ప్రోత్సహించుము – నీటిలో మునిగిపోతున్న వ్యక్తిని రక్షించే సాధనంగా ప్రోత్సాహం ఉంటుంది అతనికి.

నేను అతనికి ఏ విధముగా సేవచేయాలని? అతడు నాకు ఏ విధంగా సేవచేయగలడని కాదు.

బేషరతు ప్రేమ – ప్రోత్సహించు, అతని చేరుకొనుము – ప్రశంసించకుండా మానుకోవచ్చు – నీవు నీ భర్త ప్రతిస్పందన పట్లచూపే 10 రెట్లు ఎక్కువగా

నీవు పొందుతావు.

అతడు పరిపూర్ణుడుకాడు, అన్నిసార్లు సరిగ్గా చేస్తాడనుకోవద్దు –

**తీరని నీ కోరికలకై దేవుని వద్దకు వెళ్లుము**

మొదట నిన్ను మార్చుమని అడుగుము తరువాత నీ భర్తను మార్చుమని దేవుని అడుగుము.

నీ అవసరాలను తీర్చుమని దేవుని అడుగుము. ఏ భర్త కూడా భార్య అవసరాలన్నిటిని తీర్చలేడు – దేవుడు తీర్చేవి కొన్ని ఉంటాయి.

**ముగింపు:**

దేవుడు భర్తలనుండి ఆశించేది – త్యాగపూరితమైన ప్రేమ.

దేవుడు భార్యలనుండి ఆశించేది – లోబడుట

ఫలభరితమైన వివాహం కోసం నీ జీవిత భాగస్వామిని మారమని కోరవద్దు గాని నిన్ను ఏ విధంగా ఉండాలని దేవుడు కోరుతున్నాడో ఆ విధంగా ఉండుటకు నిన్ను నీవు మార్చుకొనుము

**విశధీకరణ:** *దేవుడు వారిని ప్రేమించినట్లుగా ఒకరినొకరు ప్రేమించుకున్న భార్యాభర్తలను గురించిన ఒక కథను చెప్పుము, వారి కుటుంబం ఎలాగుండాలి, వారి వివాహం ఎలాగుండాలో వివరించుము.*

# 9. దేవుడు తలిదండ్రులనుండి ఏమి ఆశిస్తున్నాడు?- దైవభక్తిగల శిక్షణ

## (ఎఫెసీ 5:22-33 1 పేతురు 3:1-7)

**ముఖ్య తలంపు:** పిల్లల పెంపకం విషయంలో బైబిలు ఏమి చెబుతుందో నేర్చుకొని నీకుటుంబంలో ఏ విధంగా ఆచరించాలో నేర్చుకొనుట.

**పరిచయం:**

మంచి తల్లిదండ్రులు గల కుటుంబం గురించి బెబుతూ వారి పిల్లల పెంపకంలో వారు దేవుని నియమాలను పాటించుటద్వారా ఏవిధముగా ప్రయోజనం పొందారో తెలియజేయుము – నీ స్వంత తలిదండ్రులు లేదా బైబిలు నుండి గాని సేకరించి చెప్పాలి.

**మలుపు:**

దేవుని కొరకు జీవించేలా బిడ్డలకు శిక్షణ ఇవ్వడం కష్టమైన బాధ్యత, అయితే ఏలాగు చేయాలో దేవుడు బైబిలులో చెబుతున్నాడు.

**1. దైవ శిక్షణ అంటె ఏమిటి?**

**ఆది 18:19 చదవండి** – దేవుని అనుసరించిన అబ్రాహాము తన కుటుంబాన్ని నడిపించెను.

**సామెతలు 22:6 చదవండి** – దేవుని అనుసరించాలని తలిదండ్రులు బిడ్డలకు శిక్షణ ఇవ్వాలని ఆజ్ఞాపించబడ్డారు.

దేవుని వెంబడించుటకు శిక్షణ

మలుపు – ఎందుకు అది ముఖ్యం

**2. దైవభక్తిలో శిక్షణ ఎందుకివ్వాలి**

**ఎఫెసీ 6:4–**వారు దేవుడు ఏ ఉద్దేశంలో స్త్రీ, పురుషులను సృష్టించాడో ఆ విధంగా మీరు శిక్షణ ఇవ్వాలి. అప్పుడు భక్తిహీనత వలన, అపరిపక్వత వలన పర్యవసానాలు అనుభవించకుండా తప్పింపబడుటకు ఉపయోగపడును.

**మలుపు**

ఇది ముఖ్యమని అందరు ఒప్పుకుంటాము గాని ఎలాగు శిక్షణ ఇయ్యాలో మనకందరికి తెలియదు.

**3. దైవ భక్తిలో శిక్షణ ఎలాగు ఇవ్వగలము?**

**1 తిమోతి 3:4, 12 చదవండి** – కుటుంబం విషయంలో దేవునికి తండ్రి బాధ్యుడు

**ఎ) భేషరతు ప్రేమను చూపుట ద్వారా పిల్లలు భేషరతు ప్రేమతో ప్రేమించబడుచున్నామని ఎరగాలి**

నీ చిన్న తనంలో నీకు అలాగే భేషరతుగా ప్రేమించబడాలని కోరలేదా? మన పరోకపు తండ్రి నుండి మహా ముఖ్యంగా కావలసింది ప్రేమ.

అలాగే మన నుండి మన పిల్లలకు కావలసింది ప్రేమ.

భేషరతుప్రేమ – "నీవు ఇలాగు ఉంటే నేను నిన్ను ప్రేమిస్తాను" అనికాదు.

" ఇందును బట్టి నిన్ను ప్రేమిస్తున్నాను" అనికాదు. అయినప్పటికి "నేను నిన్ను ప్రేమిస్తున్నాను" భేషరతుగా నిన్ను ప్రేమిస్తున్నాను"

దేవుని నుండి మన జీవిత భాగస్వాముల నుండి మనం కోరే ప్రేమ భేషరతు ప్రేమ. పిల్లలు ఇలాంటి ప్రేమను అనుభవించాలి. మరియు నేర్చుకోవాలి. అప్పుడు అలాంటి ప్రేమకోసం దేవుని నమ్ముటకు నేర్చుకోగలరు.

**విశదీకరణ:**

యోసేపు – దైవభక్తిగల తండ్రి, యేసు జీవితంపై ఎంతో ప్రభావం చూపాడు. మాట్లాడుటకు భార్య లేదు, కుటుంబం లేదు యేసుకు, తండ్రితో మాట్లాడాడు. యాకోబును పెంచాడు (ఆదిమ సంఘ అధినేత) యూదా – శ్రేష్టుడు – తన కుమారుని కోసం తండ్రియైన దేవుడు యోసేపును భూమ్మీద తండ్రిగా ఉండుటకు యోసేపును ఎంచుకున్నాడు. ఎందుకు?

ఓపిక గలవాడు – అంతగా ఆశించలేదు. విశేషంగా చిన్నతనంలో.

గౌరవం గలవాడు – చిన్నపిల్లలను గౌరవంగా చూడాలి.

సమాధానకరంగా ఉండాలి – కోపగించుకో వద్దు

– దయ చూపాలి, శ్రద్ధ చూపాలి – సహకారంగా ఉండాలి, నెమ్మదిగా మాట్లాడాలి, చెప్పేది శ్రద్ధగా వినాలి.

**దావీదు – భక్తిగల తండ్రి కాదు**

– తండ్రిలో సన్నిహితంగా లేడు (సమూయేలు అతనిని అభిషేకించుటకు వచ్చినప్పుడు గొఱ్ఱెల మందను కాస్తూ ఉన్నాడు, ఇంటి యొద్ద తండ్రితో లేకపోయెను).

సహోదరులతో కలిసి లేకపోయెను. వారు అతనిని చిన్న చూపు చూశారు. అనేకమంది భార్యలు, కుమారులతో సవ్యంగా లేడు (2సమూ 3:3).

అమ్మోను తామారును చెరచినప్పుడు వారిని మందలించలేక పోయాడు. అబ్షాలోము అమ్మోనును చంపినప్పుడు అబ్షాలోమును మందలించలేక పోయెను.

**అబ్షాలోము** – చెల్లెలుతామారును అమ్మోను అత్యాచారం చేశాడు.

**మలుపు:**

నీవు ఎలాంటి తండ్రివి? యేసేపు లాంటి వాడివా? లేదా దావీదు లాంటి తండ్రివా? బేషరతు ప్రేమను చూపిస్తూ మన బిడ్డలకు శిక్షణ ఇస్తున్నామా? దేవుని లక్షణాన్ని ప్రతిబింబింప జేస్తు ఉన్నామా?

**బి: దేవుని లక్షణాన్ని ప్రతిబింబిస్తూ**

దైవ మాదిరి – ఒక మాట చెప్పి ఒకటి చేయడం – దైవభక్తి కుటుంబంలో మాదిరిని కనబరుచుము.

తండ్రి – త్యాగపూరితమైన ప్రేమ

తల్లి – లోబడే తత్వం

వారితో వ్యవహరించే టప్పుడు దేవునిలా ఉండుము – ఇలాంటి పరిస్థితుల్లో దేవుడు ఏ విధంగా వ్యవహరిస్తాడు. వేషధారణ లేదు, అబద్ధ మాడుట లేదు, కోపపు మాటలు, విమర్శించడం, సోమరితనం ఇలాంటి వాటికి దూరంగా ఉండి వారితో స్నేహాన్ని అభివృద్ధి చేసుకొనుము.

**విశదీకరణ:** యేసుతో యోసేపు వలె

విశదీకరణ: యేసు మన కొరకు ప్రార్థన చేస్తున్నట్లు, యోబు తన బిడ్డల కోసం ప్రార్థించినట్లు.

మలుపు – భేషరతు ప్రేమను చూపించుటకు మన బిడ్డలకు శిక్షణ ఇస్తాము. మరియు దేవుని గుణాలను ప్రతిబింబింప జేయుట ద్వారా. అలాగే ఆధ్యాత్మిక సత్యాలను వారికి బోధించుట ద్వారా మన బిడ్డలకు శిక్షణ ఇస్తాము.

**సి. అధ్యాత్మిక సత్యాలను బోధించుట ద్వారా**

**1. జననం (రక్షణ – యోహాను 1:12, 13 3:3)** రక్షణను గురించి వారికి బోధించుము. రక్షణలోకి నడిపించాలి, యేసులో ఆధ్యాత్మిక జననం.

– నీ స్వంత జీవితంలో యేసు మాదిరిని అనుసరించాలి.

– బిడ్డల కోసం అనుదినం నిర్ధిష్టమైన ప్రార్థన చేయాలి.

– బిడ్డలతో అనుదినం మాట్లాడాలి, బోధించాలి, శిక్షణ ఇవ్వాలి

**మలుపు:** పుట్టిన తరువాత ఎదుగుదల – బైబిలులో, ఆధ్యాత్మికతలో ఎదుగుటకు పోషకాహారం అవసరం.

**2. పోషణ (భుజించుట)**

శరీరక ఎదుగుదలకు పోషకాహారాన్ని భుజించుట

**ఆధ్యాత్మిక ఎదుగుదల** – బైబిలును అధ్యయనం చేయుట (1కొరింథీ 3:1–2 యిర్మీయా 15:16) తరచుగా శరీరక, ఆద్యాత్మిక పోషణ అవసరం ఉంటుంది. పోషణ లేకుంటే బలహీనపడతారు, రోగగ్రస్తుల మౌతాము.

**1 తిమోతి 3:15 చదవండి** – వారు పుట్టగానే వారికి బోధించుటకు ఆరంభించుము, అనుదినము బైబిలును చదువుము, దాని గురించి మాట్లాడుము, వారి కొరకు ప్రార్థించుము.

బైబిలును చదువుటకు బోధించుము. వారికోసం దేవుని ప్రార్థించుమని బోధించాలి. బైబిలు కథలలో వాక్యాలను బోధించుట, వారితో సమీక్షించుము.

**ద్వితీయోపదేశ కాండం 6:6–7 చదవండి** – ఈ పనిని అనుదినం చేయుము, రోజంత, దేవుని జీవితానికి అన్వయించుకొనుము. మాదిరిని కనబరుస్తూ

బోధించుము. దేవునికి విధేయత చూపుటకు, అనుసరించుటకు బోధించాలి, ఆయన కోసం పరిశుద్ధమైన జీవితాన్ని జీవించాలి.

**మలుపు:**

దేవునికోసం మీ బిడ్డలకు ఏ విధంగా శిక్షణ ఇవ్వాలి? వారికి బేషరతు ప్రేమను చూపించుము దేవుడు నీ పట్ల చూపించినట్లు, దేవుని లక్షణాలను కనబరుచుము. రక్షణను గురించి బోధించుము, క్రైస్తవ జీవితాన్ని జీవించే విధానాన్ని బోధించుము యేసు కొరకు జీవించేలా బోధించుము.

**డి. వారిని ప్రోత్సహించుట ద్వారా - ఎఫెసీ 6:4 చదవండి**

బిడ్డలు విషయంలో తండ్రులదే ఎక్కువ బాధ్యత తల్లులది కాదు.

**విశధీకరణ:** అబ్రాహాము ఎన్నుకోబడినాడు ఎందుకంటే అతడు తన కుటుంబాన్ని దేవుని వెంబడింపచేసాడు.

**విశధీకరణ 2:** ఏలీ యాజకుడు సమస్తాన్ని పోగొట్టుకున్నాడు. ఎందుకంటె తన కుమారులకు సరైన శిక్షణ ఇవ్వలేదు.

**1. శిక్షణ ఇవ్వాలి, సూచనలివ్వాలి**

శిక్షణ - సరిదిద్దుట, అవసరమైనప్పుడు క్రమశిక్షణ

సూచనలు - నిరోధకము, సరైన మార్గాన్ని బోదించాలి.

2. నిష్ఠూర పెట్టకూడదు - అనగా నిర్బంధంగా ఉంచకూడదు - కోపాన్ని ప్రదర్శించ కూడదు - అనుదినం ప్రోత్సాహ పరిచే మాటలనే పలకాలి. భయంతో ప్రేరేపించ కూడదు ప్రేమతో చేయాలి, ప్రోత్సహించాలి, అభినందించాలి, కృతజ్ఞత తెలపాలి.

**ఈ: ప్రేమతో నిలకడగల క్రమశిక్షణ** - వారిని క్రమశిక్షణలో పెట్టగలగటం - నీ బిడ్డలను నీవు ప్రేమిస్తున్నావా? ఆయన మనలను శిక్షించుట ద్వారా మనపట్ల దేవుని ప్రేమ ఋజువు పరచబడతుంది -హెబ్రీ 12:5-12)

కమశిక్షణలో నిలకడగా ఉండుట - తల్లిదండ్రులు ఇద్దరు సమానమైన ప్రేమానురాగాలతో, క్రమశిక్షణతో పెంచాలి. ఒకసారి పటించుకోకుండా మరోసారి కఠినంగా ఉండకుండుట. ఆడపిల్లలకు ఒక ప్రమాణము మగపిల్లలకు మరో

ప్రమాణం ఉండకూడదు. ఇంట్లో ఒక విధంగా బయట నలుగురి మధ్య మరో విధంగా ఉండకూడదు – తల్లిదండ్రుల భావోద్రేకాల మీద ఆధారపడి ఉండకూడదు.

**విశదీకరణ:** మనోహ మరియు.సమ్సోను భార్య ÷ నియంత్రణ కోల్పోయే విషయం యవ్వన కాలంలో విచ్చల విడిగా తిరిగేలా అనుమతినిస్తే సమ్సోను ఎలాగు ఇబ్బంది పడ్డారో అలాంటి ఇబ్బందులు కలుగుతాయని వివరించుము.

**మంచి క్రమశిక్షణ సలహాలు:**

బిడ్డలను శిక్షించాలి గాని ప్రేమతో చేయాలి (సామెతలు 22:15 23:13) శిక్షణ ఉద్దేశం బిడ్డలను ఎదిగేలా చేయుట వారు తప్పు చేసినందుకు శిక్షించగూడదు – నీ మాటలలో బిడ్డలను కించపరచవద్దు, నిరుత్సాహ పరచవద్దు, కేకలేయ కూడదు – చిన్న పిల్లల విషయంలో బెత్తము వాడవచ్చును. పెద్దవారైతే మాటలతో మందలించాలి – వారు చేసిన పొరపాట్ల వలన కలిగే ఇబ్బందులను పర్యవసానాలను వారు అనుభవించేలా చూడాలని ఆలాగు చేయుట వలన వారు గుణపాఠాలను నేర్చుకుంటారు. క్రమశిక్షణ అయిపోయాక వారిని క్షమించాలి, హత్తుకోవాలి, పునరుద్ధరించాలి, తరువాత ఏమి చేయాలో వారిలో మాట్లాడాలి.

**ముగింపు**: బిడ్డలు దేవుని సొత్తు, వారిని దేవుడు మనకు ఋణముగా ఇచ్చాడు. తల్లిదండ్రులు దేవుని కోసం బిడ్డలను పెంచేవారు మాత్రమే.

**యెహోషువ 14:15– చదవండి**

“నేనును నా ఇంటివారును యెహోవాను సేవించెదము” దైవ భక్తిగల తలిదండ్రులుగా ఉండుటకు ఆరంభిస్తే దైవభక్తిగల బిడ్డలను కలిగి ఉందుము.

## విశ్వాసము

# 10. చిన్నబిడ్డలాంటి విశ్వాసము

## (మార్కు 10:15  మత్త 6:25-34  18:3  19:14)

**ముఖ్య తలంపు:** దేవుని యందు నిజమైన విశ్వాసము, ఆయనయందు నమ్మకంకలిగి, తల్లిదండ్రులకు ఒక బిడ్డ ఏలాగు లోబడుతుందో అలాగే దేవునికి లోబడుట.

**పరిచయము**

ఈ రోజు– పెద్దవారగుట మీద ధ్యానిద్దాం. సంఘము, లోకం పెద్దల వారిమీదే దృష్టిని నిలుపుతాడు – మనం ఏలుతాము. బిడ్డలను మనం చూస్తాము గాని వారి మాటలను వినము, ద్వితీయ శ్రేణి వారిగా చిన్న చూపు చూస్తాము పెద్దవారు తమ పనులు సాఫీగా చేసుకునేలా చిన్నపిల్లలను వేరే చోట ఉంచడం – స్కూల్, చర్చ్, ఇల్లు – చిన్న పిల్లలు పెద్దవారమైన వీలు కల్పించాలి – పెద్దవారు చిన్న పిల్లలు మారాల్సిన అంశం – విశ్వాస విషయంలో

**మత్త 19:13-15  మార్కు 10:13-16 చదవండి**

**1. చిన్న బిడ్డలాంటి విశ్వాసం అంటే**

**– చిన్న బిడ్డలు పరిపూర్ణులు కారు** – నేను గాని నా బిడ్డలు గాని చిన్న పిల్లల ........

చిన్న పిల్లలు అసంపూర్ణులు –
బాధ్యత లేనివారు
అపరిపక్వత గలవారు
స్వార్థ ప్రియులు
తొందరపడేవారు

యేసు మీరు చిన్నపిల్లల లాంటి వారు కావాలన్నప్పుడు పై లక్షణాలను కలిగి ఉండమని కాదు.

**మలుపు**

మన జీవితంలో అనుకరించమని చెప్పిన లక్షణం ఒకటి ఉంది, అదే దేవుని యందు విశ్వాసముంచుట.

## 2. చిన్న బిడ్డలాంటి విశ్వాసం అనగా

### ఎ) నమ్మకం కలిగి ఉండుట

వారి అవసరాలను తీర్చుకొనుటకు చిన్న బిడ్డలు తమ తల్లిదండ్రుల మీద నమ్మకం ఉంచుతారు చిన్న బిడ్డలు ఆహారం, వస్త్రాలు, నివాసాలను తమకు తాము సంపాదించుకోలేరు. కాబట్టి వీటి కోసం వారు తల్లిదండ్రులమీద ఆధారపడతారు.

బిడ్డలు ప్రేమతో నమ్ముతారు – బిడ్డలు అన్నివేళలా ప్రేమిస్తారు – ప్రేమించ కుండా ఉండని బిడ్డలను అరుదుగా చూస్తాము. "బిడ్డలు సమస్తాన్ని ప్రేమిస్తారు, బంధువులను, ఇతర బిడ్డలను ప్రేమిస్తారు. జాలిచూపిస్తారు."

**విశదీకరణ:** నీ బిడ్డలనుండి లేదా ఇతరుల నుండి బిడ్డల నమ్మకాల నుంచిన ఉదాహరణ చెప్పండి. ఆసుపత్రిలో, డేకేర్‌లో ఉండే బిడ్డలు – ఒకరు ఏడ్చితే అందరూ ఏడ్చుతారు. పెద్దవారైనప్పుడు కఠినుల మౌతాము.

**మనకు చిన్నబిడ్డలాంటి విశ్వాసం కావాలి**

**మత్తయి 6:25-34 చదవండి**

**మలుపు**

బిడ్డల విశ్వాసం నమ్మకం, దీనత్వం

### బి. చిన్న బిడ్డ విశ్వాసం దీనత్వంలో కూడినది

వారిలో ఎవరు గొప్పవారు అని శిష్యులు వాదించుకున్నారు, యేసుకు సమీపంగా ఉన్నవారే చాలా గొప్పవారు.

యేసు వారి స్థానాన్ని వారు ఎంచుకున్నట్లు బిడ్డ మాదిరిని చూపుతాడు.

**మత్తయి 18:1-4 చదవండి**

తన శిష్యులలో యేసు తీసుకొనివచ్చిన బైబిలు మార్పు – సాదృశ్యము

ఆయన రాజ్యములో ఆయన దృష్టిలో వారు నిజంగా గొప్పవారుగా ఉండాలనీ, వారు తమకు తాము తగ్గించుకోవాలి – ఎవరు తెలివైనవారు, ఎవరు బలవంతులని కాదు, ఎవరు చక్కగా మాట్లాడతారు అనే విషయం కాదు ముఖ్యం.

యేసు దృష్టిలో గొప్పవారు సేవచేయుటకు ఎవరు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. శిష్యులు ఎవరికి వారే గొప్ప అని భావించారు.

**దీనత్వం** – యేసు అవసరతను గ్రహించుట. ఆధ్యాత్మికంగా ఎదుగుటకు ముఖ్యం – అన్ని విషయాలలో యేసు అవసరాలను ఎరిగిన వారు పరిపక్వత చెందగలరు. చిన్న బిడ్డలు తలిదండ్రుల అవసరం లేదని ఎన్నడు అనుకోరు. వారి పరిమితులు వారికి తెలుసు. అందులోనే సౌకర్యవంతంగా ఉంటారు.
**చిన్నబిడ్డ:** అన్ని విషయాలు తెలియవు ఇతరులను నమ్మాల్సిందే. తెలివైన బిడ్డ – పరిమితులను ఎరిగి నడుచుకుంటుంది. అవసరాలకై పెద్దలను నమ్ముతుంది.

**యుక్తవయస్సు బిడ్డ** – పెద్దలకంటె వారికే ఎక్కువగా తెలుసు అనుకుంటుంది. చాలా అపాయకరము. స్త్రీ పురుషులు దేవుని వైపు మరలి, ఆయన మీద ఆధారపడితే, లాంటి సమాధానాలను, ఆనందాన్ని అనుభవించ గలుగుతారు. కాబట్టి చిన్న బిడ్డలా మారాలంటె, మానవ సాధింపు ద్వారా వచ్చే గొప్పతనాన్ని వెంటాడడం మానివేయాలి, సమస్త విషయంలో దేవుని మీద ఆధారపడాలని గుర్తించాలి.

**మలుపు**

చిన్న బిడ్డలాంటి విశ్వాసం – నమ్మకం, దీనత్వం – ఉత్తేజబరితమైన అనుమానం

**సి. చిన్న బిడ్డల్లాంటి విశ్వాసం ఉత్తేజబరితమైనది**

లోకాన్ని చూసినప్పుడు బిడ్డలు ఆశ్చర్య చకితులౌతారు. క్రిస్మస్, పుట్టిన రోజు వేడుకలు, సెలవులలో జంతు ప్రదర్శన శాల మున్నగు ప్రదేశాలను దర్శించినప్పుడు ఆనందిస్తారు. వారు లోకంలోని అందాలని ఆపాదిస్తున్నప్పుడు చూడడం ముచ్చటేస్తుంది – క్రొత్త జంతువులు, సూర్యాస్తమయం, రాత్రివేళ ఆకాశం. మనం ఈ అద్భుతాలను మరచిపోతాము. చిన్న బిడ్డలు జీవితంలో అలాంటి వాటిని ఆస్వాదిస్తారు. వారిలో ఉత్సుకత ఎక్కువ, సాహసం చేయుటకు ఇష్టపడటం. వారికి ధైర్యం ఎక్కువ వారు అపాయకరమైన లోకంలోకి ప్రవేశించి తమను గురించి తలిదండ్రులు శ్రద్ధ తీసుకుంటారని నమ్ముతారు.

చిన్న బిడ్డలు తమ భూలోక తండ్రిని నమ్మినట్లు మనం మన పరలోకపు తండ్రిని నమ్ముతామా, లేదా? ఇంకా చెప్పాలంటే చిన్న బిడ్డలు పరలోకపు తండ్రిని నమ్మినంతగా మనం నమ్మకం ఉంచలేము.

బిడ్డలు - పోషింప బడాలని, ఎదగాలని బలమైన కోరిక ఉంటుంది. ఎదగాలని కోరుకుంటారు.

**మలుపు** - చిన్న బిడ్డల విశ్వాసం, నమ్మకం ఉంచడం, దీనత్వం మరియు ఉ త్తేజితులవ్వడం.

అయితే ఇలాంటి విశ్వాసంలో మరికొన్ని విషయాలు వస్తాయి.

**3. చిన్న బిడ్డల్లాంటి విశ్వాసం అనగా -**

**ఎ) చిన్న బిడ్డల్లాంటి విశ్వాసం అంటే సాహసం -**

అపజయం కారణాలు చిన్నబిడ్డల్లాంటి విశ్వాసంతో కూడినది - దేవునిచే మరచబడతానేమో అనే భావం

**విశధీకరణ** - నమ్మిన వారిచే బిడ్డ నిరాశపరచబడిన సమయాల మాదిరి.

**బి) చిన్న బిడ్డల్లాంటి విశ్వాసం అనగా క్షమాపణ**

క్షమించుటకు, మరచిపోవుటకు శక్తి గలది.

పెద్దవారు మనస్సులో పగను పెంచుకుంటారు. చిన్నపిల్లలు అలాంటివి పెంచుకోరు. ఒక నిముషం పాటు పోరాడుతారు తరువాత స్నేహితులుగా మారిపోయి ఆడుకుంటారు.

**సి) చిన్నబిడ్డాలాంటి విశ్వాసం అనగా విధేయత**

చిన్న బిడ్డ లోబడాలని ఆశిస్తాము - ఎలాంటి సనుగుడు, ఫిర్యాదు లేకుండా చిన్న బిడ్డలు తల్లిదండ్రులకు లోబడాలని కోరుకుంటాము - దేవునికి ఏవిధంగా లోబడాలో పెద్దవారు చిన్న బిడ్డలను చూసి నేర్చుకొనగలరు.

విశ్వాసము - నమ్మకంతో కూడిన చర్య, పరిస్థితులు ఎలాగున్నా విధేయత చూపాలి. చిన్న బిడ్డలు తల్లిదండ్రులను అనుకరిస్తారు. తలిదండ్రులు ఉండాలని కోరుకుంటారు - హీరో మాదిరి ఎప్పుడు సరైనదే చేస్తారు.

**విశదీకరణ** - నీ బిడ్డలు లేదా ఇతరుల బిడ్డలు తల్లిదండ్రులకు ఏ విధంగా లోబడు చున్నారో మాదిరిని వివరించాలి.

**ముగింపు** - చిన్నతనంలో వున్న విశ్వాసాన్ని, ఆశావాహ దృక్పధాన్ని మనం ఏ విధంగా పోగొట్టుకుంటాము? కాలక్రమేణ యాధృచ్ఛికంగా వస్తుంది. వయస్సులో మార్పు వస్తుందీ. మన విశ్వాసం విషయంలో కొన్ని సార్లు అలాగే జరుగుతుంది.

**ప్రార్థన**

క్రిస్మస్ సందేశం

# 11. దేవుని గురించి క్రిస్మస్ మనకు ఏమి బోధిస్తుంది

## (లూకా 2:1-20)

**ముఖ్య తలంపు:** దేవుడు దీనుడై మనలను వెదకుచున్నాడని క్రిస్మస్ కథ నుండి మనం నేర్చుకుంటాము. గాని అయితే మనం చేసినట్లు ఆయన చేయడు. అలాగే మనకు ప్రాధాన్యత ఇచ్చుటకు క్రీస్తు తనకు తాను బలి అయ్యాడు. మనకు రక్షణను అనుగ్రహించాడని కూడా నేర్చుకుంటాము - కాబట్టి ఆయనను సంపూర్ణంగా నమ్మి నిత్యము సేవించాలి .

**పరిచయం**

క్రిస్మస్ పాతాల మీద వందలాది సందేశాలు, ఆ కథ నుండి మనం ఏలాగున నేర్చుకోగలము? క్రిస్మస్ గురించి దేవుడు మనకేమి బోధిస్తున్నాడని కాక క్రిస్మస్ దేవుని గురించి ఏమి బోధిస్తుందనేది ముఖ్యం.

**1. దేవుని గురించి క్రిస్మస్ మనకు ఏమి బోధిస్తుంది**

పాత నిబంధన దేవుని శక్తిని, మహిమను. ప్రభావాన్ని గురించి చూపిస్తుంది. కాబట్టి దేవుని తేలికగా గుర్తుపట్టవచ్చును అనుకుంటారు. గాని అయితే ఆయన ఆశీర్వాదానికి భిన్నంగా వచ్చాడు. ఇది దేవుని నీతిని మనకు ఏమి చెబుతుంది? (కొంతమంది గట్టిగా జవాబివ్వడానికి లేదా అందరూ ....... ఆలోచించిన ........)

**ఎ) మనం చేసినట్లు ఆయన చేయడు**

**లూకా 2:1-20 చదవండి**

ఆర్భాటంతో, ప్రకటనలలో ఆయన లోకంలో ప్రవేశించలేదు. కొంతమంది - రాత్రివేళ గొఱ్ఱెల కాపరులకు.

ఱ్ఱెల కాపరులు సమాజంలో బడుగువారు, గొఱ్ఱెల కాపరులందరికి కాదు, కొందరికి లక్షలాది మందిలో కొంతమంది అన్యులకు. గ్రీకు పట్టణంలో కాదు బెత్లేహేము అనే పల్లెటూరిలో - ఇంటిలో కూడా కాదు, పశువుల పాకలో - దేవుడు ఎంతో ఆర్భాటముగా రాజ నగరిలో రాజమహల్‌లో జన్మించాలని ఆశిస్తాము - ఆయన బలాన్ని, ప్రభావాన్ని చూపుతూ. నీవు దేవుడివైతే లోకంలో ప్రవేశించుటకు నిన్ను

ఆహ్వానించు వారి జాబితాలో గొఱ్ఱెలను ఉంచుతావా?

తిరస్కారానికి గురైన దేశంలో అనామకమైన ప్రాంతంలోని పశువుల పాకలోకి ఆయన వచ్చాడు. ఇద్దరు చురుకైన నవయువకులను ఎంచుకుంటావా? ఇతరుల మీద పూర్తిగా ఆధారపడే నిస్సహాయ పసికూనగా రాడానికి ఎంచుకుంటారా? మనం దేవుడైతే మనం చేసినట్లు దేవుడు చేయడు!

.**విశధీకరణ:** ఇంగ్లాండ్ మహారాణి రెండవ ఎలీసబెత్ అమెరికాను ఈ మధ్య కాలంలో సందర్శించినప్పుడు సుమారు 2000 కిలోల లగేజీతో వచ్చారు. అందులో ప్రతి సందర్భానికి రెండేసి దుస్తులు, 40 పింట్‌ల ప్లాస్మా, తెల్లని టాయిలెట్ కవర్‌పైన లేసీ కిడ్ లెథర్, ఒక బుట్టాను సవరించే నిపుణుడు, ఇద్దరు డ్రైవర్లు, అనేక మంది సేవకులు - ఈ సందర్శనకు ఆమె చేసిన ఖర్చు 20 మిలియన్ డాలర్లు (13 కోట్లు). దేవుడు ఒక పశువుల పాకలో పుట్టాడు. పొత్తిగుడ్డలో చుట్టబడి తొట్టిలో పడుకోబెట్టబడ్డాడు.

**బి. ఆయనను మనం వెదకం, ఆయనే మనలను వెదుకుతాడు**

మనం దేవుని వెదకి, కనుగొనము, ఆయనే మనలను వెదకి కనుగొంటాడు. ఒక వేళ మనకోసం వెదకుతూ వెళ్ళితే ఎక్కడికి వెళ్తాము? వాటికన్ లేదా క్రిస్టల్ కేతడ్రల్? ముఖ్యముగా బెత్లేహేము పశువుల పాకకు మాత్రం వెళ్ళము.

**సి. దేవుడు సాత్వికుడు**

**సాత్వికత:**

దేవుతో మనం కలిసి ఉండలేనిది దేవునిలో మనం ఎన్నడు చూడనిది పూర్తిగా ఆయనను గుర్తుపట్టక ఉండేవారం. అప్పటి మత నాయకులవలె, ప్రజలవలె బెత్లేహేము పశువుల పాకలో చూసేవారం కాము కాబట్టి మనం ఆయన దగ్గరకు రాలేము, పోలేము కనుక దేవుడే మన యొద్దకు వచ్చాడు.

**దేవుడు సాత్వికుడు** -

కేవలం పరిస్థితుల్లోనే కాదు, ఉద్దేశంలో కూడా - సేవ చేయుటకు వచ్చాడు. సేవ చేయించుకోవడానికి కాదు, ఆయన మనలను ప్రేమిస్తున్నాడు కనుక ఆయన మనకు అట్టి ప్రేమను ఇవ్వడానికి వచ్చాడు.

నీవు ప్రేమించిన వారికోసం నీవేమి ఇవ్వగలవు? శత్రువుల సంగతి ఏమిటి? మనం ఆయన కోసం చూడని చోట ఉంటాడు. ఆయన మనలను వెదకుతూ మన యొద్దకు వస్తాడు కాని మనం ఆయన యొద్దకు వెళ్లలేము.

**మలుపు:**

క్రిస్మస్ యేసును గురించి ఏమి బోధిస్తుందో, బయలుపరుస్తుందో ప్రజలను డుగుము (కొన్ని జవాబులు అందరికి వినిపించేలా వినుటకు అందరు మనసులో చెప్పుకునేలా).

**2. యేసును గురించి క్రిస్మస్ మనకు ఏం బోధిస్తుంది**

**ఎ. తనకంటె ముందు మనలను ఉంచుతాడు. మనకోసమే ఆయన చేసాడు!!**

ఆయన మీద శ్రద్ధ చూపేవా

ఆయన మనలను గురించి శ్రద్ధ తీసుకోడు అని, మనలను పట్టించుకోవడం లేదని, శ్రమ పడడం తప్ప చేసేదేమి లేదనుకుంటాము.

పశువుల తొట్టి, సిలువ ఇలాంటి ఆలోచనలు తప్పని నిరూపిస్తాయి.

**బి. ఇది ఎంతో ఖరీదైనది**

క్రిస్మస్ ఎంతో ఖరీదైనది

ఒక కన్యక గర్భంలో ప్రవేశించుటకు యేసు పరలోకాన్ని, మహిమను విడిచి పెట్టుటకు సంకోచనలేదు, ఆయన తిరిగి వచ్చే ముందు ఏం జరుగబోతుందో తెలుసుకున్నాక కూడా త్రిత్వములో రెండవ వ్యక్తి, నిత్యత్వం కోసం తన స్వభావానికి మానవ స్వభావాన్ని కలుపు కున్నాడు.

**ఫిలి 2:6-7 - ఆయన దేవుని స్వరూపము కలిగినవాడై యుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని ఎంచుకొన లేదు గాని మనుష్యుల పోలికలో పుట్టి, దాసుని స్వరూపము ధరించుకొని, తన్ను తాను రిక్తునిగా చేసికొనెను.**

స్వచ్ఛందంగా తనకు తానే రిక్తునిగా చేసుకున్నాడు.

దేవుని కుమారుడు ఈ విధంగా చేయుట చూసినప్పుడు దేవ దూతలు ఏ విధంగా భావించారు?

మనం అందుకు అర్హులమని భావించారా?

విశ్వంలో భూమి ఒక దూలము

ప్రజలు తిరుగుబాటు చేయువారు, పాపంలో నిండిన వారు అపవిత్రులు, అనర్హులు (దేవునిప్రేమలో తప్ప)

**క్రిస్మస్ యేసుకు ఎంత ఖరీదు చేసింది?**

**దేవుని నుండి రిక్తునిగా మారడం – ఇంతకు మించిన ఖరీదు లేదు.** ఒక దేశానికి అధ్యక్షునిగా పనిచేసిన తరువాత వీధులు ఊడ్చేవానిగా మారితే, కేవలం నిన్ను ద్వేషించు వానికి సహాయపడుటకు. నీవు అలాగు చేస్తావా? యేసు దేవునిగా ఉన్నవాడు మానవునిగా మారాడు. అది ఎంతో నష్టము.

**ముగింపు**

క్రిస్మస్ యేసుకు అంత ఖరీదు చేస్తే, ఆయనను విడిచిపెట్టడం ఎంత అవమానకరమో!

ఆయనలో ఆరాధించి, సేవించకపోతే ఎంత సిగ్గుకరవో – ప్రార్థించుదాం...

## సంఘము

# 12. సంఘము యొక్క ఉద్దేశము - విధి

## అ.కా. 2:41-42 హెబ్రీ 10:25

**ముఖ్య తలంపు:** సంఘం అంటె ఏమిటో, ఏమి చేస్తుందో నేటి జీవితానికి ఏవిధంగా అన్వాయించుకోవాలో అర్థం చేసికొనుట

**పరిచయం:**

**విశధీకరణ:** నీవు నిమగ్నమై వున్న సంఘం గురించి చెప్పుము. నీకు సంఘం ఏ విధంగా సహాయపడిందో, ఏ మంచిని నీ పట్ల సంఘం చేసిందో వివరించుము.

**1. సంఘం యొక్క స్వభావం**

సంఘం: ఎక్లేషియా, సభ, సమాజం, "గ్రీకు భాషలో పిలువబడిన వారి గుంపు" అని అర్థం.

**మలుపు** - బైబిలులో సంఘం అనే మాటను రెండు అర్థాలు వాడతారు.

**ఎ. సార్వత్రిక సంఘం**

**రక్షణ ద్వారా చేరినవారు** - క్రీస్తు సిలువ నుండి ఆయన రాకడ వరకు చేరిన విశ్వాసుల గుంపు. (అ.కా. 2:47).

**క్రీస్తు శరీరము** - క్రీస్తు సంఘానికి శిరస్సు, సంఘం ఆయన శరీరము (ఎఫెసీ 5:23 కొలొ 1:18)

మలుపు:

సంఘం అనే మాట బైబిలులో స్థానిక విశ్వాసుల గుంపును పేర్కొనుటకు కూడా వాడతారు.

**బి: స్థానిక సంఘము**

సభ్యుల ద్వారా స్థానిక సంఘంలో చేరిన విశ్వాసులు (బాప్తీస్మము). మనం వెళ్ళే మందిరము సంఘం కాదు, మనమే సంఘము (మత్త 18:20) కాపరిక్రింద వున్న మంద - యేసు అసలైన కాపరి పాస్టర్ స్థానిక యేసు ప్రతినిధి - ప్రదాన కాపరియైన యేసు క్రింద పనిచేసే చిన్న కాపరి.

**2. సంఘం యొక్క పుట్టుక**

పరిశుద్ధాత్మ రాకతో పెంచుకొస్తున్నాడు. సంఘం ఆరంభమైంది (ఆ.కా 2) యెషయా 14:16, 20 – సంఘం స్థాపించబడినపుడు పెంతుకొస్తునందు పరిశుద్ధాత్మతోడు దిగివచ్చాడు. రక్షింపబడినప్పుడు పరిశుద్ధాత్మడు విశ్వాసి హృదయములో నివాసం చేయుటకు వస్తాడు.

సంఘంలో పరిశుద్ధాత్ముడు

విశ్వాసులను ఆరాధనలో నడిపిస్తాడు – ఎఫెసీ 2:18.

ప్రార్థనలో విశ్వాసులను ప్రేరేపిస్తాడు – రోమా 8:26–27.

విశ్వాసులను పరిచర్యకు నడిపిస్తాడు – ఆ.కా. 13:2 16:6–2.

సంఘ నాయకులను లేపుటకు – ఆ.కా 20:28.

సంఘానికి ఆధ్యాత్మిక మేళ్ళను అనుగ్రహిస్తాడు– ఎఫెసీ 4:11.

సర్వసత్యంలోనికి నడిపిస్తాడు – యోహాను 16:13,


ప్రకటించేటప్పుడు సామర్థ్యాన్నిస్తాడు– 1థెస్స 1:5

**3. సంఘం యొక్క ఉద్దేశము**

సంఘం యొక్క ఉద్దేశాలు ఏమిటి?

సంఘం యొక్క పని ఏమిటి?

దేవుడు సంఘం నుండి ఏమి ఆశిస్తున్నాడు?




లక్ష్యం ఏమిటో తెలియకపోతే లక్ష్యాన్ని ఛేదించలేదు

**ఎ) అంతర్గతమైన**

**ఆ.కా. 2:41–42 చదవండి**

**1. బోధించుట** – (దేవుని నుండి మానవునికి) (యేసుచే ఆజ్ఞాపించబడెను) మత్త 28:19–20 (ఈ వచనాలను వివరించి చెప్పుము) దేవుని వాక్యం ఎరుగక హవ్వ శోధింపబడెను. దేవుని వాక్యం చే యేసు శోధనను జయించెను.

**ఎఫెసీ 4:11-12** ( ఈ వచనాలను వివరించి చెప్పుము) అందరికి శిక్షణ అవసరము – సైనికులకు, వ్యవసాదారులకు డాక్టర్లకు మున్నగునవి.

మోషే 40 ఏండ్లు ఎడారిలో నేర్చుకొనెను. పౌలు 40 ఏండ్లు ఎడారిలో యేసు శిష్యులను బయటికి పంపించక ముందు వారికి బోధించెను.

**2. ఆరాధన** (మనిషి నుండి దేవునికి) దేవుని స్తుతించే స్తుతి చెల్లించే వైఖరి, కృతజ్ఞత పూర్వక హృదయము. కృతజ్ఞతా స్తుతులు – ఆయన మనకేమి చేశాడో దానిని బట్టి కృతజ్ఞతలు చెల్లిస్తున్నాం.

ఆరాధన: ఆయన ఏమైయున్నాడో దానిని బట్టి.

**3. సహవాసము** – (మనిషి నుండి మనిషికి)

**హెబ్రీ 10:25 చదవండి** – ఈ వచనాలను వివరించి చెప్పుము)

యేసుకు శిష్యుల సహవాసం అవసరం ఉండెను.

**విశదీకరణ:** కలిసి ఎదిగే చెట్లు దృఢంగా ఉండి ఎలాంటి తుఫాను తాకిడికైన ఎదర్కొనగలవు. ఎందుకంటె వాటి వేర్లు ఒకదాని కొకటి అల్లుకొని మద్దతుగా ఉంటాయి.

**బి) ఇతరులకు – (బాహ్యంగా)**

**సౌవార్తీకరణ** – యేసులో రక్షణలోకి ఇతరులను తెచ్చుటకు సాక్ష్యము చెప్పాలి.

**మత్తయి 28:19-20 ఆ.కా. 1:8 చదవండి** – (ఈ వచనాలను యేసును గురించి వివరించుటకు వివరించుము)

**4. సంఘ అధికారులు**

**పెద్దలు** – ఆధ్యాత్మిక నాయకులు (పురుషులు) కాపరి, సేవకుడు, పెద్ద, బిషప్ అందరం ఒక్కటే చేయుటకు వీలుకల్పిస్తూ సహాయపడేలాగున.

**పరిచారిణిలు** – స్త్రీల మధ్య పరిచర్యకు సహాయకులు

**5. సంఘం యొక్క వ్యవస్థ**

సంస్థకాదు, జీవి – అయినా దానికోరూపం, ప్రణాళిక కావాలి.

**సంఘం ప్రభుత్వ విధానాలు:**

**1) పదవీ క్రమం ప్రభుత్వం** – ఒక వ్యక్తి (బిషప్) సంఘం మీద సంపూర్ణ అధికారాన్ని కలిగి ఉంటాడు. ఎపిస్కోపల్, రోమన్ కాథోలిక్, మెథడిస్ట్, ఇస్టరన్ ఆర్థోడాక్స్

**2) ప్రాతినిధ్య ప్రభుత్వ విధానము** – సంఘం మీద ప్రభుత్వం చేయుటకు నియమించబడిన ప్రతినిధులు. ప్రెస్‌బిటరియన్, రిఫార్మ్, యునైటెడ్ చర్చ్ ఆఫ్ గాడ్.

**3) సభా నిర్దేశిత ప్రభుత్వము** – సంఘంలో ప్రతివ్యక్తి అధికారం కలిగి ఉండుట. అందరు కలిసి అంతిమ నిర్ణయం చేస్తారు.

బాప్టిస్టులు, శిష్యులు, కాంగ్రిగేషన్ (పేతురు 2:5, 9 చదవండి) ప్రతి విశ్వాసి ఒక యాజకుడు, దేవుని దృష్టిలో సమానులు.

**కాపరి పాత్ర**

**కుటుంబానికి తండ్రివలె** – సంఘం ఒక కుటుంబం. కాపరి ఒక తండ్రి లాంటివాడు (1తిమో 3:4–5) ఆఖరు అధికారం, బాధ్యత, దేవునికి లెక్క అప్పగించుకోవాలి.

అన్ని పనులను చేయడానికి పర్యవేక్షిస్తాడు.

అన్ని సవ్యంగా జరిగేలా చూస్తాడు.

**గొఱ్ఱెలకు కాపరివలె** – ప్రధాన గొఱ్ఱెల కాపరి నిమిత్తం గొఱ్ఱెలకు ఏది శ్రేష్ఠమో దానిని చేయుటకు బాధ్యులు.

**1 పేతురు 5:1–3 చదవండి**

నడిపించుటకు, పోషించుటకు అన్ని రంగాలలో క్షేమాభివృద్ధి పొందేలా శ్రద్ధ చూపడం. తన లాభంకోసం వాడుకోకుండా, మోసం చేయకుండా ఉండాలి.

**విశ్వాసులకు యేసువలె** – యేసు నీ పట్ల ఏవిధంగా వ్యవహరిస్తున్నాడో ఆ విధంగా వ్యవహరించుట. ప్రేమ, సహనం, దృఢత్వం, యేసుమన మాదిరి మరియు ఇతరులకు మాదరి.

**6. సంఘ సంస్కారాలు**

**ఎ) బాప్తీస్మము** – జీవితకాలంలో ఒకే ఒక్కసారి జరిగేది

**ప్రాముఖ్యత:**

అంతరంగ శుద్ధత, (యేసులో) మెరుగుగా వున్నాడనడానికి బాహ్య సాక్ష్యము.
రక్షణకు దీనికి సంబంధం లేదు, రెండవ దీవెన, మరింత ఆధ్యాత్మికంగా మారుట
బాప్తిస్మము కేవలం విశ్వాసులకు మాత్రమే. యేసుకు జీవితాన్ని అంకితం చేసుకున్నానని బహిరంగ సాక్ష్యము. యోహాను, యేసు శిష్యులు విశ్వాసులకు

బాప్తిస్మమిచ్చారు (యోహా 1:33 3:28 మత్త 3:13-17) విశ్వాసులైన వారికే బాప్తిస్మమివ్వాలని యేసు మనకు చెబుతున్నాడు (మత్త 28:16-20) ఆరంభ సంఘంలో ఒక వ్యక్తి క్రైస్తవుడైతే అతనికి ఆ యింటి వారు సమాధికార్యక్రమాలను నిర్వహించి అతనితో అసలు ఎన్నడు మాట్లాడేవారు కాదు. యేసు కొరకు నిలువ బడ్డానని బహిరంగంగా చెప్పే కార్యక్రమం బాప్తిస్మము.

**ముంచడం ద్వారా బాప్తీస్మము**

"బాప్టిజో" అనే గ్రీకు మాటకు అర్థం – "నీళ్లలో ముంచడం" నూతన నిబంధన బాప్తీస్మం ముంచడం ద్వారానే. మార్కు 1:10 యోహాను 3:23 అ.కా 8:38 ఆయనతో కలిసి నూతన జీవితాన్ని జీవించుటకు. ఆయనతో కలిసి చనిపోవుట, తిరిగి లేచుటకు సాదృశ్యము (రోమా 6:1-4 కొలొ 2:10-12) నీటిలో మునిగినప్పుడు చనిపోవుటకు సాదృశ్యము పైకి లేచినప్పుడు క్రీస్తులో నూతన జీవితంలో తిరిగి వచ్చును.

**బి. ప్రభువు బల్ల – కూడుకున్న ప్రతి సారి చేయవలసింది**

**ప్రాధాన్యత**

మన రక్షణార్థం నలుగగొట్టబడిన యేసు శరీరాన్ని, కార్చబడిన ఆయన రక్తాన్ని జ్ఞాపకం చేసుకొనుట, రొట్టె, ద్రాక్షారసాన్ని ఏ విధంగా భక్తిపూర్వకంగా స్వీకరిస్తామో రక్షణను కూడా అలాగే స్వీకరించాలి. రుసుము మరొకరు చెల్లించారు కాని మనం స్వీకరించాలి. రొట్టెలో, ద్రాక్షారసంలో మార్పేమి ఉండదు. ప్రత్యేకమైన కృప పొందము. ఎవరైనా దీనిని చేయవచ్చును – కుటుంబంలో స్నేహితులతో, సంఘంలో.

**6. సంఘం యొక్క భవిష్యత్**

యేసు తిరిగివస్తాడు, సంఘం ఎత్తబడుతుంది, మహాశ్రమలలో పాత నిబంధన చెదిరిపోవుట ముగుస్తుంది.

**ముగింపు**

**విశదీకరణ:** యేసులో ఎదుగుటకు, రక్షణ కోసం

వీటి యొద్దకు వచ్చేలా ప్రజలకు సహాయపడే సంఘాన్ని గురించిన కథను చెప్పుము.

## కృప సందేశము

# 13. దేవుని కృప

## (లూకా 7:11-17 మార్కు 12:41-44)

**ముఖ్య తలంపు:** దేవుని కృప గొప్ప తనాన్ని నొక్కిచెప్పుట మరియు ఆయనకృపకై దేవునికి కృతజ్ఞతలు తెలిపేలా మనలను ప్రేరేపించుట, దానిని మన జీవితంతో అనుసరించుట.

**పరిచయం**

**విశదీకరణ** – ఎవరి ఆఫీసుకైనా వెళ్ళితే పెద్ద పెద్ద వారితో వారు కరచాలనం చేస్తున్నప్పుడు దిగిన ఫోటోలను వారి గోడలకు వ్రేలాడ దీయడాన్ని చూస్తాము.కవేళ యేసు ఆఫీసుకు వెళ్ళితే ఎవరి ఫోటో గోడలకు ఉంటుంది? నేను అనుకుంటుంటాను. మిగతా వారితో పాటు పేర్లు పేర్కొనని ఇద్దరు విధవంళ్లవి కూడా ఉంటాయి.

**విధవరాలు** ఒంటరిది, ఆర్థికంగా క్లిష్ట పరిస్థితులు, ముసలితనం, అద్భుతాలు కాదు. విదవరాలి .... అంటేనే భయకంపితులౌతారు మహిళలు – విధవరాలి తనం కఠినమైన జీవితం

**యేసు కాలంలో:** ఇంకా ఘోరం, ప్రభుత్వ సహాయం ఉండేదికాదు.

పురుషుల మీద ఆధారపడి ఉండాలంటే, వేరే మార్గం లేదు. అడుక్కొని తినడం లేదా వ్యభిచారం, ఒకరోజున ఒక కొద్ది రోజుల క్రితం విధవరాలుగా మారిన ఒక మహిళ యొద్దకు యేసు వెళ్లెను

**1. దేవుని కృపను స్వీకరించడం** – చనిపోయిన కుమారునితో విధవరాలు

**లూకా 7:11 చదవండి –**

కనాను మార్గంలో యేసు తన శిష్యులతో వెళ్లుచుండెను.

సమాధి ఊరేగింపు: కూలికి వచ్చిన ఏడ్చువారు ముందు వరుసలో,

ఇంతకు ముందే చనిపోయిన వారు – తండ్రి, ఇతర పిల్లలు, భర్త, కుటుంబంలో మన వారందరు ఇప్పుడు చనిపోయినవాడు – కుమారుడు, సహచరుడు,

సహాయకుడు.

భవిష్యత్ - దయదలచి ఎవరైనా ఆదుకుంటే తప్ప కరువుతో క్షుద్బాధతో మరణించాల్సిందే బ్రతికేందుకు కారణం లేదు - ఆమెను చూసి జాలిపడ్డాడు యేసు, మీకు కూడ జాలేస్తుంది కదా!

**లూకా 7:13 చదవండి** - ఆమెకు చెప్పడం అంటే ఎగతాళి చేయడమే. మాట్లాడేందుకు సహేతుకమైతే తప్ప అసలు మాట్లాడ కూడదు.

**లూకా 7:14 చదవండి** - ఆచార ప్రకారం అపవిత్రురాలు దేవాలయానికి వెళ్ల లేదు, సమాజ మందిరానికి వెళ్లలేరు.

ఎందుకు ముట్టుకోవాలి? అద్భుతాలు చేయుటకు ముట్టుకోవలసిన అవసరం లేదు.

దయచూపించాలి, ఆమె పోగొట్టుకున్న కుమారుని బట్టి సానుభూతి చూపాలి.

**లూకా 7:14 చదవండి** - యేసుకు పిచ్చిపట్టిందా? అనుకున్నారు ప్రజలు

1. సమాధి ఊరేగింపును అపాడు
2. శవపేటికను తాకాడు
3. ఏడ్వ వద్దని తల్లితో అన్నాడు
4. **చనిపోయిన వానితో లేచి నడువమన్నాడు**

**లూకా 7:15 చదవండి** - ఆ బాలుడు శవపేటిక నుండి లేచి కూర్చున్నప్పుడు ప్రజలు ఆశ్చర్యపడ్డారు

నీవు ఆ చోట ఉంటే నీ వేమనుకునే వాడివి?

యేసుకు అతడు ఎందుకు లేచాడు? ఆ స్త్రీ గొప్పతనానికి స్పందననా? ఆమెకు అసలు త్యాగమే లేదు, ఏమి తెలియదు ఆమెకు పాపం.

చుట్టూవున్న వారి మెప్పుకోసమా? అక్కడ ఎక్కువ మంది లేరు.

కారణం ఏమిటంటే ఆమె పరిస్థితికి జాలిపడ్డాడు. ఆమె ఆయన సహాయం పొందుటకు అర్హురాలు కాదు, కృపావరం. ఆయన ఆమె లోటును నష్టాన్ని పూడ్చి భవిష్యతును జీవితాన్ని ఇచ్చాడు.

**కృప - అనర్హుడికి చేసే సహాయం**

**విశదీకరణ** – ఒకవేళ ఒకడు నీ బిడ్డను క్రూరంగా చంపేశాడనుకొనుము, అతని క్షమించి నీ ఇంట్లో నీతో పాటు ఉండుటకు తీసుకొని వస్తే – అదే కృప!

**లూకా 7:16–17 చదువుము** – కృప – రక్షణ కొరకు కృపదేవుని తీసుకొని వచ్చింది. దోషభావం, తీర్పు, భయాన్ని కాక ప్రేమను, కృపను, దయను పెంచాలి.

**ఎఫెసీ 2:4–9 రోమా 3:23–24 తీతు 3:5 చదవండి.**

**2. దేవుని కృపకు స్పందించడం** – 2 నాణెములు గల స్త్రీ కానుకల పెట్టెలో కానుకలు వేయుచుండగా యేసు గమనిస్తూ ఉండెను

**మార్కు 12:41** – ఆరాధిస్తూ ఉండగా దేవుడు మనలను గమనిస్తూ ఉంటాడు. పాటలు పాడడం, ప్రార్థించడం, ఇచ్చుట

**మత్తయి 6:211** – నీ ధన మొక్కటే కాదు నీ హృదయం కూడా ఇవ్వాలి. అధికంగా ఇచ్చేవారు – బూరలు ఊదుతూ, శబ్ధం వినబడేలా నాణాలను పెట్టెలో వేస్తారు.

**మార్కు 12:42** – అతి చిన్న బహుమానం – లెక్కించలేనంత చిన్నది – ఆమె ఇచ్చిన దానిని బట్టి యేసు ఉత్తేజితుడయ్యాడు.

**మార్కు 12:43–44** – అతడు తక్కువ ఇవ్వలేదు (అనుమతి లేదు), అంతకంటె ఎక్కువ ఇవ్వలేదు(లేవు) ఎంత డబ్బు ఉన్నది ముఖ్యం కాదు యేసుకు నీవు ఎంత ఇచ్చావన్నది ముఖ్యము కాదు, ఎంత ఉంచుకున్నావన్నది ముఖ్యం. యేసుకు హృదయవైఖరి ముఖ్యం.

సమయం, తలాంతులు, ధనం వీటికి అన్యాయము.

**మార్కు 12:38** – బానిసలకోసం కానుకల సేకరణ – మోసపరచబడిన, మోసానికి గురైన విదవరాళ్లు, అదునుగా చూసుకున్నవారు.

**ఆమె ఎందుకు ఇచ్చింది?**

దేవాలయానికి ఎలాగు ఉపయోగపడదు. ఒక క్రొవ్వత్తిని కొనడానికి కూడా పనికిరాదు ఆమె ఇచ్చిన కానుక. ఆమె ఇచ్చిన కానుక దేవునికి కావాలా? ఆమెకు ఆ నాణెము ఎంతో అవసరం, జీవనానికి – ఇతరులకు చూపించుకొనుటకు కాదు – అధికంగా ఇచ్చేవారు ఆమె చుట్టూ ఉండి భయపడ్డారు, తానిచ్చే కానుక ఎంతో అల్పమైనదని భావించినది, విలువైనది కాదని తలంచింది –

దేవాలయములో, చర్చ్‌కో ఇచ్చినట్లుగా భావించక దేవునికి ఇచ్చినట్లే ఇచ్చింది. దేవునికి ప్రేమను, ప్రసంశను చూపించుటకు.

**ఆమె దేవునికి కృతజ్ఞతలు ఎందుకు చెల్లించాలి?**

విధవరాలు – కఠినమైన జీవితం

పేదది – చేతిలో చిల్లిగవ్వ లేదు.

భవిష్యత్ – ఇంటికెళ్ళి క్షామముతో చనిపోవాలి.

**దేవునికి ఇచ్చుటకు ఆమెను పురికొల్పిన దేమిటి?**

దేవునిపట్ల ప్రేమను వ్యక్తం చేయుటకు వచ్చినది.

దేవుడు ఆమెపట్ల చూపిన ప్రేమకు స్పందనగా ఆమె కానుక ఇచ్చింది.

– భయం, దోషం, లంచం కాదు, ఆమె జీవితంలో దేవుని కృపకు స్పందనగా ఇచ్చింది. దేవుడు ఆమెకు ఇచ్చిన దానికి స్పందనగా ఇచ్చింది.

**ఆమె జీవితంలో దేవుని కృపకు నిదర్శన మేమి?**

బాహ్య పరిస్థితులు కావు గాని అంతటిలో సంతృప్తి, సమాధానం, ఆనందం

**నీ జీవితంలో దేవుని కృపను ఎక్కడ చూసావు?**

**బాహ్యంగా** – చనిపోయి తిరిగి బ్రతికిన విధవరాలివలె.

**అంతరంగంలో** – యెరుషలేములో పేద విధవరాలు.

**2 కొరింథీ 12:9 చదవండి.**

**ముగింపు:** దేవుని కృపకు అంతం లేదు.

**విశదీకరణ** – సముద్రంలో వున్న చిన్న చేపను గురించి ఆలోచించుము. నీటిని వాడుకోవడం ఇష్టం లేక ఒక్క నీటి బొట్టును కూడా త్రాగడానికి భయపడింది, సముద్రపు నీటిని త్రాగితే నీరు తగ్గిపోదు

**విశదీకరణ** – నీ జీవితంలో గాని  కుటుంబంలో మరెవరి జీవితంలో గాని దేవుని కృపను గురించినఉదాహరణలిమ్ము.

## దోషము, అవమానం నుండి ఘనతకు

# 14. యేసు అవసరమున్న ప్రజలను పునరుద్ధరిస్తాడు

## (మత్తయి 15:21-28 లూకా 5:12-14 మార్కు 5:25-35)

**ముఖ్య తలంపు** : యేసు అందరిని గౌరవిస్తాడని, ఆయన నుండి మన మందరం అంగీకరించాలని తెలుసుకొనుట.

**పరిచయము**

ఈ లోకంలో అనేకులు దోషం, భయం, తిరస్కరణను ఒంటరితనంలో నలిగిపోయి ఉన్నారు.

**శుద్ధీకరణ** అలాంటి వ్యక్తిని గురించి నీవు చెప్పుము. అతనికి సహాయపడుటకు మనమేమి చేయలేము గాని యేసు చేయగలడు.

**1. అపవిత్రమైన స్త్రీ స్వస్థపరచబడెను.**

**మత్తయి 15:21-28 చదవండి**

యూదురాలు కాదు కనానీయురాలు (యూదులచే తిరస్కారానికి గురైనది) స్త్రీ – పురుషులకన్న లోకువ. కూతురుకు దయ్యం పట్టింది – యేసు పట్టించుకోలేదు, శిష్యులు తిరస్కరించారు.

**ఆ స్త్రీ విశ్వాసము** – యేసు వద్దకు వచ్చింది, సహాయాన్ని కోరింది "ప్రభువా దావీదుకుమారుడా" అని సంబోధించింది. కనికరించమని అడిగింది – దానికి తాను అర్హురాలను కాదని తెలిసి మెస్సీయాగా చూచింది – రక్షణ ప్రణాళిక, ఆయన సిలువ మీద మన అవమానాన్ని భరించాడు – ఆయన ఘనతను మనకిస్తాడు.

శిష్యులు ఆమెను తిరిగి పంపి యేసు నొద్దకు వచ్చేందుకు పట్టుపట్టింది.

**యేసుచే ఇవ్వబడిన గౌరవం**

అమ్మా – గౌరవం "గొప్ప విశ్వాసం" – అందరి ఎదుట నొక్కి చెప్పాడు. ఆమె విన్నపాన్ని మన్నించి కుమార్తెను స్వస్థ పరిచాడు – శ్రమ, అవమానం తొలిగిపోయాయి.

**నేడు మనం నేర్చుకోవలసిన పాఠం**

నీ అవమానాన్ని యేసు నొద్దకు తీసికని పొమ్ము. ఇతరులు ఏమన్నాసరే యేసు వైపు మరలుము. ఆయన యందు నమ్మక ముంచుము ఆయన జీవానివ్వడం లేదని అనిపించినసరే గోజాడాలి.

**11. కుష్టు వ్యాధిగలవారు బాగుపడ్డారు.**

**(లూకా 5:12–14) చదవండి.**

**అవమానం**

కుష్ఠు వ్యాధి – తిరస్కారం, పేరుగా ఉండడం, భయంకరమైన వ్యాధి, మరణం. కుష్ఠువ్యాధి గలవాని దగ్గరకు ఏ ఒక్కరు రాలేదు అంటూ వున్నది, స్వంత కుటుంబీకులే తిరస్కరిస్తారు.

**ఆ వ్యక్తి విశ్వాసము** – యేసు యొదట సాష్టాంగపడ్డాడు, కనికరం కోసం ప్రాధేయపడ్డాడు, స్వస్థత పొందాడు, యేసు వారిని అద్భుతంగా శుద్దులను చేసాడని వివరించారు.

**యేసుచే ఇవ్వబడిన గౌరవం**

యేసు ఆ వ్యక్తిని తాకాడు – ఇంతకు ముందెవ్వరు కుష్ఠు వ్యాధి గలవానిని తాకలేదు. యేసు ఆ వ్యక్తితో మాట్లాడాడు – ప్రతి ఒక్కరు నిర్లక్ష్యం చేశారు, తిరస్కరించారు, యేసు ఆవ్యక్తిని శుద్ధునిగా చేసాడు అవమానం, దోషం పోయింది. యాజకునికి చూపించాడు, అధికారికంగా శుద్ధుడైయ్యాడు. యూదా మతంలోకి వచ్చాడు, కుటుంబంతో కలుసుకున్నాడు.

**నేడు మనం నేర్చుకోవలసిన పాఠం**

తమకు తాము తగ్గించుకున్న వారిని యేసు తన హస్తము చాపి ముట్టుకుంటాడు – ఆయన నీ ప్రాణాన్ని ఖచ్చితంగా శుద్ధి చేస్తాడు (నీ దేహాన్ని కూడా).

**3. రక్తస్రావం గల స్త్రీ స్వస్థత నొందింది**

**– మార్కు 5:25–35 చదవండి**

**స్త్రీ అవమానం**

స్త్రీ – పురుషునికంటె తక్కువ, ఆమె పురుషులతో మాట్లాడకూడదు, బహిరంగ ప్రదేశాలలో తిరుగకూడదు.

రక్తస్రావము – అపవిత్రత, దేవాలయంలో ప్రవేశం నిషిద్ధం, ఇతరులను తాక కూడదు – 12 ఏండ్లు – చాలా కాలంగా దేవాలయంలో ప్రవేశం లేదు, ఎవరిని ముట్ట లేదు. బాధతో, తిరస్కారంతో, ఒంటరితనంతో బాధ పడింది – డాక్టర్లు ఏమి చేయలేక పోయారు – నిరీక్షణ లేదు, పేదరికం, డబ్బులేదు, వనరులు లేవు

**ఆ స్త్రీ విశ్వాసము** – యేసు నొద్దకు వచ్చింది, సహాయాన్ని కోరింది, విశ్వాసంతో ఆయన చెంగును ముట్టింది – ఆయన తనను స్వస్థపరచునని నమ్మింది.

**గౌరవం 1** – యేసు ఇచ్చాడు – వెంటనే రక్తస్రావం ఆగిపోయింది – అవమానం తొలగిపోయింది.

**గౌరవం 2** – యేసు ఇచ్చాడు – ముఖ్యమైన రబ్బూని, బహిరంగంగా ఆమెతో మాట్లాడాడు. భయపవద్దని ముందుకు రమ్మన్నాడు. ఆయన ప్రేమను అంగీకరించమన్నాడు. బహిరంగంగా పునరుద్ధరించాడు. ఆయన చూపిన శ్రద్ధను బట్టి గౌరవించబడింది. అందరి ఎదుట పునరుద్ధరించబడింది.

**నేడు మనం నేర్చుకొనవలసిన పాఠం** – యేసు సహాయాన్ని వెదకుము. ఏ అవసరమున్నా నమ్ము, ఆయన యందు విశ్వాసముంచుము. ఆయన ప్రేమను అంగీకరించుము, పునరుద్ధరణ.

**ముగింపు:**

తిరస్కరించబడ్డావా? ఒంటరి తన్నాన్ని అనుభవిస్తున్నావా? వ్యాధి బాధలతో ఉన్నావా? మహిళవా? తక్కువ కులంలో పుట్టావా? దయ్యం పట్టి పీడింపబడుచున్నారా? నీ అవమానమును, దోషమును ఇప్పుడు యేసునొద్దకు తీసుకొని రమ్ము, ఆయన గౌరవిస్తాడు, పునరుద్ధరిస్తాడు.

## శిష్యత్వము సందేశము

# 15. యేసును వెంబడించుట తీవ్రమైన వ్యాపారం

## (లూకా 9:57-62)

**ముఖ్య తలంపు: తెలుసుకొనుము** - జీవితంలో అన్ని రంగాలలో సంపూర్ణతతో, పూర్తిగా ఆయనకే అంకితం కావాలని యేసు కోరుతున్నాడు.

**చేయుము** - బేషరతుగా ప్రతి ఒక్కరు యేసును వెంబడించాలనే నిర్ణయం విషయంలో సంపూర్ణులుగా నూటికి నూరు శాతం అంకితమై ఉండాలి.

**పరిచయం**

రక్షణ ఉచితం, తేలికైనది - దేవునిలో యేసునందు విశ్వాసముంచాలి, అలాగే ఆయన సిలువ మీద చేసిన కార్యమును విశ్వాసముంచాలి. తరువాతి ప్రశ్న, మన జీవితాన్ని ఏ విధంగా జీవిస్తున్నాము? ఎవరికోసం మనం జీవిస్తున్నాము? మనకోసమా? లేదా యేసుకోసమా? యేసు కోసం జీవించాలి అంటే శిష్యులముగా ఖరీదైనది - అనగా అన్ని విషయాలలో యేసుకు ప్రథమ స్థానం ఇవ్వాలి.

**మలుపు**

ముగ్గురు వ్యక్తులు ఏవిధంగా తీర్మానం చేసుకొని స్పందించాలో బైబిలు చెబుతుంది.

**1. ఆవేశపూరిత నిర్ణయం యొక్క అపాయం - లూకా 9:57-58**

**ఎ. స్త్రీ ఎంపిక - లూకా 9:57** తమాషాకోసం, ఉత్తేజం కోసం యేసును వెంబడించాలనుకున్నాడు.

**బి. రక్షకుని సవాలు - లూకా 9:58** - యేసును వెంబడించుట ఎంత ఖరీదుతో కూడినదో యేసు ఆ వ్యక్తికి చూపించాడు (ఈ ఖరీదును గురించి, దాని అర్థాన్ని గురించి మాట్లాడుము)

**విశదీకరణ**

యేసును వెంబడించిన ఒక వ్యక్తి గురించి దాని ఖరీదును గురించి ఉదాహరణ ఇమ్ము.

**మలుపు**

యేసును వెంబడించుట ఎంత ఖరీదుతో కూడుకొని యున్నదో తెలుసుకున్నాక ఆయనలో ఉండకుండా వెళ్లిపోయాడు ఆ యువకుడు. మూల్యం చెల్లించుటకు అతనికి ఇష్టము లేక పోయెను.

**2. ఉదాసీనత నిర్ణయం యొక్క అపాయము - లూకా 9:59-60**

**ఎ) కుమారుని విన్నపము** - లుకా 9:59 - యేసును వెంబడించుటకు ఇష్టమే గాని ఇప్పుడే కాదు, వాయిదా వేయడం.

**బి) రక్షకుని స్పందన** - లూకా 9:60 - యేసును వెంబడించుటకు సమస్తాన్ని త్యజించుటకు ఇష్టపడాలి. (అంటె ఏమిటో వివరించుము)

**విశదీకరణ** - యేసును వెంబడించుటకు సమస్తాన్ని త్యజించిన ఒకరి ఉదాహరణను ఇమ్ము (ఇస్సాకును అర్పించుటకు సిద్ధపడిన అబ్రాహాము ఉదాహరణ - ఆది 22).

**మలుపు**

- ఈ వ్యక్తి కూడా అక్కడి నుండి వెళ్లిపోయాడు

**1. స్వచ్ఛందంగా ముందుకు వచ్చాడు** గాని ఆవేశపూపరితంగా నిర్ణయం చేసాడు. ఖరీదును లెక్కలోకి తీసుకోలేదు.

**2. ఉదాసీనంగా నిర్ణయం తీసుకున్నాడు** గాని సంపూర్ణంగా సమర్పించుకోలేదు.

**3. ఒక షరతుతో యేసును వెంబడించుటకు ఒప్పుకున్నాడు.**

**3) నాన్చుడు దోరణి అపాయకరము (లూకా 9:61-62)**

**ఎ) తలిదండ్రుల నిర్బంధం - లూకా 9:61**- ఎలాంటి నిర్ణయం చేయలేక పోయాడు, దాని గురించి చర్చించేందుకు కూడా జంకుతున్నాడు.

**బి) ప్రాధాన్యతల ఉద్దేశము - లూకా 9:62** - యేసుకు ఏక దృష్టి కల్గి, సంపూర్ణంగా సమర్పించుకోవాలి.

విశధీకరణ: స్వాధీన పరచుకొనుటకు కార్టేజ్ మెక్సికోకు సముద్రం మీద ప్రయాణం చేసినప్పుడు తన సైనికులందరూ నౌకల మీది నుండి క్రిందికి దిగాక వాటన్నింటికి

నిప్పు పెట్టాడు వారు తిరిగి వెనక్కి వెళ్లేందుకు వీలు లేకుండా. ఎంత కఠినమైనా సరే ముందుకు సాగవలసిందే వెనక్కి వెళ్లే ప్రసక్తే లేదు. యేసును వెంబడించుటకు మనం నిర్ణయం చేసుకున్నాక, మన నౌకలనన్నిటిని కాల్చివేయాలి.

**ముగింపు**

అక్కడ వున్న వారందరికి అన్వయించుము - సవాలు - ఏ సమస్య నీలాగ ఉంది?

ఇప్పుడు ఆ సమస్య గురించి ఏ నిర్ణయం చేశావు. ఈ వారంలో నీకు ఎలాంటి దేవుని సహాయం కావాలి?

**విశదీకరణ:** సంపూర్ణంగా యేసును వెంబడిస్తూ సంతోషంగా సమాధానంతో జీవిస్తున్న వారిని గురించి ఉదాహరణను ఇమ్ము.

**ప్రార్థన**

కృతజ్ఞతా స్తుతులు చెల్లించుట

# 16. భూత, భవిష్యత్ వర్తమాన కాలాలలో కృతజ్ఞతా స్తుతులు చెల్లించుట

## కీర్తన 66

**ముఖ్య తలంపు** – పరిస్థితులు ఎలాగున్నప్పటికినీ, నిన్నటిని గురించి, నేటిని గురించి, రేపటిని గురించి దేవునికి వందనాలు చెల్లించి ఆరాధించాల్సిందే!

పరిచయం:

అన్ని వేళలా, అన్ని విషయాలకై దేవునికి కృతజ్ఞతలు చెల్లించాలి అని మనకు తెలుసు, అయితే కొన్ని సార్లు అది కఠినమౌతుంది. మనకు సమస్యలున్నాయి, శోధనలున్నాయి, కష్టాలున్నాయి, విచారం దు:ఖం ఉంది, ఇంతకంటె ఘోర పరిస్థితుల్లో కూడా ప్రజలు దేవునికి వందనాలు చెల్లించాలి కీర్తనలు 66.

**కీర్తన 66**

దేవుడు రచయితను (బహుశా  రాజును) రక్షించెను. శత్రువు భయం నుండి సమస్తమైన వాటినుండి రక్షించెను.  యూదయ ప్రాంతం అష్షూరీయుల నుండి కాపాడ బడింది – 2 రాజు 19. దేవాలయంలో బహిరంగంగా స్తుతి చెల్లింపబడింది.

**కీర్తన – 66 చదవండి**

**1. నిన్నటి  కోసం ప్రభువా నీకు వందనాలు**

**కీర్తన 66:5-6 చదవండి**

గతంలో దేవుడు వారి దేశాన్ని ఏ విధంగా శత్రువుల చేతి నుండి కాపాడాడు. (శత్రువులు నీ దేశాన్ని బట్టి దేవుడు శ్రద్ధ వల్ల ఏవిధంగా సమకూర్చాడో చెప్పుము) గతంలో నీకు, నీకుటుంబానికి దేవుడు ఏ విధంగా సమకూర్చి కాపాడాడో తెలిజేయుము)

విశదీకరణ

గతంలో దేవుడు నీకు తెలిసిన వ్యక్తులను ఏ విధంగా కాపాడాడో ఉదాహరణగా తెలుపుము.

**మలుపు:**

గతంలో ఆయన చేసిన దానిని బట్టి దేవునికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆరాధించడం

మాత్రమే గాక, ఈ రోజు ఆయన చేస్తున్న దానిని బట్టి కూడా ఆయనకు కృతజ్ఞతలు చెల్లించవచ్చును.

**2) నేటికై ప్రభువా నీకు వందనాలు**

**కీర్తనలు 66:8-9 చదవండి**

శత్రువుల నుండి ఈ మధ్యకాలంలో జరిగిన విడుదలను గురించి కృతజ్ఞతలు తెలుపుము. ఇప్పుడు నీవు, నీకుటుంబం దేవునికి కృతజ్ఞతలు తెలిపే విషయాల ఉదాహరణను ఇమ్ము.

జీవితంలో ప్రరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికీ దేవునికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎలా ఆరాధించగలవు? దేవుడు ఎవరో, ఎలాంటివాడు అని చెప్పేదే ఆరాధన. మన భావన ముఖ్యం గాదు, దృష్టి అంతయు దేవుని మీదే.

**విశదీకరణ** - యోబు తన బిడ్డల సమాధుల యొద్దనే దేవుని ఆరాధించాడు. అబ్రాహాము తన కుమారుడైన ఇస్సాకును బలివ్వడానికి పర్వతం మీదికి కొనిపోయి దేవుని ఆరాధించెను. అలాంటి పరిస్థితుల్లో వారు దేవుని ఎలాగు ఆరాధించ కల్గినారు?

**మలుపు**

గతంలో, ప్రస్తుతం ఆయన చేసిన మేళ్లకై ఆయనకు కృతజ్ఞతలు తెలియజేయడమే కాదు రేపటి విషయంలో కూడా దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించ గలము

**3. రేపటి గురించి కూడా ప్రభువుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాము**

**కీర్తనలు 66:4** - దేవుడు ఏలబోయే భవిష్యత్ దినము కొరకు కూడా ప్రకృతి అంతయు ఆరాధనలో తలవంచును. దేవుడు సమస్తాన్ని అంతిమంగా జయిస్తాడు, ఏది ఏమైనా ఆయన నియంత్రణలోనే ఉన్నాడు.

**విశదీకరణ** - భవిష్యత్‌లో మనం వేటికోసం కృతజ్ఞతలు చెల్లిచాలో వాటి ఉదాహరణ.

**ముగింపు**

**కీర్తన 66 మరో చదవండి**

(గతం, ప్రస్తుతం, భవిష్యత్ విషయంలో వారు వేటి విషయమై కృతజ్ఞతలు తెలపాలో చెప్పమని ప్రజలను అడుగుము.)

ప్రతి ఒకరు వేటి విషయమై కృతజ్ఞులై యుండాలో సారాంశంగా వివరించుము. ప్రార్థించుము.

సమాధి కార్యక్రమం

# 17. సమాధి కార్యక్రమాల కోసం పాఠాలు

(2 కొరింథీ 5:8 కీర్తనలు 23:4 1కొరింథీ 15:20-26)

**ముఖ్య మలుపు:** విశ్వాసులకు ఆదరణ, నిస్సహాయతకు సమకూర్చుట. అలాగే చనిపోయిన తరువాత నిత్యం యేసుతో నడుపుటకు యేసును అంగీకరించుట ఎంత ప్రాముఖ్యమో అవిశ్వాసులకు తెలుపుట.

**పరిచయం:**

మనం ఇక్కడ కూడుకొని జ్ఞపకం చేసుకోవాలసిందేమిటంటే సమాధి కార్యక్రమం. చనిపోయిన వారి కోసం కాదు బ్రతికి వున్న మనకే. ........................అనే వ్యక్తి సమాధి కార్యక్రమంలో పాల్గొనుటకు ఇక్కడ కూడుకున్నాము కాని వాస్తవానికి మనకోసమే కూడుకున్నాము.

**1) సమాధి కార్యక్రమాలు మరణం గురించి మనలను ఆలోచింపజేస్తాయి**

మరణం తధ్యం – అందరికి వర్తిస్తుంది. మెతూషెల 969 సంవత్సరాలు బ్రతికెను. మరణం ఆహ్వానించ దగినది కాదు. ప్రియుల నుండి వేరు చేస్తుంది మరణం. **అవసరము –** క్రైస్తవులను దేవునితో కలుపుతుంది. మన ఆలోచనలను, ప్రాధాన్యతలను సరిచేస్తుంది. జీవితంలో ముఖ్యమైనవి ఏమిటో గుర్తు చేస్తుంది. దేవుని కోసం జీవించుటకు సరైన ప్రేరణ నిస్తుంది. మన మరణ సమయం వచ్చినప్పుడు చింతించకుండా ధైర్యంగా ఎదుర్కొనేలా చేస్తుంది. మరణం మనలను వాస్తవ లోకంలో నిలుపుతుంది. జీవితం క్షణబంగురం, అందరం చనిపోతాం అని జ్ఞాపకం చేస్తుంది

**మలుపు** – సమాధి కార్యక్రమం మరణం గురించి ఆలోచింప జేస్తుంది గాని మరణమే అంతం కాదు.

**2) మరణమే ముగింపు కాదని సమాధి కార్యక్రమం గుర్తు చేస్తుంది**

పాపం మానవుని దేవునితో దూరం చేస్తుంది. (ఏదోను తోట) పాపం నుండి మరణం సంప్రాప్తమైంది. ఆ పాపానికి రుసుము చెల్లించుటకు దేవుడు భూమ్మీదికి వచ్చాడు. రక్షణ అవసరతను చూపించుటకు (రక్షణ ప్రణాళికను వివరించుము)

**యోహాను 3:16-12 చదవండి**

సిలువ మీద మనపాపాలకు క్రయధనం చెల్లించాడు.

ఆయన మరణాన్ని పాపాన్ని జయించాడని పునరుత్థానం చూపిస్తుంది.

యేసు ఎన్నడు సమాధి కార్యక్రమాన్ని నిర్వహించలేదు. ఆయన మరణాన్ని ఎదురొన్న ప్రతిసారి – పునరుత్థానం

శరీరం చనిపోతుంది గాని ఆత్మ నిత్యం జీవిస్తుంది. యేసు అనుగ్రహించే రక్షణ ఉచితం,

మరణించగానే వెంటనే దేవుని వద్దకు వెళ్తావు

**మరణం ఒక ముగింపు కాదు** మార్పు, శరీరం చనిపోతుంది, అసలు వ్యక్తి జీవిస్తాడు.

**మరణం విశ్వాసికి ఆరంభం మాత్రమే అంతం కాదు. 2 కొరింథీ 5:8 చదవండి.**

మరణం ఒక సమయం కాదు, జీవిత కథలో ఒక విరామం, సజీవుల లోకం నుండి మృతుల లోకానికి వెళ్లడం లేదు గాని మృతుల లోకంలో నుండి సజీవుల లోకంలోకి వెళ్తున్నాము.

భూమి – మృతుల లోకం, పరలోకం – సజీవుల లోకం

**విశదీకరణ** – దుఖిస్తున్న గొంగళిపురుగులు కొకూన్‌ను ఒక శవంలా మోసికొని పోయే మాదిరి మరణం – గొంగళి పురుగులు అందమైన శీతాకోక చిలుక దాగివుంది. గొంగళి పురుగు ముగింపు ఉన్న దానిని దేవుడు సీతాకోక చిలుక అంటున్నాడు. మరణం కేవలం ఒక నీడ **(కీర్తనలు 23:4) చదవండి.**

**విశదీకరణ**: దుమ్ములో ఒక చిన్న పాప సమాధుల తోటలో గంతులు వేస్తూ వెళ్లిపోతుంది. "పాప, ఈ స్థలాన్ని బట్టి నీకు భయం వేయడంలేదా?" అని ఒకతను అడిగాడు. ఓ ... ఎందుకు భయం" అని బదులిచ్చింది. మాఇంటికి వెళ్ళాలంటే ఈ ప్రాంతం గుండానే వెళ్లాలి, అదేపని నేను చేస్తున్నాను అంది. క్రైస్తవులకు మరొకటి కూడా ఇంటికి చేరే దారి. యేసు కేవలం మరణ భయాన్ని తొలగించడమే కాదు, జీవించుటకు కావలసిన హేతువును ఇస్తాడు.

**విశదీకరణ** – విమానం పైకి ఎగురునప్పుడు వర్షం, చెడు వాతావరణం గుండా పైకి వెళ్తారు గాని తరువాత అందమైన, స్పష్టమైన ఆకాశంలో విహరిస్తారు.

మరణం కూడా అలాంటిదే, అవతలి ప్రక్క అందంగా కనబడుతుంది.

**విశదీకరణ** – ఒక తీవ్రమైన వ్యాధి ఉన్నట్లు డాక్టర్ ఒక పాస్టరుకు తెలిపాడు. తరువాత ఆదివారం తన సంఘంలో ఇలాగే పంచుకున్నాడు – డాక్టర్ క్లినిక్ నుండి మా ఇంటికి ఐదు మైళ్లు నడిచాను, నేను ప్రేమించే ఆ కొండను చూచాను. నేను సంతోషిన్నిచ్చే సెలయేరును చూశాను, నా ఆత్మలో ఎల్లప్పుడు దేవుని పద్యకావ్యంలా వినిపించే నిటారైన చెట్లను చూచాను. సాయంకాలం దేవుడు వెలిగించే ఆయా దీపాలను నీలాకాశంలో చూచాను. అది చూసి నేనన్నాను – ఇంకెంతో కాలం నేను మిమ్ములను చూడక పోవచ్చును, అయితే మీరు లేని రోజు వస్తుంది గాని నేను మాత్రం ఉండిపోతాను. నీరు ఇంకిపోయాక కూడ నేను ఉంటాను. దేవుడు మిమ్మల్ని తిరిగి పునర్మించేటప్పుడు నక్షత్రములు రాలినోయినా గాని నేను నిలిచి ఉంటాను..

క్రీస్తును రక్షకునిగా అంగీకరించిన వారికి అద్భుతమైన నిరీక్షణ సమాధి అవతల ఉంది. మరణం మదిలో కాదు, దేవుని బిడ్డకు, అసంఖ్యాకమైన, చెప్పనశక్యమైన నిత్యం మహిమలు ఎదురు చూస్తూ ఉన్నవి.

**మలుపు**

సమాధి కార్యక్రమాలు మనలను మరణం గురించి ఆలోచింపజేస్తాయి గాని మరణం అంతం కాదు. మనం చనిపోయినప్పుడు మన నిత్యత్వం ముద్రించబడింది, అయితే మనం ఈ లోకంలో జీవిస్తున్నపుడే మనం ఎంపిక చేసుకునే వీలుంది. మనం ఏవిధంగా జీవించాలో, ఎవరి కోసం జీవించాలో నిర్ణయం చేసుకోవాలని సమాధికార్యక్రమాలు మనకు జ్ఞాపకం చేస్తాయి.

**3) మన జీవితాలను ఏ విధంగా వ్యయపరచుకోవాలో సమాధికార్యక్రమాలు గుర్తు చేస్తాయి**

ఒక రోజున మన మందరం మరణిస్తాము – దాని కోసము నేడే సిద్ధపడుము – ఏదైనా ప్రమాణం చేయాలనుకుంటే ముందే సిద్ధ పడాలి గదా!

వారి ప్రయాణాలు వారు చేస్తారు. నేను నా దారిని వెళతాను నీవు నీ దారిని వెళతావు కావున నేడే సిద్ధపడుము – యేసు ఉచిత రక్షణ అంగీకరించుము.

నేడు ఆయన కోసం జీవించుము – జీవించుటకు నీకు ఒకే ఒక జీవితం ఉంది, కాబట్టి నిత్యత్వం వెలుగులో జీవించుము.

**నీవు ప్రమాణం చేయాల్సి వచ్చే సమయంలో సిద్ధంగా ఉండుము.**

**ముగింపు:** 1కొరింథీ 15:20–26

**ఉదాహరణ:** ఒకాయన మరణం గురించి ఈ విధంగా వివరించాడు. దుఖిస్తున్న గొంగళిపురుగులు కొకూన్‌ను ఒక శవంలా మోసికొని పోయే మాదిరి మరణం – గొంగళి పురుగులో అందమైన శీతాకోక చిలుక దాగివుంది. గొంగళి పురుగు ముగింపు అన్న దానిని దేవుడు సీతాకోక చిలుక అంటున్నాడు.

ప్రతిష్ట, పుట్టుక దినం

# 18. బిడ్డలు విశేషమైన వారు

**(మత్తయి 18:2-6 మార్కు 9:35-37 10:13-16)**

**ముఖ్య ఆలోచన:** చిన్న పిల్లలు సంపూర్ణులుగా తమ తలిదండ్రులను నమ్మి వారిని సంతోషపరచాలని కోరుకుంటారు కనుక వారి విశేషమైన వారు అని తెలుసుకొనుట. దేవుని మీద సంపూర్ణమైన నమ్మకంతో ఆయనను సేవిస్తూ, విధేయత చూపుతూ ఆయనను సంతోష పరిచేలా పెద్దవారిని ప్రేరేపించుట.

**పరిచయం:**

చిన్న పిల్లలు మనకు ప్రత్యేకమైన వారు, అలాగే దేవునికి కూడా వారు ప్రత్యేకమైన వారే. వారు స్వార్థపరులు, అపరిపక్వతగల వారు కావొచ్చును గాని వారు ఎదుగుతారు.

వారు అమాయకులు, నమ్మకం ఉంచేలాగ, యదార్థవంతులు, అన్నింటని స్వాగతించే వారు. ఈ కారణాలచే వారు దేవునికి ప్రత్యేకమైనవారు. పెద్దవారిగా ప్రవర్తించమని దేవుడు ఎన్నడు చిన్న పిల్లలకు చెప్పడు, అయితే పెద్దవారిని చిన్న పిల్లలుగా మారాలని చెబుతాడు.

**మత్తయి 18:2-6 మార్కు 9:35-37 10:13-16 చదవండి,** మాట్లాడండి.

**1) చిన్నపిల్లలు విశేషమైనవారు ఎందుకంటె వారు తమ తలిదండ్రులను సంపూర్ణంగా నమ్ముతారు.** వారి నిస్సాహాయ స్థితిని వారు తెలుసుకుంటారు. జీవితంలో వారికి కావలసిన వాటన్నింటికి వారు తమ తలిదండ్రుల మీదే ఆధారపడతారు.

**విశదీకరణ –** వాస్తముగా నీ తల్లిదండ్రుల సహాయం అవసరమైన ఒక సంఘటనను ఉదాహరణగా ఇమ్ము – దేవుని నమ్మే విషయంలో మనం వారివలె ఉండవలెను – సంపూర్ణంగా, పూర్తిగా, అన్ని విషయములలో – చిన్నపిల్లలు వారి తలిదండ్రుల మీద పూర్తిగా ఏ విధంగా ఆధారపడతారో అలానే మనం కూడా దేవుని మీద ఆధారపడాలి. అందుకే దేవుని మనం పరలోకపు తండ్రీ అని పిలుస్తాము. దేవుని యందు మనం ఎలాగు నమ్మకం ఉంచాలో ఉదాహరణలలో, కథలను

వాడుతూ ఈ విషయాలను గురించి మట్లాడుము! మనం దేవుని 1) రక్షణ, **2) శిష్యత్వము – మనం చేసే ప్రతిదీ ఆయనను వెంబడించేలా నమ్మకం ఉంచాలి.**

**మలుపు**

చిన్నపిల్లలు ప్రత్యేకమైన వారు ఎందుకనగా:

1) వారు తమ తల్లిదండ్రులను పూర్తిగా నమ్ముతారు

2) వారు తమ తల్లిదండ్రులను సంతోషపెట్టుటకు కోరుకుంటారు.

3) చిన్న పిల్లలు ప్రత్యేకమైనవారు ఎందుకంటె వారు తమ తలిదండ్రులను సంతోషపెట్టుటకు ఇష్టపడతారు.

తమ తలిదండ్రులు తమకు చేయుచున్న సమస్త కార్యాలను బట్టి వారిని ప్రేమిస్తారు, మెచ్చుకుంటారు గనుక. అందుకే వారి తలిదండ్రులను సంతోషపరిచేలా నడుచుకొనుటకు ఇష్టపడతారు.

వారందరు – "నన్ను గమనించండి" "నేను సహాయపడాలను కుంటున్నాను" "దీనిని నీ కోసమే చేశాను" (ఉదాహరణలు ఇమ్ము)

**విశదీకరణ** – తల్లిదండ్రులను సంతోషపెట్టుటకు ఉబలాటబడే బిడ్డల ఉదాహరణము ఇమ్ము – మన జీవితంలో వారికి లక్ష్యం, కోరిక దేవుని సంతోషపెట్టాలని, మనలను చూసి ఆయన నమ్మాలని ఉండాలి. అందుకు మనం ఆయనకు ఇష్టమైన పనులు చేయాలి, ఆయనకు విధేయులమై ఆయనను సేవించాలి (దేవుని ........ సంతోషపెట్టగలిగె కథలను, ఉదాహరణను వాడుతూ చెప్పుము)

**ముగింపు:**

**విశదీకరణం** – 4 ఏండ్ల బాలుని ఇంట్లో ఒక పాపపుట్టింది. ఒక రోజున ఆ చిన్నపాపతో ఒంటరిగా ఉన్నప్పుడు, ఆ బాలుడు తన చెల్లెతో "పాప, నాతో చెప్పు, దేవుడు మనగురించి ఏమనుకుంటున్నాడు నేను వెంటనే మరచిపోవుచున్నాను" అని చెప్పుచుండగా తల్లిదండ్రులు విన్నారు. నీవు దేవుని మరచిపోయావా? పాప ప్రేమతో, నమ్మకంతో, విధేయతతో తల్లిదండ్రుల యొద్దకు ఎలాగు తిరిగి వస్తుందో అలాగే మనం కూడా ఆయన యొద్దకు తిరిగి రావచ్చును.

## వివాహం, వార్షికోత్సవం

# 19. వివాహం ధ్యానం

## (ఎఫెసీ 5:22-23 1పేతురు 3:1-7)

**ముఖ్య మలుపు:** వివాహంలో జతపరచబడేవారికి, వివాహం చేసుకున్నవారు వారి ప్రేమ వారిపట్ల యేసు ప్రేమను ప్రతిబింబించాలని గుర్తుచేయుట. అలాగే మన కోసం యేసు ప్రేమను చూపించి, ఆయనను అందరూ వెంబడించేలా సవాలు చేయుట. క్రీస్తు - సంఘం సంబంధానికి భార్య భర్తల సంభందం అని తెలుసుకొనుటకు సహాయపడుట.

**(ఎఫెసీ 5:22-23 1పేతురు 3:1-7 చదవండి)**

**1. భర్త భార్యకు -** మనకు యేసువలె

త్యాగ పూరితమైన ప్రేమ. క్రియల ద్వారా చూపించాలి, ప్రథమస్థానం ఇవ్వాలి, ఇచ్చుట మీదే దృష్టి నిలపాలి, పుచ్చుకొనుట అందుకే అందరికి ప్రేరణ: ఆమె పట్ల ప్రేమ

**మనపట్ల యేసు** - ఇదే మాదిరి గొప్పవాడు - ఆయన దేవుడు. మన పాపాలకై సిలువమీద చనిపోయాడు.

**2. భార్య భర్తకు -** మనం యేసుకువలె ఆ ప్రేమను మన ప్రేమతో స్పందించాలి.

దుర్వినియోగం చేయొద్దు, గౌరవించాలి, నమ్మాలి - ఆయన తగినవాడు గనుక - నూటికి నూరు శాతం ఇతరులు.

**యేసుకు మనం** - అదే మాదిరి క్రీస్తుకు భార్య నూటికి నూరుశాతం నమ్మకం లేకపోతే ఏమిటి? మనం కూడా క్రీస్తుకు నూటికి నూరుపాళ్లు నమ్మకం లేకపోతే ఏమిటి? యేసును ప్రేమించుట ద్వారా అర్థాలు, ఉద్దేశాలు, మార్గదర్శకాలు, నడిపింపు, సమాధానం, ఆనందం లభిస్తుంది.

**3) రక్షణ**

రక్షణ పెండ్లి ప్రమాణాల లాంటిదే -జీవితాంత వరకు ఉండే సమర్పణ ఇవ్వడానికి ప్రేమను ఉచితంగా స్వీకరించాలని ఇతర వ్యక్తికి సమర్పించుకొనుట

**4) అనుదిన జీవితం**

సమర్పణ ప్రమాణాలు అనంతరం ఒకరి కొరకు ఒకరు జీవించుట, ఇతరులకు ప్రాముఖ్యత నిచ్చుట ప్రేమను స్వీకరించుట, ఇతరులకోసం జీవించుటకు ప్రయత్నించాలి. సంపాదించుకొనుటకు, అర్హత పొందుటకు కాదు, ఇప్పటికే పొందావు

**5) సవాలు**

పై రెండు సమర్ఫణలను జీవితంలో అమలు చేస్తున్నారా?

**ప్రార్ధన**

## నమ్మకత్వము

# 20. దానియేలు : నమ్మకత్వము

## దానియేలు గ్రంథం

**ముఖ్య తలంపు :** దానియేలు జీవితం నుండి నమ్మకత్వం గురించి, అలాగే జీవితంలో నమ్మకంగా ఉండుటెట్లో నేర్చుకొనుట.

**పరిచయము :**

**విశదీకరణ :** స్పాంజ్ – వత్తిడికి గురైనప్పుడు స్పాంజ్ తనలో ఏముందో చూపిస్తుంది ! స్పాంజ్‌ని పిండినప్పుడు దానిలో ఏముందో బయటికి వస్తుంది.

విశ్వాసులు విషయంలో కూడా ఇది నిజం – వత్తిడికి, నొప్పికి, కష్టాలకు నీవు ఎలాగు స్పందిస్తావు?

వత్తిడిలో కూడా నమ్మకంగా ఉండే లక్షణం విశ్వాసిది. పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడు ఎవరైనా చక్కగానే ప్రవర్తిస్తారు, అయితే జీవితంలో కఠిన పరిస్థితులు, ఇబ్బందులు ఎదురైనప్పుడు అసలు లక్షణం బయటపడుతుంది.

**1 కొరింథీ 4:2 చదవండి** – వత్తిడు : నమ్ముటకు ఒక అవకాశం, నమ్మకంగా ఉండుము – దేవుడు ఎక్కవగా కోరుకునేది ఇదే.

**మలుపు** – దానియేలు జీవితంలో మొత్తం నమ్మకత్వాన్ని చూపెట్టాడు.

### 1. దానియేలు 14వ ఏట – చెరగొని పోబడ్డాడు

**దానియేలు 1:1-2 చదవండి : చెరగొని పోబడెను.**

దానియేలు అనే పేరుకు అర్ధం – "దేవుడే నాకు తీర్పరి"

ఆయనకే లెక్క అప్పజెప్పాల్సి ఉంది

కుటుంబంలోని వారందరు చనిపోయారు – తనను, తన కుటుంబాన్ని కాపాడమనే ప్రార్థనకు జవాబే దొరకలేదు.

### 2. దానియేలు 15వ ఏట విశ్వాసం కోసం నిలబడ్డాడు

**దానియేలు 1:3-21** – రాజు ఆహారాన్ని తినకూడదనకున్నాడు.

చిన్న రాజీలు, జీవితాన్ని కాపాడుతాడు, దేవుని కోసం గొప్ప కార్యాలు చేయుటకు

వీలు కల్పిస్తాడు

తన కుటుంబాన్ని కాపాడమని ప్రార్థించినప్పటికినీ దేవుడు జవాబివ్వలేదు, అయినా ఎందుకు నమ్మకంగా ఉండాలి.

**లూకా 16:10-12 చదవండి** - విశ్వసనీయత యవ్వనప్రాయంలోనే ఆరంభమవుతుంది - చిన్న విషయాలలో

**మార్కు 8:35 చదవండి** - జీవితంలో నిశ్చయత - తను నమ్మిన విషయాలపట్ల నమ్మకంగా ఉన్నాడు.

## 3. దానియేలు 18వ ఏట - రాజు సంక్షోభం

**దానియేలు 2:1-48 చదవండి** - సంక్షోభ అనుభవం రాజు యొక్క కల - ఎవరు చెప్పలేదు, అందరిని చంపేశాడు. పరిచర్య చెయుటకు గొప్ప సమయం తనకు కాకుండ రాజుకు, ఇతరులకు సహాయ పడాలనుకున్నాడు. స్నేహితులతో కలిసి ప్రార్థించాడు, దేవుడు జవాబిచ్చాడు ప్రతిమ, అప్పటి నుండి యేసు తిరిగి వచ్చేదాక చరిత్ర సంక్షిప్త వివరణ.

## 4. దానియేలు 20వ ఏట - ధైర్యం

**దానియేలు 3:1-27 చదవండి** - నెబుకద్నేజర్ ప్రతిమకు ఆరంభించాలి.

**యేసు ఒకే ఒక మార్గం** - 1 యోహాను 14:6)

స్నేహితులు అగ్ని గుండంలో పడవేయబడ్డారు. దానియేలు ఆ సమయంలో వేరే ప్రాంతంలో పనిచేస్తూ ఉండెను.

దేవుడు విడుదల చేశాడు, నెబుకద్నేజర్ దేవుని వలననే కలిగిందని ఒప్పుకున్నాడు.

**అ.కా. 21:13 చదవండి** - యేసు కోసం చనిపోవుటకు సహితం సిద్ధంగా ఉండుము!

**మలుపు :** దానియేలు జీవతకాలమంతయు నమ్మకంగా ఉండెను.

ఈ జీవితానికి ప్రతిఫలం - (వచనం)

భవిష్యత్‌కు - (పరలోకము)

## 5. దానియేలు దర్శనం 1,2, 53వ ఏట

దానియేలు 7,8 దర్శనం : పెద్ద రూపాలవలె జంతువులు

మరోసారి ప్రపంచ చరిత్రను చూపించుట అప్పటి నుండి అంతం వరకు.

విశదీకరణ – క్రైస్తవ జీవితం సుదూర పరుగు పందెం మారథాన్, 100 అడుగుల పందెంకాదు.

## 6. నెబుకద్నేజరు గర్వం అణచబడింది – 76 ఏట

**నెబుకద్నజరు :** కల, గొప్ప వృక్షం నరికివేయబడింది, దానియేలు దానికి అర్థాన్ని వివరించాడు నెబుకద్నేజరు, సామర్థ్యంగల వాడే గాని గర్విష్టి, స్వార్థపరుడు నెబుకద్నేజరు గర్వం అణచబడాలి, నరికి వేయబడాలి, – దేవుని విధేయుడగునట్లు మానసిక రుగ్మతకు గురైయ్యాడు – జంతువలె నడిచాడు, జీవించాడు దేవునిచే తిరిగి మానసిక సమతుల్యత పొందాడు (కృప). అందరు చదివే విధంగా దేవుని గురించి కరపత్రాన్ని వ్రాశాడు.

## 7. గోడమీద చేవ్రాత 86వ ఏట

**బెల్షషాజర్** – బబులోను రాజుగా తండ్రియైన నెబుకద్నేజరు స్థానంలో వచ్చెను. గర్విష్టి, దేవుని వెక్కిరించాడు, ప్రత్యక్ష గుడారంలోని ప్రత్యేకించబడిన పాత్రలను మద్యం త్రాగుట కోసం వాడాడు. దేవుడు గోడమీద వ్రాసెను. తీర్పు రాబోవుచున్నది – దానియేలు మాత్రమే వివరించగలడు – దానియేలు పదోన్నతి పొందాడు, ప్రతిఫలమివ్వబడెను.

**దర్యావేషు – మాదీమ –** పారశీక రాజు బబులోను సామ్రాజ్యాన్ని జయించాడు. దర్యావేషు రాజుకూడా దానియేలుకు ఉన్నత పదవి ఇచ్చాడు.

## 8. సింహపు బోను – 83వ ఏట

దర్వావేషుకు – గర్విష్టి, ఆత్మ సంతృప్తిగలవాడు, తనను మాత్రమే ఆరాధించాలని ఒక శాసనంపై సంతకం చేశాడు.

ఉద్దేశం – దానియేలును పట్టుకున్నారు, శిక్ష విధిని, తొలగించాలని పన్నాగం .

దానియేలు – చనిపోతానని తెలిసికూడ దేవునికి ప్రార్థించుటలో నమ్మకంగా ఉన్నాడు

సింహపు బోనులో దేవుడు సంరక్షించాడు – శత్రువులు నాశనం చేయబడ్డారు. ప్రకటన 2:10, అ.కా. 20:24 – పౌలు తన విశ్వాసం నిమిత్తం చనిపోవుటకు కూడా సిద్ధంగా ఉన్నాడు.

విశ్వాసులు తమ విశ్వాసం నిమిత్తం నిలబడాల్సి వచ్చినప్పుడు ఆశ్చర్యపడకూడదు.

మనం నమ్మకంగా ఉన్నప్పుడు దేవుడు మనలను ఆశీర్వదించి, ప్రతిఫలం ఇస్తాడు.

ఇలాంటి పరిస్థితులు ఎరురైనప్పుడు, యేసు మీదే దృష్టిని నిలుపుము, ఆయనే నిన్ను నడిపించును.

భయపడవద్దు, ఆందోళన చెందవద్దు – ఆయన మీదే నమ్మకం పెట్టుకొనుము.

## 9. దానియేలు దర్శనం నెం. 3 – 95వ ఏట

### దానియేలు ప్రార్థస్తున్నాడు (గొప్ప ప్రార్థనా జీవితం)

1) జాతి పాపాన్ని ఒప్పుకున్నాడు

2) దేవునికి కృతజ్ఞత స్తుతులు చెల్లించాడు దేవుడు తన మాట నిలుపుకుంటాడు, సార్వభౌముడు సరైనదే చేస్తాడు

3) విజ్ఞాపన : యూదులు తమ భూభాగానికి తిరిగి చేరునట్లు

4) తన కోసం విన్నపం : నా ప్రార్థన ఆలకించుము –

ప్రార్థనకు జవాబు – (యూదులు భవిష్యత్?) 70 7–ఏండ్ల కాలము దేవుడు రిత్ర పై సార్వభౌముడు) ఓలీవకొండమీది ప్రసంగం, ప్రకటన గ్రంథం విపులంగా వివరిస్తుంది.

**ముగింపు** – శోధనలు, వత్తిడిలు మన నమ్మకత్వాన్ని చూపించుటకు పౌలువలె ఇతరులకు ఉదాహరణగా  నెబుకత్నేజరు, బెల్షాజరు ఆ దేశంలోని మిగితావారికి దానియేలు, జీవితకాలమంతా నమ్మకంగా ఉన్నాడు.

**2 తిమోతి 4:7, 1 కొరింథీ 4:**

**మత్తయి 24:45–46 చదవండి**

జీవితాంతం నమ్మకంగా ఉండాలి – సేవ చేయుటకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలి.

## పసిబిడ్డల ప్రతిష్ఠ

# 21. బిడ్డలు  బాణముల వంటి వారు

## కీర్తన 127:4-5

**ముఖ్యతలంపు** - వారు తమ బిడ్డను దేవునికి ప్రతిష్ఠిస్తూ ఉండగా దేవుని సేవించేలా ఆ బిడ్డను పెంచుట ఎంత ముఖ్యమో దలిదండ్రులకు చూపించుట.

**పరిచయం**

నాకు బాణము అంటే ఎంతో ఇష్టం

**కీర్తనలు 127:4-5** - యవ్వనకాలమందు పుట్టిన బిడ్డలు బలవంతుని చేతిలో బాణముల వంటి వారు. అట్టివారితో తన తరము అంబులపొదిని నింపుకొనువాడు ధన్యుడు.

**బాణము - బిడ్డలు**

సరిచేయుటకు, సమయం పడుతుంది ఆధ్యాత్మిక ఎదుగుదల, ఉదాహారణ, బైబిలు అంబులపొదిలోనే ఉండిపోకూడదు

**విల్లు - తల్లితండ్రులు** - దేవుని సహాయం - జీవితంలో లక్ష్యాన్ని భోదించేలా రూపకల్పన చేయబడింది.దేవునికోసం విడువబడుతుంది, ఆయనకోసమో జీవించుటకు.

**విశదీకరణ :** దేవుని వెంబడించుటకు తిమోతి కుటుంబికులు పెంచారు, పౌలుతో మిషనరి ప్రయాణంలో పాల్గొన్నారు

**మనమేమి చేస్తున్నాము?**

ఆయన మహిమార్ధం వాడబడునట్లు దేవునికి తల్లిదండ్రులను, బిడ్డలను ప్రతిష్ఠ చేయాలి అందరికి దేవుని సన్నిధి ప్రతిబింబించేలా వారిని పెంచాలి సహాయం చేయాలి. రక్షణకు దీనికి ఎలాంటి సంబంధం లేదని తెలుసుకోవాలి తరువాత స్వంత నిర్ణయంపై ఆధారపడి రక్షణ ఉంటుంది కొద్దికాలం పాటు దేవుడు బిడ్డలను అప్పుగా ఇచ్చాడు. బిడ్డలకై వందనాలు చెల్లించుము - వారిని పెంచుటకు ఆయన సహాయాన్ని కోరుము.

**పాస్టర్ :** తల్లిదండ్రులుగా మీరు యేసుక్రీస్తు నందు మీ స్వంతరక్షకునిగా విశ్వాసం ఉంచి ఒప్పుకుంటారా?

**తల్దింద్రులు :** ఒప్పుకుంటాము

**పాస్టర్ :** మీ జీవితాలను ఆయనకు ప్రతిష్ఠించుకుంటారా, ఆయన సార్వభౌమత్యాన్ని ఒప్పుకుంటూ, ఆయన అన్నింటిని సక్రమంగా చేస్తాడని నమ్ముతారా?

**తల్లిదండ్రులు :** నమ్ముతున్నాము

**పాస్టర్ :** ఈ బిడ్డలను దేవుడు మీకు స్వాస్థ్యముగా ఇచ్చాడని గుర్తిస్తూ, ప్రభువుకు వారిని ప్రతిష్ఠిస్తారా?

**తల్లిదండ్రులు :** ప్రతిష్టిస్తాము.

**పాస్టర్ :** బైబిలు బోధలో వారిని పెంచుతారా?, అలాగే మేము చెప్పే ప్రతిమాట, చేసే ప్రతి పని వారికి మంచి మాదిరిని కనబరిచేలా శ్రద్ధ తీసుకుంటారా?

**తలిదండ్రులు :** తీసుకుంటాము

**పాస్టర్ :** రక్షణ ప్రణాళికను వారికి బోధిస్తానని వారికి వాగ్ధానం చేస్తున్నారా ? వారికోసం, వారితో కలిసి ప్రార్థిస్తామని వాగ్ధానం చేస్తున్నారా?

**తలిదండ్రులు:** వాగ్దానం చేస్తున్నాము.

ఇలాంటి ప్రమాణాలు, వాగ్ధానాలను వినిన తరువాత, మేము ఆనందంలో, ప్రవిత్రమైన భావనతో ఈ బిడ్డలను దైవిక కాపుదల, సంరక్షణకోసం అప్పగిస్తున్నాము, మా పరలోకపు తండ్రీ, వారి జీవితకాలం మట్టుకు. ప్రభువు యొక్క కృప ఈ బిడ్డల మీద, తలాదండ్రుల మీద ఉండును గాక!

సౌవార్తీకరణ

# 22. సౌవార్తీకరణ సందేశం

(ప్రకటించుటకు ఇది సిద్ధపరచబడిన సందేశం కాదు గాని సౌవార్తీకరంణ అనే అంశం మీద చేసే ప్రసంగంలో చేరే అంశాలను ఇది సూచిస్తుంది. ఏ క్రమంలోనైన నీవు సిద్ధ పరచుకోవచ్చును, ఏ భాగాన్నైనా వాడుకోవచ్చును!)

**సందేశ ఎమిటో దృష్టిని నిలుపుము**

సంఘ సభ్యుత్వం కాదు మార్పు చెందిన జివితం కాదు గాని రక్షణ ఉచిత వరాన్ని స్వీకరించడం

సువార్త – శుభవార్త – వారి పాపం మీద దృష్టిని నిలుపుటకాదు, యేసు క్షమాపణ మీద దృష్టి నిలపాలి.

వారి ఊత కర్రను లాగేయడం కాదుగాని వారికి ఊతకర్ర అవసరం లేకుండా సహాయపడే దానిని అందించుట

**రక్షణ అవసరం**

**రోమా 3:23, 6:23 చదవండి**

**పాపం :** మనం చేసేది, ఆలోచించేది, చేయకూడనిది, తప్పుడుకారణంతో చేసేది. దానిని యేసు గుణలక్షణాలకు విరుద్ధంగా ఉన్న దేనికైనా.

**రక్షణ సమకూర్పు**

**ఎఫెసీ 2:8-9 చదవండి**

కేవలం ఆయన కృప చేతనే మన క్రియలవలన కాదు

**యోహాను 19:30, హెబ్రీ 1:3 చదవండి.**

యేసు పూర్తిగా రక్షణ కార్యాన్ని పూర్తి చేశాడు, మనం చేయాల్సిందేమి లేదు.

**రోమా 3:28, యోహాను 3:16 చదవండి** – యేసు నందు విశ్వాసముంచుట వలన మనం కేవలం రక్షింపబడతాము

**విశదీకరణ:** లోపల తాళము వేయబడిన తలుపును గురించి ఆలోచించుము. ఆ తలుపు మానవ హృదయాన్ని సూచిస్తుంది యేసు బయట నిలువబడి తలుపును తడుతూ ఉన్నాడు, అయితే మనం లోపల నుండి తలుపును తీస్తే తప్ప ఆయన లోపలికి రాలేడు.

**1 థెస్స 5:9, 2 తిమోతి 2:10, 3:15 చదవండి** యేసు నందలి విశ్వాసం ద్వారానే రక్షణ లభించును.

**యోహాను 19:30 చదవండి** – "సమాప్తమైనది"

**విశదీకరణ:** సిలువ మీద యేసు పలికిన ఆఖరు మాట గ్రీకు భాషలో "టెటెలెస్టయ్" అనగా సమాప్తమైనది. ఆ కాలంలో పన్ను రసీదు మీద ఈ మాటను వ్రాసేవారని పురావస్తు శాస్త్రవేత్తలు కనుగొన్నారు, అనగా "పూర్తిగా చెల్లించబడింది"

**యోహాను 3:36 చదవండి –** రక్షణను తిరస్కరిస్తే మనం దేవుని ఉగ్రత క్రింద ఉన్నట్లే.

**సువార్తను బిడ్డలకు వివరిస్తూ**

పచ్చరంగు – దేవుని ప్రేమ, వెలుగు

నలుపు – చీకటి, పాపం

ఎరుపు – యేసు రక్తము

నల్లని పాపాన్ని తీసివేసి మనలను తెలుపుగా మార్చును

తెలుపు – రక్షణ, యేసు రక్తముచే శుద్ధి చేస్తుంది.

ఆకుపచ్చ – ఎదిగేది – ఆధ్యాత్మిక ఎదుగదల

**రోమా మార్గం**

**రోమా 3:10 చదవండి** – దేవుని సన్నిధిలో చేరుటకు ఏ ఒక్కరికి కూడ అర్హత లేదు

**ఉదాహరణ :** ఆసుపత్రిలో, శస్త్ర చికిత్స చేసి గదిలో ఏ ఒక్క సూక్ష్మ జీవి ఉండకూడదు – పరిశుద్ధంగా ఉండాలి.

**చదవండి రోమా 3:23** – దేవుని దృష్టిలో అందరూ పాపులే

**ఉదాహరణ ::** మహా సముద్రము ఈదుట, బాగా ఈదే వారు కొందరుండ వచ్చును గాని ఎవరూ తీరం చేర లేరు

**రోమా 5:8 చదవండి –** యేసు మనకోసం చనిపోయాడు

**ఉదాహరణ ::** న్యాయ మూర్తి అనే అపరాధ రుసుమును చెల్లించుటకు తన సింహాసనాన్ని దిగి వచ్చుట

**రోమా 6:23 చదవండి –**పాపం మరణాన్ని తెస్తుంది అయితే యేసు నిత్య జీవాన్నిస్తాడు.

**ఉదాహరణ :** జీతము – సంపాదన, కూలి,

ఉచిత వరం : ఉచితంగా ఇవ్వబడుతాయని. దానిని మనం సంపాదించుకోలేము

**రోమా 10: 9-13 చదవండి –**యేసు ఉచిత రక్షణ వరాన్ని అంగీకరించుము.

**ఉదాహరణ :** ఎవరైనా ఉచితంగా బహుమతిని ఇస్తే, స్వీకరించాలి.

## సాక్ష్యం పంచుకునే ఒక మంచి మాదిరి

**1. ఈ రెండు ప్రశ్నలను అడుగుము.**

నీవు ఈ రోజు చనిపోతే పరలోకం వేళ్తావా?

నిన్ను పరలోకంలో దేవుడు ఎందుకు అనుమతినివ్వాలి?

**2. నీ స్వంత సాక్ష్యమును పంచుకొనుము**

సాక్ష్యం తమకు తెలిసింది పంచుకొనుట, మనం ప్రజలతో వాదించే న్యాయవాదులం కాదు గాని యేసు మనకోసం ఏమి చేశాడో దానిని గురించి చెప్పే సాక్షులం.

## గ్రంధకర్త రెవ. డా॥ జెర్రీ స్మోయర్ గారి ఇతర పుస్తకములు :

1) ఆధ్యాత్మిక పోరాటం

2) దేవుడు కాపరుల నుండి ఏమి ఆశిస్తున్నాడు

3) బైబిలు ప్రవచనం

4) వివాహము పరిచర్య

5) బైబిలు సంక్షిప్త వివరణ

6) బైబిలు పఠించుట

7) దేవుని వాక్యం బోధించుట మరియు ప్రకటించుట


వివరములకు :

**రెవ. పి. కరుణాకర్ మోజెస్**

బేతేల్ ప్రార్థన సహవాసం

రోడ్ నెం. 14, వెంకటేశ్వర నగర్, బంజారాహిల్స్,

హైదరాబాద్-500 034

తెలంగాణ రాష్ట్రం, ఇండియా.

ఫోన్ : 9866543468

ఇ-మెయిల్ : pkmoses9@yahoo.com/bpfellowship@gmail.com